సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16 వెల: ₹ 6.50

సంపుటి: 18 సంచిక: 301

గురువారం 22-1-2026

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

అదిరే ఆరంభం

తొలి టి20 మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై భారత్ ఘన విజయం - 14లో

రూపాయి భారీ క్రాష్

68 పైసలు పతనం.. చారిత్రక కనిష్టం 91.65కు పడిన విలువ - 15లో

1 నుంచి రిజిస్ట్రేషన్ ఛార్జీల పెంపు..

భారీగా బాదుడు

మార్కెట్ విలువల సవరణకు రిజిస్ట్రేషన్ల శాఖకు అనుమతి

- మెమో జారీ చేసిన చంద్రబాబు సర్కారు
- ఇప్పటికే గతేడాది 50 శాతం పెంపు
- వరుసగా రెండో ఏడాదీ పెంచుతుండడంపై ఆందోళన
- ఈసారి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీల పరిధి ముసుగు
- పేరుకే అర్బన్ ప్రాంతాలు.. 90 శాతం ఏరియాను కవర్ చేస్తూ పెంపు

సాక్షి, అమరావతి: సంపద సృష్టిస్తానంటూ అధికారంలోకి వచ్చిన సీఎం చంద్రబాబు ఆ పని చేయలేకపోగా ప్రజల నడ్డి విరుస్తూ పెను భారాలను మోపడమే పనిగా పెట్టుకున్నారు. తాజాగా రిజిస్ట్రేషన్ ఛార్జీలను మరోసారి భారీగా పెంచి జనం నెత్తిన బండ మోపేందుకు సిద్ధమయ్యారు. ఇందుకోసం స్థిరాస్తుల మార్కెట్ విలువలు సవరించేందుకు స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖకు అనుమతి ఇచ్చారు. ఈ మేరకు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మంగళవారం రాత్రి మెమో జారీ చేశారు. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి పెంచిన మార్కెట్ విలువలు

మిగతా 2వ పేజీలో ▶

ఆ ముగ్గురికీ రక్షణ పొడిగింపు

- అన్యాయంగా ఇరికించిన మద్యం అక్రమ కేసులో సుప్రీంకోర్టు కీలక ఆదేశం
- కె.ధనుంజయరెడ్డి తదితరులకు అరెస్ట్ నుంచి రక్షణ పొడిగింపు

సాక్షి, న్యూఢిల్లీ: అన్యాయంగా ఇరికించిన మద్యం అక్రమ కేసులో కె.ధనుంజయరెడ్డి, పెళ్లకూరు కృష్ణమోహన్‌రెడ్డి, బాలాజీ గోవిందప్పలకు అరెస్టు నుంచి సుప్రీంకోర్టు రక్షణను పొడిగించింది. ఈ కేసులో చార్జ్‌షీట్ అసంపూర్ణంగా ఉందన్న కారణంతో తమకు డిఫాల్ట్ బెయిల్ (చట్టబద్ధమైన బెయిల్) మంజూరు చేయాలని కోరుతూ వారు దాఖలు చేసిన పిటిషన్లపై ట్రయల్ కోర్టును ఆశ్రయించాలని సీజేఐ ధర్మాసనం స్పష్టం చేసింది. ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పులో జోక్యం చేసుకోలేమని చెబుతూ..

మిగతా 10వ పేజీలో ▶

ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలు అరెస్ట్

పారిశ్రామిక ప్రోత్సాహకాల కోసం ఏపీఐఐసీ ఆఫీసు ఎదుట ధర్నా 3లో

ఆందోళన చేస్తుండగా మంగళగిరి, తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌లకు తరలింపు

- రాయితీల కోసం గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఏపీఐఐసీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలను బుధవారం పోలీసులు అరెస్టు చేశారు. సంక్రాంతికి రాయితీలు విడుదల చేస్తామని చెప్పిన చంద్రబాబు ప్రభుత్వం మాట తప్పడంతో వారు మంగళవారం నుంచి ఆందోళన కొనసాగిస్తున్న విషయం తెలిసిందే.

మళ్లీ పాదయాత్ర

వచ్చే ఏడాది ప్రజల్లోకి.. ప్రజల మధ్యే ఉంటాను

వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ స్పష్టీకరణ

- చూస్తుండగానే రెండేళ్లు గడిచిపోతున్నాయి
- ఈ రెండేళ్లుగా రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోంది
- కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత.. ప్రతి ఇంట్లో ఇదే చర్చ.. ఏ వర్గానికి కష్టం వచ్చినా జెండా పట్టుకుని వారి తరఫున పోరాడుతున్నాం
- జగన్ ఉంటే.. ఎంతో మేలు జరిగేదని ప్రజలు ఆలోచిస్తున్నారు 2లో
- ప్రతి వారం ఒక నియోజకవర్గం కార్యకర్తలతో భేటీ
- ఏడాదిన్నర పాటు ఇలా గట్టిగా యుద్ధం చేద్దాం
- ఈ దుర్మార్గ ప్రభుత్వ ఆగడాలను ఎండగడదాం
- ఇదే పోరాట స్ఫూర్తిని ఇక ముందు కూడా కొనసాగిద్దామని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం

వైఎస్సార్‌సీపీ కేడర్ ఎవరూ భయపడొద్దు 2లో

నేడు వైఎస్ జగన్ మీడియా సమావేశం

సాక్షి, అమరావతి: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ గురువారం మీడియా సమావేశం నిర్వహించనున్నారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఉదయం 11 గంటలకు సమకాలీన అంశాలపై మీడియాతో వైఎస్ జగన్ మాట్లాడతారు.

రాజ్యసభకు నితిన్ నబీన్?

- బీజేపీ నూతన అధ్యక్షుడుగా బాధ్యతలు స్వీకరించిన నితిన్ నబీన్ రాజ్యసభ సభ్యత్వం తీసుకోబోతున్నారని సమాచారం. ప్రస్తుతం బిహార్ ఎమ్మెల్యేగా ఉన్న నబీన్‌ను ఏప్రిల్‌లోనే రాజ్యసభకు పంపిస్తారని చర్చ జరుగుతోంది. 6లో

తక్కువ డౌన్ పేమెంట్ ₹7 777* | గవర్నమెంట్/కార్పొరేట్ ఆఫర్స్ ₹3 200* | ఎక్స్-షోరూం ధర ₹78 141* | INDIA'S FIRST 5 YEAR WARRANTY *Conditions apply | Hero GoodLife 24 కారట్ గోల్డ్ కాయిన్ గెలిచే అవకాశం మరియు ఎన్నో గ్యారంటీ బెనిఫిట్స్ పొందండి#

Hero MotoCorp Ltd. Regd. Office: The Grand Plaza, Plot No.2, Nelson Mandela Road, Vasant Kunj Phase - II, New Delhi - 110070, India. | CIN: L35911DL1984PLC017354 | For further information, contact your nearest Hero MotoCorp authorised outlet or visit us on www.HeroMotoCorp.com. Accessories and features shown may not be a part of standard fitment. Always wear a helmet while riding a two-wheeler. $As per internal benchmarking of 125 cc scooters in India under standard conditions and may vary as per road & riding conditions.. Highest sales for any 2 Wheeler Corporate Entity in the world for Calendar Year 2025 Data source: DNA Consult & Advisory's report Assessment of Global Two Wheelers Market(CY25). #Benefits include Gold Coin/Silver Coin/ OTT Membership. Limited period offer. *Ex-showroom prices are applicable in AP. *T&C apply.

TOLL FREE 1800 266 0018

Authorised Dealers: Guntur: Associated Hero, 9289922516, Annapurna Motors, 9289233814, Narasaraopet: Lotus Motor World, 9289233907, Associate Dealer: Tenali: 07949293344, Bapatla: 7273836666, Ponnur: 07949294496, Sattenapalli: 07949294498, Cherukupalli: 07949293345, Also Available At: Vinukonda: 07949294509, Mangalagiri: 07949294513, Piduguralla: 9885988625, Repalle: 9515320031, Dachepalli: 9666406417, Santhamaguluru: 9573115012, Karempudi: 9440103681, Phirangipuram: 9705070555, Krosur: 8985621002, Thullur: 9666245777, Epuru: 9133834060.

RS/Hero/01/26

క్లుప్తంగా...

వైఎస్ జగన్‌ను కలిసిన మడకశిర నేతలు

సాక్షి, అమరావతి: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు కలిశారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం వారు వైఎస్ జగన్‌ను కలిసి స్థానిక పరిస్థితులను వివరించారు. ప్రజా సమస్యలపై మరింతగా పోరాడాలని వైఎస్ జగన్ వారికి సూచించారు. అందరూ ధైర్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి అలూరు సాంబశివారెడ్డి, మడకశిర వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జి ఈర లక్కప్ప తదితరులు పాల్గొన్నారు.

సాల్మన్ హత్యపై న్యాయపోరాటం

మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

సాక్షి, అమరావతి: పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం పిన్నెల్లిలో దారుణహత్యకు గురైన వైఎస్సార్‌సీపీ దళిత కార్యకర్త మందా సాల్మన్ కుటుంబానికి న్యాయం జరిగేదాకా వైఎస్సార్‌సీపీ పోరాడుతుందని మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి చెప్పారు. ఆయన బుధవారం సాల్మన్ కుటుంబసభ్యులతో కలిసి తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మాజీ సీఎం, పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌ను కలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ వచ్చే ఆదివారం పిన్నెల్లిలో పార్టీ ఆధ్వర్యంలో సాల్మన్ సంస్మరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సాల్మన్ కుటుంబానికి న్యాయం జరిగేలా పార్టీ పోరాడుతుందని చెప్పారు. అందుకోసం న్యాయస్థానాలతో పాటు, జాతీయ మానవహక్కుల సంఘం (ఎన్‌హెచ్‌ఆర్‌సీ), జాతీయ ఎస్సీ కమిషన్‌ను కూడా ఆశ్రయిస్తామని తెలిపారు. సాల్మన్‌పై దాడికేసు దర్యాప్తులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసులపై ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలని, తమ ప్రభుత్వం వచ్చాక కఠినంగా శిక్షిస్తామని చెప్పారు. రాష్ట్రంలో చట్టబద్ధంగా వ్యవహరించాల్సిన పోలీసులు టీడీపీ నాయకుల అరాచకాలకు వంత పాడుతున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే టీడీపీ నాయకుల అరాచకాలకు భయపడి పిన్నెల్లిలో దాదాపు 300 కుటుంబాలకు చెందిన వెయ్యిమందికి పైగా గ్రామాన్ని విడిచిపెట్టి వెళ్లిపోయారని తెలిపారు. తొమ్మిది దశాబ్దాలుగా ప్రశాంతంగా ఉన్న పిన్నెల్లి గ్రామాన్ని శ్మశానంగా మార్చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సాల్మన్ తమ్ముడు అన్నో జీవా మాట్లాడుతూ పోలీసు ఉన్నతాధికారులు స్పందించి తన అన్న సాల్మన్ హంతకులకు శిక్ష పడేలా చూడాలని పోలీసు ఉన్నతాధికారులను కోరారు.

ఏపీలో కేంద్ర పశుసంవర్ధక శాఖ బృందం పర్యటన

కేంద్ర బృందానికి స్వాగతం పలుకుతున్న పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ దామోదర్ నాయుడు

సాక్షి, అమరావతి: ఏపీలో కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు తీరును పరిశీలించేందుకు కేంద్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రతినిధి బృందం రాష్ట్రంలో వారం రోజుల పాటు పర్యటించనుంది. డాక్టర్ లలిత్ జోషి నేతృత్వంలోని డాక్టర్ మంజునాథ్, ఎస్ఎస్ హిరేమత్, డాక్టర్ ముకేష్‌దత్ శర్మ, జగత్ హజారిక వంటి సీనియర్ ఉన్నతాధికారులతో కూడిన ఈ బృందం బుధవారం విజయవాడ చేరుకుంది. ఈ బృందానికి పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ డాక్టర్ టి.దామోదరనాయుడు స్వాగతం పలికారు. అనంతరం విజయవాడలోని పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ కార్యాలయంలో సమావేశమై రాష్ట్రంలో అమలవుతున్న రాష్ట్రీయ గోకుల్ మిషన్(ఆర్‌జీఎం), జాతీయ లైవ్ స్టాక్ మిషన్(ఎన్‌ఎల్ఎం), జాతీయ పాడి పరిశ్రమాభివృద్ధి కార్యక్రమం (ఎన్‌పీడీడీ), పశువుల ఆరోగ్యం, వ్యాధుల నియంత్రణ కార్యక్రమం (ఎల్‌హెచ్ అండ్ డీసీపీ) వంటి కేంద్ర పథకాలపై ముందస్తు సమీక్ష చేశారు. ఈ బృందం గురువారం నుంచి ఆరు రోజుల పాటు తూర్పుగోదావరి, కృష్ణ, గుంటూరుతో పాటు వివిధ జిల్లాల్లో పర్యటించి పథకాల అమలును క్షేత్రస్థాయిలో పరిశీలించడంతో పాటు లబ్ధిదారులతో నేరుగా మాట్లాడుతుంది. అనంతరం రాష్ట్ర ఉన్నతాధికారులతో పాటు మంత్రులతో సమావేశమై చర్చించనున్నారు.

మళ్లీ పాదయాత్ర

వచ్చే ఏడాది ప్రజల్లోకి.. ప్రజల మధ్యే ఉంటాను

వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ స్పష్టీకరణ

సాక్షి, అమరావతి: 'చూస్తుండగానే రెండేళ్లు గడిచిపోయాయి.. ఇలాగే మరో మూడేళ్లు అయిపోతాయి.. ఈ రెండేళ్లలో రాష్ట్రంలో రాక్షస పాలన సాగిస్తున్నారు.. ఈ పరిస్థితుల్లో ప్రజల తరఫున జెండా పట్టుకుని పోరాడుతున్నాం. ఇంకో ఏడాదిన్నర గట్టిగా యుద్ధం చేస్తే నా పాదయాత్ర మొదలవుతుంది. అప్పటి నుంచి దాదాపు ఏడాదిన్నర పాటు నేను ప్రజల్లోనే, ప్రజలతోనే ఉంటాను. శిశుపాలుడు తెరమరుగయ్యే రోజు దగ్గర్లోనే ఉంది' అని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఇక నుంచి ప్రతి వారం ఒక నియోజకవర్గం కార్యకర్తలతో సమావేశమవుతానని, ఇదే పోరాట స్ఫూర్తిని ఇక ముందు కూడా కొనసాగించాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. బుధవారం తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ పార్టీ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలతో ఆయన సమావేశమయ్యారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు, జరుగుతున్న పరిణామాలను వివరిస్తూ పార్టీని మరింతగా బలోపేతం చేయడానికి చేపట్టాల్సిన చర్యలను శ్రేణులకు వివరించారు. 'నియోజకవర్గాల వారీగా పార్టీ కార్యకర్తలతో గతంలో సమావేశమయ్యాం. మళ్లీ ఇప్పుడు ఏలూరు నియోజకవర్గంతో ఆ కార్యక్రమాన్ని తిరిగి మొదలు పెడుతున్నాం. ఇకపై వారానికి ఒక నియోజకవర్గాన్ని ఎంచుకుని ఇలా సమావేశం అవుతాం. చూస్తుండగానే దాదాపు రెండేళ్లు గడుస్తున్నాయి. వచ్చే నెల చివరలో లేదా మార్చి మొదట్లో రాష్ట్ర ప్రభుత్వం మూడో బడ్జెట్ ప్రవేశ పెడతారు. అంటే ఈ ప్రభుత్వానికి మిగిలింది మరో రెండు బడ్జెట్లు మాత్రమే. అలాగే మిగిలింది మూడేళ్లు మాత్రమే. ఇక నుంచి ప్రతి వారం కార్యకర్తలతో భేటీలు.. ప్రజల తరఫున పోరాటాలు.. ఇలా ఏడాదిన్నర తర్వాత నా పాదయాత్ర మొదలవుతుంది' అని తెలిపారు. ఈ సమావేశంలో వైఎస్ జగన్ ఇంకా ఏం మాట్లాడారంటే..

ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ స్థానిక సంస్థల వైఎస్సార్‌సీపీ ప్రతినిధులు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ సీఎం వైఎస్ జగన్

> చూస్తుండగానే దాదాపు రెండేళ్లు గడుస్తున్నాయి. వచ్చే నెల చివరలో లేదా మార్చి మొదట్లో మూడో బడ్జెట్ ప్రవేశ పెడతారు. అంటే ఈ ప్రభుత్వానికి మిగిలింది మరో రెండు బడ్జెట్లు మాత్రమే. మిగిలింది మూడేళ్లు మాత్రమే. ఇకపై వారానికి ఒక నియోజకవర్గాన్ని ఎంచుకుని పార్టీ కేడర్‌తో సమావేశం అవుతాను. ఇదే క్రమంలో ప్రజల తరఫున గట్టిగా యుద్ధం చేద్దాం. ఏడాదిన్నర తర్వాత నా పాదయాత్ర మొదలు పెడతాను. అలా దాదాపు ఏడాదిన్నర పాటు నేను ప్రజల్లోనే ఉంటాను. ఈ దుర్మార్గ పాలనను, శిశుపాలుడిని తెర మరుగు చేసే రోజు దగ్గర్లోనే ఉంది.
>
> జగన్ ఉన్నప్పుడే బాగుండేది.. ఆయన ప్రతి నెలా బటన్ నొక్కేవాడు.. చెప్పింది చేసే వాడు.. మాట నిలబెట్టుకునేవాడు.. అన్నీ ఇచ్చేవాడు.. అని ప్రజలంతా, ప్రతి ఇంట్లో అనుకుంటున్నారు. అదే చంద్రబాబు బిర్యానీ పెడతానని నమ్మించి, చివరకు పలావ్ కూడా లేకుండా చేశారని అంతా బాధ పడుతున్నారు. మన ప్రభుత్వ హయాంలో రెండేళ్లు కోవిడ్ కష్టాలున్నా ప్రజలను ఇబ్బంది పెట్టలేదు. ఏ ఒక్క పథకం ఆపలేదు. ప్రజలకు చెప్పింది చేసి చూపాం. మాట నిలబెట్టుకున్నాం. ఇదే విషయంపై ఈ రోజు ప్రజల్లో, ప్రతి ఇంట్లో చర్చ జరుగుతోంది. చంద్రబాబు పాలన మళ్లీ తిరిగి చూసిన తర్వాత ప్రజలు అన్ని వాస్తవాలు గమనించారు. – వైఎస్ జగన్

ప్రతి ఇంట్లోనూ అదే చర్చ

రాష్ట్రంలో ఈ రోజు పరిపాలన చాలా అన్యాయంగా జరుగుతోంది. రెడ్‌బుక్ రాజ్యాంగంతో ఎక్కడైనా, ఎవరైనా, ఏమైనా చేయొచ్చు అన్న కండ కావరంతో వ్యవహరిస్తున్నారు. పాలనంతా అబద్ధాలు, మోసాలు. ప్రశ్నిస్తే కేసులు పెట్టి వేధిస్తున్నారు. పోలీస్ వ్యవస్థను కూడా దారుణంగా దుర్వినియోగం చేస్తున్నారు. అందుకే ప్రభుత్వంపై చాలా వ్యతిరేకత వచ్చింది. ఈ రోజు ప్రతి ఇంట్లో చర్చ జరుగుతోంది. జగన్ ఉన్నప్పుడే బాగుండేది.. ఆయన ప్రతి నెలా బటన్ నొక్కేవాడు.. చెప్పింది చేసే వాడు.. మాట నిలబెట్టుకునేవాడు.. అన్నీ ఇచ్చే వాడు.. అని ప్రజలంతా, ప్రతి ఇంట్లో అనుకుంటున్నారు. అదే చంద్రబాబు బిర్యానీ పెడతానని నమ్మించి, చివరకు పలావ్ కూడా లేకుండా చేశారని అంతా బాధ పడుతున్నారు. మన ప్రభుత్వ హయాంలో రెండేళ్లు కోవిడ్. అన్ని కష్టాలున్నా ప్రజలను ఇబ్బంది పెట్టలేదు. ఏ ఒక్క పథకం ఆపలేదు. ప్రజలకు చెప్పింది ప్రతిదీ చేసి చూపాం. మాట నిలబెట్టుకున్నాం. ఇదే విషయంపై ఈ రోజు ప్రజల్లో, ప్రతి ఇంట్లో చర్చ జరుగుతోంది.

మోసం.. దగా.. అదే బాబు పాలన

మనం ఓడిపోయిన తర్వాత, చంద్రబాబు పాలన మళ్లీ తిరిగి చూసిన తర్వాత, ప్రజలంతా అన్ని వాస్తవాలు గుర్తించారు. చంద్రబాబు మాదిరిగా అబద్ధాలు చెప్పడం, మోసాలు చేసే వారు ప్రపంచంలోనే ఉండరని అందరూ గ్రహించారు. ఉన్న పథకాలన్నీ రద్దయ్యాయి. సూపర్ సిక్స్ లేదు. సూపర్ సెవెన్ లేదు. అన్నీ మోసాలే. ఏదీ అమలు కాలేదు. మరో వైపు వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేశారు. గవర్నమెంటు స్కూళ్లు పూర్తిగా కళ తప్పాయి. మన హయాంలో గవర్నమెంటు స్కూళ్లు, ప్రైవేటు స్కూళ్లతో పోటీ పడే స్థితి ఉంటే.. ఇప్పుడు అంతా రివర్స్ అయింది. నాడు–నేడు మనబడి లేదు. 8వ తరగతి పిల్లలకు ట్యాబ్‌లు లేవు. పిల్లలకు టోఫెల్ క్లాస్‌లు లేవు. గోరుముద్ద కూడా క్వాలిటీ లేకుండా పోయింది. పిల్లల ప్రాణాలు పోతున్నాయి. నాడు గవర్నమెంట్ స్కూళ్లలో అడ్మిషన్ల కోసం ఎమ్మెల్యేల నుంచి కూడా రికమెండేషన్లు ఉండేవి. ఆ స్థాయిలో గవర్నమెంటు స్కూళ్లకు డిమాండ్ ఉండేది. అదే ఇప్పుడు దాదాపు 9 లక్షల మంది పిల్లలు గవర్నమెంటు స్కూళ్ల నుంచి చదువు మానేశారు. నాడు మన హయాంలో గవర్నమెంట్ స్కూళ్లలో దాదాపు 43 లక్షల మంది పిల్లలు చదివితే, ఈ రోజు కేవలం 33 లక్షల మంది మాత్రమే చదువుతున్నారు.

వ్యవస్థలు నిర్వీర్యం.. అన్నీ బకాయిలే

- ఫీజు రీయింబర్స్‌మెంట్ ఏకంగా ఎనిమిది క్వార్టర్లు పెండింగ్. ఒక త్రైమాసికం అయిపోగానే, దానికి సంబంధించిన డబ్బులు జమ చేసే వాళ్లం. 2024 ఎన్నికలకు ముందు జనవరి నుంచి మార్చి వరకు ఇవ్వాల్సిన త్రైమాసిక చెల్లింపు, ఏప్రిల్‌లో ఎన్నికల కోడ్ రావడంతో ఆగిపోయింది. ఆ తర్వాత ప్రభుత్వం మారిపోవడంతో, అప్పటి నుంచి ఫీజుల చెల్లింపు లేకుండా పోయింది. ఒక్కో క్వార్టర్‌కు రూ.700 కోట్లు. అలా ఎనిమిది క్వార్టర్లకు సంబంధించి రూ.5,600 కోట్లు ఇవ్వాల్సి ఉండగా, కేవలం రూ.700 కోట్లు ఇచ్చారు. అలా రూ.4,900 కోట్లు బకాయి పడ్డారు. వసతి దీవెన కింద మనం పిల్లలకు కోర్సును బట్టి ఏటా రూ.20 వేల వరకు ఇచ్చే వాళ్లం. అలా ప్రతి ఏప్రిల్‌లో రూ.1,100 కోట్లు ఇచ్చే వాళ్లం. ఈ ప్రభుత్వం రెండేళ్ల నుంచి ఇవ్వక రూ.2,200 కోట్లు బకాయి పడింది. అలా చదువుల రంగం పూర్తిగా నాశనం అయింది. ఇక్కడ చదవాలంటే పిల్లలు భయపడుతున్నారు.
- ఆరోగ్యశ్రీ పథకాన్ని కనుమరుగు చేశారు. నెలకు రూ.300 కోట్లు దానికి కావాలి. మన హయాంలో 3,300 ప్రొసీజర్లకు విస్తరించి, రూ.25 లక్షల వ్యయం వరకు ఉచిత వైద్యం అందించాం. దాదాపు 20 నెలల నుంచి నెలకు రూ.300 కోట్ల చొప్పున దాదాపు రూ.6 వేల కోట్లు ఇవ్వాల్సి ఉంటే.. రూ.4 వేల కోట్లకు పైగా బకాయి పడ్డారు. 108, 104 సర్వీసులు నిర్వీర్యం చేశారు. కోవిడ్ టైమ్‌లో కూడా అన్ని సదుపాయాలతో మనం కొత్త వాహనాలు ప్రవేశ పెడితే.. ఇవాళ వాటిని పడకేయించారు. ఇప్పుడు టీడీపీ డాక్టర్ల వింగ్‌కు చెందిన వారికి ఆ సర్వీసులు అప్పగించారు. ఇప్పుడు ఆ సర్వీసుల కోసం ఫోన్ చేస్తే, రెండు మూడు గంటలైనా రావడం లేదని ప్రజలు వాపోతున్నారు.

నాలుగు రంగాలు నాశనం

వ్యవసాయ రంగాన్ని కూడా నాశనం చేశారు. చివరకు ఎరువులు కూడా బ్లాక్‌లో కొనాల్సి వస్తోంది. నాడు గ్రామాల్లో ప్రతి అడుగులో రైతుల చేయి పట్టుకుని నడిపించిన ఆర్బీకేలు ఇప్పుడు పని చేయడం లేదు. ఉచిత పంటల బీమా లేదు. సున్నా వడ్డీ పంట రుణాలు లేవు. ఇన్‌పుట్ సబ్సిడీ లేదు. పంటలకు మద్దతు ధర లేదు. చివరకు రైతు భరోసాలో కూడా మోసం. రూ.40 వేలకు బదులు రూ.10 వేలు మాత్రమే ఇచ్చారు. అత్యంత కీలకమైన విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలు పూర్తిగా నాశనం అయ్యాయి. తాజాగా నాలుగో వ్యవస్థ శాంతి భద్రతలు. దాన్నీ నాశనం చేశారు. రాష్ట్రంలో ఎవరికీ భద్రత లేకుండా పోయింది. ఎక్కడా పోలీసింగ్ వ్యవస్థ కనిపించడం లేదు. ఇంకా మొత్తం ప్రైవేటీకరణ.. అలాగైతే చివరకు సీఎం పదవిని కూడా ప్రైవేటుకు ఇవ్వొచ్చు కదా?

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ స్కామ్

మన ప్రభుత్వ హయాంలో ఒకేసారి 17 మెడికల్ కాలేజీల పనులు మొదలుపెట్టాం. పూర్తయిన 10 మెడికల్ కాలేజీలను ఈ ప్రభుత్వం అచ్చంగా ప్రైవేటీకరిస్తోంది. అంతే కాకుండా ఆ మెడికల్ కాలేజీల్లోని ప్రొఫెసర్లు, సిబ్బందికి రెండేళ్ల పాటు ప్రభుత్వమే జీతాలు చెల్లిస్తుందట. ఒక మెడికల్ కాలేజీలో జీతాలకు ఏటా రూ.60 కోట్లు కావాలి. అలా రెండేళ్లకు రూ.120 కోట్లు ఖర్చవుతాయి. అంటే కాలేజీ ప్రభుత్వానిది. అలాగే ప్రభుత్వ స్టాఫ్. నిర్వహణ ఖర్చు కూడా ప్రభుత్వానిదే. కానీ, లాభాలు మాత్రం ప్రైవేటువారికి. ఇలాంటి స్కామ్‌కు పాల్పడిన వారిపై మేము రాగానే రెండు నెలల్లోనే చర్య తీసుకుంటామనగానే.. ఆ కాలేజీలు తీసుకోవడానికి ఎవరూ ముందుకు రావడం లేదు.

జనంతో వైఎస్సార్‌సీపీ మమేకం

'అన్నింటా విఫలమైన ప్రభుత్వం.. ప్రశ్నించే గొంతును నొక్కుతోంది. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే, కేసులతో వేధిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వైఎస్సార్‌సీపీ ప్రజలకు తోడుగా నిలబడుతోంది. విద్యార్థులు, యువత, రైతులు, అక్క చెల్లెమ్మలు.. ఎవరికి ఏ కష్టం వచ్చినా, వారందరి తరఫున జెండా పట్టుకుని నిలబడుతున్నాం. గట్టిగా పోరాడుతున్నాం. ఇదే స్ఫూర్తి ఇక ముందు కూడా కొనసాగాలి. ఆ దిశలో మీరంతా కలిసికట్టుగా పని చేయాలి. ఏలూరులో మన పార్టీ నాయకుడు జేపీ (జయప్రకాష్)కి మీ అందరి సహకారం కావాలి. మీరంతా ఆయనకు తోడు కావాలి' అని జగన్ దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త జయప్రకాష్, ఏలూరు పార్లమెంటు నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త కారుమూరి సునీల్‌తో పాటు, దాదాపు 200 మంది ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ కేడర్ ఎవరూ భయపడొద్దు

ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ భరోసా

వైఎస్ జగన్‌ను కలిసిన హత్యకు గురైన సాల్మన్ కుటుంబీకులు, పిన్నెల్లి గ్రామస్తులు

సాల్మన్ కుటుంబీకులను పరామర్శిస్తున్న వైఎస్ జగన్.. పిన్నెల్లి గ్రామస్తులకు భరోసా ఇస్తున్న జగన్

- టీడీపీ నేతల అరాచకాలను వివరించగా ధైర్యం చెప్పిన జగన్
- తేలుకుట్లకు చెందిన నాగరాజునూ ఆదుకుంటామని వెల్లడి

సాక్షి, అమరావతి: వైఎస్సార్‌సీపీ కేడర్ ఎవరూ భయపడొద్దని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భరోసానిచ్చారు. అక్రమ కేసులు, వేధింపులపై పార్టీ లీగల్ సెల్ అవసరమైన న్యాయ సహాయం అందిస్తుందని చెప్పారు. పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం పిన్నెల్లి గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త మందా సాల్మన్ ఇటీవల టీడీపీ రౌడీల చేతిలో హత్యకు గురైన నేపథ్యంలో ఆయన కుమారులు మరియదాసు, భిక్షం(ప్రవీణ్), కుమార్తె రాహేలు, పిన్నెల్లి గ్రామస్తులు బుధవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ జగన్‌ను కలిశారు. తమ తండ్రిని రాజకీయ కక్షతోనే అత్యంత కిరాతకంగా చంపారని సాల్మన్ కుమారులు, కుమార్తె వివరించారు. తమ తండ్రి మరణంతో దిక్కులేని వారమయ్యామని కన్నీటిపర్యంతమయ్యారు. పిన్నెల్లి గ్రామంలో టీడీపీ గూండాలు, పోలీసులు తమను ఎలా బెదిరించిందీ.. అక్రమ కేసులు పెట్టి వేధించిన తీరును గ్రామస్తులు వైఎస్ జగన్‌కు వివరించారు. దీనిపై జగన్ స్పందిస్తూ.. ఎవరూ భయపడొద్దని ధైర్యం చెప్పారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ దన్నుతో చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని, వ్యవస్థలను దిగజార్చేలా వ్యవహరిస్తున్న పోలీసుల తీరును వైఎస్ జగన్ తీవ్రంగా తప్పుబట్టారు. జగన్‌ను కలిసిన వారిలో గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి యెనుముల మురళీధర్ రెడ్డి, స్థానిక నాయకులు, లీగల్ సెల్ సభ్యులు ఉన్నారు.

నాగరాజు కుటుంబాన్ని పార్టీ ఆదుకుంటుంది

పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గంలోని తేలుకుట్ల గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త చల్లా నాగరాజును ఆదుకుంటామని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భరోసా ఇచ్చారు. నాగరాజు బుధవారం వైఎస్ జగన్‌ను పార్టీ కేంద్ర కార్యాలయంలో కలిశారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ పోలింగ్ ఏజెంట్‌గా ఉన్నందుకు టీడీపీ గూండాలు రాడ్లతో దాడిచేసి, తన రెండు కాళ్లు విరగ్గొట్టిన తీరును, తన కుటుంబాన్ని ఇబ్బందులకు గురిచేస్తున్న వైనాన్ని వివరించారు. తన రెండు కాళ్లు విరిగి పోవడంతో వీల్ ఛైర్‌కే పరిమితమై కుటుంబ పోషణ తీవ్ర ఇబ్బందిగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై జగన్ స్పందిస్తూ.. నాగరాజు కుటుంబాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆదుకుంటుందని చెప్పారు.

పెన్నా బేసిన్‌కు 'కృష్ణా' జలాల

మళ్లింపు చట్టబద్ధమే

తెలంగాణ సర్కారు అభ్యంతరాలు అసంబద్ధం

బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ ఎదుట ఏపీ ప్రభుత్వ వాదన

సాక్షి, అమరావతి: ఒక నదీ జలాలను ఆ నదీ పరీవాహక ప్రాంతం(బేసిన్) నుంచి ఇతర బేసిన్‌లకు మళ్లించడానికి కేడబ్ల్యూడీటీ–1 (బచావత్ ట్రిబ్యునల్) అనుమతిచ్చిందని, కేడబ్ల్యూడీటీ–2 కూడా తుది నివేదికలో దీనిని ఆమోదించిందని, అలాంటప్పుడు కృష్ణా నదీ జలాలను పెన్నా బేసిన్‌కు మళ్లించడాన్ని తెలంగాణ సర్కారు ఎలా తప్పుపడుతోందని బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ ఎదుట ఏపీ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది జైదీప్ గుప్తా వాదించారు. కావేరి, నర్మదా ట్రిబ్యునల్ అవార్డులను ఉటంకిస్తూ.. ఆ రెండు ట్రిబ్యునల్స్ కూడా ఒక బేసిన్ నుంచి ఇతర బేసిన్‌లకు నీటిని మళ్లించడానికి అనుమతి ఇచ్చాయని గుర్తు చేశారు. గోదావరి బేసిన్ నుంచి 240 టీఎంసీలను కృష్ణా బేసిన్‌కు మళ్లిస్తున్న తెలంగాణ ప్రభుత్వం.. తాము కృష్ణా జలాలను పెన్నా బేసిన్‌కు మళ్లిస్తుంటే ఎలా అభ్యంతరం చెబుతోందని ప్రశ్నించారు. ఉమ్మడి రాష్ట్రానికి కేటాయించిన కృష్ణా నదీ జలాలను ఏపీ, తెలంగాణలకు పంపిణీ చేయడంపై జస్టిస్ బ్రిజేష్‌కుమార్ నేతృత్వంలో జస్టిస్ ఎస్.తాళపత్ర, జస్టిస్ రామ్మోహన్‌రెడ్డి సభ్యులుగా కేంద్రం ఏర్పాటుచేసిన ట్రిబ్యునల్ ఢిల్లీలో బుధవారం విచారణ చేపట్టింది. నర్మదా జలాలను రాజస్థాన్ రాష్ట్రానికి మళ్లించేందుకు నర్మదా ట్రిబ్యునల్ అనుమతిచ్చిందని జైదీప్ గుప్తా అన్నారు. నీటి లభ్యత ఉన్న బేసిన్ల నుంచి నీటి కొరత ఉన్న బేసిన్లకు నీటిని మళ్లించేందుకు 1987, 2002, 2012 జాతీయ జల విధానాలు అనుమతిచ్చాయని, నీటి కొరతను అధిగమించేందుకు దేశంలో నదులను అనుసంధానం చేయాలని సుప్రీంకోర్టు కేంద్రాన్ని ఆదేశించిందని గుర్తు చేశారు. పునఃకేటాయింపుల తర్వాత ఏపీలో ఇతర బేసిన్‌లకు మళ్లించే కృష్ణా జలాల పరిమాణం 323 నుంచి 310.02 టీఎంసీలకు తగ్గిందని జైదీప్ గుప్తా వివరించారు. సాంకేతికంగా కృష్ణా డెల్టా బేసిన్ వెలుపల ఉన్నప్పటికీ.. చారిత్రకంగా బేసిన్ లోపలే ఉన్నట్లుగా గుర్తించారని.. దీన్ని పరిగణనలోకి తీసుకుంటే ఏపీ బేసిన్‌కు వెలుపలికి మళ్లిస్తున్న కృష్ణా జలాలు 157 టీఎంసీలు మాత్రమేనని పేర్కొన్నారు. ఆ నీటిని కూడా ట్రిబ్యునల్‌లు కేటాయించాయని వివరించారు.

1 నుంచి రిజిస్ట్రేషన్ ఛార్జీల పెంపు..

భారీగా బాదుడు



▶ మొదటి పేజీ తరువాయి

అమల్లోకి వస్తాయని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. దీంతో రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరగడం ఖరారైంది. ఎంత మేర పెంచుతున్నారనే దానికి సంబంధించిన లాంఛనాలు మాత్రమే మిగిలాయి. విశ్వసనీయ సమాచారం ప్రకారం 40 నుంచి 50 శాతం మేర పెంపు ఉండే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే ఈ విలువలు దాదాపుగా ఖరారైనట్లు అధికారులు చెబుతున్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ల ఆమోదం తీసుకోవడమే మిగిలి ఉంది. దీనిపై డీఐజీలు, జిల్లా రిజిస్ట్రార్లు, సబ్ రిజిస్ట్రార్లు తుది కసరత్తు చేస్తున్నారు. గత 15 రోజుల నుంచి ప్రభుత్వం ఇదే పని మీద వారిపై ఒత్తిడి తెస్తోంది. రెండు మూడు రోజుల్లో అన్ని జిల్లాల్లో మార్కెట్ విలువల సవరణ ప్రతిపాదనలకు అధికారుల కమిటీలు ఆమోదం తెలపనున్నాయి. వాటి ప్రకారం ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి మార్కెట్ విలువలు పెరగనున్నాయి. అదే రోజు నుంచి పెరిగిన విలువల ప్రకారం రిజిస్ట్రేషన్ల ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది.

అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీల ముసుగు

కేవలం అర్బన్ ప్రాంతాల్లో మాత్రమే మార్కెట్ విలువల సవరణ చేస్తున్నట్లు ప్రభుత్వం చెబుతున్నా దాని వెనుక కుయుక్తి కనబడుతోంది. అర్బన్ ప్రాంతాలు అంటే కేవలం మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో మాత్రమే విలువలను సవరించాలి. అధికారికంగా జారీ చేసిన మెమోలో అదే విషయాన్ని పేర్కొన్నా వాస్తవానికి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీల పరిధిలో విలువలు సవరిస్తున్నారు. అంటే దాదాపు 90 శాతం ఏరియాపై పెంపు ప్రభావం ఉండనుంది. ప్రభుత్వం చెబుతున్న అర్బన్ ప్రాంతాల్లో మాత్రమే పెంపు ఉంటే సీఆర్‌డీఏ పరిధిలో కేవలం ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని విజయవాడ, గుంటూరు, తెనాలి, గుడివాడ లాంటి పట్టణాల్లో మాత్రమే పెంపు ఉండాలి. కానీ సీఆర్‌డీఏ పరిధి అంతటా మార్కెట్ విలువలు సవరిస్తుండడంతో పెద్దగా ఆదాయం రాని మారుమూల గ్రామీణ ప్రాంతాలు మినహా మిగిలిన అన్ని ప్రాంతాల్లోనూ మార్కెట్ విలువలు పెరగనున్నాయి.

రాష్ట్రంలో 90% ప్రాంతంపై ప్రభావం..

సీఆర్‌డీఏ పరిధిలో ఉన్న 27 నియోజకవర్గాల్లో మార్కెట్ విలువలు పెంచుతున్నారు. విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (వీఎంఆర్‌డీఏ) పరిధిలో విశాఖ నగరంతోపాటు భీమునిపట్నం, పెందుర్తి, అనకాపల్లి, యలమంచిలి, పాయకరావుపేట, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలున్నాయి. ఆ ఏరియా మొత్తం మార్కెట్ విలువలను సవరించనున్నారు. తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (తుడా) పరిధిలో తిరుపతి, చంద్రగిరి, శ్రీకాళహస్తి, సత్యవేడు, సూళ్లూరుపేట, గూడూరు, వెంకటగిరితోపాటు చిత్తూరు జిల్లాలోని నగరి, గంగాధర నెల్లూరు జిల్లా కూడా ఉన్నాయి. ఈ ప్రాంతాలన్నింటిలో మార్కెట్ విలువలు పెరగనున్నాయి. రాష్ట్రంలోని 90 శాతం ప్రాంతంలో, అది కూడా ఆదాయం వచ్చే ప్రాంతాల్లో మార్కెట్ విలువలను సవరిస్తుండటం గమనార్హం. మిగిలిన ప్రాంతాల్లో మార్కెట్ విలువలు సవరించినా, సవరించకపోయినా ఒకటే. ఎందుకంటే అక్కడ రిజిస్ట్రేషన్ల ఆదాయం నామమాత్రంగానే ఉంటుంది. అందుకే ఆ ప్రాంతాలను వదిలేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పెంచలేదని ప్రచారం చేసుకోవడానికి దీన్ని వినియోగించుకుంటున్నారు.

ఏడాదిన్నరలో రెండోసారి..

చంద్రబాబు సర్కారు అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలో రిజిస్ట్రేషన్ల ఛార్జీలు పెంచడం ఇది రెండోసారి కావడం గమనార్హం. రియల్ ఎస్టేట్ దారుణంగా పడిపోవడంతో స్థిరాస్తుల క్రయ విక్రయాలపై ప్రభుత్వానికి వచ్చే రిజిస్ట్రేషన్ల ఆదాయం క్షీణించింది. దాన్ని కవర్ చేసుకునేందుకే వరుసగా రెండో ఏడాది కూడా మార్కెట్ విలువల్ని సవరిస్తున్నట్లు స్పష్టమవుతోంది.

ఇంతే సంగతి



లిక్కర్ మాఫియా, మైనింగ్ కింగులు బైటు దొంగలు...వీరిని మా పార్టీ చిన్న చూపు చూడదు!

ఫీవర్ తెప్పించిన ఫిజిక్స్

లెక్కల్లో సగం తిప్పలే..కెమిస్ట్రీ ఒక్కటే హాట్ కేక్

మొత్తంగా జేఈఈ మెయిన్ పేపర్ కఠినమే

- తొలి రోజు జేఈఈపై అసంతృప్తి
- బట్టీ చదువుల విద్యార్థుల బోల్తా
- సమయం తినేసిన సుదీర్ఘ ప్రశ్నలు

కృష్ణా జిల్లా కానూరులోని పరీక్షా కేంద్రం వద్ద బారులు తీరిన విద్యార్థులు

సాక్షి, హైదరాబాద్ : జేఈఈ మెయిన్ తొలి రోజే దడ పుట్టించింది. ప్రశ్నపత్రం కఠినంగా ఉందని విద్యార్థులు చెప్పారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఫిజిక్స్ ప్రశ్నలున్నాయని తెలిపారు. కెమిస్ట్రీ సులభంగానే ఉందన్నారు. జేఈఈ మెయిన్ తొలి విడత బుధవారం నుంచి మొదలైంది. పలు పరీక్ష కేంద్రాల్లో మొదటి రోజు పరీక్ష రాసిన విద్యార్థులు 'సాక్షి'ప్రతినిధులతో మాట్లాడారు. మొత్తంగా పరీక్ష కఠినంగానే ఉందని అభిప్రాయపడ్డారు. పెద్దగా స్కోర్ చేసే అవకాశం లేదన్నారు. కార్పొరేట్ కాలేజీ విద్యార్థుల్లోనూ పూర్తి విశ్వాసం కనిపించ లేదు. బట్టీ పట్టించే విధానంలో సబ్జెక్టులు పూర్తి చేయడమే విద్యార్థులకు జేఈఈ శాపంగా మారిందని నిపుణులు అంటున్నారు. వివిధ రూపాల్లో ప్రశ్నలు రావడంతో సరైన సమాధానం ఎంపికలో గందరగోళానికి గురయ్యారని జేఈఈ అధ్యాపక నిపుణులు చెబుతున్నారు.

ఫిజిక్స్‌తో పరేషాన్

మూల సూత్రాలపై పట్టులేని విద్యార్థులను ఫిజిక్స్ ప్రశ్నలు ఇబ్బంది పెట్టాయి. కొన్ని ప్రశ్నలను ట్విస్ట్ చేసి ఇచ్చారు. కాన్సెప్ట్‌తో లోతైన అవగాహన ఉంటే తప్ప సమాధానం ఇవ్వలేని విధంగా ఉన్నాయి. రే ఆప్టిక్స్, గ్రావిటేషన్, సెమీ కండక్టర్స్, వేవ్ ఆప్షన్స్, కరెంట్ ఎలక్ట్రిసిటీ, మెకానిక్స్, మోడ్రన్ ఫిజిక్స్ చాప్టర్ల నుంచి వచ్చిన ప్రశ్నలు తికమక పెట్టే విధంగా ఉన్నాయని విద్యార్థులు చెప్పారు. సూత్రాలతోపాటు న్యూమరికల్ కాలిక్యులేషన్స్ ప్రశ్నలు ఇచ్చారు. సాధారణంగా జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో ఇచ్చే గ్రాఫికల్ విశ్లేషణ మెయిన్‌లోనూ ఉండటం విద్యార్థులకు కష్టంగా ఉంది. రే డయాగ్రామ్స్, సైన్ కన్వెన్షన్స్, మ్యాగ్నిఫికేషన్, మిర్రర్ ఫార్ములా చాప్టర్స్ నుంచి వచ్చిన ప్రశ్నలకు ఐచ్ఛికాలు గుర్తించడం కొంత ఇబ్బందిగా అనిపించిందని విద్యార్థులు చెప్పారు. మోడ్రన్ ఫిజిక్స్ ప్రశ్నలు కాన్సెప్ట్ ఆధారంగా ఉన్నాయి. ఫొటో ఎలక్ట్రిక్ ఎఫెక్ట్, థ్రెషోల్డ్ ఫ్రీక్వెన్సీ, గ్రాఫ్ బేస్డ్ ప్రశ్నలు ఈసారి కఠినంగా ఉన్నాయి. సెమీ కండక్టర్స్‌లో ట్రాన్సిస్టర్స్ నుంచి అడ్వాన్స్‌డ్ ప్రశ్నలు వచ్చాయి.

మేథ్స్‌లో మైండ్ గేమ్

మేథ్స్‌లో సగం ప్రశ్నలు ఈజీగా ఉన్నాయనేది విద్యార్థుల అభిప్రాయం. మిగతా సగం మాత్రం మైండ్ గేమ్ ఆడినట్టు ఉన్నాయని తెలిపారు. చూడడానికి సాధారణంగా అనిపించినా, సమాధానం గుర్తించడానికి ఎక్కువ సమయం పట్టిందని చెప్పారు. సుదీర్ఘ లెక్క చేస్తే తప్ప కచ్చితమైన సమాధానం రాబట్టలేని పరిస్థితి కనిపించింది. 3 డీ జామెట్రీ-2, మ్యాట్రిక్స్ అండ్ డిటర్మినేట్స్, వెక్టర్ ఆల్‌జీబ్రా, ఇన్‌డెఫినేట్, డెఫినేట్ ఇంటిగ్రేషన్స్, ప్రాబబులిటీ, పెర్మ్ కాంబినేషన్స్, సీక్వెన్స్ సిరీస్, సర్కిల్స్, స్ట్రాటజిక్ లెన్స్, స్టాటిస్టిక్స్ ఎల్‌సీడీ, ఫంక్షన్స్ నుంచి వచ్చిన మేథ్స్ ప్రశ్నలు బహుళ ఐచ్ఛికాల ఆన్సర్స్‌లో గందరగోళానికి గురిచేశాయి. ఒకటికి రెండుసార్లు లెక్క చేస్తేనే కచ్చితమైన సమాధానం ఇవ్వగలిగామని విద్యార్థులు తెలిపారు.

కాపాడిన కెమిస్ట్రీ

చాలామంది విద్యార్థులు రసాయనశాస్త్రం నుంచి వచ్చిన ప్రశ్నలు తేలికగా ఉన్నాయని చెప్పారు. ఎక్కువ స్కోర్ కెమిస్ట్రీలోనే సాధ్యమన్నారు. ఈ విభాగంలో ప్రశ్నలన్నీ ఎన్‌సీఈఆర్‌టీ సిలబస్ నుంచే వచ్చాయి. కెమికల్ బాండింగ్, ఆటమిక్ స్ట్రక్చర్, పీరియాడిక్ టేబుల్, కో-ఆర్డినేట్ కాంపౌండ్స్, బేసిక్ ఆర్గానిక్ కెమిస్ట్రీ, థియరీ డైనమిక్స్, ఎలక్ట్రో కెమిస్ట్రీ, ఆర్గానిక్ కెమిస్ట్రీ నుంచి వచ్చిన ప్రశ్నలకు తేలికగా సమాధానాలు ఇవ్వగలిగామని విద్యార్థులు తెలిపారు. పెద్దగా మూలకాల జోలికి వెళ్లకపోవడం విద్యార్థులకు తేలికైంది.

కాన్సెప్ట్ ఉన్న వారికే ఈజీ

సబ్జెక్టుపై పట్టు ఉన్నవారికే ఈసారి జేఈఈ మెయిన్ తేలికగా ఉందని చెప్పాలి. మొత్తంగా పేపర్ మధ్యస్థమని విశ్లేషించాలి. అయితే, ఫిజిక్స్ మాత్రం ఈసారి విద్యార్థులను ఆడుకుందనేది వాస్తవం. కెమిస్ట్రీలో టిపికల్ ప్రశ్నలు లేకపోవడం విశేషం. లోతుగా సబ్జెక్టును విశ్లేషించే ఎన్‌సీఈఆర్‌టీ సిలబస్ నుంచి ప్రశ్నలు రావడం వల్ల బట్టీతో పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు గందరగోళానికి గురయ్యే వీలుంది.

– ఎంఎస్‌రావు, జేఈఈ శిక్షణ నిపుణుడు

క్లుప్తంగా...

నేటి నుంచి విజయవాడలో 'ఏపీఈఆర్సీ' బహిరంగ విచారణ

సాక్షి, అమరావతి: విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం వేదికగా డిస్కంలు సమర్పించిన ఆదాయ, అవసరాల నివేదికపై గురు, శుక్రవారాల్లో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ) బహిరంగ విచారణ చేపట్టనుంది. 2026–27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఏపీఈపీడీసీఎల్, ఏపీసీపీడీసీఎల్, ఏపీఎస్పీడీసీఎల్ (డిస్కం)లు సమర్పించిన ఆదాయ, అవసరాల నివేదిక (ఆగ్రిగేట్ రెవెన్యూ రిక్వైర్‌మెంట్–ఏఆర్ఆర్), టారిఫ్‌లపై ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తారు. ప్రతి రోజూ ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1:30 వరకూ వ్యక్తిగతంగా, అలాగే మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ వీడియో కాన్ఫరెన్స్(ఆన్‌లైన్) ద్వారా ప్రజల అభిప్రాయాలు, ఫిర్యాదులు స్వీకరిస్తారు. ఏపీఈఆర్సీ చైర్మన్ పీవీఆర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగే ఈ బహిరంగ విచారణను ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు. ఏపీఈఆర్సీ వెబ్‌సైట్ ద్వారా లైవ్ లింక్ పొందవచ్చు.

ప్రతీ వెయ్యి మంది శిశువుల్లో 19 మంది మృతి

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో జన్మిస్తున్న ప్రతీ వెయ్యి మంది శిశువుల్లో 19 మంది కన్నుమూస్తున్నారని వైద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఆ 19 మందిలో 16 మంది 28 రోజుల్లోపే మృత్యువాత పడుతున్నారని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో ప్రతీ వెయ్యి మంది శిశువుల్లో 25 మంది ప్రాణాలు విడుస్తుండగా, వారిలో 19 మంది 28 రోజుల్లోపే మరణిస్తున్నారన్నారు. రాష్ట్రంలో మాతా, శిశు మరణాలను కట్టడి చేయడానికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తున్నామన్నారు. 28 రోజుల్లోపు సంభవించే మరణాల నియంత్రణపై దృష్టి పెట్టామన్నారు.

పత్తికి మద్దతు ధర అమలులో సర్కారు విఫలం

ఏఐకేఎఫ్ జాతీయ కార్యదర్శి మోర్తాల చందర్‌రావు

సీసీఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ నీరజ్ కుమార్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఏఐకేఎఫ్ ప్రతినిధి బృందం

కొరిటెపాడు(గుంటూరు): పత్తి పంటకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాలుకు రూ.8,110 అందేలా చర్యలు తీసుకోవడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అఖిల భారత కిసాన్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి మోర్తాల చందర్‌రావు విమర్శించారు. ఏఐకేఎఫ్ ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం బుధవారం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) డిప్యూటీ జనరల్ మేనేజర్ నీరజ్‌కుమార్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా చందర్‌రావు మాట్లాడుతూ ఇటీవల కర్నూలు జిల్లాలోని ఆదోని వ్యవసాయ మార్కెట్‌ను, గుంటూరు జిల్లాలో సీసీఐ పత్తి కొనుగోలు చేస్తున్న జిన్నింగ్ మిల్లులను సందర్శించిన తమ ప్రతినిధి బృందానికి రైతులు పలు సమస్యలు వివరించారని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర సగం మంది రైతులకు కూడా దక్కడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పత్తిని అన్ని వ్యవసాయ మార్కెట్ యార్డుల్లోనూ సీసీఐ కొనుగోలు చేసే అవకాశం కల్పించాలని కోరారు. వంద శాతం పత్తిని కొనాలని, రైతులకు చెల్లింపులనూ వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.

జీఎస్టీ అప్పిలేట్ ట్రిబ్యునల్ ప్రారంభం

సాక్షి, అమరావతి: వస్తు సేవల పన్ను వివాదాలను పరిష్కరించే జీఎస్టీ అప్పిలేట్ ట్రిబ్యునల్ (జిస్టాట్) రాష్ట్రంలో అందుబాటులోకి వచ్చింది. విజయవాడ బృందావన్ కాలనీలో ఏర్పాటు చేసిన ట్రిబ్యునల్‌ను జీస్టాట్ జ్యుడీషియల్ సభ్యులు భాస్కర్ రెడ్డి వేమిరెడ్డి బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం జీస్టాట్ కార్యాలయంలో ఉన్నతాధికారుల సమక్షంలో ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా భాస్కరరెడ్డి మాట్లాడుతూ.. జీస్టాట్ బెంచ్ తాత్కాలికంగా విజయవాడ నుంచి పనిచేస్తుందన్నారు. వస్తు సేవల పన్ను వివాదాల పరిష్కారానికి సంబంధించి దేశంలో అత్యున్నత అప్పిలేట్ సంస్థ జీస్టాట్ అని, జీఎస్టీ అధికారులు జారీ చేసిన ఆదేశాలపై అప్పీల్ చేసుకోవడానికి పన్ను చెల్లింపుదారులకు ఇది ఒక సమర్థవంతమైన వేదికగా నిలుస్తుందన్నారు. ఈ ట్రిబ్యునల్ సత్వర న్యాయాన్ని అందిస్తుందని, అప్పీళ్ల దాఖలు, పత్రాల సమర్పణ, కేసుల ట్రాకింగ్ కోసం ఆన్‌లైన్ సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. సెంట్రల్ జీఎస్టీ కమిషనర్ సుజిత్ మల్లిక్ మాట్లాడుతూ..సివిల్ కోర్టు తరహాలోనే పనిచేసే జిస్టాట్‌కు.. కేసులను ధృవీకరించే, సవరించే, రద్దు చేసే లేదా రిమాండ్ చేసే అధికారాలు ఉన్నాయన్నారు. ఇది అసెస్‌మెంట్, జరిమానాలు, రిఫండ్‌లు వంటి అనేక అంశాలకు సంబంధించిన కేసులను విచారిస్తుందన్నారు. తద్వారా హైకోర్టుపై భారాన్ని తగ్గించవచ్చునని అభిప్రాయపడ్డారు.

జనాభా ఆధారిత యూనిట్ విధానంలో పార్టీ కమిటీలు

- 2,500 కంటే ఎక్కువ జనాభా ఉంటే ప్రతి సచివాలయ పరిధి ఒక ప్రత్యేక యూనిట్
- వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి

సాక్షి, అమరావతి: వైఎస్సార్‌సీపీ కమిటీల నిర్మాణంలో ఇకపై జనాభా ఆధారిత యూనిట్ విధానం అనుసరించాలని వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి సూచించారు. మున్సిపల్ వార్డు, కార్పొరేషన్ డివిజన్, పంచాయతీ పరిధిలో 2,500 కంటే ఎక్కువ జనాభా ఉన్న సందర్భాల్లో ఆ పరిధిలోని ప్రతి సచివాలయ పరిధిని ఒక ప్రత్యేక యూనిట్‌గా తీసుకోవాలని.. ఆ యూనిట్‌కు ఒక కోర్ కమిటీ, ఏడు అనుబంధ విభాగాల కమిటీలు ఏర్పాటుచేయాలని ఆయన చెప్పారు. వైఎస్సార్‌సీపీ టాస్క్‌ఫోర్స్ సభ్యులు, పార్లమెంట్ పరిశీలకులతో బుధవారం సజ్జల జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ మార్పుతో పార్టీ సంస్థాగత బలాన్ని కిందిస్థాయిలో మరింత పటిష్టం చేయడం, కార్యకర్తలకు స్పష్టమైన బాధ్యతలు, మెరుగైన సమన్వయం కల్పించడం, ప్రజలతో ప్రత్యక్ష సంబంధాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకెళ్లాలని చెప్పారు. పార్టీ టెక్నికల్ టీం అవసరమైన మ్యాపింగ్, డిజిటల్ సపోర్ట్ అందిస్తూ కమిటీల డిజిటలైజేషన్ ప్రక్రియ సజావుగా సాగేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ యూనిట్ విధానం పట్టణ ప్రాంతాలైన మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, మేజర్ పంచాయతీలకు వర్తిస్తుందని సజ్జల చెప్పారు. పార్టీ కేంద్ర కార్యాలయం ఇన్‌చార్జ్ లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ.. ఈనెల 25లోగా కమిటీల నిర్మాణానికి సంబంధించిన పూర్తి సమాచారం కేంద్ర కార్యాలయానికి పంపాలన్నారు. ఉగాది రోజు పార్టీ కేడర్‌కు ఐడీ కార్డులు అందించే ఆలోచనలో ఉన్నందున నాయకులంతా సమన్వయంతో పనిచేయాలని కోరారు.

మల్లయ్య కొండను కాపాడుకుంటాం

- మైనింగ్ నుంచి కాపాడింది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే
- దోచుకునేందుకు గుట్టుగా టెండర్లు నిర్వహిస్తారా?
- ఎంపీ పీవీ మిథున్‌రెడ్డి

మదనపల్లె: అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లెలోని మల్లయ్య కొండల్లో ఇనుప ఖనిజం కోసం ఎవరు ప్రయత్నించినా అడ్డుకుని ఆ కొండలను కాపాడుకుంటామని వైఎస్సార్‌సీపీ లోక్‌సభాపక్ష నేత, ఎంపీ పీవీ మిథున్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఆయన ఇక్కడ మాట్లాడుతూ.. మల్లయ్యకొండను కొల్లగొట్టేందుకు కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాల్లో ఎన్నో ప్రయత్నాలు జరిగాయని చెప్పారు. అప్పటి ప్రభుత్వాలు కొండల్లోని ఖనిజ సంపదను దోచుకునేందుకు ప్రైవేటు సంస్థలకు పరిశోధనల పేరుతో కట్టబెట్టేలా చర్యలు తీసుకున్నారని అన్నారు. సాధుకొండ, ఇనుము కొండల్లో నిక్షిప్తమైన ఖనిజ సంపద జోలికి ఎవరూ రాకుండా కాపాడింది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మాత్రమేనని తెలిపారు. వైఎస్ జగన్ ప్రభుత్వంలో అటవీ, గనుల శాఖల మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మైనింగ్ జోలికి ఎవ్వరూ రాకుండా కొండలను కాపాడారని అన్నారు. భక్తుల మనోభావాలకు ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా మైనింగ్ మాట వినపడకుండా చేశారన్నారు. మల్లయ్యకొండను అభివృద్ధి చేసిన ఘనత వైఎస్ జగన్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. శివయ్య భక్తుల మనోభావాలను, ఆందోళనను పట్టించుకోకుండా చంద్రబాబు సర్కారు కాంపోజిట్ లైసెన్స్ జారీకి ఎలా టెండర్లు నిర్వహిస్తుందని నిలదీశారు. ప్రజలు, భక్తుల అభిప్రాయాలకంటే ఖనిజ సంపద దోచుకోవడమే ముఖ్యమా అని ప్రశ్నించారు. అయినవారికి లైసెన్సు కట్టబెట్టి దోచుకోవడం కోసమే టెండర్ల ప్రక్రియ గుట్టుగా నిర్వహించారని అన్నారు. చంద్రబాబు సర్కారు మైనింగ్ చర్యలు, ఆలోచనను విరమించుకోవాలని, లేనిపక్షంలో మల్లయ్య కొండలను కాపాడుకునేందుకు సిద్ధంగా ఉంటామని స్పష్టం చేశారు.

పెట్టుబడులకు దావోస్ వేదిక

- ఫిబ్రవరి 15 తర్వాత మిట్టల్ స్టీల్‌కు శంకుస్థాపన
- దావోస్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



సాక్షి, అమరావతి: పెట్టుబడులు ఆకర్షించడంతో పాటు వివిధ రంగాల్లో నూతన పరిణామాలను గమనించడానికి దావోస్ అద్భుతమైన వేదికని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో భాగంగా మూడోరోజు ఆయన అంతర్జాతీయ మీడియాతో మాట్లాడుతూ.. గతంలో ఉమ్మడి ఏపీని, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌ను బ్రాండింగ్ చేసేందుకు తాను వరల్డ్ ఎకనామిక్ ఫోరంను ఉపయోగించుకున్నట్లు చెప్పారు. అభివృద్ధిలో సింగపూర్ మాజీ అధ్యక్షుడు లీక్వాన్యూ, మలేసియా మాజీ అధ్యక్షుడు మహతీర్ తనకు స్ఫూర్తిగా నిలుస్తారన్నారు.

అనకాపల్లి స్టీల్‌ప్లాంట్‌కు వేగంగా అనుమతులు సాధిస్తాం

అనంతరం.. ఆర్సెలర్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మీ మిట్టల్‌తో భేటీ అయిన చంద్రబాబు ఫిబ్రవరి 15లోగా అన్ని అనుమతులు సాధించి అనకాపల్లి ఉక్కు ప్లాంట్ నిర్మాణ పనులు ప్రారంభిస్తామని హామీనిచ్చారు. ఇందుకోసం అవసరమైతే ఢిల్లీ వెళ్లి కేంద్రం నుంచి త్వరితగతిన అనుమతులు మంజూరు చేయించాల్సిందిగా మంత్రులు లోకేశ్, టీజీ భరత్‌లను ఆదేశించారు. విశాఖ మధురవాడ ఐటీ సెజ్‌లో ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రం ఏర్పాటుకు ముందుకు రావాల్సిందిగా లిబో ఏఐ అకాడమీ వ్యవస్థాపకులు, ఎగ్జిక్యూటివ్ చైర్మన్ రాజ్ వట్టికూటిని కోరారు. ఆతిథ్య రంగంలో రాష్ట్రంలో అనేక పెట్టుబడి అవకాశాలున్నాయని వీటిని వినియోగించుకోవాల్సిందిగా తమారా లీజర్ సీఈఓ సృష్టి శిబులాల్‌ను సీఎం కోరారు.

బాబు దావోస్ పర్యటన అట్టర్‌ఫ్లాప్

- ప్రచారం ఫుల్.. పెట్టుబడులు నిల్
- మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజానాథ్

సాక్షి,అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు దావోస్ పర్యటన అట్టర్‌ఫ్లాప్ అయిందని వైఎస్సార్‌సీపీ పీఏసీ సభ్యుడు, మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజానాథ్ అన్నారు. దావోస్‌కు వెళ్లిన ప్రతిసారీ బాబు లక్షల కోట్ల పెట్టుబడులు, లక్షలాది ఉద్యోగాలు వస్తున్నాయని ఊదరగొట్టడం తప్ప, వాటిలో ఏ ఒక్కటీ రాష్ట్రంలో కనిపించడం లేదని ఆక్షేపించారు. పెట్టుబడులు నిల్, ప్రచారం ఫుల్‌గా దావోస్ పర్యటన మారిందని ఎద్దేవా చేశారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం శైలజానాథ్ మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు, లోకేశ్ వ్యక్తిగత ప్రచారం కోసమే విదేశీ పర్యటనలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రజల సొమ్ముతో విదేశాలకు వెళ్లి అబద్ధపు ఒప్పందాలు, అసాధ్యమైన ఉద్యోగాల ప్రకటనలతో రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టడం వారు మానుకోవాలని హెచ్చరించారు. నిజంగా పెట్టుబడులు వచ్చాయంటే వాటి వివరాలు, ఉద్యోగాల గణాంకాలను ప్రభుత్వం బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. భాగస్వామ్య సదస్సులంటూ హడావుడి చేస్తున్న చంద్రబాబు ఆ సదస్సుల్లో ఎంవోయూలకు వాడిన ఇంకు ఖర్చైనా తిరిగొచ్చిందో లేదో చెప్పాలని ప్రశ్నించారు. విశాఖలో భూములను కేక్ ముక్కలుగా చేసి ఎకరాలకు ఎకరాలు కారుచౌకగా ఊరూపేరూ లేని సంస్థలకు చంద్రబాబు ప్రభుత్వం కట్టబెడుతోందని మండిపడ్డారు. చంద్రబాబు ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలి ప్రజాధనంతో జల్సాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. పెట్టుబడుల ఆకర్షణలో, ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధిలో వైఎస్ జగనే బెస్ట్ సీఎం అని 2023 గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సదస్సులో వచ్చిన పెట్టుబడుల గణాంకాలు వివరిస్తూ శైలజానాథ్ కితాబిచ్చారు.

ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు

శంషాబాద్ విమానాశ్రయం ప్రహరీ వద్ద తనిఖీలు చేస్తున్న భద్రతాధికారులు

శంషాబాద్: అండమాన్ నికోబార్ దీవుల్లోని పోర్ట్‌బ్లెయిర్ నుంచి హైదరాబాద్‌కు చేరుకోబోయే ఇండిగో విమానాన్ని బాంబుతో పేల్చి వేయనున్నట్లు రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం కస్టమర్ సపోర్ట్‌కు వచ్చిన మెయిల్ కలకలం రేపింది. బుధవారం ఉదయం పోర్ట్‌బ్లెయిర్ నుంచి బయల్దేరిన ఇండిగో విమానం 6ఈ 6306 శంషాబాద్ విమానాశ్రయంలో మధ్యాహ్నం 12.30 గంటలకు ల్యాండ్ కావాల్సి ఉంది. సమయానికి రెండు గంటల ముందు మెయిల్ రావడంతో అధికారులు వెంటనే బాంబు థ్రెట్ అసెస్‌మెంట్ కమిటీ వేసి విస్తృతంగా తనిఖీలు చేశారు. 12.30 గంటలకు శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ల్యాండైన విమానాన్ని వెంటనే నిర్మానుష్య ప్రాంతానికి తరలించి క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. బాంబు లేదని తేల్చుకుని ఊపిరి పీల్చుకున్నారు. భద్రతాధికారుల ఫిర్యాదు మేరకు ఆర్‌జీఐఏ ఔట్‌పోస్టు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా, గణతంత్ర దిన వేడుకల్లో భాగంగా శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో హైఅలర్ట్ ప్రకటించారు. అంతర్గత భద్రతతో పాటు విమానాశ్రయం ప్రహరీ చుట్టూ కూడా అణువణువునా పరిశీలిస్తున్నారు. డిపార్చర్, అరైవల్ టెర్మినళ్లతో పాటు రోటరీల వద్ద భద్రతను ఏర్పాటు చేశారు. పాస్‌ల జారీ తదితర అంశాలపై కూడా ఆంక్షలు విధించారు.

ఉచిత పంటల బీమా అమలు చేయాలి

వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి

సాక్షి, అమరావతి: వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో రైతులకు ఎంతో ఉపయోగపడిన ఉచిత పంటల బీమా పథకాన్ని చంద్రబాబు ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి (వ్యవసాయం, రైతుసంక్షేమం) ఎం.వి.ఎస్.నాగిరెడ్డి విమర్శించారు. రైతులు నేరుగా ప్రీమియం కట్టుకునేందుకు కూడా అవకాశం లేకుండా చేస్తున్నారని చెప్పారు. ఉచిత పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆయన బుధవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. పొరుగు రాష్ట్రమైన తెలంగాణతో పోల్చినా, జాతీయస్థాయిలో చూసినా రాష్ట్రంలో వరి దిగుబడులు భారీగా పడిపోతున్నాయని తెలిపారు. ఇలాంటి కష్ట సమయంలో రైతులకు మేలుచేసే ఉచిత పంటల బీమా పథకాన్ని చంద్రబాబు ప్రభుత్వం అమలు చేయడం లేదని విమర్శించారు. సాగుచేసే ప్రతి రైతుకు ఉచిత పంటల బీమా అందిస్తామని ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చిన తరువాత వైఎస్ జగన్ పక్కాగా అమలు చేశారని గుర్తుచేశారు. నాడు ప్రభుత్వమే పూర్తి ప్రీమియం చెల్లించి ఉచిత పంటల బీమా అమలు చేయడం ద్వారా.. ఆ ఐదేళ్లలో రైతులకు రూ.7,802 కోట్ల మేరకు పరిహారం అందిందని చెప్పారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలోనే తొలిసారి రైతుల ఉచిత బీమాను రద్దు చేసేశారని తెలిపారు. అన్నదాతలు నష్టపోకుండా ఉచిత పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలో సాగు కూడా తగ్గిపోతోందని కేంద్ర నివేదికల ద్వారా వెల్లడైందని ఆయన చెప్పారు.

9 ప్రభుత్వాస్పత్రుల్లోనే అవయవ మార్పిడి కేంద్రాలున్నాయా..?

- మిగిలిన వాటిని ఓటీసీలుగా ఎందుకు గుర్తించడం లేదు?
- పూర్తి వివరాలు సమర్పించాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

సాక్షి, అమరావతి: అవయవ మార్పిడి కేంద్రాలు (ఓటీసీ) రాష్ట్రంలో కేవలం తొమ్మిది ప్రభుత్వాస్పత్రుల్లో మాత్రమే ఉండడంపై హైకోర్టు తీవ్ర విస్మయం వ్యక్తం చేసింది. రాష్ట్రంలోని ప్రభుత్వాస్పత్రుల్లో నిపుణులైన డాక్టర్లు, మౌలిక సదుపాయాలు ఉన్నప్పటికీ అన్ని ఆస్పత్రుల్లో ఎందుకు ఓటీసీలు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించింది. ప్రభుత్వాస్పత్రులు ఓటీసీలుగా మారేందుకు ఎందుకు ముందుకు రావడం లేదని కూడా ప్రశ్నించింది. ప్రస్తుతం ఉన్న 9 ఓటీసీలు సైతం కొన్ని ప్రాంతాలకే పరిమితమయ్యాయని గుర్తు చేసింది. జిల్లా కేంద్రాల్లో ఓటీసీలు ఉండడం వల్ల రోగులకు సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపింది. కేవలం తొమ్మిది ప్రభుత్వాస్పత్రుల్లో మాత్రమే ఓటీసీలు ఎందుకున్నాయి? మిగిలిన ఆస్పత్రుల్లో ఎందుకు లేవు? ఇందుకు గల కారణాలు, ఏయే ఆస్పత్రులను ఓటీసీలుగా మార్చేందుకు ఆస్కారం ఉంది? తదితర వివరాలతో సమగ్ర అఫిడవిట్‌ను తమ ముందుంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను ఏప్రిల్ 1కి వాయిదా వేసింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, న్యాయమూర్తి జస్టిస్ చల్లా గుణరంజన్ ధర్మాసనం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని వందల పడకలున్న అన్ని ప్రభుత్వాస్పత్రులకు అవయవ మార్పిడి కేంద్రాల హోదానిచ్చేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ స్వచ్ఛంద సంస్థ గరీబ్ గైడ్ అధ్యక్షురాలు జి.భార్గవి హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాజ్యంపై ఇటీవల సీజే ధర్మాసనం విచారణ జరిపింది.

ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలు అరెస్ట్

పారిశ్రామిక ప్రోత్సాహకాల కోసం ఏపీఐఐసీ ఎదుట ధర్నా

సాక్షి, అమరావతి/మంగళగిరి టౌన్ : ఎప్పటికప్పుడు పారిశ్రామిక ప్రోత్సాహకాలు విడుదల చేస్తామని, ఇందుకోసం ఎస్క్రో ఖాతాలను తెరుస్తామని ఎన్నికలకు ముందు ఆర్భాటంగా ప్రచారం చేసిన చంద్రబాబు.. అధికారంలోకి రాగానే అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. 'అయ్యా.. మా ప్రోత్సాహకాలు తక్షణం విడుదల చేయండి' అంటూ కొన్ని నెలలుగా ధర్నాలు చేస్తున్న ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలను ఆదుకోవాల్సింది పోయి.. ఏకంగా అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్లకు తరలించడం విస్తుగొలుపుతోంది. మంగళగిరిలోని ఏపీఐఐసీ కార్యాలయం వద్ద రాయితీల కోసం ధర్నా నిర్వహిస్తున్న ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలను బుధవారం పోలీసులు అరెస్టు చేశారు. సంక్రాంతికి రాయితీలు విడుదల చేస్తామని చెప్పిన చంద్రబాబు ప్రభుత్వం మాట తప్పడంతో వారు మంగళవారం నుంచి ఆందోళన కొనసాగిస్తున్నారు. ఈ ధర్నాకు వివిధ రాజకీయ పార్టీలు మద్దతు తెలపడంతో ప్రభుత్వం ఆగమేఘాలపై పెద్ద ఎత్తున పోలీసు బలగాలను పంపంచి ధర్నా శిబిరాన్ని ధ్వంసం చేసింది. ఇస్తామన్న నిధులను విడుదల చేయాలని నినాదాలు చేస్తున్న ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలను పోలీసులు బలవంతంగా అరెస్టు చేశారు. తాము శాంతియుతంగా ఆందోళన చేస్తున్నప్పటికీ తమపై పోలీసు చర్య సరికాదని వారు మండిపడ్డారు. మహిళా పారిశ్రామికవేత్తలు బిగ్గరగా ఏడుస్తున్నప్పటికీ, బలవంతంగా వాహనాలలో ఎక్కించి మంగళగిరి, తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లకు తరలించారు. జేఏసీ రాష్ట్ర నాయకులు అనారు బాబు, రాజశేఖర్, పిన మాల నాగ కుమార్, సత్యనారాయణమ్మ, నాగలక్ష్మి, బిందు, త్రిమూర్తులు, చిన్న మౌలాలి, సత్యానందం తదితరులు పోలీసులకు ఎంత సర్ది చెప్పినప్పటికీ వినిపించుకోలేదు. భోజనం చేసే అవకాశం ఇవ్వకుండా, మహిళలను వాష్‌రూమ్‌లకు వెళ్లనీయకుండా అడ్డుకోవడం సబబు కాదని ఈ సందర్భంగా వారు మండిపడ్డారు. కాగా, అరెస్టు చేసిన ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలను వివిధ పార్టీల నేతలు ఆయా పోలీస్‌స్టేషన్లకు వెళ్లి పరామర్శించారు.

మహిళా పారిశ్రామికవేత్తలను బలవంతంగా తీసుకువెళుతున్న మహిళా పోలీసులు

రూ.60 కోట్లు విడుదల చేశామంటూ ప్రకటన

ధర్నా నేపథ్యంలో ఎంఎస్ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ రూ.60 కోట్లు విడుదల చేశామంటూ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. అయితే బుధవారం రాత్రి వరకు ఏ ఒక్కరి ఖాతాలో ఒక్క రూపాయి కూడా జమ కాలేదని ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తల ఐక్య కార్యాచరణ కమిటీ స్పష్టం చేసింది. మొత్తం బకాయిలు విడుదల చేసేంత వరకు ధర్నాను కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.

స్వేచ్ఛ అనేది ఒకరిచ్చే బహుమతి కాదు.
త్యాగం, పోరాటం ద్వారా సాధించుకోవలసినది.
- నేతాజీ సుభాష్ చంద్రబోస్

సాక్షి
గురువారం, 22 జనవరి 2026

మళ్లీ గవర్నర్ల పంచాయతీ!

జవాబుదారీతనం కొరవడినచోట ఇష్టారాజ్యం నెలకొంటుంది. సాక్షాత్తూ సర్వోన్నత న్యాయస్థానమే చెప్పినా సమస్య ఎప్పటిలానే మిగులుతుంది. వార్తల్లో వ్యక్తులుగా ఉండాలనుకుంటారో, ప్రజలెన్నుకున్న ప్రభుత్వాలను తిప్పలు పెట్టాలనుకుంటారో... కొందరు గవర్నర్ల తీరు మాత్రం మారడం లేదు. తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి, కేరళ గవర్నర్ రాజేంద్ర అర్లేకర్ మంగళవారం కొత్త తగువులు తీసుకొచ్చారు. అసెంబ్లీ సమావేశాల ప్రారంభంలో చేయాల్సిన ప్రసంగాన్ని కాదని రవి వాకౌట్ చేస్తే, కేంద్రాన్ని విమర్శించే ప్రస్తావనలున్న భాగాలను అర్లేకర్ చదవకుండా వదిలిపెట్టారు. రవి వివాదాలకు కొత్తగాదు. ప్రభుత్వం పంపిన పది బిల్లుల్ని దీర్ఘకాలం సమ్మతి తెలపకుండా, అలాగని అభ్యంతరాలేమిటో చెప్పకుండా తన దగ్గరే ఉంచుకున్న ఘనుడాయన. అందులో 2020 నాటి బిల్లు కూడా ఉంది! అందుకే రవి తీరును నిరుడు సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పు బట్టింది. బిల్లుపై నిర్ణీత వ్యవధిలో గవర్నర్ ఏ మాటా చెప్పనిపక్షంలో దాన్ని ఆమోదించినట్టుగా భావించాలని కూడా తీర్పునిచ్చింది. రాష్ట్రపతి పరిశీలనకు పంపదల్చుకున్న బిల్లుల్ని గరిష్ఠంగా మూడు నెలలు మించి తమవద్ద ఉంచుకోరాదని, పునఃపరిశీలన కొచ్చిన బిల్లునైతే వెంటనే లేదా గరిష్ఠంగా నెలరోజుల్లోపల సమ్మతి తెలపాలని ధర్మాసనం తెలిపింది. అటు తర్వాత రాష్ట్రపతికిచ్చిన సలహాపూర్వక అభిప్రాయంలో బిల్లును 'ఆమోదించినట్టుగానే పరిగణించాల'న్న భావన సరికాదని మరో ధర్మాసనం తెలిపింది. కానీ అందులో సైతం 'దీర్ఘకాలం బిల్లును పెండింగ్‌లో ఉంచటం' సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీయటమేనని స్పష్టం చేసింది.

గవర్నర్ల వ్యవస్థ ఆది నుంచీ వివాదాస్పదమే. స్వర్గీయ ఎన్టీ రామారావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ విషయంలో విపక్షాలను కూడగట్టి కేంద్రంపై రణభేరి మోగించారు. రాజకీయాలకు అతీతంగా ఆ వ్యవస్థ మనుగడ సాగించలేకపోవటం ప్రజాస్వామ్య వ్యవస్థకు శాపంగా పరిణమించింది. రాజ్యాంగ నిర్ణాయక సభలో గవర్నర్ వ్యవస్థకు సంబంధించిన అధికరణాలపై జరిగిన చర్చ సందర్భంగా పలువురు సభ్యులు కేంద్రం నామినేట్ చేస్తే వచ్చే గవర్నర్‌కూ, రాష్ట్ర ప్రభుత్వానికీ అనవసర ఘర్షణలు ఏర్పడతాయని అభిప్రాయపడ్డారు. అయితే గవర్నర్‌గా వచ్చేవారు రాజ్యాంగపరిధిలో తమంత తాము నిర్వర్తించే కర్తవ్యాలు ఏమీ ఉండబోవనీ, రాష్ట్ర కేబినెట్ సలహా మేరకే వారు పనిచేస్తారనీ రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వారికి నచ్చజెప్పారు. ఇన్ని దశాబ్దాలు గడిచాక ఇప్పుడు జరుగుతున్నదేమిటి?

వాకౌట్ చేయటానికి రవి చెబుతున్న కారణాలు సహేతుకమైనవి కాదు. సమావేశాలను తమిళ రాష్ట్రగీతంతో మొదలుపెట్టి గవర్నర్ ప్రసంగం పూర్తయ్యాక చివరగా జాతీయగీతాలాపన ఉంటుందని ప్రభుత్వం చెప్పినా ఆయనకు రుచించలేదు. ఇతరేతర ఆరోపణలు రాజకీయ స్వభావం ఉన్నవి. వాటిని ఎటూ ప్రజాక్షేత్రంలో విపక్షాలు లేవనెత్తుతాయి. ఎన్నికల సమయంలో జనం తీర్పునిస్తారు. ఆ విషయంలో గవర్నర్‌గా రవి ఆత్రపడాల్సిన అవసరం లేదు. ప్రభుత్వం రాజ్యాంగ ధిక్కరణకు పాల్పడిందని ఆరోపించే ముందు గవర్నర్‌గా తన నిర్వాకమేమిటో ఆయన సమీక్షించుకోవద్దా? బిల్లుల్ని దీర్ఘకాలం పెండింగ్‌లో ఉంచటం రాజ్యాంగ ఉల్లంఘనేనని గతంలో సుప్రీంకోర్టు చెప్పలేదా? కేరళ గవర్నర్ రాజేంద్ర తీరు సైతం అలాగే ఉంది. రాష్ట్ర కేబినెట్ ఆమోదించిన ప్రసంగపాఠంలో తనకు నచ్చని భాగాలు వదిలేయటం ఆశ్చర్యకరం.

ప్రజాస్వామ్యంలో ప్రజలెన్నుకున్న ప్రభుత్వానిదే పైచేయి కావాలి. అది రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడి, ప్రజల భద్రతకు ముప్పుగా మారితే వేరే విషయం. అలాంటపుడు కేంద్రానికి నివేదిక పంపి చర్య తీసుకోవాలని కోరవచ్చు. కానీ తమకు నచ్చని పార్టీ ఏలుబడి ఉన్నచోట చీటికీ మాటికీ రచ్చ ఏం సబబు? ఇటువంటి కీచులాటల్లో గవర్నర్‌దా... రాష్ట్ర ప్రభుత్వానిదా, ఎవరిది పైచేయి అని జనం చూడరు. మొత్తంగా వ్యవస్థ పట్లే అపనమ్మకం పెంచుకుంటారు. అందుకే హద్దులు గుర్తెరిగి ప్రవర్తించాలనీ, జవాబుదారీతనంతో వ్యవహరించాలనీ గవర్నర్లు తెలుసుకోవాలి.

గ్రహం అనుగ్రహం

శ్రీ విశ్వావసునామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు మాఘ మాసం, **తిథి:** శు.చవితి రా.1.35 వరకు, తదుపరి పంచమి, **నక్షత్రం:** శతభిషం ప.2.17 వరకు, తదుపరి పూర్వాభాద్ర, **వర్జ్యం:** రా.8.36 నుండి 10.11 వరకు, **దుర్ముహూర్తం:** ఉ.10.21 నుండి 11.05 వరకు, తదుపరి ప.2.48 నుండి 3.32 వరకు, **అమృత ఘడియలు:** లేవు.

సూర్యోదయం : 6.38
సూర్యాస్తమయం: 5.45
రాహుకాలం : ప.1.30 నుండి 3.00 వరకు
యమగండం : ఉ.6.00 నుండి 7.30 వరకు

సోషల్ టాక్

లెక్క లెక్కే!

నా వ్యక్తిగత ఆర్థిక స్థితిని వెల్లడించే నివేదికలను చదవటం నాకు ఆసక్తికరంగా ఉంటుంది. దాని గురించి ప్రజలు మాట్లాడినప్పుడు నాకెంతో సంతోషంగా ఉంటుంది. ఆ ఘనత నా పార్టీ (సీపీఐ-ఎం)కి దక్కుతుంది. పార్టీ ఈ సంస్కృతిని నాలో నింపింది.

– మాణిక్ సర్కార్, త్రిపుర మాజీ సీఎం

కంటెంట్

మీరు ఇన్‌ఫ్లుయెన్సర్ అవాలని అనుకుంటున్నారా? అయితే మీరు ఇన్‌ఫ్లుయెన్సర్‌గా మీ కెరీర్‌ని ప్రారంభించకండి. ఎవరి సలహాలూ తీసుకోకండి. మిమ్మల్ని సంతోషపెట్టే కంటెంట్ మాత్రం ఇస్తూ పోండి. ఆ తర్వాత ప్రజలే మిమ్మల్ని ఇన్‌ఫ్లుయెన్సర్‌గా గుర్తిస్తారు.

– భువన్ బామ్, యూట్యూబర్

పరిపూర్ణత

ఒక పని చేయటం మన ధర్మం అయినప్పుడు దానిని మనస్ఫూర్తిగా పాటించాలి. నేను నా దర్శకుడికి నా పాత్రను పరిపూర్ణంగా సమర్పించుకుంటాను. నీ సన్నివేశాలు, నీ సంభాషణలు దిద్దుకునేలా ఉండకూడదు కనుక, నీ ప్రతి క్షణమూ బాధ్యతతో కూడినదే!

– అశ్వినీ కల్సేకర్, నటి

అంచనా

ఆర్థిక వ్యాపారంలో నిలదొక్కుకోవాలంటే ఎప్పుడు ప్రారంభించాలి, ఎప్పుడు నిష్క్రమించాలి అనే విషయమై 'కచ్చితమైన అంచనా' ఉండాలి. కొత్త సమస్యలకు పాత పరిష్కారాలు పనికి రావని గుర్తించాలి. ఆటలో మారుతున్న నియమాలపై ఒక కన్నేసి ఉంచాలి.

– భానూ బవేజా, యు.బి.ఎస్. చీఫ్ స్ట్రాటజిస్ట్

వరం

నేనెప్పుడూ సంగీత విద్యను అభ్యసించలేదు. బహుశా అదే నా వరం అనుకుంటాను! నియమాలు తెలియకపోవటంతో నేను నా సొంత ధ్వనిని కనుగొనగలిగాను. తెలియనితనంలో ఒక అందం ఉంటుంది. అది మిమ్మల్ని సజీవంగా ఉంచుతుంది.

– శంతనూ మొయిత్రా, స్వరకర్త

పని-జీవితం

పనిలో పడిపోవటం, జీవితంలో ఎదగటం... రెండూ మంచి విషయాలు. మీరెంతైనా ఎదుగుతూ ఉండండి. కానీ, మీరు ఇంటికి తిరిగి రావటం కోసం ఎవరో ఒకరు వేచి ఉంటారని మాత్రం మరువకండి. పనే జీవితం కాదు. అది జీవితాన్ని నిలబెట్టేది మాత్రమే!

– కిరణ్ అయిధి, 'జునావిష్' ఫౌండర్

వ్యూహం అమలు తీరు ఇదేనా?

అభిప్రాయం

టంకశాల అశోక్

అమెరికా గత నవంబర్‌లో ప్రకటించిన 'జాతీయ భద్రతా వ్యూహ' పత్రాన్ని చదివిన వారికి, ఆ తర్వాత నుంచి అధ్యక్షుడు ట్రంప్ వ్యవహరిస్తున్న తీరును గమనించినప్పుడు, ఆ వ్యూహాన్ని అమలు పరచవలసింది ఇట్లాగేనా అనే సందేహం కలుగుతుంది. 'మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్' (మాగా) అనే లక్ష్యంతో రూపొందించిన ఆ సమగ్ర వ్యూహం అమలులో చాకచక్యమైన దౌత్య నైపుణ్యాన్ని, ఓర్పును ప్రదర్శించాలి. అమెరికా ఆధిపత్యానికి 21వ శతాబ్దం ఆరంభం నుంచి అనేక సవాళ్లు ఎదురవుతున్న స్థితిలో, తమ దేశాన్ని 'తిరిగి గొప్పదిగా' చేయదలచుకునే నాయకత్వం అటువంటి నీతిని అనుసరించని పక్షంలో, ఉన్న సవాళ్ల పరిష్కారం కాకపోగా కొత్తవి తలెత్తక తప్పదు.

ట్రంప్ చాణక్యనీతికి బదులు ధూర్తనీతికి పాల్పడుతున్నందున ప్రస్తుతం జరుగుతున్నది అదే. అందుకు వెనిజులా, గ్రీన్‌ల్యాండ్, యూరప్, కెనడా, ఇండియా వంటి కొన్ని ఉదాహరణలను గమనించినా, ఆయన నాయకత్వాన అమెరికా 'తిరిగి గొప్పది' కావటం అట్లుంచి మరింత వేగంగా తన గొప్పతనాన్ని కోల్పోక తప్పదనే అభిప్రాయం కలుగుతుంది. గ్రీన్‌ల్యాండ్‌కు సంబంధించి జరుగుతున్నది ప్రపంచాన్ని ఆశ్చర్యపరచటం అట్లుంచి, అమెరికా మిత్ర ప్రపంచంలోనే కల్లోలాన్ని సృష్టిస్తున్నది. చివరకు విషయం ఎటు తేలినా, ఆ మిత్ర ప్రపంచంతో పాటు తక్కిన ప్రపంచం దృష్టిలోనూ ట్రంప్ పట్ల విశ్వసనీయత మాత్రం తీవ్రంగా దెబ్బతింటున్నది. ఒక వ్యూహం విజయవంతం కావాలంటే కేవలం అమెరికాకు గల ఆర్థిక బలం, మార్కెట్ బలం, సైనిక బలం చాలవు. వాటితో పాటు శాస్త్ర, సాంకేతిక బలం ఉండి కూడా గత పాతికేళ్ళుగా సవాళ్ళు పెరగటం లేదా? కనుక కావలసింది దేశాలతో విశ్వసనీయత, సత్సంబంధాలు. కేవలం బలాలను ఉపయోగించి ఇతరులను బెదిరించే కాలం గతించి పోయిందని సాక్షాత్తూ 'వ్యూహ' పత్రమే అంగీకరిస్తున్నది. అయినప్పటికీ ట్రంప్ తన తీరును మార్చుకోక పోవటం ఆశ్చర్యకరం.

మొత్తంగా వశమైతేనే...

గ్రీన్‌ల్యాండ్ విషయం ముందు చూద్దాం. యూరప్‌లోని డెన్మార్క్‌కు చెందిన ఆ ద్వీపపు రక్షణ, అక్కడి వనరులు ఆ ప్రాంతాల కోసమో, యూరప్ కోసమో అవసరమనీ, వాటిని రష్యా, చైనాల బారిన పడకుండా కాపాడాలనీ ట్రంప్ భావిస్తున్నట్లయితే, ఆ ప్రకారం గ్రీన్‌ల్యాండ్, డెన్మార్క్, యూరోపియన్ యూనియన్‌లతో చర్చలు జరిపి తగిన ఉమ్మడి విధానాన్ని రూపొందించవచ్చు. కానీ ఆయన గ్రీన్‌ల్యాండ్ భూభాగం, అక్కడి వనరులు, దాని రక్షణ 'అమెరికా ప్రయోజనాల కోసం తప్పక అవసర'మని బాహాటంగా ప్రకటిస్తున్నారు. అందుకు గ్రీన్‌ల్యాండ్, డెన్మార్క్, యూరప్‌లలో

◆ కేవలం బలాలను ఉపయోగించి ఇతరులను బెదిరించే కాలం గతించి పోయిందని సాక్షాత్తూ అమెరికా 'జాతీయ భద్రతా వ్యూహ' పత్రమే అంగీకరిస్తున్నది. అయినప్పటికీ ట్రంప్ తన తీరును మార్చుకోకపోవటం ఆశ్చర్యకరం.

తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తమవుతుండగా, 'అంగీకరిస్తారా, సైన్యాన్ని పంపమంటారా' అని భయపెట్టజూస్తున్నారు. ఒత్తిడి చేసేందుకు ఈ నెల 17న 10 శాతం సుంకాలు ప్రకటించి, వాటిని జూలై నుంచి 25 శాతానికి పెంచగలనని హెచ్చరించారు.

అమెరికాను 'తిరిగి గొప్పది' చేయగల దౌత్యనీతి, ఆర్థిక విధానం ఇవేనా అన్నది ప్రశ్న. అది కూడా 'నాటో' కూటమిలో తన సహచరులై, రాగల కాలంలో తమతో తప్పక నిలవవలసిన దేశాలంటూ 'వ్యూహ పత్రం'లో తామే ప్రకటించిన వారిపట్ల చూపవలసిన వైఖరి? వాస్తవానికి గ్రీన్‌ల్యాండ్‌లో అమెరికన్ సైనిక స్థావరాల నిర్మాణం, వాటి విస్తరణ కోసం డెన్మార్క్‌తో 1951లోనే ఒప్పందం జరిగింది. ఆ ఒప్పందపు పాఠాన్ని చూసిన వారికి, అక్కడ ఏమి చేయాలన్నా డెన్మార్క్‌తో 'సంప్రదింపులు' జరపాలనే నిబంధన తప్ప వారి 'అంగీకారం' కావాలనే షరతు కనిపించదు. అనగా అంతటి స్వేచ్ఛ అమెరికాకు ఉందని స్పష్టమవుతుంది. అమెరికన్లు అక్కడ గతంలోనే ఒక ఉపరితల స్థావరం, ఒక భూగర్భ అణుశక్తి స్థావరం నిర్మించారు కూడా! కానీ ఇవేవీ చాలవని, గ్రీన్‌ల్యాండ్ 'పూర్తిగా స్వాధీనమైతేనే దాని రక్షణకు తగిన మానసిక స్థితి' తనకు కలుగుతుందని ట్రంప్ ఆశ్చర్యకరంగా వాదిస్తున్నారు. ఆ ప్రాంతంలోని రష్యా, చైనా యుద్ధ నౌకలున్నాయని, వారు మైనింగ్ జరుపుతూ వనరులను కొల్లగొడుతున్నారనే మాటలు ఎంతమాత్రం నిజం కాదని గ్రీన్‌ల్యాండ్, డెన్మార్క్‌లు స్పష్టం చేస్తున్నా లెక్క చేయటం లేదాయన.

మిత్రులు సైతం దూరం

గ్రీన్‌ల్యాండ్ విషయం అట్లుంచి కూడా, ముఖ్యంగా చైనా సవాలు గురించి 'వ్యూహపత్రం'లో సుదీర్ఘంగా చేసిన చర్చలో, యూరప్ తిరిగి శక్తిమంతం కావటం, రష్యా–యూరప్‌ల మధ్య రాజీ, అమెరికాతో సంబంధాల అభివృద్ధి వంటి తనదైన దార్శనికతను చూపిన ట్రంప్, ఆచరణలో అందుకు తగిన దౌత్యపరిణతిని ప్రదర్శించటానికి బదులు, అంతకుముందు వలెనే, ఈ 'పత్రం' ప్రకటన తర్వాత సైతం ధూర్త దౌత్యాన్నే ప్రయోగిస్తున్నారు. ఉక్రెయిన్ యుద్ధం, సుంకాల విధింపు దరిమిలా యూరోపియన్ యూనియన్‌కు అమెరికాతో ఇప్పటికే పేచీలున్నాయి. ముఖ్యంగా వాణిజ్య వివాదాల కారణంగా వారు అమెరికా నుంచి చైనా వైపు మళ్లటం మొదలైంది. చైనాను వ్యతిరేకిస్తూ వచ్చిన కెనడా ప్రధాని మార్క్ కార్నీ... అమెరికా నమ్మదగ్గ భాగస్వామి కాదనీ, చైనా నమ్మదగ్గదనీ బహిరంగంగా ప్రకటిస్తూ, గత వారమే బీజింగ్‌కు వెళ్లి భారీ వాణిజ్య ఒప్పందాలు చేసుకున్నారు. చైనా ఎలక్ట్రికల్ కార్ల దిగుమతిపై సుంకాలను 100 శాతం ఎత్తివేయటం వాటిలో ఒకటి. రానున్న కొద్ది నెలల్లో మరికొందరు యూరోపియన్ ప్రభుత్వాధినేతల పర్యటనలు కూడా ఖరారయ్యాయి.

అమెరికాకు అన్నివిధాలా సన్నిహితమైన యూరప్ పరిస్థితి ఇది కాగా, తక్కిన ప్రపంచ దేశాల ఆలోచనలు ఏమిటో ఊహించవచ్చు. అటు తూర్పున అమెరికాకు ఇంతే సన్నిహితమైన దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ మ్యూంగ్ కూడా ఈ నెల మొదటి వారంలో చైనా వెళ్లి ఒప్పందాలు చేసుకోవటం గమనించదగ్గది. ఇంతకూ ట్రంప్ 'వ్యూహ పత్రం', దాని అమలు తీరు, అమెరికా పట్ల దాని మిత్ర దేశాల విశ్వాసం పరిస్థితి ఏమిటన్నది ప్రశ్న. తనకు 'మాగా', 'అమెరికా ఫస్ట్'తో తప్ప అంతర్గతంగా గానీ, అంతర్జాతీయంగా గానీ ఏ నియమ నిబంధనలతో నిమిత్తం లేదని బాహాటంగా ప్రకటించిన ట్రంప్ 33 పేజీల 'వ్యూహ పత్రాన్ని' పరిశీలిస్తే అర్థమయ్యేది ఏమిటి? ఒక్క మాటలో చెప్పాలంటే, మిత్రులా, ప్రత్యర్థులా అనే దానితో నిమిత్తం లేకుండా అందరినీ అమెరికా ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవాలి. అందుకోసం సామ దాన భేద దండోపాయాలు అన్నింటినీ ప్రయోగించగలమనే సూచనలు కూడా ఆ పత్రంలో దండిగానే ఉన్నాయి.

వాడుకొని వదిలెయ్!

ఇండియా గురించి కూడా 'వ్యూహ పత్రం'లో రాసిన మాటలన్నింటి సారాంశం ఇదే. ఒకవైపు వాణిజ్యం, మరొకవైపు ఇండో–పసిఫిక్‌లో సైనిక వ్యూహాల విషయంలో భారతదేశాన్ని తమ ప్రయోజనాల కోసం ఉపయోగించుకునేందుకు ట్రంప్ గత ఏడాదిగా చేస్తూ వస్తున్నదేమిటో చూస్తూనే ఉన్నాము. ఇపుడు ఈ 'పత్రం' మూలంగా అర్థం చేసుకోవలసిందేమంటే, 'ఉపయోగించుకో – ఒత్తిడి చెయ్ – ఉపయోగించుకో – వదిలెయ్' విధానం ఇండియాకు సంబంధించి రాగల కాలంలో కూడా కొనసాగుతుందన్నమాట. వ్యూహ పత్రాల రూపంలో ప్రకటించినా, లేకున్నా సామ్రాజ్యవాద విధానాలు ఎప్పుడూ ఇవే!

వ్యాసకర్త సీనియర్ సంపాదకుడు

ప్రశ్నతోనే ప్రజాస్వామ్యం బలోపేతం

ప్రశ్నించడమే నేరమవుతున్న వేళ, దేశంలో మరోసారి చీకటి రోజులు ముసురుకుంటున్నాయా? వాక్ స్వాతంత్ర్యం, మేధా చలనాలు సంకెళ్లకు చిక్కుతున్నాయా అన్న ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది. ప్రాథమిక, పౌర హక్కులను కాపాడాల్సిన రాజ్యమే, వాటిని కాలరాసేందుకు వ్యూహాలు పన్నడం ఆందోళనకరం.

'అర్బన్ నక్సలైట్లు' అనే ముద్ర వేసి బుద్ధిజీవులను, ప్రగతిశీల శక్తులను, ప్రజాస్వామిక వాదులను భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నం జరుగుతోంది. గడిచిన 50 ఏళ్లలో భారతదేశంలో జరిగిన సామూహిక ఆందోళనలపై అధ్యయనం చేపట్టి, భవిష్యత్తులో ఉద్యమాలు రాకుండా చేసేందుకు ఒక సమగ్ర కార్యాచరణ రూపొందించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు కనిపిస్తోంది. ఇది కేవలం శాంతిభద్రతల అంశం కాదు, ప్రజల నిరసన గళాన్ని శాశ్వతంగా నొక్కేసే కుట్ర. రాష్ట్రాల డీజీపీలకు ఈ మేరకు లేఖలు రాయడం వెనుక ఉన్న ఉద్దేశం స్పష్టమవుతోంది.

బస్తర్ వంటి గిరిజన ప్రాంతాల్లో 'ఆపరేషన్ కగార్' పేరిట దాడులు, ఎన్‌కౌంటర్లు ఒకవైపు కొనసాగుతుండగా, మరోవైపు పట్టణ ప్రాంతాల్లో ప్రశ్నించే గొంతుకలపై 'ఉపా' చట్టాల ప్రయోగం పెరుగుతోంది. భీమాకోరేగావ్ కేసు ఇందుకు నిలువెత్తు సాక్ష్యం.

రచయితలు, జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలను అక్రమంగా ఇరికించి ఏళ్ల తరబడి జైళ్లలో మగ్గేలా చేస్తున్నారు. ఏ ప్రజాస్వామ్య దేశంలోనైనా అన్యాయాలు, వివక్షలు, మతోన్మాదంపై గళమెత్తడం పౌరుల హక్కు. ఆ గొంతును నులమడం అంటే ప్రజాస్వామ్యాన్ని సమాధి చేయడమే!

ఆర్థిక అసమానతల భారతం

స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా దేశంలో పేదరికం, నిరుద్యోగం, దోపిడీ కొనసాగుతూనే ఉన్నాయి. 'ప్రపంచ అసమానత్వ నివేదిక–2026' ప్రకారం దేశ సంపదలో 65 శాతం కేవలం 10 శాతం ధనికుల చేతుల్లోనే కేంద్రీకృతమై ఉంది. అగ్రశ్రేణి 1 శాతం మంది చేతుల్లో 40 శాతం సంపద ఉంది. దిగువన ఉన్న 50 శాతం ప్రజలు కేవలం 15 శాతం సంపద కలిగి ఉన్నారు. ఈ భారీ అగాథాన్ని ప్రశ్నించకుండా ఉంచటానికే అధికార యంత్రాంగం నిరంకుశంగా మారుతోంది.

ప్రశ్నించే తత్వాన్ని బంద్ చేస్తే సమాజం నిశ్శబ్దంగా చీకటిలోకి జారిపోతుంది. అమెరికా, రష్యా, ఫ్రెంచ్ విప్లవాలైనా; భారత స్వాతంత్ర్య పోరాటమైనా విజయం సాధించడానికి ఎన్నో బలిదానాలే కారణం. ఇటీవలి కాలంలో రైతాంగం నడుం బిగించి పోరాడకపోతే వ్యవసాయ నల్లచట్టాలు వెనక్కి వెళ్ళేవి కావు. సుప్రీంకోర్టు తీర్పులైనా, రాష్ట్రాల హక్కులైనా, దళిత, గిరిజన, స్త్రీల హక్కులైనా... ప్రతిదీ పోరాటాల ద్వారా సాధించుకున్నవే. నిరసన తెలిపే అవకాశం లేకపోతే రాష్ట్రాలను కేంద్రం మున్సిపాలిటీలుగా దిగజార్చే ప్రమాదం ఉంది.

అయితే, అణచివేత ఎంత పెరిగితే ప్రతిఘటన అంత బలపడుతుంది. భూమిని చీల్చుకుని విత్తనం మొలకెత్తినట్లు, నిర్బంధాలను ఛేదించి ఉద్యమ జెండాలు ఎగురుతూనే ఉంటాయి. ప్రజాస్వామ్యాన్నీ, రాజ్యాంగ విలువలనూ కాపాడుకోవడానికి ప్రతి పౌరుడూ గళం విప్పాల్సిన సమయం ఇది.

– పోటు రంగారావు
సీపీఐ (ఎమ్ఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా) తెలంగాణ కార్యదర్శి

తెలుగుకు గొడుగు... గిడుగు

ఇన్ బాక్స్

''గ్రాంథికమ్ము నెత్తిన పిడుగు గిడుగు / వ్యావహారిక భాషోద్యమ స్థాపక ఘనుడు గిడుగు / తేట తేనియల తెల్లని పాల మీగడ గిడుగు / కూరి తెలుగు భాషకు గొడుగు గిడుగు'' – ఇలా ఎందరో ప్రముఖుల ప్రశంసలందుకున్న గిడుగు వెంకట రామ్మూర్తి గ్రాంథికంలో ఉన్న వచనాన్ని తెలుగు వాడుక భాషలోకి తీసుకొచ్చి వన్నెలద్దారు. దీంతో ఒకప్పుడు పండితులకు మాత్రమే పరిమితమైన సాహిత్యం సామాన్యులకు సైతం అర్థమయ్యే స్థాయికి చేరింది.

వ్యావహారిక భాషోద్యమానికి గొడుగు పట్టిన గిడుగు బహుభాషా శాస్త్రవేత్త, చరిత్రకారుడు కూడా! ఆయన తెలుగు, సవర భాషల్లో నిష్ణాతులు. ఉపాధ్యాయుడిగా చరిత్ర పాఠాలు చెప్పే రోజుల్లోనే ఆలయాల్లో ఉండే శాసనాల లిపి చదవటం స్వతంత్రంగా నేర్చుకున్నారు. అడవుల్లో ఉండే సవరల కోసం ఎంతగానో శ్రమించారు. సవర భాష నేర్చుకుని పుస్తకాలు రాశారు. సొంత ఖర్చుతో పాఠశాలలు నెలకొల్పి పాఠాలు నేర్పారు. 'సవర భాష వ్యాకరణం', 'సవర–ఆంగ్ల పద కోశా'న్ని రచించి మద్రాసు సర్కారు నుంచి ప్రశంసలందుకోవడమే కాకుండా 'రావు బహదూర్' బిరుదాన్ని పొందారు. 'కైజర్–ఎ–హింద్' స్వర్ణ పతకంతోనూ ఆయన్ని నాటి ప్రభుత్వం గౌరవించింది.

గిడుగు రామ్మూర్తి పంతులు

కందుకూరి వీరేశలింగం పంతులు పంథాలోనే తెలుగు భాష సేవలో పరితపించారు. వ్యావహారిక భాషోద్యమ ప్రచారం కోసం 'తెలుగు' పేరిట మాస పత్రికను స్థాపించి పలు శాస్త్రీయ వ్యాసాలు రాసి పోరాటం కొనసాగించారు. ఆంధ్ర సాహిత్య పరిషత్ వ్యావహారిక భాష నిషేధాన్ని ఎత్తివేసినప్పటికీ ప్రభుత్వ శాఖలు, విశ్వ విద్యాలయాలు గ్రాంథికాన్ని వీడకపోవడం గిడుగు వారిని కించిత్ క్షోభకు గురిచేసింది. కానీ పత్రికలు వాడుక భాషలో వార్తలు ప్రచురించడం కాస్త ఊరటనిచ్చే అంశం. ఇప్పటి సరళమైన తెలుగు పదాలను చదవడానికే కష్టపడుతున్న ఈతరం... ఆనాడు ఆయన పోరాటం చేయకుంటే గ్రాంథికం బుర్రకెక్కేది కాదేమో!

1936లో బ్రిటిష్ ప్రభుత్వం ఒరిస్సా ప్రావిన్సును ఏరాటు చేస్తూ తెలుగు వాళ్ళు అత్యధికంగా ఉన్న పర్లాకిమిడిని కూడా దానిలో కలపడానికి నిర్ణయించారు. దీన్ని వ్యతిరేకించిన గిడుగు అక్కడి నుంచి రాజమండ్రి చేరుకున్నారు. ఆయన సిక్కోలు జిల్లా వాసి. శ్రీకాకుళానికి దగ్గరలోని పర్వతాలపేట గ్రామంలో 1863 ఆగస్టు 29న జన్మించిన ఆయన 1940 జనవరి 22న రాజమండ్రిలో కన్నుమూశారు.

– చెన్నాప్రగడ శర్మ । సీనియర్ జర్నలిస్ట్
(నేడు గిడుగు రామ్మూర్తి పంతులు వర్ధంతి)

స్థిరమైన అభివృద్ధి

డేటా పాయింట్

ఇండియా జీడీపీ 4 ట్రిలియన్ డాలర్లకు చేరనుందని విశేషంగా చెప్పుకొంటున్నాం. కానీ రియల్ జీడీపీ (పర్చేజింగ్ పవర్ ప్యారిటీ) ప్రకారం, ఈ విలువ ఇప్పటికే మూడింతల పైగా ఉంది. ఇండియా స్థిరంగా అభివృద్ధిని నమోదు చేస్తోందని 'ద సీఐఏ వరల్డ్ ఫ్యాక్ట్ బుక్' వెల్లడిస్తోంది.

సంవత్సరం	రియల్ జీడీపీ (ట్రిలియన్ డాలర్లు)	రియల్ జీడీపీ తలసరి ఆదాయం (డాలర్లలో)
2022	12.251	8,600
2023	13.377	9,300
2024	14.244	9,800

శక్తికి మూలాధారం

దత్తబోధ



శ్రీ గణపతి సచ్చిదానందస్వామి

పిపీలికాది బ్రహ్మ పర్యంతం వ్యాపించి ఉన్న పరాశక్తి ప్రభావం ఈ జగత్తుకు ప్రాణాధారం. ఈ విశ్వంలో ధర్మం సాఫీగా సాగాలన్నా, జీవకోటి మనుగడ సుస్థిరంగా ఉండాలన్నా ఆ దివ్య శక్తే మూలకారణం అని భారతీయుల విశ్వాసం. లోకంలో ధర్మాచరణకు విఘాతం కలిగించే దుష్టశక్తులు విజృంభించినప్పుడు, మునుల తపస్సులను, యోగుల యోగాన్ని రాక్షస శక్తులు అడ్డుకున్నప్పుడు... లోక కల్యాణం కోసం శివకేశవులు రాక్షస సంహారం చేస్తుంటారు. అయితే, ఈ విజయం వెనుక ఉన్న అసలు రహస్యం తెలియక ఒక్కోసారి దేవతలు కూడా అజ్ఞానంలో పడిపోతుంటారు.

ఒక సందర్భంలో రాక్షసులను జయించిన ఆనందంలో శివుడు, విష్ణువు తమకు తామే ఘనులమని భావించి అహంకారానికి లోనయ్యారు. లోకాలను కాపాడింది కేవలం తామేననీ, తమ బలపరాక్రమాలకు తిరుగులేదనీ పార్వతీ లక్ష్మీదేవుల ఎదుట ప్రగల్భాలు పలికారు. వారి ఆత్మశ్లాఘన విన్న దేవేరులు మందహాసం చేస్తూ అక్కడి నుండి అదృశ్యమయ్యారు. వారు అంతర్ధానమైన మరుక్షణమే శివకేశవుల్లో శక్తి క్షీణించింది. తీవ్ర నిస్సత్తువతో, కాలు చేయి కదల్లేని స్థితికి చేరుకున్న వారి దైన్యాన్ని చూసి బ్రహ్మదేవుడు మహర్షుల ద్వారా ఒక మహాయాగాన్ని నిర్వహించాడు. ఆ యజ్ఞ ఫలితంగా ప్రత్యక్షమైన పరాశక్తి, దేవతలకు అసలైన జ్ఞానోదయం కలిగించింది: లక్ష్మి, పార్వతి, సరస్వతి అనే ఈ ముగ్గురూ పరాశక్తి అంశలేననీ, వారి శక్తి వల్లనే దేవతలు శక్తిమంతులుగా మారుతున్నారనీ ఆమె వివరించింది. తామే గొప్పవారమని గర్వపడటం అజ్ఞానమనీ, ఆ శక్తి మాతృమూర్తులు దూరమైతే దేవతలు కూడా నిస్సహాయులుగా మిగిలిపోతారనీ హెచ్చరించింది. ఈ సృష్టిలో ఏ రకమైన శక్తికైనా మూలాధారం ఆ 'గౌరీలక్ష్మి' అనుగ్రహమేనని స్పష్టం చేసింది. నేటి ఆధునిక కాలంలోనూ మనుషులు తమ ప్రజ్ఞాపాటవాలు, విద్య, సంపాదించిన ధనం, లేదా అనుభవిస్తున్న అధికారం చూసుకుని అహంకరించడం అజ్ఞానమే అవుతుంది. ఏ విజయం సాధించినా అది ఆ పరాశక్తి కరుణ వల్లనే లభించిందని గుర్తించాలి.

రాహు-కేతువులనూ మింగేస్తున్నారు!

సూర్య, చంద్రులను గ్రహణం రోజున రాహువు లేదా కేతువు కొంత సమయం పాటు మింగేస్తారనేది పురాణ ప్రశస్తి. అంతటి రాహు కేతువులనూ శ్రీకాళహస్తిలో టీడీపీ కూటమి శ్రేణులు మింగేస్తున్నారు. వెండి ధరలు మండిపోతున్న ప్రస్తుత తరుణంలో నాగ పడగల రూపంలో ఆలయానికి దక్కాల్సిన వెండిని పక్కదారి పట్టిస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులకు కనిపించడం లేదు. పాలకమండలికి చెప్పినా వినిపించుకోవడం లేదు.

వెండి ధరలు పెరుగుతున్న వేళ నాగ పడగల మాయ
శ్రీకాళహస్తీశ్వరాలయంలో టీడీపీ కూటమి శ్రేణుల ఇష్టారాజ్యం
భక్తుల మాదిరిగా వెళ్లి ఆలయంలో విక్రయించే పూజా టికెట్ల కొనుగోలు
టికెట్లు కొన్నవారికి పూజా సామగ్రితోపాటు 5-10 గ్రాముల రాహు-కేతు పడగల్ని సమకూరుస్తున్న శ్రీకాళహస్తీశ్వరాలయం
ఆ పడగల్ని జ్యూవెలరీ వ్యాపారులకు విక్రయిస్తున్న కూటమి శ్రేణులు
ఇంత జరుగుతున్నా చూడనట్టే వదిలేస్తున్న ఆలయ అధికారులు
పట్టించుకోని పాలకమండలి

సాక్షి టాస్క్‌ఫోర్స్: శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాహు-కేతు పూజలకు ఉపయోగించే వెండి నాగ పడగలను టీడీపీ కూటమి నేతలు ఆదాయ వనరుగా మార్చుకున్నారు. కొంతకాలంగా వెండి ధరలు పెరిగిపోతుండటంతో ఆలయంలో రూ.500 పూజా టికెట్లు కొని.. తద్వారా వచ్చే నాగ పడగలను బయట మార్కెట్లో విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. శ్రీకాళహస్తి క్షేత్రంలో నిత్యం రాహు-కేతు పూజలు నిర్వహిస్తుంటారు. ఈ పూజలు చేయించుకునే భక్తుల కోసం ఆలయంలోనే రూ.500, రూ.750, రూ.2,500, రూ.5,000 డినామినేషన్లలో టికెట్లు విక్రయిస్తారు. రూ.500, రూ.750 టికెట్లు తీసుకునే భక్తులకు టెంకాయ, నల్లగుడ్డ, ఎర్రగుడ్డ, మినుములు, ఉద్దులు, పసుపు, కుంకుమ, తమలపాకు, వక్కతోపాటు 5 గ్రాముల బరువు గల రెండు (రాహు-కేతు) వెండి నాగపడగల్ని కూడా ఆలయ కౌంటర్‌లో భక్తులకు అందజేస్తారు. రూ.2,500, రూ.5 వేల టికెట్లు కొన్నవారికి పూజా సామగ్రితోపాటు ఒక్కొక్క టికెట్‌పై 10 గ్రాముల బరువైన రెండు వెండి నాగపడగల్ని ఇస్తారు. భక్తుల ముసుగులో రూ.500 టికెట్లు కొనుగోలు చేస్తున్న టీడీపీ కూటమి నేతలు ఆలయ కౌంటర్లలో ఇచ్చే నాగపడగల్ని జ్యూవెలరీ వ్యాపారులకు, పూజాసామగ్రిని ఆలయం బయట ప్రైవేటు వ్యాపారులకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. వీరి ఆగడాల కారణంగా ఆలయానికి దక్కాల్సిన వెండి పక్కదారి పడుతుండగా.. కూటమి శ్రేణుల జేబులు నిండుతున్నాయి.

ఇలా కొట్టేస్తున్నారు: కొన్ని రోజులుగా వెండి ధర పరుగులు పెడుతోంది. ప్రస్తుతం కిలో వెండి రూ.3.18 లక్షలు పలుకుతోంది. గ్రాము రూ.300 దాటింది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో కూటమి శ్రేణులు రూ.500 రాహు-కేతు పూజల టికెట్ కొనుగోలు చేసి, దానితోపాటు కౌంటర్‌లో ఇచ్చే రెండు నాగపడగల (ఒక్కొక్కటి రెండున్నర గ్రాములు) 5 గ్రాముల వెండిని బయట విక్రయించడం ప్రారంభించారు. ప్రస్తుతం గ్రాము వెండికి రూ.300 చొప్పున 5 గ్రాముల్ని జ్యూవెలరీ వ్యాపారులకు విక్రయించి రూ.1,500 పొందుతున్నారు. అంటే రూ.500 టికెట్‌పై ఇచ్చే నాగపడగలకు రూ.1,500 చొప్పున విక్రయిస్తున్నారు. అంటే ప్రతి టికెట్‌పై వచ్చే నాగపడగలకు రూ.1,000 చొప్పున ఆదాయం పొందుతున్నారు. రోజుకు ఒక్కొక్క నాయకుడు కనీసం 10 నుంచి 20 వరకు టికెట్లు కొనుగోలు చేసి తద్వారా వచ్చే నాగపడగల్ని వ్యాపారులకు విక్రయిస్తున్నారు. ఇలా ఒక్కొక్క నాయకుడు రోజుకు రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు ఆదాయం పొందుతున్నారు. దీంతోపాటు టికెట్లపై ఇచ్చే పూజా సామగ్రిని తక్కువ ధరకు ఆలయం వెలుపల వ్యాపారులకు విక్రయించి అదనపు ఆదాయాన్ని పొందుతున్నారు. ఇలా నాగపడగల ద్వారానే టీడీపీ కూటమి శ్రేణులు రోజుకు రూ.6-7 లక్షల వరకు వెనకేసుకుంటున్నారు. సుమారు మూడు నెలలుగా ఈ దందా సాగుతోంది.

తరిగిపోతున్న వెండి కొండలు

శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాహు-కేతు పూజలు చేసుకుంటే సకల దోషాలు, పాపాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం. ఈ ఆలయానికి సుమారు 2 వేల కిలోల వెండి ఉంది. ప్రస్తుతం దీని విలువ సుమారు రూ.60 కోట్లు. ఈ వెండితోనే క్షేత్రంలోని మింట్‌లో వెండి పడగలు తయారు చేస్తారు. భక్తులు పూజలో ఉంచిన వెండి పడగల్ని పూజ ముగిసిన అనంతరం ఆలయ హుండీలోనే వేసేస్తారు. అలా వచ్చిన వెండి పడగల్ని ఏరోజుకారోజు సేకరించి 6 నెలలకు ఒకసారి హైదరాబాద్ తరలించి అక్కడ కరిగిస్తారు. తరుగు పోగా మిగిలిన వెండిని కడ్డీల రూపంలోకి మారుస్తారు. తిరిగి ఆ వెండి కడ్డీలను ఆలయంలోని మింట్‌కు తీసుకొచ్చి నాగపడగల్ని తయారు చేసి టికెట్ తీసుకున్న భక్తులకు కౌంటర్ల ద్వారా ఇస్తారు. భక్తులు పూజలో వినియోగించిన అనంతరం హుండీలో వేయడం ద్వారా తిరిగి ఆలయానికే వస్తుంది. కాగా.. కూటమి నేతలు భక్తుల ముసుగులో టికెట్లు తీసుకుని.. వాటిపై ఇచ్చే నాగపడగల్ని ప్రస్తుత మార్కెట్ ధరకు వ్యాపారులకు విక్రయిస్తుండటంతో ఆలయానికి చెందిన వెండి క్వింటాళ్ల కొద్దీ బయటకు పోతోంది. ఇప్పుడు వెండి ధర రోజురోజుకూ పెరిగిపోతుండటంతో కూటమి నేతలు దీనిపై దృష్టి సారించారు. ఆలయానికి రావాల్సిన వెండిని కొల్లగొట్టడమే పనిగా పెట్టుకున్నారు.

టికెట్ కౌంటర్లను మార్చడంతో

గతంలో ఆలయ ఆవరణలోని టికెట్ కౌంటర్ల వద్ద రాహు-కేతు పూజల టికెట్లు విక్రయించేవారు. వీటిపై అక్కడి సిబ్బంది, సెక్యూరిటీ నిఘా ఉండేది. కానీ.. ఇటీవల ఆలయ రెండో గేటు, సన్నిధి వీధి వద్ద ఓ టికెట్ల విక్రయ కేంద్రాన్ని ప్రారంభించారు. ఇక్కడ సుమారు 10 కౌంటర్లు ఉన్నాయి. టీడీపీ నేతలకి ఇదే ప్రధాన కేంద్రమైంది. కౌంటర్లలో టికెట్ మాత్రమే ఇచ్చి వెండి పడగలు, పూజా సామగ్రి పూజా మండపాల్లోనే ఇచ్చి, వాటిని మండపాల్లోనే హుండీలో వేయిస్తే తప్ప ఈ చోరీని అరికట్టడం కష్టమని చెబుతున్నారు.

దళారుల దోపిడీ అధికారులకు తెలిసిందా?!

శ్రీకాళహస్తి ఆలయంలో రాహు కేతు పూజల కోసం కొందరు దళారులు పూజా సామగ్రి తీసుకుని.. పూజలు నిర్వహించకనే వెండి నాగ పడగలను బయట మార్కెట్‌లో విక్రయిస్తున్నారన్న సమాచారం అధికారుల దృష్టికి వచ్చినట్టుంది. ఈ క్రమంలో బుధవారం రాహుకేతు పూజా టికెట్లను కౌంటర్లో విక్రయించి, వెండి నాగపడగలను మాత్రం రాహు కేతు పూజా మండపాల్లోనే భక్తులకు అందజేసినట్లు తెలిసింది. అంతేకాకుండా ఒక్కరికి ఒక పూజా టికెట్ మాత్రమే ఇచ్చినట్లు సమాచారం. దీంతో బుధవారం రూ.500 టికెట్ల రాహు కేతు పూజలు అతి తక్కువగా జరిగాయి. వెయ్యి లోపే రాహు కేతు పూజలు జరిగినట్లుగా ఆలయ అధికారులు ప్రకటించారు. గడచిన రెండు నెలల్లో రూ.500 టికెట్ల రాహు కేతు పూజలు అతి తక్కువగా నిర్వహించింది బుధవారమే. మరోవైపు, బుధవారం మొదటిసారి రాహు కేతు పూజా టికెట్లను కౌంటర్లో విక్రయించి, పూజా సామాగ్రిని మండపాల్లో అందజేశారు.

విమానాల ఎమర్జెన్సీ ల్యాండింగ్ ప్రాజెక్టు వద్దు

సింగరాయకొండ: విమానాల ఎమర్జెన్సీ ల్యాండింగ్ ప్రాజెక్టును రద్దు చేయాలని బుధవారం ఎమర్జెన్సీ ల్యాండింగ్ వ్యతిరేక జేఏసీ సభ్యులు స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం మూలగుంటపాడులోని కాకతీయ కల్యాణ మండపంలో బుధవారం ఎమర్జెన్సీ ల్యాండింగ్ వ్యతిరేక జేఏసీ సభ్యులు, బాధిత ప్రజలతో సమావేశమయ్యారు. ఎమర్జెన్సీ ల్యాండింగ్ కావాలా, వద్దా అన్న దానిపై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టగా 156 మంది వద్దు అని అభిప్రాయం చెప్పారని జేఏసీ నేతలు వెల్లడించారు. అయితే సమావేశానికి హాజరవుతామని హామీ ఇచ్చిన ఎంపీ ప్రతినిధితో పాటు అధికారులు కూడా హాజరు కాలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. త్వరలో ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డిని కలిసి ప్రజల అభిప్రాయాన్ని తెలియజేస్తామని జేఏసీ సభ్యులు వివరించారు.

ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు బానిసై యువకుడి బలవన్మరణం

మీర్‌పేట: ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు బానిసైన యువకుడు బలవన్మరణానికి పాల్పడిన ఘటన మీర్‌పేట ఠాణా పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్సై రాజశేఖర్ వివరాలు తెలిపారు. పీఎస్ పరిధిలోని నందనవనంకు చెందిన కోట్ల లక్ష్మీకాంత్ (24) లేబర్ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఏడాది కిందట నుంచి ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు అలవాటు పడిన లక్ష్మీకాంత్ అప్పులు చేసి భారీగా నష్టపోయాడు. ఈ క్రమంలో మానసిక ఒత్తిడికి గురై ఈనెల 19న రాత్రి స్నానం చేసేందుకు బాత్‌రూంకు వెళ్లాడు. ఎంతకూ డోర్ తెరవకపోవడంతో సోదరుడు రవి తలుపులు బద్దలు కొట్టి చూడగా బాత్‌రూంలో ఇనుపరాడ్‌కు చీరతో ఉరేసుకున్నాడు. వెంటనే కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించగా మృతిచెందినట్లు నిర్ధారించారు.

శ్రీవారి దర్శనానికి 12 గంటలు

తిరుమల: తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూ కాంప్లెక్స్‌లోని 13 కంపార్ట్‌మెంట్లలో భక్తులు వేచి ఉన్నారు. మంగళవారం అర్ధరాత్రి వరకు 73,988 మంది స్వామివారిని దర్శించుకున్నారు. 23,449 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో రూ.4.65 కోట్లు సమర్పించారు. టైంస్లాట్ టికెట్లు కలిగిన భక్తులకు సకాలంలో దర్శనం లభిస్తోంది. దర్శనం టికెట్లు లేని వారు స్వామిని దర్శించుకోవడానికి 12 గంటల సమయం పడుతోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు కలిగిన వారు 3 గంటల్లో స్వామిని దర్శించుకోగలుగుతున్నారు. సర్వదర్శనం టోకెన్లు కలిగిన భక్తులు నిర్దేశించిన సమయానికి మాత్రమే క్యూలోకి వెళ్లాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది. కేటాయించిన సమయానికంటే ముందు వెళ్లిన వారిని క్యూలోకి అనుమతించరని స్పష్టం చేసింది.

ఉపాధ్యాయ ఉద్యమ నేత అంజిరెడ్డి మృతి

అంజిరెడ్డి భౌతికకాయంపై యూటీఎఫ్ జెండా కప్పుతున్న వెంకటేశ్వర్లు, కేఎస్ లక్ష్మణరావు

గుంటూరు ఎడ్యుకేషన్: గుంటూరు జిల్లా పెదకాకాని మండలం నంబూరులో విశ్రాంత ఉపాధ్యాయుడు, యూటీఎఫ్ ఉద్యమనేత టి.అంజిరెడ్డి (96) బుధవారం మృతి చెందారు. యూటీఎఫ్ రాష్ట్ర, జిల్లా నాయకులు ఆయన భౌతికకాయానికి నివాళులర్పించారు. యూటీఎఫ్ ఆవిర్భావంలో క్రియాశీలకంగా వ్యవహరించిన ఉద్యమ నేత అంజిరెడ్డి మృతి ఉపాధ్యాయ ఉద్యమాలకు తీరని లోటు అని మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు, యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. వెంకటేశ్వర్లు కొనియాడారు. నివాళులర్పించిన వారిలో యూటీఎఫ్ రాష్ట్ర ప్రచురణల విభాగం చైర్మన్ ఎం.హనుమంతరావు, గుంటూరు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యు.రాజశేఖర్ రావు, ఎం.కళాధర్ తదితరులు ఉన్నారు.

జల్లికట్టులో విషాదం

చంద్రగిరి: వినోదం కోసం నిర్వహించే జల్లికట్టు ఓ నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. తిరుపతి జిల్లా చంద్రగిరి మండలానికి ఓ వ్యక్తి ఈనెల 16న పశువుల జల్లికట్టులో గాయపడి మృత్యువుతో పోరాడి బుధవారం మృతి చెందాడు. సంక్రాంతి సందర్భంగా మండలంలోని అనేక గ్రామాల్లో జల్లికట్టును గ్రామస్తులు వేడుకగా నిర్వహించారు. మరోవైపు జల్లికట్టును అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించారు. చివరకు వైఎస్సార్‌సీపీకి చెందిన ఫ్లెక్సీలు, బ్యానర్లను తొలగించడం, ఎద్దులను అడ్డుకోవడానికే పోలీసులు విధులకు పరిమితమయ్యారు. ఈ క్రమంలో సంక్రాంతి రోజున పుల్లయ్యగారిపల్లిలో నిర్వహించిన జల్లికట్టులో తిరుపతి రూరల్ మండలం మంగళం బీటీఆర్ కాలనీకు చెందిన రవి(56) తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతడిని రుయాకు తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ రవి బుధవారం మృతి చెందారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కోర్టు హాల్లో పోలీసుల దౌర్జన్యంపై 'న్యాయ' పోరాటం!

హైకోర్టును ఆశ్రయించిన పత్తికొండ న్యాయవాదుల సంఘం
ఆ పోలీసులపై చర్యలకు ఆదేశించండి..
స్వతంత్ర సంస్థతో విచారణ చేయించండి
ఫిర్యాదు చేసినా డీజీపీ, డీఐజీ పట్టించుకోవడం లేదు

సాక్షి, అమరావతి: రెడ్‌బుక్ రాజ్యాంగంతో చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తున్న పోలీసులపై న్యాయవాదులు న్యాయ పోరాటానికి దిగారు. ఇటీవల ఓ కేసులో లొంగిపోవడానికి వచ్చిన నిందితుడిని జడ్జి అనుమతి లేకుండానే కోర్టు హాల్లోకి చొరబడి పోలీసులు అరెస్టు చేయడం.. అడ్డుకునేందుకు యత్నించిన న్యాయవాదులపై పోలీసులు దౌర్జన్యానికి దిగటాన్ని నిరసిస్తూ హైకోర్టును ఆశ్రయించారు. సరెండర్ పిటిషన్ దాఖలు చేసి కోర్టు నిర్ణయం కోసం ఎదురు చూస్తున్న నిందితుడిని పోలీసులు బలవంతంగా ఈడ్చుకెళ్లడంపై చర్యలు తీసుకునేలా ఆదేశించాలని అభ్యర్థిస్తూ కర్నూలు జిల్లా పత్తికొండ న్యాయవాదుల సంఘం హైకోర్టులో బుధవారం పిటిషన్ దాఖలు చేసింది. చిప్పగిరి పోలీస్‌స్టేషన్ ఎస్ఐ సతీష్ కుమార్, కానిస్టేబుళ్లు షబ్బీర్, రామోజీ, పత్తికొండ ఎస్ఐ ఆర్.విజయ్‌కుమార్ నాయక్‌పై డీజీపీకి ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదని పత్తికొండ న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి జి.భాస్కర్ తన పిటిషన్‌లో హైకోర్టుకు నివేదించారు. జడ్జి అనుమతి లేకుండా కోర్టు హాలులోకి చొరబడి నిందితుడిని అరెస్ట్ చేసిన ఘటనపై జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ లేదా జిల్లా జడ్జి సూచించిన అధికారి లేదా ఏదైనా స్వతంత్ర సంస్థతో విచారణకు ఆదేశించాలని కోరారు. పోలీసుల దౌర్జన్యంపై వీడియోలు రాష్ట్రవ్యాప్తంగా వైరల్ అయ్యాయని పిటిషన్‌లో నివేదించారు. బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన పోలీసులు దూకుడుగా వ్యవహరించారన్నారు. మేజిస్ట్రేట్‌కు ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. అందువల్ల ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోవాలని హైకోర్టుకు విన్నవించారు.

కోర్టు హాల్లోకి దూసుకెళ్లిన పోలీసులు..

చిప్పగిరి మండలం డేగులపాడుకి చెందిన శివయ్య గంజాయి సాగు చేస్తున్నట్లు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. దీంతో లొంగిపోయేందుకు గత నెల 24న పత్తికొండ కోర్టుకు వచ్చిన నిందితుడు తన న్యాయవాది ద్వారా సరెండర్ పిటిషన్ దాఖలు చేశాడు. దీనిపై న్యాయాధికారి నిర్ణయం కోసం శివయ్య కోర్టులో నిరీక్షిస్తుండగా పోలీసులు మఫ్టీలో కోర్టు హాల్లోకి చొరబడి శివయ్యను లాక్కెళ్లి అరెస్ట్ చేశారు. దీన్ని అడ్డుకోబోయిన న్యాయవాదులను తోసివేశారు. కోర్టు హాలులోకి ప్రవేశించేందుకు సంబంధిత న్యాయాధికారి అనుమతి తీసుకోకపోవడం, పోలీసుల దౌర్జన్యంపై పత్తికొండ కోర్టు న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ డీజీపీ, డీఐజీలకు ఈ నెల 5న పత్తికొండ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ఫిర్యాదు చేశారు.

గుబ్బల మంగమ్మ గుడి మార్గంలో పెద్ద పులి

పెద్ద పులి పాదముద్రలు

బుట్టాయగూడెం: ఏలూరు జిల్లా బుట్టాయగూడెం మండలం పందిరిమామిడిగూడెం నుంచి గుబ్బల మంగమ్మ గుడికి వెళ్లే రహదారి సమీపంలో బుధవారం పెద్ద పులి సంచరించింది. ఉదయం 8:30 గంటల సమయంలో తాటి కల్లు తీసి, చెట్టు దిగుతున్న సమయంలో పొలంలో పెద్ద పులి కనిపించినట్లు స్థానికుడు బొల్లి రవీంద్రరెడ్డి తెలిపాడు. బిగ్గరగా గాండ్రించి కొండ వైపు వెళ్లిందన్నాడు. సమాచారం అందుకున్న జంగారెడ్డిగూడెం ఫారెస్ట్ రేంజ్ అధికారులు పాదముద్రలను పరిశీలించి, పెద్ద పులివేనని నిర్ధారించారు. ఇదిలా ఉండగా, మంగళవారం ఆంధ్ర, తెలంగాణ సరిహద్దు బుట్టాయగూడెం-అశ్వారావుపేట మండలాల సరిహద్దు గ్రామమైన కావడిగుండ్లలో సోడెం నాగేశ్వరరావు వ్యవసాయ భూమిలో కట్టేసి ఉన్న పశువులపై అర్ధరాత్రి పులి దాడి చేసి ఒక ఆవును చంపేసింది. అలాగే ఒక దూడను చంపి, కొంతదూరం లాక్కెళ్లింది. ఆ పెద్ద పులే గుబ్బల మంగమ్మ గుడి పరిసర ప్రాంతాల్లో సంచరిస్తూ ఉండొచ్చని ఫారెస్ట్ అధికారులు భావిస్తున్నారు. ప్రత్యేక నిఘాతో పులి ఆచూకీ తెలుసుకుని సురక్షితంగా అడవిలోకి తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

కుమార్తెను చంపి..

ఆర్థిక ఇబ్బందులతో కుటుంబం ఆత్మహత్యాయత్నం
ఆస్పత్రిలో మరో ముగ్గురు

జగద్గిరిగుట్ట: ఆర్థిక ఇబ్బందులతో ఒక కుటుంబం చావాలనుకుంది. అందరూ చనిపోతే పుట్టుకతో మతిస్థిమితం లేని కూతుర్ని ఎవరు చూసుకుంటారు అనుకున్నారో ఏమో.. పక్కా ప్లాన్ ప్రకారం ముందు మతిస్థిమితం లేని ఆ అమ్మాయిని ముఖంపై దిండును అదిమిపట్టి చంపేసాడా తండ్రి. ఆ తర్వాత కుటుంబంలోని మిగతా ముగ్గురు పురుగు మందు తాగారు. తిరిగి స్పృహలోకి రావడంతో కత్తితో శరీరం, చేతులు కోసుకున్నారు. ఈ ముగ్గురూ ఇప్పుడు చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నారు. వివరాలివి. జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని విజయనగర్ కాలనీలోని జీవన్ అపార్ట్‌మెంట్‌లో చిత్తూరు జిల్లా మదనపల్లికి చెందిన సతీశ్ కుమార్ (54) భార్య ఆమని (40), కుమారుడు నితిన్‌కుమార్ (23), కూతురు శ్రీజావలి (18)తో కలిసి ఉంటున్నారు. సతీశ్ వృత్తిరీత్యా సివిల్ కాంట్రాక్టర్ కాగా కొంత కాలంగా వ్యాపారంలో నష్టాలు వచ్చాయి. ఆర్థిక సమస్యలు అధికమవ్వడంతో సామూహికంగా ఆత్మహత్య చేసుకోవాలని కుటుంబం నిర్ణయించుకుంది. సోమవారం మతిస్థిమితం లేని శ్రీజావలి (18)ని చంపి, మిగతా ముగ్గురు పురుగు మందు తాగారు. మంగళవారం వీరు మళ్లీ స్పృహలోకి రావడంతో కత్తితో శరీరంపై చేతులను కోసుకున్నారు. అపస్మారక స్థితికి చేరుకున్న వీరిలో.. నితిన్ కుమార్ బుధవారం స్పృహలోకి వచ్చాడు. నొప్పులు తట్టుకోలేక తన స్నేహితుడు భాస్కర్‌కు ఫోన్ చేసి జరిగిన విషయం చెప్పారు. అతను పోలీసులకు సమాచారం ఇచ్చాడు. పోలీసుల ఘటనా స్థలికి చేరుకుని ముగ్గుర్నీ ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.

కేకే లైన్‌ను విశాఖ డివిజన్‌లో కొనసాగించాల్సిందే

వైఎస్సార్‌సీపీ విశాఖ అధ్యక్షుడు కేకే రాజు

సాక్షి, విశాఖపట్నం: కొత్తవలస-కిరండూల్ రైల్వే లైన్ (కేకే లైన్)ను విశాఖ డివిజన్‌లోనే కొనసాగించాలని.. కాదని ఉత్తరాంధ్రకు నష్టం కలిగిస్తే వైఎస్సార్‌సీపీ ఉద్యమిస్తుందని ఆ పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు హెచ్చరించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే కూటమి నాయకులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. బుధవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడారు. కీలకమైన కేకే లైన్‌ను రాయగడ డివిజన్‌లో కలుపుతుంటే.. రాష్ట్రంలోని ముగ్గురు కేంద్ర మంత్రులు, కూటమి ఎంపీలు గాడిదలు కాస్తున్నారా.. అని మండిపడ్డారు. విశాఖ అభివృద్ధి చెందితే అమరావతిలో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి గండి పడుతుందనే కుట్రతోనే చంద్రబాబు పథకం ప్రకారమే ఉత్తరాంధ్ర అభివృద్ధి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అందులో భాగంగానే స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటుపరం చేస్తున్నారని, విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్టును పక్కన పెట్టేశారని ఆరోపించారు. మరోవైపు విశాఖలోని వేల కోట్ల రూపాయల భూములను బినామీలకు కట్టబెడుతున్న చంద్రబాబు... కేంద్రం నుంచి సాధించాల్సిన ప్రాజెక్టుల విషయంలో ఉదాసీనంగా వ్యవహరిస్తూ ఉత్తరాంధ్ర అభివృద్ధిని పణంగా పెడుతున్నారని మండిపడ్డారు. వాల్తేర్ రైల్వే డివిజన్‌ను కొనసాగించాలని, ఏపీని విశాఖపట్నం రైల్వే జోన్ పరిధిలోకి తేవాలని నాడు వైఎస్సార్ సీపీ ప్రభుత్వంతోపాటు ప్రజా సంఘాలు, రైల్వే యూనియన్లు డిమాండ్ చేయడంతో రైల్వే శాఖ ఉత్తర్వులు జారీ చేసిందని కేకే రాజు గుర్తు చేశారు. ఇప్పుడు అత్యధిక రాబడినిచ్చే కొత్తవలస - కిరండూల్ సెక్షన్‌తోపాటు పలాస - ఇచ్ఛాపురం సెక్షన్లను విశాఖపట్నం నుంచి తొలగించి ఒడిశాలోని రాయగడ కేంద్రంగా ఏర్పాటు చేసే కొత్త డివిజన్ పరిధిలోకి తీసుకోవడం దారుణమన్నారు. కేకే లైన్‌తో కూడిన విశాఖ డివిజన్ ఏర్పాటు చేయడంతోపాటు రాయగడ డివిజన్‌లో కలిపిన ఉత్తరాంధ్ర ప్రాంతాలను విశాఖ డివిజన్‌లోనే కొనసాగించేలా వైఎస్సార్‌సీపీ పోరాడుతుందని స్పష్టం చేశారు.

ప్రియుడితో కలిసి భర్తను చంపిన భార్య

మృతుడి తండ్రి ఫిర్యాదుతో బయటపడ్డ దారుణం
నిందితుడి కోసం పోలీసుల గాలింపు చర్యలు

దుగ్గిరాల: ప్రియుడి మోజులో పడిన ఓ వివాహిత భర్తను హతమార్చిన ఘటన ఇది. వివరాల్లోకెళ్తే.. గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలం చిలువూరుకి చెందిన లోకం శివనాగ రాజు(45), లక్ష్మీ మాధురి దంపతులు. ఉపాధి నిమిత్తం వీరు కొన్నేళ్ల క్రితం హైదరాబాద్ వెళ్లారు. అక్కడ సినిమా హాల్‌లో పనిచేస్తున్న మాధురికి తరచూ సినిమాలకు వచ్చే గోపీ అనే వ్యక్తి పరిచయమయ్యాడు. ఈ పరిచయం వివాహేతర సంబంధానికి దారితీసింది. గోపీ హైదరాబాద్‌లో కార్ ట్రావెల్స్ నిర్వహిస్తుండడంతో, శివనాగరాజుకు డ్రైవింగ్ రావడంతో, అతన్ని డ్రైవర్‌గా పంపించి గోపీ మాధురితో వివాహేతర సంబంధాన్ని కొనసాగించాడు. విషయం బయట పడడంతో శివనాగరాజు తన భార్యను తీసుకుని చిలువూరులో నివాసముంటున్న తన తండ్రి, మాజీ ఎంపీటీసీ లోకం గాంధీ వద్దకు వచ్చారు. అయితే, మాధురి ఇక్కడికి వచ్చాక కూడా గోపీతో వివాహేతర సంబంధం కొనసాగించింది. మరోసారి వీరిద్దరి వ్యవహారంపై శివనాగరాజు ప్రశ్నించడంతో ఎలాగైనా భర్తను అడ్డు తొలగించుకోవాలని భావించిన భార్య హత్యకు పథకం రచించింది. ప్రియుడితో నిద్ర మాత్రలు తెప్పించి ఈనెల 18న రాత్రి శివనాగరాజుకు భోజనంలో కలిపి ఇచ్చింది. దీంతో శివనాగరాజు గాఢ నిద్రలోకి జారుకున్నాడు. అనంతరం ప్రియుడు గోపీని పిలిపించి ఇద్దరూ కలిసి శివనాగరాజు ముఖంపై దిండు పెట్టి నొక్కి ఊపిరి ఆడకుండా చేసి చంపేశారు. విషయం తెలుసుకున్న మృతుడి తండ్రికి అనుమానం రావడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు.. ప్రాథమిక దర్యాప్తులో హత్యగా నిర్ధారించి లక్ష్మీ మాధురిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో హత్య ఉదంతం మొత్తం వెల్లడించింది. దీంతో పోలీసులు అనుమానాస్పద కేసును హత్య కేసుగా మార్చి, నిందితుడు గోపీ కోసం గాలింపు చేపట్టారు.

ఘనంగా 'మండమెలిగె' పండుగ

ఆదివాసీ సంప్రదాయ రీతిలో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు

ఎస్ఎస్ తాడ్వాయి: ములుగు జిల్లా ఎస్ఎస్ తాడ్వాయి మండలంలోని మేడారం, కన్నెపల్లి ఆలయాల్లో బుధవారం మండమెలిగె పండుగ ఘనంగా జరిగింది. సమ్మక్క-సారలమ్మల పూజారులు ఆచార సంప్రదాయాలతో మేడారంలోని సమ్మక్క, కన్నెపల్లిలోని సారలమ్మల గుడిలో పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఉదయం ఆలయాలను శుద్ధి చేసి గ్రామ దేవతలకు పూజలు నిర్వహించారు. సమ్మక్క పూజారులు మామిడి తోరణాలకు కోడిపిల్ల, సొరకాయ, మిరపకాయలు కట్టి బూర్క స్తంభాలను నిలిపారు. మూడు సార్లు నేలకు ఆరగింపు చేశారు. కన్నెపల్లి సారలమ్మ గుడిలో కూడా సారలమ్మ వడేరాల కుండలను పసుపు, కుంకుమలతో అలంకరించి గుడి ప్రాంగణాన్ని తోరణాలతో ముస్తాబు చేశారు. ఈ పూజా కార్యక్రమాల అనంతరం రాత్రి సమ్మక్క, సారలమ్మ పూజారులు మేడారంలోని గద్దెల వద్దకు చేరుకొని మళ్లీ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం డోలు వాయిద్యాల నడుమ రాత్రంతా జాగారాలు చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ మండమెలిగె పండుగతో మహాజాతర మొదలైనట్లు భావిస్తారు. కార్యక్రమంలో పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు, సమ్మక్క సారలమ్మల పూజారులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ జిల్లాల విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడిగా శ్రీనివాసులు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ జిల్లాల విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ నూతన కార్యవర్గం ఎన్నికైంది. విజయవాడలో బుధవారం జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కమిటీ గౌరవాధ్యక్షుడిగా అరవ పార్వతయ్య (తిరుపతి), ఉపాధ్యక్షులుగా పాలకుంట శ్రీనివాసులు (అన్నమయ్య), ములకపల్లి రాజు (అనకాపల్లి), నెర్రిమెట్ల యల్లన్న (అనంతపురం), ప్రధాన కార్యదర్శిగా వలతూర్ రాజ్ కుమార్ (చిత్తూరు), కార్యదర్శిగా బాణావత్ మునేంద్రనాయక్ (చిత్తూరు), అధికార ప్రతినిధులుగా బండ కింద మనోహర్ (అన్నమయ్య), రెడ్డి రమణమ్మ (గుంటూరు), ప్రచార కార్యదర్శిగా కృష్ణమూర్తి (సత్యసాయి), సంయుక్త కార్యదర్శులుగా యానమగ్ని వెంకటేశ్వర్లు, వేము భగవాన్ దాస్ (బాపట్ల), కోశాధికారిగా తాతపూడి జయశ్రీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కె.సరోజినీ, మణిందర్ దేవ్, జి.మాలతి, మంద రవికాంత్, ఇసుకల సాయి ప్రసాద్, బి.అప్పారావు ఎన్నికయ్యారు.

ఐస్ క్రీమ్‌తో గిన్నిస్ రికార్డు

సాక్షి, చెన్నై: చెన్నైలో 4,008 మంది పిల్లలతో కలిసి అరుణ్ ఐస్ క్రీమ్ గిన్నిస్ రికార్డు సాధించింది. చెన్నై నీలాంకరైలో పిల్లలను ఒకే వేదికపైకి తీసుకొచ్చి బటర్ స్కాచ్, చాక్లెట్ ఫ్లేవర్ జాలీ ట్రెన్‌ను ఒక నిమిషంలో తినేసి... తర్వాత ఒకరి చేతులు మరొకరు పట్టుకుని మానవహారంగా నిలబడి రికార్డు సృష్టించారు. సజావుగా, సమన్వయంతో కూడిన అనుభవంగా ఐస్ క్రీమ్ ఆస్వాదించిన క్షణాలను గిన్నిస్ వరల్డ్ రికార్డులో నమోదు చేశారు. ఇందుకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాన్ని హాట్సన్ ఆగ్రో ప్రొడక్ట్ వైస్ చైర్మన్ సి.సత్యన్‌కు యూకే గిన్నిస్ బృందానికి చెందిన రిచర్డ్ విలియం స్టెన్నింగ్, పూణే గిన్నిస్ బృందానికి చెందిన మిలింద్ వెర్లేకర్ అందజేశారు. హాట్సన్ చైర్మన్ ఆర్‌జీ చంద్రమోహన్ మాట్లాడుతూ 15 ఏళ్ల క్రితం కెనడాలో 2,500 మంది విద్యార్థులతో ఇలాంటి ప్రయత్నం జరిగిందని, ఆ రికార్డును తాము బద్దలు కొట్టామని తెలిపారు.

తిరుమల తిరుపతి దేవస్థానములు: తిరుపతి
హెల్త్ డిపార్ట్‌మెంట్
ఇ-టెండర్లు కోరుతూ ప్రకటన
Roc.No.TTD-33021(47)/14/2025-HEALTH-TPT తేది: 21-01-2026
IDలు : 890739 & 890743. ప్రకారం 02 ప్యాకేజీలలో "24 నెలల కాలానికి హెల్త్ డిపార్ట్‌మెంట్, TTD, తిరుపతి నియంత్రణ పరిధిలోగల దేవాలయాలు మరియు భవనాల వద్ద పారిశుద్ధ్య నిర్వహణ" కొరకు హెల్త్ డిపార్ట్‌మెంట్, తిరుపతి ఇ-టెండర్లు (1వ పిలుపు) (ఆన్-లైన్) కోరుతోంది. సమాచారం కొరకు సంప్రదించండి : హెల్త్ డిపార్ట్‌మెంట్, TTD, తిరుపతి మరియు వివరాల కొరకు https://apeprocurement.gov.inకు లాగిన్ చేయవలెను.
TTD-40021/10/2025-PRO SEC (Adv.No.370) Date:21.01.2026 ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్యశాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు
నెం. టి.ఓ/131 నుండి 140/2025-26, తేది:17-01-2026
కార్యనిర్వాహక ఇంజినీర్, గ్రా.నీ.స & పా. విభాగము, నరసరావుపేట, పల్నాడు జిల్లా పరిధిలోని పి.ఎం.జన్‌మన్ నిధులు క్రింద మంజూరైన 10 పనులకు అంచనా విలువ: రూ.167.00 లక్షలకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు 24-01-2026 నుండి ఇ-మార్కెట్ ప్లేస్ www.eprocurement.gov.in నందు చూడగలరు.
సం/- కార్యనిర్వాహక ఇంజినీర్, గ్రా.నీ.స & పారిశుద్ధ్య విభాగము, నరసరావు పేట
DIPR RO No.18844/CL/Advt/1/1/2021-22, Dt: 21-01-2026

TENDER NOTICE
Advt.No.AKNU/Engg/2026/2 Dt: 21-01-2026
Sealed Tenders are invited for Disposal of Used Answer booklets & Scrap items in AKNU, Rajamahendravaram. Interested registered parties may examine the material in the campus (Contact 7093008495). They can download the bids from University website www.aknu.edu.in and submit their bids on or before dt:04-02-2026 by 2.00PM by putting the same in the tender box kept at AKNU Campus, Rajamahendravaram. - REGISTRAR

అదో ఐసు ముక్క!

గ్రీన్‌లాండ్‌పై ట్రంప్ వ్యాఖ్యలు
- కానీ మొత్తంగా మాకే కావాలి
- అందుకు నాటో సహకరించాలి
- కాదన్న వారిని గుర్తుంచుకుంటా
- యూరప్ దేశాలకు హెచ్చరికలు
- సైనిక చర్య ఉండబోదని వెల్లడి
- దావోస్ వేదిక నుంచి ప్రసంగం

దావోస్: గ్రీన్‌లాండ్‌ను కేవలం 'ప్రపంచానికి మారుమూలగా ఉన్న ఒక మంచు ముక్క'గా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభివర్ణించారు! అయితే, ''వ్యూహాత్మకంగా అత్యంత ప్రాధాన్యమున్న ప్రాంతం గనుకనే ప్రపంచ శాంతిభద్రతల నిమిత్తం దానిపై అమెరికా నియంత్రణ ఉండాలని కోరుతున్నా. అంతే తప్ప అక్కడున్న అరుదైన ఖనిజ నిల్వల కోసం కాదు'' అని చెప్పారు. గ్రీన్‌లాండ్‌ను అమెరికా మాదిరిగా కాపాడే సత్తా మరే దేశానికీ లేదని చెప్పుకొచ్చారు. దావోస్ వేదికగా జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో బుధవారం ట్రంప్ గంటకు పైగా మాట్లాడారు. 'ఇక్కడ సమావేశమైన ఎందరో మిత్రులారా, కొందరు శత్రువులారా!' అంటూ ట్రంప్ తన ప్రసంగాన్ని మొదలుపెట్టడం విశేషం. 'గ్రీన్‌లాండ్‌పై హక్కులు, యాజమాన్యం, సార్వభౌమాధికారం... అన్నీ అమెరికాకే కావాలి' అంటూ ఈ సందర్భంగా ఆయన మరోసారి కుండబద్దలు కొట్టారు. గ్రీన్‌లాండ్‌కు, యూరప్‌కు, ముఖ్యంగా డెన్మార్క్‌కు దశాబ్దాలుగా అమెరికా చేసిన మేలుకు బదులుగా తాను అడుగుతున్నది చాలా చిన్నదని చెప్పుకొచ్చారు. ''అందుకు ఆ దేశాలు అవునన వచ్చు, కాదనీ అనవచ్చు. అయితే ఒక్కటి మాత్రం స్పష్టంగా చెప్పదలచుకున్నా. కాదన్న దేశాలను నేను కచ్చితంగా గుర్తు పెట్టుకుంటా'' అంటూ హెచ్చరించారు! అంతేకాదు, గ్రీన్‌లాండ్ స్వాధీనం కోసం బలప్రయోగం చేయబోనని కూడా ట్రంప్ ప్రకటించారు. ''నేను సైనిక చర్యకు దిగుతానని చాలామంది అనుకుంటున్నారు. కానీ నాకు ఆ ఆలోచనే లేదు. గ్రీన్‌లాండ్‌పై బలప్రయోగానికి దిగను'' అని స్పష్టం చేశారు. అయితే, ''గ్రీన్‌లాండ్ ఉన్నది ఉత్తర అమెరికా ఖండంలో. కనుక అది మా భూభాగమే'' అంటూ వాదించారు. ''రెండో ప్రపంచ యుద్ధం తర్వాత గ్రీన్‌లాండ్‌ను అమెరికాయే డెన్మార్క్‌కు అప్పగించింది. అది నిజంగా తెలివితక్కువ పని. ఆ దీవిని కాపాడే సత్తా డెన్మార్క్‌కు లేదు'' అన్నారు. ట్రంప్ ప్రసంగం వినేందుకు వచ్చిన పారిశ్రామిక ప్రముఖులు తదితరులతో దావోస్ వేదిక కిటకిటలాడిపోయింది.

యూరప్‌ను ప్రేమిస్తా, కానీ...

యూరప్ అంటే తనకెంతో ప్రేమ అని ట్రంప్ చెప్పుకున్నారు. రెండో ప్రపంచయుద్ధ సమయంలో ఆ ఖండాన్ని కాపాడింది అమెరికాయేనని చెప్పారు. కానీ కొంతకాలంగా యూరప్ మాటలు, చేతలు సరైన దిశలో సాగడం లేదని ఆక్షేపించారు. యూరప్ దేశాలపైనా, నాటో కూటమిపైనా ఈ సందర్భంగా ఆయన తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. టారిఫ్‌లు మొదలుకుని పర్యావరణం, వలసల దాకా ప్రతి విషయంలోనూ యూరప్ దేశాలు పొరపాట్లపై పొరపాట్లు చేస్తున్నాయన్నారు. తమ గ్రీన్‌లాండ్ స్వాధీన యత్నాలకు అవి కలిసిరాకపోవడం ఘోర తప్పిదమని పదేపదే చెప్పుకొచ్చారు. ఇప్పటికైనా ఈ విషయమై తక్షణం సంప్రదింపుల ప్రక్రియకు యూరప్ దేశాలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గ్రీన్‌లాండ్‌ను అమెరికా స్వాధీనం చేసుకోవడానికి నాటో కూడా మద్దతివ్వాలని అభిప్రాయపడ్డారు. అమెరికా గత అధ్యక్షులపై, ముఖ్యంగా జో బైడెన్‌పై ట్రంప్ విమర్శల వర్షం కురిపించారు. ''అమెరికాను బైడెన్ దివాలా స్థాయికి దిగజార్చారు. నేనొచ్చాక ఏడాదిలోనే దేశ ఆర్థిక పరిస్థితిని అద్భుతంగా తీర్చిదిద్దా'' అని చెప్పుకున్నారు. యూరప్ మాత్రం తప్పుడు నిర్ణయాలతో ఆర్థికంగా అతలాకుతలం అవుతోందని ఎద్దేవా చేశారు. ''చైనా నుంచి యూరప్ గాలిమరల్ని కొంటోంది. చైనా ఆర్థికంగా బలపడటం, యూరప్‌లో పక్షులు చనిపోవడం తప్ప వాటివల్ల ఒరిగేదేమిటి? చైనాలో ఎక్కడైనా గాలిమరల్ని వాడుతున్నారా?'' అని ప్రశ్నించారు. ''ప్రపంచమంతటికీ ఆర్థిక ఇంజన్ అమెరికాయే. అమెరికా అభివృద్ధి చెందినప్పుడే ప్రపంచమంతా అభివృద్ధి సాధిస్తుంది'' అన్నారు. ట్రంప్ తన ప్రసంగంలో గ్రీన్‌లాండ్‌కు బదులుగా పదేపదే ఐస్‌లాండ్ అని పేర్కొనడం విశేషం! భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధాన్ని నిలువరించానని దావోస్ వేదికపై కూడా ట్రంప్ పాత పాటే పాడారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధానికి ఇప్పటికైనా తెర దించకపోతే ఆ దేశాల అధ్యక్షులు పుతిన్, జెలెన్‌స్కీ మూర్ఖులే అవుతారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు! అయితే, వాళ్లు మూర్ఖులు కాదని తనకు తెలుసంటూ ముక్తాయించారు. ట్రంప్ కాన్వాయ్ దావోస్ వేదిక వద్దకు వస్తుండగా నిరసనకారులు దారి పొడవునా ఆయనకు వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు.

- కెనడాపై ట్రంప్ ఫైర్
- మార్క్, నోరు జాగ్రత్త!
- ప్రధానికి హెచ్చరికలు

మావల్లే మీ ఉనికి!

దావోస్ వేదికగా అమెరికాపై కెనడా ప్రధాని మార్క్ కార్నీ గుప్పించిన విమర్శలపై ట్రంప్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తాను కూడా అదే వేదిక నుంచి ఆయనకు గట్టిగా చురకలు వేశారు. అమెరికా వల్లే కెనడా బతికి బట్టకడుతోందంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ''మార్క్ (కెనడా ప్రధానిని ఉద్దేశించి)! దశాబ్దాలుగా అమెరికా నుంచి కెనడా ఎన్నో తాయిలాలు అందుకుంటూ వచ్చింది. ఇకపై ఏ వ్యాఖ్యలైనా చేసేముందు ఈ విషయాన్ని కచ్చితంగా గుర్తు పెట్టుకో'' అంటూ హెచ్చరించారు. తమ సాయం పట్ల కెనడాకు కృతజ్ఞతే లేదంటూ ఆక్షేపించారు. అమెరికా ఏకపక్ష పోకడలను కార్నీ మంగళవారం దావోస్ సదస్సులో ఏకిపారేయడం తెలిసిందే.

మాక్రాన్ కళ్లద్దాలపై చెణుకులు

ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయేల్ మాక్రాన్ ధరించిన కళ్లద్దాలపై దావోస్ వేదికగా ట్రంప్ చెణుకులు విసిరారు. ''నిన్న దావోస్ వేదికపై మాక్రాన్ అందమైన కళ్లద్దాలు ధరించడం చూశా. పాపం, ఆయనకు ఏమైందసలు?'' అంటూ ప్రశ్నించడంతో సభికులంతా ఘొల్లున నవ్వారు. తాత్కాలిక కళ్ల సమస్య కారణంగా వాటిని ధరించక తప్పడం లేదని మాక్రాన్ చెప్పడం తెలిసిందే.

విమానంలో సాంకేతిక సమస్య

- మార్గమధ్యంలో తిరిగొచ్చిన ఎయిర్‌ఫోర్స్‌వన్ విమానం
- వేరే విమానంలో దావోస్ చేరుకున్న అధ్యక్షుడు ట్రంప్

న్యూయార్క్/వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అధికారిక విమానం 'ఎయిర్‌ఫోర్స్‌వన్' అనేది అత్యాధునిక సౌకర్యాలు, అత్యధిక రక్షణ, భద్రతకు పెట్టింది పేరు. అయినాసరే అందులో తలెత్తిన చిన్నపాటి సమస్య హఠాత్తుగా అగ్రరాజ్యాధీశుడిని సైతం కొన్ని సెకన్లపాటు కలవరపాటుకు గురిచేసింది. గాల్లోకి లేచిన విమానాన్ని వెనువెంటనే తిరిగి సురక్షితంగా జాయింట్ బేస్ ఆండ్రూస్ వైమానిక స్థావరంలో ల్యాండ్‌చేయాల్సి వచ్చింది. స్విట్జర్లాండ్‌లో ప్రపంచ ఆర్థిక సదస్సు(డబ్ల్యూఈఎఫ్)లో ప్రసంగించేందుకు దావోస్ నగరానికి ట్రంప్ బయల్దేరినప్పుడు బుధవారం ఈ ఘటన జరిగింది. వాషింగ్టన్ డీసీ సమీపంలోని ఇదే జాయింట్ బేస్ ఆండ్రూస్ నుంచి తొలుత ట్రంప్‌తో ఎయిర్‌ఫోర్స్‌వన్ విమానం బయల్దేరింది. అయితే కొద్దిసేపటికే విమానంలో చిన్నపాటి విద్యుత్ సమస్య తలెత్తింది. సమస్య చిన్నదే అయినప్పటికీ ముందుజాగ్రత్తగా పైలట్లు వెంటనే ఎయిర్‌ఫోర్స్‌వన్‌ను వెనక్కి తిప్పారు. దీంతో విమానం తిరిగి అదే రన్‌వేపై ల్యాండయింది. దావోస్ పర్యటన ఆలస్యమవుతుండటంతో ట్రంప్ మరో విమానంలో వెళ్లారు.

ఇరాన్‌కు తీవ్ర హెచ్చరికలు

తన హత్యకు ప్రయత్నిస్తోందన్న వార్తలపై ట్రంప్ మండిపాటు

వాషింగ్టన్: ఆందోళనకారులకు మద్దతిస్తూ తమ దేశంలో ఉద్యమాన్ని ఎగదోస్తున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను అంతంచేయాలని ఇరాన్ ప్రభుత్వం భావిస్తోందన్న పుకార్ల నడుమ ట్రంప్ బుధవారం తీవ్రస్థాయిలో స్పందించారు. న్యూస్‌నేషన్స్ వారి కేటీ పావ్‌లిచ్ టునైట్‌లో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడారు. ''ఇరాన్ గనక నన్ను చంపాలని చూసినా, ఒకవేళ చంపే దుస్సాహసానికి తెగించినా అమెరికా సైన్యానికి ఇప్పటికే సంపూర్ణ స్థాయిలో ఆదేశాలు జారీచేశా. నన్ను చంపేస్తే ఇరాన్‌ను భూమ్మీద లేకుండా చేయాలని ఆదేశించా''అని అన్నారు. ఇరాన్‌లో అయతొల్లా అలీ ఖమేనీ 40 ఏళ్ల పాలనకు చరమగీతం పాడాల్సిన తరుణం ఆసన్నమైందని ఇటీవల ట్రంప్ చేసిన ప్రకటనపై ఇరాన్ మంగళవారం ఘాటుగా స్పందించడం తెల్సిందే. ''ఖమేనీకి హాని కల్గించేలా అమెరికా ఏదైనా చేస్తే ఊరుకునేది లేదు. ఖమేనీకి ప్రాణహానిగా మారిన ఆ చేతులను నరికేయడమే కాదు ఆ వ్యక్తులకు చెందిన దేశాలను అగ్నికి ఆహుతిచేస్తాం'' అని ఇరాన్ సాయుధబలగాల అధికార ప్రతినిధి జనరల్ అబుల్‌ఫజల్ షెకార్చీ హెచ్చరించారు.

నాసాకు సునీత గుడ్‌బై

అసమాన ప్రతిభాశాలి: నాసా ప్రశంసలు ● అంతరిక్షం నా ఫేవరెట్ ప్లేస్: సునీత

న్యూఢిల్లీ: అంతరిక్ష పరిశోధనలకే వన్నె తెచ్చిన భారత సంతతికి చెందిన అమెరికా వ్యోమగామి సునీతా విలియమ్స్ (60) తన పరుగు చాలించారు. అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ (నాసా) నుంచి రిటైరయ్యారు. తద్వారా 27 ఏళ్ల ఉజ్వల కెరీర్‌కు ముగింపు పలికారు. 'సునీ విలియమ్స్ గత డిసెంబర్ 27న మా సంస్థ నుంచి రిటైరయ్యారు' అని నాసా మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొంది. ''ఆమె తన ఉజ్వల కెరీర్లో పలు రికార్డులకు మారుపేరుగా మారారు. మానవసహిత అంతరిక్ష యాత్రలకు వన్నె తెచ్చారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి నాసా తలపెట్టిన మూడు మిషన్లలో కీలక భాగస్వామి అయ్యారు'' అంటూ ప్రశంసించింది. ''మానవసహిత అంతరిక్ష యాత్రలకు సునీ విలియమ్స్ దారిదీపంలా నిలిచారు. వాటి తీరుతెన్నులను మెరుగుపరచడంలో ఎనలేని కృషి చేశారు. తన అసమాన ప్రతిభా పాటవాలతో భావి అంతరిక్ష యాత్రలకు బాటలు పరిచారు'' అని నాసా అడ్మినిస్ట్రేటర్ జరేద్ ఐజాక్‌మన్ ఒక ప్రకటనలో అభినందించారు. నాసాకు, అమెరికాకు ఆమె అందించిన సేవలకు కృతజ్ఞతలని పేర్కొన్నారు. నాసాలో పని చేయడాన్ని గొప్ప గౌరవంగా విలియమ్స్ అభివర్ణించారు. సంస్థతో 27 ఏళ్ల కాలం తనకెంతో అద్భుతంగా గడిచిందని చెప్పారు. సహచరుల నుంచి నిత్యం అద్భుతమైన ప్రేమ, మద్దతు లభించాయని గుర్తు చేసుకున్నారు. ''నాకు అత్యంత ఇష్టమైన చోటు అంతరిక్షమే. ఈ మాట నా గురించి తెలిసిన వారందరూ చెబుతారు'' అన్నారు. అంతరిక్ష యాత్రలు తన దృక్కోణాన్నే సమూలంగా మార్చేశాయని చెప్పారు. విలియమ్స్ అసాధారణ ప్రతిభావంతురాలని ఆమె నాసా సహచరులు పలువురు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తను సాధించిన ఘనతలతో ఎంతోమందికి స్ఫూర్తిగా, ఆదర్శంగా నిలిచారంటూ అభినందించారు.

ఎన్ని రికార్డులో!

అంతరిక్ష రంగంలో విలియమ్స్ సాధించిన ఘనతలు అన్నీ ఇన్నీ కావు. మొత్తం 608 రోజుల పాటు అంతరిక్షంలో గడిపారామె! అక్కడ అత్యధిక కాలం గడిపిన నాసా వ్యోమగాముల జాబితాలో రెండో స్థానంలో నిలిచారు. బోయింగ్ స్టార్‌లైనర్ తొలి అంతరిక్ష యాత్రలో భాగంగా 8 రోజుల కోసమని ఐఎస్ఎస్‌కు వెళ్లిన ఆమె, వ్యోమనౌకలో సాంకేతిక సమస్యల కారణంగా సహచర వ్యోమగామి బచ్ విల్మోర్‌తో పాటు ఏకంగా 286 రోజుల పాటు అక్కడే గడపాల్సి రావడం తెలిసిందే. ఒకే యాత్రలో ఎక్కువ రోజుల పాటు అంతరిక్షంలో గడిపిన వ్యోమగాముల జాబితాలో వారు ఆరో స్థానంలో నిలిచారు. విలియమ్స్ మొత్తం 9సార్లు స్పేస్‌వాక్ చేశారు. తద్వారా అత్యధిక స్పేస్‌వాక్‌లు చేసిన మహిళగా నిలిచారు. ఆ క్రమంలో 62 గంటల 6 నిమిషాల పాటు అంతరిక్షంలో నడిచారు. అంతేకాదు, అంతరిక్షంలో మారథాన్ చేసిన తొలి వ్యక్తి విలియమ్సేనని నాసా పేర్కొంది. విలియమ్స్ తండ్రి దీపక్ పాండ్యా గుజరాతీ కాగా తల్లి ఉర్సులిన్ బోనీది స్లొవేనియా. పాండా 1950ల్లోనే అమెరికాలో స్థిరపడ్డారు. విలియమ్స్ అమెరికాలో ఒహాయో రాష్ట్రంలోని యూక్లిడ్‌లో 1965 సెప్టెంబర్ 19న జన్మించారు. ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్‌లో నావల్ అకాడెమీ నుంచి మాస్టర్స్ డిగ్రీ అయ్యాక నావిక దళంలో చేరారు. 40 రకాల విమానాలు నడిపారు. 4,000 గంటలకు పైగా విమానాలను నడిపిన రికార్డుతో కెప్టెన్‌గా రిటైరయ్యారు.

రాజ్యసభకు నితిన్ నబీన్?

- ఆయన్ను బిహార్ నుంచి రాజ్యసభకు పంపే అవకాశం
- ఏప్రిల్‌లో ఖాళీ కానున్న స్థానం నుంచి ఎంపిక చేసే చాన్స్

సాక్షి, న్యూఢిల్లీ: బీజేపీ నూతన అధ్యక్షుడుగా బాధ్యతలు స్వీకరించిన నితిన్ నబీన్ మరికొద్ది నెలల్లో రాజ్యసభ సభ్యత్వం తీసుకోబోతున్నారని పార్టీ వర్గాల్లో చర్చ మొదలైంది. ప్రస్తుతం బిహార్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్న నబీన్‌ను ఏప్రిల్‌లోనే రాజ్యసభకు ఎంపిక చేస్తారని ప్రచారం జరుగుతోంది. ఆయన సొంత రాష్ట్రమైన బిహార్ నుంచే ఆయన ఎంపిక ఉండవచ్చని తెలుస్తోంది. ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన నితిన్ నబీన్ ఇన్నాళ్లూ బిహార్‌లో రోడ్డు రవాణా శాఖ మంత్రిగా పనిచేశారు. ఆయన్ను కార్య నిర్వాహక అధ్యక్షుడిగా ప్రకటించిన వెంటనే మంత్రి పదవికి రాజీనామా చేసినప్పటికీ బంకీపూర్ స్థానం నుంచి ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. ప్రస్తుతం ఆయన ముందున్న 5 రాష్ట్రాల ఎన్నికలు, వచ్చే ఏడాది జరిగే అత్యంత కీలకమైన ఉత్తర్‌ప్రదేశ్ ఎన్నికల నేపథ్యంలో ఆయన ఎమ్మెల్యేగా కొనసాగుతూ, అసెంబ్లీకి హాజరవ్వడం అంత సులభమేమీ కాదు. అటు ఎమ్మెల్యేగా, ఇటు పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ద్వంద్వ పాత్రలు పోషించడం కష్టమని భావిస్తున్నారు. ఆయనను రాజ్యసభకు పంపడం ఖాయమని పార్టీ వర్గాలంటున్నాయి. గతంలో ఇదే మాదిరిగా మాజీ అధ్యక్షుడు జేపీ నడ్డాను రాజ్యసభకు పంపిన ఉదంతాన్ని గుర్తు చేస్తున్నాయి. వచ్చే ఏప్రిల్‌లో బిహార్‌లో ఐదు రాజ్యసభ స్థానాలు ఖాళీ కానున్నాయి. ఖాళీ అవుతున్న స్థానాల్లో రెండింటిని బీజేపీ తీసుకొని, మిగతా మూడింటిని కూటమి పార్టీలకు ఇస్తుందనే ప్రచారం జరుగుతోంది. తమ రెండింటిలో ఒక స్థానం నుంచి నబీన్‌ను రాజ్యసభకు పంపుతారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మరో స్థానం నుంచి భోజ్‌పురి నటుడు పవన్ సింగ్‌కు అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

మీడియా ముందు పోలీసులేం మాట్లాడాలో నిర్ణయించండి

- ఆ మేరకు నియమావళి రూపొందించండి
- రాష్ట్రాలకు సుప్రీంకోర్టు సూచన

న్యూఢిల్లీ: విచారణలో ఉన్న కేసుల వివరాలను ప్రజలు, మీడియా సమక్షంలో పోలీసులు ఏ మేరకు ప్రస్తావించాలో, ఏ అంశాలను మాత్రమే వెల్లడించాలో తెలిపే నియమావళిని రూపొందించాలని రాష్ట్రాలను సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఉత్తర్వుల కాపీ అందిన తర్వాత మూడు నెలల్లోపు ఈ మేరకు నిబంధనావళిని తయారుచేయాలని జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌ల ధర్మాసనం సూచించింది. ఈ మేరకు జనవరి 15వ తేదీన ఇచ్చిన ఉత్తర్వులోని వివరాలు ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి. ఇంకా దర్యాప్తు కొనసాగుతున్న, విచారణ దశలో ఉన్న కేసులపై మీడియా ఎదుట పోలీసులు కీలక విషయాలతో పాటు అనవసర విషయాలనూ ప్రస్తావిస్తున్నారని, ఈ ధోరణికి అడ్డుకట్టవేయాలంటూ దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు విచారించింది. ఈ సందర్భంగా రాష్ట్రాలకు కోర్టు సూచనలుచేసింది. ''కోర్టుకు సహాయకుడు(అమికస్ క్యూరీ)గా వ్యవహరించిన సీనియర్ న్యాయవాది గోపాల్ శంకరనారాయణన్ కేంద్ర ప్రభుత్వం, విదేశాలు అవలంబిస్తున్న విధానాలకు అనుగుణంగా 'పోలీస్ మాన్యువల్ ఫర్ మీడియా బ్రీఫింగ్'ను తయారుచేశారు. దీనిని మీరు ఒకసారి పరిశీలించండి. బాగుంటే దీనిని మీరూ అనుసరించండి. లేదంటే కొత్తగా మరోటి తయారుచేసుకోండి. కొత్త మాన్యువల్‌ను ఆ తర్వాత రెండు వారాల్లోపు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయండి''అని కోర్టు ఆదేశించింది. శంకరనారాయణన్ తయారుచేసిన ఈ 60 పేజీల మాన్యువల్‌లో నాలుగు భాగాలున్నాయి. దర్యాప్తుకు ఎలాంటి భంగం కల్గించకుండా, నష్టం వాటిల్లకుండా, కీలక అంశాలు బయటకు పొక్కకుండా, క్లుప్తంగా విషయాలను మీడియాకు పోలీసులు చెప్పొచ్చని మాన్యువల్ పేర్కొంది.

ట్రంప్ ఏడాది పాలన...
ప్రపంచానికి పీడకల

బెదిరింపులు, టారిఫ్‌లు ● ఆక్రమణలు, యుద్ధోన్మాదం ● ట్రంప్ తెంపరితనం



డొనాల్డ్ ట్రంప్ 2.0 క్రమంగా ప్రపంచానికి మర్చిపోలేని పీడకలగా మారుతోంది. అమెరికా అధ్యక్షునిగా రెండో టర్మ్‌లో ఆయన తొలి 12 నెలల పాలన అన్ని దేశాలనూ చెప్పలేనంత అనిశ్చితికి, అయోమయానికి, అంతకు మించిన అభద్రతా భావానికి గురి చేసింది. 2025 జనవరి 20న ప్రమాణస్వీకారం చేసింది మొదలు మితిమీరిన దూకుడు, మతిలేని నిర్ణయాలతో ప్రతి దేశాన్నీ ట్రంప్ హడలెత్తిస్తూ వస్తున్నారు. ఆ క్రమంలో అమెరికా గౌరవాన్ని, అగ్ర రాజ్యంగా దానికున్న పరువు ప్రతిష్ఠలను కూడా మంటగలుపుతున్నారు. నోటికొచ్చిన వ్యాఖ్యలు, చౌకబారు కామెంట్లకు ట్రంప్ మారుపేరుగా మారిపోయారు. ఆచితూచి మాట్లాడటం తన డిక్షనరీలోనే లేదని నిరూపిస్తున్నారు. కనీస దౌత్య మర్యాదలకు కూడా తిలోదకాలిస్తూ దేశాధినేతలనే మీడియా సాక్షిగా అవమానించి అప్రతిష్ఠ మూటగట్టుకున్నారు. ఇక ప్రతి దేశంపైనా ఎడాపెడా భారీ టారిఫ్‌లు విధిస్తూ అంతర్జాతీయ వాణిజ్య వాతావరణాన్నే అతలాకుతలం చేసేశారు ట్రంప్. మాట వినని దేశాలను బెదిరించేందుకు టారిఫ్‌లను అస్త్రంగా ప్రయోగిస్తూ విపరీతమైన చెడ్డపేరు తెచ్చుకున్నారు. తన ఏడాది పాలన ఘనతలపై మంగళవారం మీడియాతో ట్రంప్ ఏకంగా గంటా నలభై నిమిషాల పాటు ప్రసంగించారు. 365 రోజుల్లో రోజుకొకటి చొప్పున ఏకంగా 365 విజయాలు సాధించానంటూ గొప్పలకు పోయారు. అమెరికాను ఆర్థిక కష్టాల నుంచి గట్టెక్కించేయడంతో పాటు పలు అద్భుతాలు చేశానని చెప్పుకున్నారు. ఆ క్రమంలో మూడొంతులకు పైగా అర్ధసత్యాలు, అసత్యాలే చెప్పి విస్మయపరిచారు. పొరుగు దేశాలను అమెరికాలో కలిపేసుకోవాలన్న విస్తరణ కాంక్షను, గ్రీన్‌లాండ్ విషయంలో యూరప్ మిత్ర దేశాలతో కూడా కయ్యానికి కాలు దువ్వడాన్నీ అడ్డంగా సమర్థించుకున్నారు. ఈ పెడ పోకడలపై మీడియా అడిగిన ప్రశ్నలకు తప్పించుకునే ధోరణిలోనే బదులిచ్చి సరిపెట్టారు. గడచిన ఏడాదికాలంలో అటు సొంత ప్రజలను, ఇటు ప్రపంచాన్ని ట్రంప్ హడలెత్తించిన తీరుపై ఫోకస్...

టారిఫ్‌లే టారిఫ్‌లు

టారిఫ్‌లు. ఈ ఏడాది పొడవునా ట్రంప్‌కు ఫేవరెట్‌గా మారిన పదం ఇదేనంటే అతిశయోక్తి కాదు. మిత్రులు, ప్రత్యర్థులు, శత్రువులు అని తేడా లేకుండా ప్రతి దేశంపైనా ఎడాపెడా సుంకాల బాదుడుకు దిగారు ట్రంప్. పిడుగుకూ, బియ్యానికీ ఒకే మంత్రం అన్నట్టుగా ప్రతిదానికీ టారిఫ్‌లనే అస్త్రంగా ప్రయోగిస్తూ వచ్చారు. తద్వారా మొత్తంగా ప్రపంచ వాణిజ్య స్థితిగతులనే అతలాకుతలం చేసి వదిలారు. సగటున అమెరికాతో వాణిజ్యం నెరుపుతున్న ప్రతి దేశంపైనా కనీసం 10 శాతం అదనపు టారిఫ్‌లు విధించారు. భారత్‌పై అత్యధికంగా 50 శాతం మేరకు బాదారు. ఈ టారిఫ్‌లు, పన్నులు, ఫీజుల ద్వారా 2025లో అమెరికా ఏకంగా 287 బిలియన్ డాలర్లు ఆర్జించినట్టు ఆ దేశ ట్రెజరీ విభాగం గణాంకాలే చెబుతున్నాయి. తద్వారా సగటు అమెరికన్లకు ఒరిగిన ప్రయోజనం కూడా ఏమీ లేదని యేల్ వర్సిటీ బడ్జెట్ ల్యాబ్ తేల్చింది. ట్రంప్ మతిలేని టారిఫ్‌ల వల్ల పెరిగిన నిత్యావసరాల ధరల దెబ్బకు గత ఏడాది కాలంలో ఒక్కో అమెరికన్ కుటుంబంపై కనీసం 1,500 డాలర్ల మేరకు అదనపు భారం పడ్డట్టు అంచనా వేసింది!

ఏడు దేశాలపై దాడులు!

యుద్ధాలకు తెర దించి ప్రపంచ శాంతిని సుస్థిరం చేస్తానని రెండోసారి ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా పెట్టుకున్న ఒట్టును ట్రంప్ సింపుల్‌గా గట్టుమీద పెట్టేశారు. ఈ ఏడాది కాలంలో కనీసం ఏడు దేశాలపై దాడులకు తెగబడ్డారు! బాధిత దేశాల్లో ఇరాక్‌తో మొదలుపెట్టి సోమాలియా, ఇరాన్, యెమన్, సిరియా, నైజీరియా, తాజాగా వెనెజువెలా దాకా ఉన్నాయి. ఈ జాబితాలో తర్వాతి పేరు గ్రీన్‌లాండే అయ్యేలా కన్పిస్తోంది. ఆ దీవిని ఆక్రమించేందుకు యూరప్ దేశాలతో తగాదాలకు కూడా ట్రంప్ వెనకాడటం లేదు! 2024 జనవరి 20 నుంచి ఈ జనవరి దాకా అమెరికా తన మిత్ర దేశాలతో కలిసి కనీసం 658 వాయు, డ్రోన్ దాడులకు పాల్పడ్డట్టు ఆర్మ్‌డ్ కాన్‌ఫ్లిక్ట్ లొకేషన్ అండ్ ఈవెంట్ డేటా మానిటర్ పేర్కొంది!

6 లక్షల మంది గెంటివేత

ట్రంప్ ఏడాది పాలనలోనే అమెరికా నుంచి ఏకంగా 6.05 లక్షల మందిని గెంటేశారు! నిర్బంధం, అధికారుల బెదిరింపులు తదితరాలను తట్టుకోలేక ఏకంగా 19 లక్షల మందికి పైగా స్వచ్ఛందంగానే అమెరికాను వీడి వెళ్లిపోయారు. మొత్తమ్మీద ట్రంప్ యంత్రాంగం అడ్డగోలు నిబంధనల దెబ్బకు గత ఏడాది కాలంలో అమెరికాలో నివసిస్తున్న 16 లక్షల మంది వలసదారుల హోదాను కోల్పోయారు. అంతేగాక ఈ ఏడాది కాలంలో ట్రంప్ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా ఏకంగా 66,866 మందిని ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం నిర్బంధించింది. అంటే సగటున రోజుకు 821 మంది ఊచలు లెక్కబెట్టారు! వీటికితోడు, ఏకంగా 75 దేశాలవారు అమెరికా ఇమిగ్రేషన్ వీసాలు పొందేందుకు వీల్లేకుండా ట్రంప్ నిషేధం విధించారు.

బెదిరింపుల దౌత్యం

దౌత్య మర్యాదలకు, సాటి దేశాధినేతలకు ఇవ్వాల్సిన కనీస గౌరవాదరాలకు కనీవినీ ఎరగని రీతిలో పాతర వేశారు ట్రంప్. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీని వైట్‌హౌస్ ముఖాముఖిలో మీడియా సాక్షిగా దారుణంగా అవమానించి ప్రపంచమంతా ముక్కున వేలేసుకునేలా చేశారు. అంతటితో ఆగలేదు. పలువురు దేశాధినేతలను ఉద్దేశించి మీడియాముఖంగా బెదిరింపులకు దిగడం, వారితో తన ప్రైవేట్ సంభాషణలను బయటపెట్టడం పరిపాటిగా మార్చుకున్నారు. తద్వారా తనతో భేటీ అంటేనే వాళ్లు తీవ్ర విముఖత చూపేదాకా తెచ్చుకున్నారు.

228 ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వులు

2025 జనవరి 20న ప్రమాణస్వీకారం చేసిన తొలి రోజే ట్రంప్ రికార్డు స్థాయిలో 26 ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు (ఈఓ) జారీ చేశారు. అంతేకాదు, అత్యవసర పరిస్థితుల్లో ఆపద్ధర్మంగా మాత్రమే ఈవో అస్త్రం వాడాలన్న మర్యాదను అటకెక్కించారు. తొలి టర్మ్‌లో నాలుగేళ్లలోనూ కలిపి 220 ఈఓలు ఇస్తే, రెండో టర్మ్‌లో తొలి ఏడాది కాలంలోనే ఏకంగా 228 ఈవోలు జారీ చేసి మరో రికార్డు సృష్టించారు! పైగా ఆ ఉత్తర్వులు ఫెడరల్ చట్టాలకు భిన్నంగా ఉండొద్దన్న రాజ్యాంగ నిర్దేశాన్ని కూడా తుంగలో తొక్కారు. దాంతో ట్రంప్ ఈవోలు చాలావరకు కోర్టు కేసులకు దారితీశాయి.

పర్యావరణం గాలికి

అగ్రరాజ్యంగా అమెరికాను పర్యావరణ పరిరక్షణ ప్రయత్నాల్లో ముందు నిలపాల్సింది పోయి, ఆ బాధ్యతలను క్రమంగా పూర్తిగా వదిలించుకుంటూ ట్రంప్ చేతులు దులుపుకుంటున్నారు. పారిస్ ఒప్పందంతో పాటు పలు కీలకమైన పర్యావరణ ఒప్పందాల నుంచి అమెరికా తప్పుకుంటున్నట్టు ప్రకటించారు. అంతేకాదు, పర్యావరణ పరిరక్షణ దిశగా తాజా మాజీ అధ్యక్షుడు జో బైడెన్ ఇచ్చిన 30కి పైగా ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లను రద్దు చేసి పారేశారు. పైగా సముద్రాల్లో ఏకంగా 25 లక్షల చదరపు కిలోమీటర్ల పరిధిలో ఆఫ్ షోర్ డ్రిల్లింగ్‌కు పచ్చజెండా ఊపారు!!

ఉద్యోగాలు హుష్‌కాకి!

ప్రపంచ దేశాల మీదే కాదు, తనను నమ్మి గద్దెనెక్కించిన అమెరికన్లపై కూడా ట్రంప్ ఏమాత్రం కనికరం చూపలేదు. కేవలం 10 నెలల్లోనే దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగంలో ఏకంగా 3.17 లక్షల ఉద్యోగాలను పీకిపారేశారు! అమెరికాను తిరిగి శక్తిమంతమైన దేశంగా మార్చేందుకంటూ ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ సారథ్యంలో తెచ్చిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీ (డోజ్) వ్యయ నియంత్రణ పేరుతో ఇలా ఎడాపెడా ఉద్యోగాలను తీసేస్తూ పోయింది. డైవర్సిటీ, ఈక్విటీ, ఇంక్లూజన్ (డీఈఐ) కార్యాలయాలన్నింటకీ మూత వేసింది. అంతర్జాతీయ అభివృద్ధి విభాగాన్నే నామరూపాల్లేకుండా చేసేసింది!

\- సాక్షి, నేషనల్ డెస్క్

ఇంకెంత ఎండబెడతారు?

చండీగఢ్ చెరువుపై సీజేఐ ఆసక్తికర వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: చండీగఢ్‌లోని ప్రఖ్యాత సుఖ్నా చెరువు దుస్థితిపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆందోళన వెలిబుచ్చారు. 'సుఖ్నా లేక్ కో ఔర్ కిత్నా సుఖావోగే? (ఆ చెరువును ఇంకెంత ఎండబెడతారు?)' అంటూ ఈ సందర్భంగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ల్యాండ్ మాఫియా ఆ చెరువును చెరబట్టిందంటూ ఆగ్రహం వెలిబుచ్చారు. నేతలు, అధికారులు కూడా వారితో చేతులు కలిపి చెరువును సర్వనాశనం చేస్తున్నారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సుఖ్నా చెరువుకు సంబంధించి 1995 నుంచి పెండింగ్‌లోలో ఉన్న ప్రజాప్రయోజన వ్యాజ్యంపై న్యాయమూర్తులు, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎం.పంచోలీతో కూడిన సీజేఐ ధర్మాసనం బుధవారం విచారణ జరిపింది. అడవులు, చెరువులకు సంబంధించిన కేసులు హైకోర్టులకు వెళ్లకుండా నేరుగా ఇలా సుప్రీం గడప తొక్కుతుండటం ఏమిటంటూ విస్మయం వెలిబుచ్చింది.

అటల్ పెన్షన్ యోజన...
మరో ఐదేళ్లు పొడిగింపు

న్యూఢిల్లీ: అసంఘటిత రంగ కార్మికుల ప్రయోజనార్థం తీసుకొచ్చిన అటల్ పెన్షన్ యోజనను మరో ఐదేళ్ల పాటు కేంద్రం పొడిగించింది. ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో బుధవారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. 2015లో మొదలైన ఈ పథకంలో దేశవ్యాప్తంగా ఇప్పటిదాకా 8.66 కోట్ల మంది చేరారు. ఈ పథకం లబ్ధిదారులకు 60వ ఏట నుంచి నెలకు రూ.1,000 నుంచి రూ.5,000 దాకా పెన్షన్ అందుతుంది.

రష్యా నుంచి భారత్ చమురు కొనట్లేదు

అమెరికా ప్రకటన

దావోస్: రష్యా నుంచి ముడి చమురును కొనే దేశాలపై తాము 25 శాతం అదనపు టారిఫ్‌ను విధించడం మొదలెట్టాక రష్యా నుంచి భారత్ క్రూడ్‌ఆయిల్ కొనుగోళ్లు ఆగిపోయాయని అమెరికా ఆర్థికశాఖ మంత్రి స్కాట్ బీసెంట్ ప్రకటించారు. డబ్ల్యూఈఎఫ్ సదస్సులో పాల్గొనేందుకు దావోస్‌కు చేరుకున్న బీసెంట్ అక్కడ ఫాక్స్ బిజినెస్ వార్తాసంస్థతో మాట్లాడారు. ''ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధం మొదలయ్యాకే రష్యా నుంచి భారత్ ముడిచమురు కొనుగోళ్లు జోరందుకున్నాయి. ఇటీవల మేం పాతికశాతం అదనపు టారిఫ్ విధిండంతో తాజాగా ఆ కొనుగోళ్లు ఆగిపోయాయి. ఇంకా చమురు కొని ఇతర దేశాలకు తిరిగి విక్రయిస్తున్న దేశాలపై 500 శాతం టారిఫ్ వేయాలనే బిల్లును సెనేటర్ లిండ్సే గ్రాహమ్ సెనేట్‌లో ప్రవేశపెట్టారు. ఆ బిల్లు ఆమోదం పొందుతుందో లేదో వేచిచూడాలి. రష్యా చమురును యూరప్ దేశాలు కొంటే రష్యాకు ఆర్థిక లాభాల పంట పండిస్తున్నాయి. ఇలా పరోక్షంగా యూరప్ దేశాలు తమపైనే రష్యా యుద్ధానికి ఆర్థికసాయం చేస్తున్నాయి'' అని బీసెంట్ అన్నారు.

కొరియా మాజీ ప్రధానికి 23 ఏళ్ల జైలు

సియోల్: దక్షిణ కొరియా మాజీ అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ విధించిన అత్యయిక స్థితి (మార్షల్ లా)కు అనుగుణంగా తప్పుడు నిర్ణయాలు తీసుకున్న అభియోగాలపై నాటి ప్రధాని హాన్ డుక్‌సూకు బుధవారం 23 ఏళ్ల జైలుశిక్ష పడింది. అధ్యక్షుడితో కలిసి దేశంపై ఆయన తిరుగుబాటు చేశారని సియోల్ కోర్టు జడ్జి లీ జిన్ గ్వాన్ తన తీర్పులో పేర్కొన్నారు. ''అధ్యక్షుడి నిర్ణయానికి హాన్‌డుక్ వంత పాడారు. ఆపద్ధర్మ అధ్యక్షుడి హోదాలో కేబినెట్ కౌన్సిల్ సమావేశంలో ఆమోదించారు. సైన్యం, పోలీసులను పార్లమెంట్, ఎన్నికల కార్యాలయాల మీదకు ఉసిగొల్పి తీవ్రమైన నేరానికి పాల్పడ్డారు'' అని ఆక్షేపించారు. యూన్‌సుక్‌యోల్, ఉన్నతాధికారులపై నమోదైన అభియోగాలపై ఫిబ్రవరి 19న సియోల్ కోర్టు తీర్పు చెప్పే వీలుంది. తిరుగుబాటు నేరానికిగాను నాటి ప్రభుత్వంలో శిక్ష ఖరారైన మొట్టమొదటి అత్యున్నత నేత హాన్‌డుక్ కావడం గమనార్హం. ద.కొరియాలో తిరుగుబాటు అనేది అత్యంత తీవ్రమైన నేరాల్లో ఒకటి.

సాక్షి
గుంటూరు
గురువారం । 22 । జనవరి । 2026

పెమ్మసానిని కలిసిన కమిషనర్

లక్ష్మీపురం: గుంటూరు కార్పొరేషన్ కమిషనర్ కె.మయూర్ అశోక్ బుధవారం కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసానిని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు.



పులిచింతల ప్రాజెక్టు సమాచారం

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టు నుంచి దిగువకు 2900 క్యూసెక్కులు వదులుతున్నారు. ప్రస్తుత నీటి నిల్వ 37.7277 టీఎంసీలు.

నిమ్మకాయల ధరలు



తెనాలి:తెనాలి మార్కెట్‌యార్డులో బుధవారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.2,600, గరిష్ట ధర రూ.3,600, మోడల్ ధర రూ.3,200 వరకు పలికింది.

న్యూస్‌రీల్

అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ ఏర్పాట్లు పరిశీలన

లక్ష్మీపురం(గుంటూరు వెస్ట్): ఫిబ్రవరి 17 నుంచి 27వ తేదీ వరకు గుంటూరు జిల్లా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రాంగణంలో జరగనున్న ఇండియన్ ఆర్మీ అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ ఏర్పాట్లను ఆర్మీ రిక్రూటింగ్ డైరెక్టర్ కల్నల్ రజత్ సువర్ణతో కలసి జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ బుధవారం పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన పురుష అభ్యర్థులకు ర్యాలీ నిర్వహిస్తారన్నారు. కల్నల్ రజత్ సువర్ణ మాట్లాడుతూ ఫిబ్రవరిలో 17 నుంచి 27వ తేదీ వరకు ర్యాలీ జరుగుతుందన్నారు. అభ్యర్థులు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందన్నారు. ఎంపికైన అభ్యర్థులకు వారి ఈ-మెయిల్‌కు నియామక ఉత్తర్వులు పంపించడం జరుగుతుందన్నారు. నాగార్జున విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ డైరెక్టర్ సత్య పాల్, ఆర్మీ మేజర్ అమర్‌దీప్ కుమార్, అదనపు పోలీసు సూపరింటెండెంట్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

బగళాముఖి సేవలో విశ్వశంకరభారతి మహాస్వామి

చందోలు(కర్లపాలెం): చందోలు గ్రామంలో వేంచేసియున్న శ్రీ బగళాముఖి అమ్మవారిని బుధవారం పుష్పగిరి పీఠాధిపతి విద్యాశంకర భారతి మహాస్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. తొలుత అమ్మవారి ఆలయానికి వచ్చిన స్వామిజీకి ఆలయ అర్చకులు, కార్యనిర్వాహణాధికారి పూర్ణకుంభంతో స్వాగతం పలికి అమ్మవారి ఆలయానికి తీసుకువచ్చారు. ముందుగా విద్యా శంకర భారతి మహాస్వామి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి పూజలు చేశారు. ఆయన అనుగ్రహణ భాషణం చేశారు. అనంతరం స్వామిజీని ఆలయ కార్య నిర్వాహణాధికారి నరసింహమూర్తి ట్రస్టుబోర్డు చైర్మన్ చక్రధర్‌రెడ్డి సన్మానించి అమ్మవారి శేషవస్త్రాన్ని, చిత్రపటాన్ని అందించి తీర్థ ప్రసాదాలు ఇచ్చారు.

రైల్వే చీఫ్ జోనల్ మేనేజర్ ఇలా వచ్చి... అలా వెళ్లారు

వినుకొండ: దక్షిణ మధ్య రైల్వే చీఫ్ జోనల్ మేనేజర్ సంజయ్ శ్రీవాత్సవ్ వినుకొండ రైల్వే స్టేషన్ సందర్శన కేవలం ఐదు నిమిషాల్లో ముగిసింది. సికింద్రాబాద్ నుంచి ప్రత్యేక రైల్లో బయలుదేరిన ఆయన నంద్యాల, దొనకొండ మీదుగా వినుకొండ చేరుకున్నారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం ప్రజల నుంచి వినతిపత్రం స్వీకరించారు. ఎన్నో సమస్యలపై ఆయనకు వినతిపత్రాలు ఇచ్చేందుకు వచ్చిన స్థానికులకు ఎక్కువ సమ యం కేటాయించకపోవడంతో నిరాశ మిగిలింది. ముఖ్యంగా నడికుడి-శ్రీకాళహస్తి మార్గంలో గూడ్స్ సర్వీసులు మాత్రమే నడుస్తున్నాయని, 45 పైగా ఎక్స్‌ప్రెస్ రైళ్లు వినుకొండ మార్గంలో నడుస్తున్నప్పటికీ ప్యాసింజర్ రైలు లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నడికుడి కాళహస్తి డబ్లింగ్ పనులు ఎప్పుడు పూర్తవుతాయని సమస్యలను అడిగేందుకు వచ్చిన ప్రయాణికులకు నిరాశ మిగిలింది. ఆయన వెంటనే గుంటూరు వెళ్లారు.

ఉపాధ్యాయుల డీఏ బకాయిలు వెంటనే చెల్లించాలి

చిలకలూరిపేట: ఉపాధ్యాయుల డీఏ బకాయిలు జాప్యం లేకుండా వెంటనే చెల్లించాలని ఎస్టీయూ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కె.కోటేశ్వరరావు, రాష్ట్ర డైరీ కమిటీ కన్వీనర్ పోటు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. పట్టణంలోని ఎస్టీయూ ప్రాంతీయ కార్యాలయంలో సంఘ సమావేశం బుధవారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం సంక్రాంతి కానుకగా ఉపాధ్యాయులు, ఉద్యోగులకు రూ.1100 కోట్లు విడదల చేస్తున్నట్లు ప్రకటించినప్పటికీ నేటికీ చాలామంది ఖాతాల్లో మూడు విడతల డీఏ బకాయిలు జమ కాలేదని విమర్శించారు. ఎస్టీయూ నాయకులు పలువురు పాల్గొన్నారు.

గూండా‘గిరి’.. చావే మరి!

భద్రత కల్పించకపోతే మేమే చచ్చిపోతాం

- పోలీసుల సమక్షంలోనే ఇప్పటికి రెండుసార్లు దాడి చేశారు
- మా మగవాళ్లు ఏమయ్యారో ఇప్పటికీ తెలియదు
- దాడి చేసిన గూండాలు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబుతోనే తిరుగుతున్నారు ....వాళ్లని అరెస్ట్ చేయలేదు
- మేం ఎక్కడికి వెళ్లకుండా మా ఆడవాళ్లపై నిఘా పెట్టారు
- నరకం ఎలా ఉంటుందో చూపిస్తున్నారు
- చంద్రబాబు ప్రభుత్వంలో మాకు న్యాయం జరగదు
- అందుకే చనిపోవడానికి అనుమతి అడుగుతున్నాం
- బాపట్ల జిల్లా చుండూరు మండలం కేవన్ పల్లి మహిళల ఆవేదన
- ఒక ఉన్నతాధికారితో ఛాటింగ్‌ను ఫేస్‌బుక్‌లో పెట్టి వెంటనే తొలగించిన రౌడీషీటర్

> మాకు తెలుగుదేశం గూండాల చేతుల్లో చావాలని లేదు. మాకు పోలీసులు భద్రత కల్పించకపోతే మేమే ఆత్మహత్య చేసుకుని చనిపోతాం అనుమతించండి.. పోలీసుల సమక్షంలో ఇప్పటికి రెండుసార్లు దాడులు చేశారు. దాడుల భయంతో మా మగవారు ఊరు వదిలి వెళ్లిపోయారు. వారు ఏమయ్యారో తెలియదు. దాడులు చేసిన గూండాలు మాత్రం వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పక్కన ఇప్పటికీ తిరుగుతున్నారు. పోలీసులు మాపై నిఘా పెట్టి మమ్మల్ని వేధిస్తున్నారు. ఈ ప్రభుత్వంపై మాకు నమ్మకం లేదు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆత్మహత్యకు అనుమతి ఇవ్వమని కోరాం. ఇప్పటికైనా ఈ దాడులు ఆపకపోతే మాకు చావే శరణ్యం.
>
> – వేమూరు నియోజకవర్గం చుండూరు మండలం కేవన్ పల్లి మహిళలు

సాక్షి ప్రతినిధి, గుంటూరు: రెండురోజుల కిందట సంక్రాంతి కోడిపందేల బరి నిర్వహించిన తెలుగుదేశం పార్టీకి చెందిన రౌడీషీటర్ బాలకోటిరెడ్డి తన వర్గంతో కేవన్ పల్లితో పాటు చుండూరు, మరో రెండు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ కార్యకర్తల ఇళ్లపై దాడులకు దిగారు. ఇళ్లలో సామాన్లు, వాహనాలు ధ్వంసం చేశారు. ఇదంతా పోలీస్ పికెట్ ఉండగానే జరగడం గమనార్హం. వినాయకచవితి నిమజ్జనం సందర్భంగా కూడా వీరే వైఎస్సార్‌సీపీ గ్రామ సర్పంచ్ నాగేశ్వరరావు ఇంటితో పాటు పలువురిపై దాడులకు దిగారు. అప్పుడు ఏడు ఫిర్యాదులు చేశారు. పోలీసులు ఒక్క ఎఫ్ఐఆర్ కూడా కట్టలేదు. మరోవైపు ఏ రౌడీషీటర్ ఆధ్వర్యంలో దాడి జరిగిందో ఆ బాలకోటిరెడ్డి తనకు ఒక పోలీసు అధికారితో జరిగిన వాట్సప్ ఛాటింగ్‌ను ఫేస్‌బుక్‌లో అప్‌లోడ్ చేశాడు. అందులో ఆ అధికారితో దాడికి ముందు, దాడికి తర్వాత మాట్లాడిన వాట్సప్ కాల్స్‌తో పాటు ఒక సీఐపై ఫిర్యాదు, ఇద్దరి మధ్య జరిగిన ఆర్థిక లావాదేవీల సమాచారం ఉంది. కొద్దిసేపటి తర్వాత ఈ చాట్‌ను బాలకోటిరెడ్డి తొలగించడం గమనార్హం. పోలీసులతో ఉన్న సంబంధ బాంధవ్యాల కారణంగానే వారు పూర్తిగా నిందితులకు కొమ్ము కాస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. తాజాగా కూడా ఇదే పరిస్థితి కొనసాగుతోంది. మహిళలను కూడా గ్రామం నుంచి బయటకు వెళ్లనివ్వడం లేదు. వైఎస్సార్‌సీపీ నాయకులను పరామర్శకు కూడా గ్రామానికి వెళ్లకుండా అడ్డుకుంటున్నారు. దీంతో బాధితులందరూ బుధవారం గుంటూరు వచ్చి మీడియాతో మాట్లాడారు.

మేం చనిపోదాం అనుకుంటున్నాం

మా ఆయన గ్రామ సర్పంచ్. సర్పంచ్‌ను చంపేయాలి, నరికేయాలని టీడీపీ నాయకులు వచ్చారు. రాత్రి 10 గంటల సమయంలో పోలీసులు కూడా ఉన్నారు. ఇంటిపై దాడి చేసి టీవీ, వస్తువులన్నీ ధ్వంసం చేశారు. రూ.50 వేల నగదు ఎత్తుకెళ్లారు. బంగారం తీసుకెళ్లారు. మాకు రక్షణ కల్పించాలని కలెక్టర్‌ను కలిశాం. అక్కడ మాకు న్యాయం జరగలేదు. మేం టీడీపీ గూండాల చేతుల్లో చావదలచుకోలేదు. అందుకే మేమే చచ్చిపోదాం అనుకున్నాం.

– శివమ్మ, సర్పంచ్ భార్య

చంపేయాలంటూ అరుస్తూ వచ్చి దాడి చేశారు

పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ గూండాలు ఇళ్లపై పడి సామాన్లు తగులబెట్టారు. కొట్టండి, చంపండి కొట్టేయాలి, చంపేయాలి, అంటూ టీడీపీ గూండాలు దాడికి పాల్పడ్డారు. ఆ సమయంలో మా ఇంట్లో మా ఆయన లేదు. సామాన్లు మొత్తం ధ్వంసం చేసి, వారికి అవసరమైన సామాన్లు తీసుకెళ్లారు. సుమారు 60 మంది టీడీపీ మూకలు వచ్చారు. ఏం చేయాలో తెలియడం లేదు. మా మీద ఏదో ఒక నెపం మోపి దాడి చేయాలని చూస్తున్నారు.

– స్వప్న నాయక్

న్యాయం చేయకపోతే ఆత్మహత్య చేసుకుంటా

ఆ దాడి జరిగినప్పుడు నేను ఇంట్లోనే ఉన్నాను. ఆ సమయంలో ఎస్సై, ఇద్దరు కానిస్టేబుళ్లు వచ్చి గేటు కొట్టి ఇంట్లో ఎవరు ఉన్నారని అడిగారు. నేను, పిల్లలు ఉన్నామని చెప్పాను. మీ ఆయన ఎక్కడకు వెళ్లారంటే పొలానికి నీరు పెడుతున్నారని చెప్పాను. సర్పంచ్ నాగేశ్వరరావు ఇంటికి తాళాలు వేసి ఉంది ఎక్కడకు వెళ్లారని అడిగారు. నాకు తెలియదండి అన్నాను. పది నిమిషాల్లో జనాలు వచ్చి రాడ్డులు, కర్రలతో ఇల్లు, సామాన్లు పగులగొట్టి తలుపులు పగులగొడుతుంటంతో పిల్లలను దుప్పట్లో గట్టిగా కప్పి వారిని కాపాడుకున్నాను. నా భర్త పొలం నుంచే ఎటు వెళ్లిపోయాడో తెలియదు.

–తిరుపతమ్మ

ఇళ్ల మీదకు వచ్చి భయ భ్రాంతులకు గురిచేశారు

గతంలో వినాయకచవితి నిమజ్జనం సందర్భంగా కూడా సుమారు 50 మంది వచ్చి ట్రాక్టర్‌లో ఉన్న మహిళలు, చిన్నా పెద్ద అని కూడా చూడకుండా మెడలోని గొలుసులు లాక్కొని దాడికి పాల్పడ్డారు. అప్పుడూ పోలీసుల సమక్షంలోనే దాడి జరిగింది. మాకు అప్పుడు న్యాయం చేయకపోవడంతోనే ఇప్పుడు ఈ దాడి జరిగింది. మాకు రక్షణ లేదు, కాబట్టి మేం చనిపోయేందుకు అనుమతి ఇవ్వాలని కలెక్టర్‌ను కోరాం. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలను గ్రామాల్లో ఉండకుండా చేయాలనుకుని టీడీపీ మూకలు దాడికి యత్నిస్తున్నారు. పోలీసుల అండతో వారి సమక్షంలోనే మూకుమ్మడిగా దాడి చేస్తున్నారు.

– లక్ష్మి, బాధితురాలు

పెట్రోలు పోసుకుని తగల పెట్టుకుంటాం

నరకం అంటే ఏంటో చూపిస్తున్నారు. ఆడవాళ్లమని కూడా చూడడం లేదు. మా మగవారు రెండేళ్లుగా ఊళ్లో లేకుండా వెళ్లిపోయారు. మమ్మల్ని చంపినా దిక్కులేదు. ఎనిమిది మంది పోలీసులు ఉన్నా గడ్డివాము తగలపెడుతున్నా చూస్తుండిపోయారు. వాళ్లు చంపేకన్న, మాకుగా మేము చచ్చిపోయేందుకు అనుమతి కోరాం. మేము యాదవులం. మాకు న్యాయం చేయండి. ఎమ్మెల్యే ఆనందబాబు కొట్టమన్నాడని బెదిరిస్తే మహిళలంతా భయపడిపోయాం. సర్పంచ్ నాగేశ్వరరావును చంపితే వైఎస్సార్‌సీపీ అనేది ఉండదు. అప్పుడు అంతా టీడీపీలోకి వస్తారని వాళ్లు భావిస్తున్నారు. పెద్ద పెద్ద కత్తులు, రాడ్డులు తీసుకువచ్చారు. మగవారు ఎవరు దొరికినా, చంపి అక్కడ పడేసి వెళ్లిపోయేవాళ్లు. మాకు ఏ న్యాయం చేయకపోతే పెట్రోలు పోసుకుని తగలపెట్టుకుంటాం.

– శివకుమారి, బాధితురాలు

పోలీసు వ్యవస్థ మీద నమ్మకం పోతోంది..

జరుగుతున్న ఘటనలు పోలీసు వ్యవస్థ మీద నమ్మకం పోయేలా చేస్తున్నాయి. చుండూరు మండలంలో పోలీసుల పికెట్ ఉండగానే దాడులు జరుగుతుండటం, కనీసం పోలీసులు స్పందించి కేసులు కూడా నమోదు చేయకపోవడం దేనికి సంకేతం. రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేయాలని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు చూస్తున్నారు. దాడి జరిగిన తర్వాత కూడా నిందితులను ఆయన పక్కన తిప్పుకోవడమే దీనికి నిదర్శనం. పోలీసులు ఇప్పటికైనా స్పందించి బాధితులకు న్యాయం చేయాలి. రౌడీషీటర్లకు పోలీసులకు ఉన్న సంబంధాలను చూస్తుంటే ఈ వ్యవస్థ ఎటుపోతోందో అర్థం కావడం లేదు.

– వరికూటి అశోక్‌బాబు, వైఎస్సార్‌సీపీ వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త

మలయాళీయుల చేచీ శారద

- కేరళ అత్యున్నత జేసీ డేనియల్ పురస్కారానికి ఎంపిక
- ఈనెల 25న తిరువనంతపురంలో సీఎంచే ప్రదానం
- ఒకప్పటి మలయాళ సూపర్‌స్టార్ శారద
- 5 భాషల్లో 350 పైగా సినిమాల్లో నటన
- అందులో 125 మలయాళ సినిమాలే
- తెలుగు సినీపరిశ్రమలోనూ ప్రత్యేక స్థానం

తెనాలి: మళయాళీలతో ‘చేచీ’ (అక్క) అని పిలిపించుకున్న ప్రసిద్ధ సినిమా నటి శారదను కేరళ ప్రభుత్వం అత్యున్నత జేసీ డేనియల్ అవార్డు (2024)కు ఎంపిక చేసింది. ఈనెల 25న తిరువనంతపురంలో జరగనున్న కేరళ రాష్ట్ర చలనచిత్ర అవార్డుల ప్రదానోత్సవంలో ముఖ్యమంత్రి పినరయి విజయన్ చేతుల మీదుగా అవార్డుతో పాటు రూ.5 లక్షల నగదు, జ్ఞాపిక, ప్రశంసా పత్రాన్ని స్వీకరిస్తారు. ఐదు భాషల్లో 350 సినిమాల్లో నటించిన శారద, మలయాళంలో 125 సినిమాల్లో నటించారు. మలయాళ సినీపరిశ్రమకు శారద సేవలను గుర్తిస్తూ కేరళ ప్రభుత్వం తన అత్యున్నతమైన అవార్డుకు ఎంపిక చేయటం విశేషం.

మూడుసార్లు జాతీయ అవార్డు ...

నటనలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన నటులకు ఇచ్చే జాతీయ అవార్డును మూడుసార్లు అందుకున్న ఏకైక తెలుగు నటి శారద స్వస్థలం కళల తెనాలి. 1945 జూన్ 25న జన్మించారు. అసలు పేరు తాడిపర్తి సరస్వతీ దేవి. సినిమాల్లోకి వెళ్లాక శారదగా మారింది. తండ్రి వ్యాపారరీత్యా బర్మా వెళ్లేందుకని చెన్నై వెళ్లినపుడు, అనుకోకుండా 1955లో ఎన్టీఆర్ ‘కన్యాశుల్కం’ సినిమాలో బాలపాత్రలో నటించింది. తెనాలి తిరిగొచ్చాక 13 ఏళ్ల వయసులో పరుచూరి రాజారాం బృందంలో చేరి, నాటకాల్లో నటించసాగారు. ఆ తరువాత ‘రక్తకన్నీరు’ నాటకంలో నాగభూషణం సరసన హీరోయిన్‌గా మంచి పేరు తెచ్చుకున్నారు.

ఎన్టీఆర్ జాతీయ పురస్కారం

ఆ తర్వాత తెలుగు సినిమాలు ఆమె పాత్ర చుట్టూ పరిభ్రమించేలా తీశారు. ఎన్నో సినిమాల్లో శారద గుర్తుండిపోయే పాత్రల్లో నటించారు. చిత్తూరు వి.నాగయ్య, ఎన్టీఆర్ జాతీయ పురస్కారం సహా అనేక అవార్డులను అందుకున్నారు. తెలుగు విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ప్రస్తుతం పూర్తి విశ్రాంత జీవనంలో ఉన్నారు.

మలయాళ సినిమా రంగంలో సుస్థిర స్థానం

1961లో హేమాంబరధరరావు సినిమా ‘తండ్రులు–కొడుకులు’తో శారదగా పరిచయమయ్యారు. 1963లో విడుదలైన అన్నపూర్ణ వారి ‘ఇద్దరు మిత్రులు’లో అక్కినేని సోదరిగా నటించారు. తర్వాత కొంత కాలం కామెడీ వేషాలే దక్కాయి. ‘తిరుపతి’ అనే నాటకంలో శారదను చూసిన తమిళ హీరో శివాజీగణేశన్, ఆమెకు ‘కుంకుమమ్’ అనే తమిళ సినిమాలో అవకాశం కల్పించారు. తెలుగు సినిమాలతో వెండితెరకు వెళ్లిన శారదలోని ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించింది మాత్రం మలయాళ సినిమారంగమే. 1960 దశకంలో మలయాళంలో ప్రముఖ నటులైన సత్యన్, ప్రేమనజీర్‌తో కలిసి ‘ఇనప్రావుగళ్’లో నటించిన శారదకు, ఆ సినిమాతో మలయాళ సినిమా రంగంలో సుస్థిరమైన స్థానం లభించింది. 1965లో ఎంటీ వాసుదేవనాయర్ ‘మురప్పెణ్ణు’లోనూ శారద తన నటనతో అద్భుతం అనిపించుకున్నారు. కేఎస్ సేతుమాధవన్, ఎ.విన్సెంట్, పి.భాస్కరన్ వంటి ప్రముఖ దర్శకులతో పనిచేశారు.

తొలిసారిగా ‘ఊర్వశి’ అవార్డు..

1968లో శారద నటించిన మలయాళ సినిమా ‘తులాభారం’. జాతీయ ద్వితీయ ఉత్తమ సినిమాగా ఎంపికైంది. ఆ సినిమాలో అమోఘమైన నటనకు శారద, తొలిసారిగా ‘ఊర్వశి’ అవార్డు అందుకున్నారు. ఆదూర్ గోపాలకృష్ణన్ దర్శకత్వంలో వచ్చిన ‘స్వయంవరం’ సినిమాలో రెండోసారి ఊర్వశి అవార్డు గెలుచుకున్నారు. మలయాళ సినిమా పరిశ్రమను తిరగరాసిందీ సినిమా. 1972లో నాలుగు జాతీయ అవార్డులను కైవసం చేసుకుంది. 1979లో శారద నటించిన ‘నిమజ్జనం’ సినిమా జాతీయ ఉత్తమ సినిమాగా ఎంపికైంది. ఈ సినిమాతో ముచ్చటగా మూడోసారి ఊర్వశి అవార్డును సగర్వంగా స్వీకరించారు. 1982లో జాతీయ అవార్డు అందుకున్న ‘ఎలిపత్తాయం’ అనే సినిమాలో ఒక విభిన్నమైన పాత్రలో నటించారు. భరతన్ దర్శకత్వంలోని ‘మిన్నుముంగిట నురుగుచెట్టు’లో హీరో హీరోయిన్లుగా శారద, ప్రఖ్యాత మలయాళ హీరో నెడుమూడి వేణు నటన శిఖరాగ్రాలకు చేరిందని విమర్శకులు ప్రశంసించారు. శారద మలయాళ సూపర్‌స్టార్‌గా గుర్తింపును తెచ్చుకున్నారు. మలయాళీలకు ఆమె ‘చేచి’ (అక్క) అయింది.

రేపల్లె డీఎస్పీ, రౌడీషీటర్ బాలకోటిరెడ్డి చెట్టపట్టాల్

వేమూరు: పోలీసులు, నేరస్తులు చెలిమికి ఇదో ఉదాహరణ. రేపల్లె డీఎస్పీ, చుండూరుకు చెందిన రౌడీషీటర్ గుదేటి బాలకోటిరెడ్డి మధ్య ఫోన్ సంభాషణ వైరల్ మారింది. వేమూరు నియోజకవర్గంలోని చుండూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు, రౌడీషీటర్ గుదేటి బాలకోటిరెడ్డిపై పలు కేసులు ఉన్నాయి. చుండూరు మండలంలో పలువురు నాయకులపై దాడులకు పాల్పడిన ఘటనలు ఉన్నాయి. బాలకోటిరెడ్డి, రేపల్లె డీఎస్పీ సహకారం ఉండటంతో ఇలాంటి దాడులకు పాల్పడుతున్నట్లు వారి మధ్య జరిగిన లావాదేవీలు నిదర్శనం. డిసెంబరు 2వ తేదీ నుంచి బాలకోటిరెడ్డి, డీఎస్పీ వాట్సాప్ వాయిస్ కాల్ ద్వారా మాట్లాడుకున్న వీడియోలు వెలుగులోకి వచ్చాయి. అంతేగాక డిసెంబరు 2వ తేదీన బాలకోటిరెడ్డి ఫోన్ ఫే ద్వారా రేపల్లె డీఎస్పీకి రూ 50,000 పంపినట్లు కూడా ఆధారాలు వెలుగు చూశాయి. డిసెంబరు 9వ తేదీన డీఎస్పీకి ఫోన్ ఫే ద్వారా మరో రూ.20 వేలు పంపినట్లు తెలుస్తోంది. 25వ తేదీన చుండూరు సీఐ ఆనందరరావుపై బాలకోటిరెడ్డి డీఎస్పీకి ఫిర్యాదు చేసిన లెటరు కూడా వైరల్ అవుతుంది. జనవరి 5,6,7,8,9,11,12,13,14, తేదీల్లో ఇద్దరు వాయిస్ కాల్ చేసుకున్నట్లు తెలుస్తోంది. డీఎస్పీ సహకారంతో చుండూరు మండలంలోని వేటపాలెం గ్రామం సమీపంలో సంక్రాంతి కోడి పందేలు నిర్వహించాడు. కోడి పందేలు వద్ద పలువురు వ్యక్తులపై దాడులు చేశాడు. 17వ తేదీన కూడా ఇద్దరూ వాయిస్ కాల్‌లో మాట్లాడుకున్నారు. కోడి పందేలకు సంబంధించి ఆర్థిక లావాదేవీలు ఇద్దరు ఫోన్ పే నెంబరు ద్వారా జరిగినట్లు వైరల్ అవుతుంది. 17వ తేదీన డీఎస్పీతో మాట్లాడిన తర్వాత బాలకోటిరెడ్డి తన అనుచరులతో కేవన్‌పల్లి గ్రామ సర్పంచ్ ఇంటిపై దాడి చేసినట్లు తెలుస్తోంది. చుండూరు సీఐ ఆనందరావుతో కూడా గొడవ పెట్టుకున్నాడు. 17వ తేదీన జరిగిన ఘటనలపై కేసులు నమోదు చేశారు. 18వ తేదీన కూడ ఇద్దరు వాయిస్ కాల్ ద్వారా మాట్లాడుకున్నారు. డీఎస్పీ సహకారంతో పారిపోయాడు. బాలకోటిరెడ్డిపై పలు కేసులు నమోదు కాకుండా డీఎస్పీ అడ్డుకున్నట్లు సమాచారం.



క్లుప్తంగా

మద్యం తాగి వాహనాలు నడిపిన నలుగురికి జైలు శిక్ష

గుంటూరు లీగల్: గుంటూరు నగరంలో జరిగిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం తాగినట్లు నిర్ధారణ అయిన నలుగురిని అరెస్టు చేసిన పోలీసులు కోర్టులో హాజరు పరిచారు. నలుగురు మద్యం తాగి వాహనాలు నడిపినట్లు నిర్ధారణ కావడంతో ఒక్కొక్కరికి మూడు రోజులు జైలు శిక్ష విధిస్తూ ఆరవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి మహమ్మద్ గౌస్ బుధవారం తీర్పు వెలువరించారు. వీరిలో ఇద్దరు ఆటో డ్రైవర్లు, ఒక కారు డ్రైవర్, మరొకరు ద్విచక్ర వాహనం నడుపుతున్నారు. వీరిని గుంటూరు జిల్లా జైలుకు తరలించారు.

సంతకం ఫోర్జరీ చేసి ఆరోగ్య బీమా సొమ్ము స్వాహా

పట్నంబజారు(గుంటూరు ఈస్ట్) : సంతకం ఫోర్జరీ చేసి ఆరోగ్య బీమాకు సంబంధించిన డబ్బు దోచుకున్న ఘటనపై కేసు నమోదైంది. కొత్తపేట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కోబాల్డ్‌పేటకు చెందిన షేక్ నైనా అనే వ్యక్తి గత ఏడాది గుంటూరువారితోటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి ఓ వ్యాధికి సంబంధించి బీమా ఉందా లేదా అని తెలుసుకునేందుకు వెళ్లాడు. ఆరోగ్య బీమా, ఆధార్, ఇతర కార్డులను ఆసుపత్రి సిబ్బంది పరిశీలించారు. అయితే తరువాత అతను అక్కడి నుంచి వచ్చేసిన తరువాత తన అరోగ్య బీమాను పరిశీలించగా, రూ. 2.81 లక్షలు ఆసుపత్రి వైద్యులు తన పేరుతో కాజేసినట్లు గుర్తించాడు. ఈ మేరకు బాధితుడు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రాజధానిలో రెవెన్యూ లీలలపై ఆగ్రహం

- సాక్షి కథనానికి స్పందించిన ఉన్నతాధికారులు
- నివేదిక సమర్పించాలనే ఆదేశాలతో అధికారులు ఉక్కిరిబిక్కిరి
- ఎట్టకేలకు సాయంత్రానికి ఓ నివేదిక సిద్ధం చేసిన అధికారులు

సాక్షి ఎఫెక్ట్

తాడికొండ: రాజధానిలో రూ.కోట్ల విలువైన భూమికి ఎసరు పెట్టిన వైనంపై సాక్షి దినపత్రికలో 'బతికుండగానే చంపేశారు...'శీర్షికన బుధవారం ప్రచురితమైన కథనానికి ఉన్నతాధికారులు స్పందించారు. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి నివేదిక అందజేయాలని ఆదేశించారు. దీంతో అధికారులు మల్లగుల్లాలు పడి సాయంత్రానికి ఓ నివేదిక సిద్ధం చేశారు. ఇందులో సదరు మహిళ ఎవరు, ఎక్కడి నుంచి వచ్చింది. ఎక్కడ దరఖాస్తు చేసింది. ఆమె వద్ద స్టేట్‌మెంట్ రికార్డు చేశారా లేదా... పొలం చుట్టు పక్కల ఉన్న రైతులను ఈ భూమి ఎవరిది అని అడిగి హద్దు దారుల స్టేట్‌మెంట్‌లు రికార్డు చేశారా లేదా అనే దానిపై ఇప్పుడు సందిగ్ధత నెలకొంది. అంతా మేమేగా అంటూ ....



సాక్షి దినపత్రికలో బుధవారం ప్రచురితమైన కథనం

ఇవేమీ లేకుండా రికార్డుల్లో పేర్లు తొలగించి తాపీగా మరో పేరు ఎక్కించారా అనే దానిపై రెవెన్యూ వర్గాల్లోనే తీవ్ర చర్చ నడుస్తుంది.

- తెనాలికి చెందిన ఓ టీడీపీ బ్రోకర్ కనుసన్నల్లోనే ఈ తంతు అంతా నడిచిందని అందరూ చర్చించుకుంటుండగా దరఖాస్తును తాడికొండలో కాకుండా వేమూరు నియోజకవర్గంలో ఆన్‌లైన్‌లో నమోదు చేయించినట్టు అధికారులు చెబుతున్నారు.
- తాడికొండకు చెందిన పొలానికి భీమవరంలో వీలునామా, రాజమండ్రిలో డెత్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ పుట్టించి ఊరు, పేరు లేని ఓ మహిళను తీసుకొచ్చి ఆన్‌లైన్‌లో నమోదు చేయడం వెనుక ఉన్న వ్యక్తులు ఎవరు అనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఇందులో బోగస్ సర్టిఫికెట్లు ఇవ్వడంలో దిట్ట అయిన ప్రస్తుతం రాజధానిలో పనిచేస్తున్న ఓ వీఆర్వో పాత్ర పూర్తిగా ఉన్నట్లు ఇప్పటికే స్పష్టం కాగా ఆయన గతంలో తాడికొండ మండలంలో పనిచేసినపుడు పలు తప్పుడు పొజిషన్ సర్టిఫికెట్లు ఇచ్చి రూ. లక్షలు కొల్లగొట్టాడు.
- అప్పట్లో ఇవన్నీ విచారణలో తప్పుడు ధృవ పత్రాలు అని తేలడంతో లాం గ్రామంలో పలు ఇళ్ళను అధికారులు నేలమట్టం చేశారు.
- ఆయనే మళ్ళీ రూ. కోట్ల రూపాయల స్కామ్‌కు శ్రీకారం చుట్టడంతో తాడికొండ మండలం ఉలిక్కిపడింది.
- ప్రస్తుతం జరిగిన కుంభకోణంలో ఉన్న టీడీపీ నాయకులు, ఎవరు, వారి పాత్ర ఎంత అనేదానిపై కూడా 'సాక్షి'లో వచ్చిన కథనంతో కలకలం రేగింది.
- దీనికి సంబంధించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన పత్రాలు మీడియాకు ఇవ్వాలని కోరగా ఇచ్చేందుకు తహసీల్దార్ నిరాకరించడం కొసమెరుపు.

చికిత్స పొందుతూ ఇంటర్ విద్యార్థి మృతి

తాడికొండ: ఆత్మహత్యాయత్నం చేసిన ఇంటర్ విద్యార్థి చికిత్స పొందుతూ మరణించిన ఘటన తాడికొండ మండలం రావెల గ్రామంలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన పట్టెం సతీష్(18) గుంటూరులో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. సంక్రాంతి సెలవులలో ఇంటికి వచ్చిన అతడు ఈ నెల 19వ తేదీన మధ్యాహ్నం ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. రాత్రి 7 గంటల వరకు తిరిగి వచ్చాడు. ఎక్కువ సమయం బయట తిరిగి రావడంతో తండ్రి వీరబ్రహ్మం మందలించారు. మనస్తాపానికి గురైై సతీష్ విషం తాగాడు. గమనించిన తల్లి, కుటుంబ సభ్యులు వెంటనే గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఎస్ఐ జీత్యా నాయక్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కె.వాసు తెలిపారు.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా Central Bank of India

విజయవాడ బ్రాంచి, డోర్ నెం.12-05-55, [illegible]

పబ్లిక్ నోటీసు

ఈ నోటీసు ద్వారా [illegible] సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, విజయవాడ శాఖ నుండి ఋణ సౌకర్యాలను పొందియున్నారు. [illegible]

ఋణగ్రహీత-1: శ్రీ పద్మావతీ కాటన్ ట్రేడర్స్, యజమాని: శ్రీమతి [illegible], చిరునామా: డి.నెం.25-17-455, శ్రీనివాసరావుపేట, 4వ లైను, గుంటూరు-522004.

లాట్ నెం.	వివరణ-కాటన్ లింట్ బేల్స్	క్వింటాల్ (సుమారు)
1	200 బేల్స్	33.795
2	200 బేల్స్	34.06
3	162 బేల్స్	27.46
4	158 బేల్స్	26.635
5	300 బేల్స్	50.685
మొత్తము	1020 బేల్స్	172.635

ఋణగ్రహీత-2: శ్రీ గిరి కాటన్ ట్రేడర్స్, యజమాని: శ్రీ పోకూరి [illegible], చిరునామా: డి.నెం. 3-30-56/6A, 1/1 [illegible], గుంటూరు-522007.

లాట్ నెం.	వివరణ-కాటన్ లింట్ బేల్స్	క్వింటాల్ (సుమారు)
1	106 బేల్స్	17.34
2	106 బేల్స్	17.735
3	100 బేల్స్	16.615
4	300 బేల్స్	48.272
మొత్తము	612 బేల్స్	99.962

ఋణగ్రహీత-3: శ్రీ లక్ష్మీ గణపతి ఎంటర్‌ప్రైజెస్, యజమాని: శ్రీ [illegible] వెంకటేశ్వర్లు, చిరునామా: డి.నెం. 2-132/1, [illegible] గ్రామము, గుంటూరు-522403.

లాట్ నెం.	వివరణ-కాటన్ లింట్ బేల్స్	క్వింటాల్ (సుమారు)
1	200 బేల్స్	33.985
2	351 బేల్స్	59.715
3	255 బేల్స్	42.79
4	250 బేల్స్	41.625
5	50 బేల్స్	8.35
మొత్తము	1106 బేల్స్	185.465

[illegible] తేది.01.02.2026 నుండి 04.02.2026 వరకు, ఉ. 10.30 గం.ల నుండి సా. 4.00 గం.ల వరకు [illegible]

[illegible] ఫోన్: 8304906605 [illegible] 8309046829 [illegible]

[illegible]

తేది: 20-01-2026, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, విజయవాడ బ్రాంచి

ఇద్దరు విద్యార్థులకు యాసిడ్ గాయాలు

నరసరావుపేట: గుంటూరు రోడ్డులోని ఓ ప్రైవేటు పాఠశాలలో బుధవారం సైన్స్ ప్రదర్శనకు ఏర్పాట్లు జరుగుతుండగా గాజు బీకర్‌లో ఉన్న యాసిడ్‌ను నీరుగా భావించిన విద్యార్థులు అది తీసుకొని ఒకరిపై ఒకరు చల్లుకున్నారు. వారికి గాయాలయ్యాయి.

గంజాయి ముఠా అరెస్ట్

నగరంపాలెం (గుంటూరు వెస్ట్): యువత, విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని గంజాయి విక్రయించే ముఠాను గుంటూరు జిల్లా మంగళగిరి రూరల్ పోలీసులు అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయం (డీపీఓ) ఆవరణలోని హాల్‌లో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన కేసుల వివరాలు వెల్లడించారు. ముందస్తు సమాచారంతో టోల్‌ప్లాజా మధురానగరిలోని ఓ వెంచర్‌లో మంగళగిరి రూరల్ పీఎస్ సీఐ బ్రహ్మం, ఎస్ఐ వెంకటేశ్వర్లు తనిఖీలు చేశారని అన్నారు. ఈ క్రమంలో పలువుర్ని అదుపులోకి తీసుకుని విచారించారని తెలిపారు. దాసరి వినయ్‌బాబు (మంగళగిరి యర్రబాలెం), కొల్లిమర్ల లోకేష్ (నవులూరు), రామిదేని సాయికృష్ణ (అంబటినగర్), తమ్ముకొర్ల ధానియేల్‌రాజు అలియాస్ బజాయి (పుల్లయ్యనగర్, కాజ), బండారెడ్డి నందు (తాడేపల్లి), చిలువేరు హరికృష్ణ (కాజ), నల్లగొర్ల సాయితేజ (దుగ్గిరాల), మైనర్ (తాడేపల్లి) స్నేహితులని అన్నారు. వీరంతా గంజాయి, చెడు అలవాట్లకు బానిసయ్యారని చెప్పారు. రామిదేని సాయికృష్ణకు విజయవాడ జైల్లో ఒకరు పరిచయమైనట్లు తెలిపారు. ఈ క్రమంలో ఒడిశాలో డొరా అనే వ్యక్తి గంజాయి విక్రయిస్తాడని ఫోన్ నంబర్ ఇచ్చాడని పేర్కొన్నారు. అనంతరం సాయికృష్ణ, మిగతా ఆరుగురు, మైనర్ కలిసి ఒడిశాలో కిలో రూ.8 వేలకు గంజాయి కొనుగోలు చేశారని చెప్పారు. కొంత తాగి, మిగతాది యాభై గ్రాముల ప్యాకెట్లుగా చేశారని అన్నారు. మిగతా విక్రయిస్తున్నారని తెలిపారు. చినకాకాని హాయ్‌ల్యాండ్ సమీపాన గంజాయి తాగే సాదం పవన్‌మాధ (దుగ్గిరాల), సొంటి విష్ణువర్ధన్ (పెదపాలెం), కుందేటి చెన్నకేశవ (పెరికలపూడి), సాయన అవినాష్ (కానూరు, విజయవాడ), మండా అమన్ (లింగంపల్లి, తెలంగాణ), మలబండి చందర్ ఖర్ (కాజ), మరో మైనర్‌ను అదుపులోకి తీసుకుని విచారించారని అన్నారు. ఈ మేరకు పదిహేను మందిని అరెస్ట్ చేసి, 4.2 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారని చెప్పారు. పరారీలో ఉన్న డొరాను పట్టుకుంటామని తెలిపారు. నిందితుల్లో పలువురిపై గతంలోనూ వివిధ కేసులు ఉన్నట్లు చెప్పారు. కేసును ఛేదించిన మంగళగిరి రూరల్ పీఎస్ సీఐ ఏవీ బ్రహ్మం, ఎస్ఐ సీహెచ్ వెంకటేశ్వర్లు, హెచ్‌సీలు రత్న రాజు, డి.శ్యాంకుమార్, బి.రామలింగేశ్వరరావు, చలమరావు, పి.మణికుమార్, పీసీలు సాగర్‌బాబు, కేవీ శ్రీనివాసరావు, ఎం.రాములను జిల్లా ఎస్పీ అభినందించి, ప్రశంసా పత్రాలు అందించారు.

స్వాధీనం చేసుకున్న గంజాయిని పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

జేఈఈ మెయిన్స్ ప్రారంభం

- గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని ఆరు కేంద్రాల్లో సజావుగా నిర్వహణ
- ఉదయం, మధ్యాహ్నం రెండు విడతలుగా కంప్యూటర్ బేస్డ్ టెస్ట్
- పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు విస్తృత తనిఖీలు

పరీక్ష హాలులోకి వెళుతున్న విద్యార్థినులు

గుంటూరు ఎడ్యుకేషన్: ఐఐటీ, ఎన్ఐటీల్లో ప్రవేశాల కోసం జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జేఈఈ) మెయిన్స్-2026 మొదటి సెషన్ పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఏర్పాటు చేసిన ఆరు కేంద్రాల్లో ఉదయం, మధ్యాహ్నం రెండు విడతలుగా కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ) నిర్వహించారు. బీటెక్, బీఈ, బీ ఆర్క్ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఉద్దేశించిన జేఈఈ మెయిన్స్ మొదటి సెషన్ పరీక్షలు ఈనెల 29 వరకు జరగనున్నాయి. జేఈఈ మెయిన్స్ నిర్వహిస్తున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) సీబీటీ విధానంలో ఆన్‌లైన్ పరీక్షల కోసం గుంటూరులో పల్నాడు జిల్లాల్లోని వివిధ ఇంజినీరింగ్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన కేంద్రాల పరిధిలో విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఉదయం గంటల పరీక్షకు 7 గంటలకే కేంద్రాలకు చేరుకోవాలని ఎన్‌టీఏ నిర్దేశించడంతో దూర ప్రాంతాలకు చెందిన విద్యార్థులు, వారి వెంట వచ్చిన తల్లిదండ్రులు సకాలంలో చేరుకునేందుకు ఇబ్బందులు పడ్డారు.

ముగిసిన బ్యాడ్మింటన్ టోర్నమెంట్

తాడేపల్లి రూరల్: తాడేపల్లి రూరల్ వడ్డేశ్వరం కెఎల్ యూనివర్శిటీలో జరుగుతున్న అఖిల భారత అంతర్ విశ్వ విద్యాలయాల పురుషుల బ్యాడ్మింటన్ టోర్నమెంట్ బుధవారంతో ఘనంగా ముగిసింది. ముగింపు కార్యక్రమానికి అమరావతి బోటింగ్ క్లబ్ అధ్యక్షులు తరుణ్ కాకాని ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు.

- ఈ సందర్భంగా తరుణ్ మాట్లాడుతూ భారత క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటుతున్నారని అన్నారు.
- వర్శిటీ వీసీ డాక్టర్ జి. పార్థసారథి వర్మ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నాలుగు జోన్లలో విజేతలైన 16 యూనివర్శిటీల నుంచి 16 జట్లు పాల్గొన్నాయని తెలిపారు. చివరి ఫైనల్ మ్యాచ్‌లో ప్రథమ విజేతగా కర్ణాటకకు చెందిన జైన్ యూనివర్శిటీ జట్టు, ద్వితీయ విజేతగా పంజాబ్‌కు చెందిన చండీఘర్ యూనివర్శిటీ నిలిచిందని పేర్కొన్నారు.
- కేరళకు చెందిన యూనివర్శిటీ ఆఫ్ కాలికట్, చెన్నైకు చెందిన ఎస్ఆర్ఎం ఐఎస్‌టి యూనివర్శిటీలు రెండు మూడు స్థానాల్లో నిలవగా తృతీయ బహుమతిని రెండు వర్శిటీలకు కలిపి అందజేశామని తెలిపారు.
- అనంతరం తరుణ్‌ను వర్శిటీ యాజమాన్యం ఘనంగా సత్కరించింది.

జైన్ యూనివర్శిటీ జట్టుకు ప్రథమ బహుమతి అందజేస్తున్న తరుణ్ కాకాని, కేఎల్ వర్శిటీ వీసీ డాక్టర్ పార్థసారథి వర్మ

- కె.ఎల్.యూ క్రీడల డైరెక్టర్ కె. హరికిషోర్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఉన్న యువ క్రీడాకారులకు మంచి ప్రోత్సాహన్ని అందించడం ఈ టోర్నమెంట్ ముఖ్య ఉద్దేశమని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా యూనివర్శిటీల పరిశీలకులు డాక్టర్ కిరణ్, కె.ఎల్.యూ ప్రో వీసీలు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్. వెంకట్‌రామ్, డాక్టర్ కె. రాజశేఖరరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె. సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగం ఇన్‌చార్జి డీన్ కెఆర్ఎస్ ప్రసాద్, డీన్ సలహాదారు డాక్టర్ హబీబుల్లా ఖాన్, వ్యాయామ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

నృసింహుని మండల దీక్షలు స్వీకరణ

మంగళగిరి టౌన్: మంగళగిరిలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన ఎగువ సన్నిధిలోని శ్రీ పానకాల స్వామివారి ముఖ మండపం వద్ద బుధవారం భక్తులు నృసింహుని మాలధారణ మండల దీక్షలు స్వీకరించారు. ప్రధాన అర్చకులు గురుస్వామి మాల్యవంతం శ్రీనివాసదీక్షితులు భక్తులకు మాలధారణ వేసి దీక్ష ఇచ్చారు. శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వార్ల సేవా ట్రస్ట్ చైర్మన్ తోట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మాలధారణ స్వీకరించే సుమారు 150 మంది భక్తులకు దీక్షా వస్త్రాలు ఉచితంగా అందజేశారు. భక్తబృందం ప్రతినిధులు పాల్గొన్నారు.

మాల స్వీకరిస్తున్న భక్తులు

హుండీ ఆదాయం రూ. 66.66 లక్షలు

మంగళగిరిలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి హుండీ కానుకలను బుధవారం దేవాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో సిబ్బంది లెక్కించారు. ఎగువ, దిగువ సన్నిధులు, ఘాట్‌రోడ్‌లోని పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి మొత్తం రూ. 66,66,337 ఆదాయం వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. గతంలో కంటే రూ.10,87,494 అధికంగా వచ్చినట్లు వివరించారు. లెక్కింపు కార్యక్రమాన్ని శ్రీ జగన్నాథ శ్రీఆంజనేయ శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల గ్రూప్ దేవస్థానాల కమిషనర్, కార్యనిర్వహణాధికారి సుభద్ర పర్యవేక్షించారు.

కెనరా బ్యాంక్ Canara Bank సిండికేట్ Syndicate

ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీస్, డి.నెం.54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మీ అవెన్యూ, శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ : 8331011695. ఇ-మెయిల్ : armvij@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

కెనరా బ్యాంక్ ఏ.ఆర్.ఎమ్ బ్రాంచ్, విజయవాడ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన క్రింద పేర్కొన్న బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచ్‌ల అధీకృత అధికారిచే లాంఛనాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది.12.02.2026న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు ఇందుమూలముగా తెలియజేయడమైనది. బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు తాకట్టు ఋణభారాలు లేని స్థిరాస్తుల వివరములు.

ఇ-వేలం తేది & సమయం : తేది.12.02.2026, మ॥ 2.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు (అమ్మకం ముగిసే వరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో) ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 12.02.2026, మ॥ 12.00 గం॥ల లోపు

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును మెస్సర్స్ పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములకు ధరావత్తును RTGS/ NEFT ద్వారా తేది: 12.02.2026, మ॥ 12.00 గం.లలోగా పొందుపరచి జమ చేయాలి.

ఋణగ్రహీత / హామీదారులు & బ్రాంచ్ వివరములు (అన్నీ ఖాతాలు ఎ.ఆర్.ఎమ్ బ్రాంచ్, విజయవాడకు బదిలీ చేయడమైనది)	ఆస్తి వివరములు	రిజర్వు ధర (రూ.లలో)	ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%)
ఎఆర్ఎమ్ బ్రాంచ్, విజయవాడ మెస్సర్స్ హార్షిత కాటన్ ట్రేడర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రైటర్ : శ్రీ నల్లూరి సుబ్బారావు, హామీదారులు: 1. శ్రీ నల్లూరి శివ రామయ్య, 2. శ్రీమతి నల్లూరి భారతి, భర్త: సుబ్బారావు బకాయి మొత్తం : తేది.18.01.2026 నాటికి రూ.2,60,69,982.61 పై + వడ్డీ + ఇతర ఖర్చులు	ఆస్తి-1: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు మండలం, కొండెపాడు గ్రామ పంచాయితీ, డోర్ నెం.1-74, డి.నెం.50/బి వద్ద 121.50 చ॥గ॥ల విస్తీర్ణంలో ఆర్‌సిసి రూఫ్‌డ్ క్రింది అంతస్తుతో కూడిన నివాస భవనమునకు హద్దులు: డీడ్ ప్రకారం.	రూ.5.50 లక్షలు	రూ.0.55 లక్షలు
	ఆస్తి-2 : గుంటూరు, కొరిటెపాడు, ద్వారకా నగర్, డి.నెం.152/2 వద్ద 39.804 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో గల సత్య కంఫర్ట్స్ అపార్ట్‌మెంట్ మూడవ అంతస్తు నందు 1000 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో గల నివాస ఫ్లాట్ నెం.416. హద్దులు: డీడ్ ప్రకారం.	రూ. 25.00 లక్షలు	రూ. 2.50 లక్షలు

ఆస్తి తనిఖీ తేది & సమయం : తేది.09.02.2026, ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ (www.canarabank.com) లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విజయవాడ అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్ :8331011695.

బ్యాంకుకు తెలిసిన / తెలియని బకాయిలు / ట్యాక్స్‌లు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతో పాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది. బిడ్డర్లు తమ ఆఫర్‌లను, ఆస్తి రిజర్వు ధర 25 లక్షల వరకు ఉన్న వాటికి రూ.10,000/- గుణింపులో హెచ్చించవలెను. రిజర్వు ధర 25 లక్షల నుండి 50 లక్షల వరకు ఉన్న వాటికి రూ. 25,000/- గుణింపులో హెచ్చించవలెను . 'ఆన్‌లైన్' వేలం ముగిసే లోపు అత్యధిక బిడ్ (రిజర్వు ధర కన్నా ఎక్కువ) సమర్పించిన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడతారు.

ఇ-వేలం విధానం, నియమ నిబంధనలు కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి : మెస్సర్స్ పిఎస్‌బి అలియన్స్ (baanknet). వెబ్‌పోర్టల్: "https://baanknet.com/eauction-psb", హెల్ప్‌డెస్క్:7046612345/6354910172/8291220220/9892219848/8160205051, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది : 19-01-2026, ప్రదేశం : విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

LIC HFL LIC HOUSING FINANCE LTD

LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

గుంటూరు ఏరియా ఆఫీస్: డోర్ నెం. 6-21-21, గ్రౌండ్ ఫ్లోర్, గోగుల హౌస్, 9/2 అరండల్‌పేట, గుంటూరు-522002. ఫోన్: 0863-2254743, 9704653695.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (LIC HFL) వారి యొక్క అధీకృత అధికారిగా ఉన్న ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 నందు చెప్పబడిన నిబంధనలు మరియు అందలి సెక్షన్ 13(12)తో కలిపి చదవబడే విధంగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 3 క్రింద తమకు లభించిన అధికారములను వినియోగించుకొంటూ ఈ దిగువ చెప్పబడిన ఋణగ్రహీత(లు) / తనఖాదారు(లు) చెల్లించవలసిన బకాయి మొత్తములను తిరిగి చెల్లించవలసినదిగా కోరుతూ డిమాండ్ నోటీసు జారీచేసియున్నారని ఇందుమూలముగా తెలియజేయడమైనది. అయినప్పటికీని మా నోటీసులు నందు చెప్పబడిన బకాయి మొత్తములను ఈ ఋణగ్రహీత(లు) / తనఖాదారు(లు) చెల్లింపులో విఫలమైనందున, ఈ దిగువ చెప్పబడిన సంతకందారుడు, ఈ దిగువ చెప్పిన ఆస్తులను సదరు పై చట్టం యొక్క సెక్షన్ 13(4) మరియు సెక్షన్ 14 తో కలిపి చదవబడే నిబంధన 8 క్రింద భౌతికముగా స్వాధీనము చేసికొనియున్నారు.

క్ర నెం.	లోన్ నెం. / ఋణగ్రహీత/ సహ-ఋణగ్రహీత పేరు	స్థిరాస్తి వివరములు	రిజర్వుధర (రూ.)	ధరావత్తు (రిజర్వు ధరలో 10%)	బ్యాంక్ వివరములు (ధరావత్తు బదిలీ చేయవలసిన)
1)	లోన్ ఖాతా నెం. 710800008636 శ్రీ బాలాజీ నాయక్ బాదావత్ (ఋణగ్రహీత) గుంటూరు ఏరియా ఆఫీసు: 97046 53695 97040 20357	ఆస్తి వివరములు షెడ్యూల్-ఎ : సేల్ డీడ్ నెం. 2376/2020 గల ఆస్తి : ఆం.ప్ర-522034, గుంటూరు జిల్లా, కొరిటెపాడు సబ్ డివిజన్, గోరంట్ల గ్రామ పంచాయితీ, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, గోరంట్ల, గుంటూరు నుండి అమరావతి రోడ్డు, బాలాజీ నగర్ మెయిన్ రోడ్డు, 10వ లైన్, డి నెం.134 & ఫ్లాట్ నెంలు.1, 2 నందు విస్తీర్ణం 836.1/4 చ॥గ॥లు లేదా 699.2137 చ॥మీ॥లు స్థలంలోని అవిభాజ్యమైన వాటా భూమి విస్తీర్ణం 41.8125 చ॥గ॥లు లేదా 34.960 చ॥మీ॥లు స్థలంతో కె. లింగా రెడ్డి టవర్స్ అపార్ట్‌మెంట్, నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నెం.504 కలదు.	రూ. 34,70,000/- (బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-)	రూ. 3,47,000/-	Beneficiary Name: LIC HOUSING FINANCE LTD Branch Name: HDFC BANK Account Number:- LHFLVW710800008636 IFSC Code:- HDFC0000109 Property Id:- VW710800008636
	హద్దులు: తూర్పు: 30 అ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం: ఫ్లాట్ నెం.4, పడమర: ఖాళీ స్థలం, ఉత్తరం: వెండర్ యొక్క మిగిలిన ఆస్తి. షెడ్యూల్-బి : కె. లింగారెడ్డి టవర్స్ అపార్ట్‌మెంట్, ఫ్లాట్ నెం.504, నాల్గవ అంతస్తు, 2 BHK ఫ్లాట్, 1060 చ॥అ॥లు (ప్లింత్ + కామన్ ఏరియా & కార్ పార్కింగ్). హద్దులు: తూర్పు: ఓపెన్ స్పేస్, దక్షిణం: ఈ ఫ్లాట్ మరియు ఫ్లాట్ నెం.502 కొరకు కామన్ కారిడార్, పడమర: కామన్ కారిడార్, ఉత్తరం: శూన్యాకాశం.				
2)	లోన్ ఖాతా నెం. 710800007842 శ్రీమతి త్రివేణి బాయి వడితే, శ్రీ బాలాజీ కేతావత్ (ఋణగ్రహీతలు) గుంటూరు ఏరియా ఆఫీసు: 97046 53695 97040 20357	ఆస్తి వివరములు షెడ్యూల్-ఎ : సేల్ డీడ్ నెం. 5716/1997 గల ఆస్తి : గుంటూరు జిల్లా, గుంటూరు సబ్-జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, ఆర్. అగ్రహారం, పాత డోర్ నెం. 26-20-238/A, కొత్త హెచ్ నెం.958-244, పాత వార్డు నెం.17, బ్లాక్ నెం.2, టి ఎస్ నెం.45, ఎస్ పి బంగ్లా వెనుక, 8వ లైన్, శివరామ్ నగర్, వెంకటేశ్వర టవర్స్ ఎదురుగా విస్తీర్ణం 172.30 చ॥గ॥లు లేదా 144.01 చ॥మీ॥లులోని భూమి. హద్దులు: తూర్పు: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు, దక్షిణం: పటిబండ్ల నాగేశ్వర రావు గారి ఆస్తి, పడమర: పటిబండ్ల నాగేశ్వర రావు గారి ఆస్తి, ఉత్తరం: తోటకూర అచ్చయ్య గారి ఆస్తి.	రూ. 1,01,00,000/- (బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-)	రూ. 10,10,000/-	Beneficiary Name: LIC HOUSING FINANCE LTD Branch Name: HDFC BANK Account Number:- LHFLVW710800007842 IFSC Code:- HDFC0000109 Property Id:- VW710800007842

ఇ-వేలం యొక్క వెబ్‌సైట్	https://bankauctions.in
ఆస్తి తనిఖీ కొరకు మరియు ఆస్తి డాక్యుమెంట్స్ ఫోటోకాపీలు కొరకు తేది & సమయం	18.02.2026 ఉ॥ 10:30 గం॥ల నుండి సా॥ 04:00 గం॥ల మధ్యన
టెండరు / ఆన్‌లైన్ బిడ్ సమర్పించుటకు చివరి తేది	24.02.2026 సా॥ 05.00 గం॥ల లోపు (ఆన్‌లైన్ విధానం ద్వారా మాత్రమే)
ఇ-వేలం తేది మరియు సమయం	25.02.2026 ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ల వరకు

ఇ-వేలం ద్వారా విక్రయం చేయు పైన చెప్పబడిన అసెట్స్ / ఆస్తులు (SARFAESI, చట్టం 2002 నియమములు మరియు నిబంధనలకు లోబడి మరియు తదుపరి చెప్పిన నిబంధనలు) కొరకు జారీ చేసిన ఈ బహిరంగ ప్రకటనతో పాటుగా, ఆన్‌లైన్ విధానం ద్వారా పైన చెప్పబడిన ఆస్తిని "ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే" & "అక్కడ ఏమి ఉన్నదో అదే" ప్రాతిపదిక పై కొనుగోలు చేయుటకు ఆసక్తి గల బిడ్డర్ల నుండి ఆఫర్లను ఎల్.ఐ.సి. హెచ్.ఎఫ్.ఎల్ వారు ఆహ్వానిస్తున్నారు.

వేలం ద్వారా విక్రయం యొక్క నియమములు & నిబంధనలు ఈ దిగువున చెప్పబడినవి:

1) "ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే", "అక్కడ ఏమి ఉన్నదో అదే", "ఏదైతే ఉన్నదో అదే" మరియు "ప్రశ్నించే వీలులేని" ప్రాతిపదిక పై మాత్రమే ఇ-వేలం నిర్వహించబడును మరియు "ఆన్‌లైన్" విధానము ద్వారా ఇ-వేలం ఎల్.ఐ.సి హౌసింగ్ ఫైనాన్స్ వారిచే ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ "M/s. 4Closure" వారిచే నిర్వహించబడును. 2) ఆసక్తి గల బిడ్డర్లు తమ పేర్లను దయచేసి మా పోర్టల్ https://bankauctions.in నందు నమోదు చేసుకొనవలెను మరియు వారి యొక్క యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌లను ఉచితముగా పొందవచ్చును. ఇ-వేలం విధానం ద్వారా పాల్గొనుటకు ఆన్‌లైన్ శిక్షణ కొరకు ఆసక్తి గల అర్హత కలిగిన బిడ్డర్లు మా సర్వీసు ప్రొవైడరు M/s. 4Closure వారిని సంప్రదించవచ్చును. సంప్రదించవలసిన వ్యక్తి: శ్రీ టి. జయప్రకాష్ రెడ్డి, ఫోన్: 8142000064, ఇ-మెయిల్ ఐడి: prakash@Bankauctions.in & info@bankauctions.in. 3) ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ "M/s. 4Closure" వారి https://bankauctions.in వెబ్‌సైట్ దర్శించి వేలం ద్వారా విక్రయం చేయు ఆస్తి యొక్క పూర్తి వివరములు మరియు అందలి పూర్తి నియమ నిబంధనలు తెలుసుకొనవచ్చును. 4) ఇతర వివరములకు సంప్రదించండి. ఫోన్: 9704653695 & 97040 20357.

* వేలం యొక్క అన్ని ఇతర నిబంధనలు మరియు షరతులు కొరకు అధికారిక వెబ్‌సైట్ – https://online.lichousing.com/eauction/ లో అనుబంధం 2గా పేర్కొనబడ్డాయి.

తేది: 21.01.2026, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

సాక్షి క్లాసిఫైడ్స్

SERVICES

GOLD FINANCE

- బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) ఫోన్ : 81422 92071
- బంగారం కొనబడును. బ్యాంకులో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును. ✆ 87907 41166
- బంగారం కొనబడును. బ్యాంకులో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకి తీసుకుంటాం. ✆ 83338 33368
- Best Money Gold బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థల్లో తాకట్టులో ఉన్న మీ బంగారాన్ని విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. Nlr Dt. 9150011538, 9750497504

WANTED

- గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజ్ నందు Academic Incharge గా పనిచేయుటకు వివాహితులైన లోకల్ పురుషులు కావలెను. జీతము: 25000/- నుండి 30000/- వరకు ఇవ్వబడును. విద్యా అర్హతలు: డిగ్రీ నుండి పి.జి వరకు. వయస్సు: 30 నుండి 45 సంవత్సరాలు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 92487 13335
- తెనాలి, మంగళగిరి ఏరియాలో పురుగు మందు కంపెనీలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అ:డిగ్రీ, జీ: 15000+3000. సంప్ర: 91214 69383
- అతిథి గృహఫుడ్స్ గుంటూరు నందు పనిచేయుటకు అనుభవం కలిగిన DTP ఆపరేటర్ (లేడీస్) వెంటనే కావలెను. వయసు:35 సం॥లోపు, టైమ్ 10 to 8, జీతం: 15000/- సంప్ర: 93969 71898
- ఫ్రీ కంప్యూటర్ స్పోకెన్ ఇంగ్లీష్, MS ఆఫీస్ కోర్సు 3నెలల శిక్షణఇచ్చి జాబ్ చూపబడును. ఫ్రీ భోజనం & హాస్టల్, 10th, ఇంటర్, డిగ్రీ, వ:18-28 సం॥లోపు ✆ 9133444985 / 89
- Wanted experienced Telicallers / Computer Operators(F) Education Consultancy, Lakshmipuram, Sal: 15k to 20k, Qul: Degree, Contact: 9052975353
- గుంటూరు సిటీలోని ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థతో కలిసి పనిచేయుటకు విశ్రాంతి ఉద్యోగులు, హౌస్‌వైఫ్స్ 10th పాస్ 50 సం॥పై వయస్సువారు కావలెను. 70367 61665
- గుంటూరులో బస్‌స్టాండ్ ఎదురు మా సంస్థ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. అర్హత: 10th-డిగ్రీ, వర్క్ టైం: 9am-5.30pm, శాలరీ : 8500-9000/- సంప్ర॥ 9989398775
- గుంటూరు, మంగళగిరి, సత్తెనపల్లి, ఏరియాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & గుంటూరు ఆఫీసులో DTP ఆపరేటర్ కావలెను. 9866618811, 9866618877
- డైరెక్ట్ జాయినింగ్: సూపర్‌వైజర్స్, డ్రైవర్స్, మెస్ ఇన్‌ఛార్జి, స్టోర్ ఇన్‌ఛార్జి లైబ్రేరియన్ Ex.ఆర్మీ, ITI (Dip. All) కా. (రూం+భో) PF+ESI జీ: 18 to 32 ✆ 85019 22079
- షిరిడీసాయి వృద్ధుల ఆశ్రమం HYDలో పనిచేయుటకు,నర్సులు, కాంపౌండర్స్, లేడీ ఆఫీస్ అసిస్టెంట్స్ ఆయాలు, వార్డ్ బాయ్స్ భార్యా భర్తలు కావలెను.8985114453, 9391036931
- శ్రీ లక్ష్మి హోంకేర్ సంస్థ Hyd నందు వృద్ధులకు, పేషెంట్లకు సేవచేయుటకు బేబీకేర్, ఇంటి/వంట పనికి స్త్రీ/పు. కావలెను. జీ : 18,000 to 30,000. రూం+మీల్స్ ఫ్రీ. 9347148051

సాక్షి క్లాసిఫైడ్స్ గుంటూరు 7075167663 7075167541

గమనిక

క్లుప్తంగా

కోటొక్కలింగాల క్షేత్ర ద్వితీయ వార్షికోత్సవం నేడు

ఫిరంగిపురం: వేమవరం గ్రామంలోని కోటొక్క లింగాల క్షేత్రం ఆలయ ద్వితీయ వార్షికోత్సవం గురువారం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు బుధవారం తెలిపారు. ఉదయం మహాశివలింగానికి మహన్యాసపూర్వక రుద్రాభిషేకం, 11 గంటలకు మృత్యుంజయ హోమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

జీవాలకు నట్టల నివారణ మందు పంపిణీ

ఫిరంగిపురం: మండలంలోని రేగులగడ్డ, వేములూరిపాడు గ్రామాల్లో నుదురుపాడు, ఫిరంగిపురం పశువైద్యశాలల ఆధ్వర్యంలో పశు ఆరోగ్యశిబిరం బుధవారం నిర్వహించారు. పశువులకు చూడి పరీక్షలు, ఎద ఇంజెక్షన్లు, గర్భకోశ సంబంధిత వ్యాధులు చికిత్సలు, 200 జీవాలకు నట్టల నివారణ మందు అందజేశారు. కార్యక్రమంలో పశువైద్యులు షేక్.వీర్ అహ్మద్, రోజర్ బిన్నీ, లైవ్ స్టాక్ అసిస్టెంట్ ఆర్.విలిఠ, గ్రామ నాయకులు, పాడి రైతులు, పాల్గొన్నారు.

రూ.7.50 కోట్లతో ఇండోర్ విద్యుత్ సబ్‌స్టేషన్

మంగళగిరి టౌన్: మంగళగిరిలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో పాత విద్యుత్ కార్యాలయం స్థానంలో రూ.7.50 కోట్లతో అధునాతన ఇండోర్ విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు మంగళగిరి విద్యుత్‌శాఖ ఏడీఈ సురేష్‌బాబు తెలిపారు. సంబంధిత స్థలాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. ఇప్పటికే ఇండోర్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి సంబంధించి టెండర్ల ప్రక్రియ పూర్తయిందని, త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్లు సురేష్‌బాబు పేర్కొన్నారు.

యువతను క్రీడలవైపు ప్రోత్సహించాలి

మంగళగిరి టౌన్: యువతను క్రీడలవైపు ప్రోత్సహించాలని మాజీ భారత క్రికెటర్ వెంకటపతి రాజు పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని జరుగుతున్న మంగళగిరి ప్రీమియర్ లీగ్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్ బుధవారం మంగళగిరి భోగి ఎస్టేట్స్‌లో జరిగింది. ఈ ఫైనల్ మ్యాచ్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మంత్రి అనగాని సత్యప్రసాద్, మంత్రి సుభాష్, ఎంపీ తాని సతీష్‌లు మాట్లాడుతూ.. రాష్ట్ర, అంతర్జాతీయ పోటీల్లో రాణించే క్రీడాకారులకు ఆర్థిక సహాయ సహకారాలను మంత్రి నారా లోకేష్ అందిస్తున్నారని పేర్కొన్నారు. ఫైనల్‌లో విజయం పొందిన జట్టుకు నగదు బహుమతితో పాటు ట్రోఫీని అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావు, ఎంఎస్ రాజు, కాకర్ల సురేష్, శాప్‌చైర్మన్ రవినాయుడు, క్రీడాకారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పునీత అగ్నేసమ్మ ఆలయ వార్షికోత్సవం

మేడికొండూరు: మండలంలోని పేరేచర్ల గ్రామంలో పునీత నిత్య సహాయమాత ఆలయ వార్షికోత్సవ 121వ వేడుక బుధవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పండుగ ప్రత్యేక దివ్యపూజా బలిని ఆలయంలో గుంటూరు మేత్రాసనం పీఠాధిపతుల డాక్టర్ చిన్నా బత్తిని భాగ్యయ్య జరిపారు. అనంతరం ప్రత్యేక దైవభక్తి పాటలను విశ్వాసులు ఆలపించారు. సమీప గ్రామాల విశ్వాసులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. పేరేచర్ల విచారణ గురువులు నుదురుపాటి చంద్రమోహన్, పలు విచారణల గురువులు, పలువురు ఫాదర్‌లు, మత కన్యలు పాల్గొన్నారు.

వైఎస్ జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి

- వార్డుల్లో సమస్యలపై కార్యకర్తలు గళమెత్తాలి
- వైఎస్సార్ సీపీ సమావేశంలో వేమారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న దొంతిరెడ్డి వేమారెడ్డి

తాడేపల్లి రూరల్: సీఎం చంద్రబాబు రాజధానిలో భూముల్లో సంపద సృష్టించి రాజధాని అభివృద్ధి చేస్తాననే పదే పదే ప్రచారం చేస్తున్నారు.. రాజధానిలో నీళ్లు తోడటం, ముళ్లపొదలు తొలగించడానికి ప్రజల సొమ్మును ఖర్చుచేసి రాజధాని రైతులకు అరచేతిలో వైకుంఠం చూపిస్తూ రైతులందర్నీ నట్టేట ముంచుతున్నారని వైఎస్సార్ సీపీ మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం తాడేపల్లి పట్టణ పరిధిలోని దొంతిరెడ్డి అంజిరెడ్డి భవన్‌లో తాడేపల్లి పట్టణ, వార్డు అధ్యక్ష కార్యదర్శులు, ముఖ్యనాయకుల సమావేశాన్ని పార్టీ తాడేపల్లి పట్టణ అధ్యక్షుడు, పొన్నూరు నియోజకవర్గ పరిశీలకులు బుర్రముక్కు వేణుగోపాల సోమిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వేమారెడ్డి మాట్లాడుతూ.. రాజధాని గ్రామాల్లో భూములిచ్చిన రైతులకు తెలుగుదేశం ప్రభుత్వం న్యాయం చేయలేదని, ఆ ప్రాంత రైతులందరూ అసంతృప్తితో ఉన్నారని అన్నారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే రైతుల ప్లాట్లు అభివృద్ధి చేసి ఇస్తామని చెప్పి చంద్రబాబు ప్రభుత్వం నేటికీ అందజేయలేదని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు కొత్తపాట పాడుతూ రాజధానిలో ఉన్న భూముల్లో సంపద సృష్టించి అభివృద్ధి చేస్తామని మరోసారి రైతులను మోసం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే సాధ్యమని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ గోరే, జాయింట్ సెక్రటరీ మేకా అంజిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదులమూడి డేవిడ్ రాజు, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి చిన్నపోతుల దుర్గారావు, జిల్లా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మేడా వెంకటేశ్వరరావు(పండు), వలంటీర్ విభాగ నియోజకవర్గ అధ్యక్షుడు దారం సత్యనారాజు, నియోజకవర్గ ఆర్‌టీఐ అధ్యక్షులు ఉంద్రు కల్యాణ్, గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ పంట పరిశీలన

క్షేత్రస్థాయి పరిశీలనలో వ్యవసాయ మంత్రిత్వశాఖ కమిటీ సభ్యులు శరత్‌కుమార్, పద్మావతి

ఫిరంగిపురం: మండలంలోని 113.తాళ్లూరు గ్రామంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలు పండించే విధానాన్ని వ్యవసాయ మంత్రిత్వశాఖ కమిటీ సభ్యులు, వ్యవసాయ సంచాలకులు బుధవారం క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. గ్రామంలో మిరప పంటలో అంతర పంటలుగా కంది, పసుపు, బంతి, ఉల్లి వంటి పంటలు వేసి ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతు లక్ష్మారెడ్డి పొలాన్ని పరిశీలించారు. అంతర పంటసాగు ద్వారా వచ్చే లాభాలు, సాగువేసే విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులకు తగిన సూచనలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలవుతున్న జాతీయ ఆహార భద్రత పథకం, ఆర్కేవీవై పథకాలు వివరించారు. అనంతరం ఎస్‌ఎఫ్‌ఎస్ కార్యక్రమం ద్వారా రైతులకు మైక్రోన్యూట్రియెంట్స్ పురుగు మందులు, తెగుళ్ల మందులు అందజేశారు. కార్యక్రమంలో శరత్ కుమార్, అరుణ్, శేతాసత్య, పంకజ్‌కర్మ, డాక్టర్ మాధురి, ఎస్టెన్సింగ్, వికేసింగ్, జిల్లా వ్యవసాయ సంచాలకులు ఎం.పద్మావతి, ప్రకృతి వ్యవసాయ డీపీఎం అయ్యాకుమారి, సహాయ వ్యవసాయ సంచాలకులు మోహన్‌రావు, జిల్లా ఉద్యాన అధికారి రవీంద్ర, ఏవో వాసంతి, ఉద్యాన అధికారి జనని, రైతులు పాల్గొన్నారు.

మణిపాల్ రన్ ఫర్ క్యూర్ టీషర్ట్, పోస్టర్ ఆవిష్కరణ

తాడేపల్లి రూరల్: మణిపాల్ రన్ ఫర్ క్యూర్–2026 కార్యక్రమానికి సంబంధించిన టీషర్ట్, పోస్టర్‌ను ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మణిపాల్ హాస్పిటల్ డైరెక్టర్ జె.రామాంజనేయరెడ్డి, కన్సల్టెంట్ రేడియేషన్ అంకాలజీ వైద్యులు డాక్టర్ రామకృష్ణలు మాట్లాడుతూ.. వరల్డ్ క్యాన్సర్ డే–2026 సందర్భంగా ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం ఉదయం 5 గంటలకు విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో మణిపాల్ రన్ ఫర్ క్యూర్–2026 ప్రారంభమవుతుందని తెలిపారు. వివరాలకు 93929 11288 నంబరును సంప్రదించాలని పేర్కొన్నారు.

సంక్షిప్త వార్తలు

■ 'పొలం పిలుస్తోంది'లో రైతులకు అవగాహన

దుగ్గిరాల: అవసరమైన మేరకు మాత్రమే పంటకు ఎరువులు వాడాలని ఇన్‌ఛార్జి ఏడీ ఆర్.విజయబాబు తెలిపారు. దుగ్గిరాల మండలం కంఠంరాజుకొండూరు, చిలువూరు గ్రామాల్లో బుధవారం పంటపొలాల్లో వ్యవసాయ, ఉద్యానవనశాఖ ఆధ్వర్యంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. జొన్న, పెసర పంటలలో వచ్చే చీడపురుగు వల్ల పంట దిగుబడి తగ్గుతుందని.. సకాలంలో నివారణ చర్యలు చేపట్టాలని ఏడీ రైతులకు వివరించారు. కార్యక్రమంలో ప్రభ్జాన్ బాబు, జి.ప్రశాంత్ వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

■ యువతకు నైపుణ్యాభివృద్ధిపై అవగాహన

మేడికొండూరు: దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో మండల కోఆర్డినేటర్ కూరపాటి నిర్మల ఆధ్వర్యంలో యువతకు ఉద్యోగ, ఉపాధి నైపుణ్యాల అభివృద్ధి అంశాలపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మేడికొండూరు వెలుగు సమైక్య సీసీ పుర్నయ్య హాజరై మాట్లాడారు. యువత తమ నైపుణ్యాలను పెంచుకుని ఆర్థికంగా నిలబడడమే కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని అన్నారు. కార్యక్రమంలో చౌడవరం ఇన్‌ఛార్జి జయపాల్, ఎంపీటీఎ డేవిడ్ ప్రభాకర్, వెల్ఫేర్ అసిస్టెంట్ సరళ తదితరులు పాల్గొన్నారు.

■ ఎస్ఆర్ఎంలో కృత్రిమ మేథ

He escaped easily enough from the boys who followed his footprints in London. But his adventures were by no means over. He had chosen a bad time of the year to wander about London without clothes. It was mid-winter. The air was bitterly cold and he could not do without clothes. Instead of walking about the streets he decided to slip into a big London store for warmth. Closing time arrived, and as soon as the doors were shut Griffin was able to give himself the pleasure of clothing and feeding himself without regard to expense. He broke open boxes and wrappers and fitted himself out with warm clothes. Soon, with shoes, an overcoat and a wide-brimmed hat, he became a fully dressed and visible person. In the kitchen of the restaurant he found cold meat and coffee, and he followed up the meal with sweets and wine taken from the grocery store. Finally he settled down to sleep on a pile of quilts.

(Footprints without Feet)

Now, choose the right answer. **5 × 1 = 5M**

11. **Why did Griffin slip into a big London store?**
    A) To hide from the police
    B) To get warmth during the cold winter
    C) To meet someone inside
12. **What season was it when Griffin wandered about London without clothes?**
    A) Summer B) Mid-winter C) Autumn
13. **How did Griffin manage to get clothes inside the store?**
    A) He bought them B) He borrowed them
    C) He broke open boxes and wrappers
14. **What did Griffin find in the kitchen of the restaurant?**
    A) Hot soup and bread B) Cold meat and coffee C
    c) Fruits and juice
15. **Where did Griffin sleep after feeding himself?**
    A) On a sofa B) On a wooden bench
    C) On a pile of quilts

16. **Study the following bar graph carefully**



Now answer the following **5 × 1 = 5M**

i) Which activity is preferred by the maximum number of children?
ii) How many children are involved in baking at home?
iii) The number of children who prefer reading is
   A) 6
   B) 8
   C) 10
iv) Which activity is chosen by 14 children?
   A) Reading
   B) Playing
   C) Washing hands
v) Choose the right answer.
   A) Playing is theleast preferred activity for the children.
   B) Children don't wash their hands
   C) Reading is the least preferred activity for the children.

(Question: 17)

Read the following passage carefully.

The integration of e-tools has revolutionized the teaching landscape, offering a wide range of benefits for both teachers and students. Online platforms such as Learning Management Systems (LMS) and educational apps enable teachers to create interactive lessons, track student progress, and facilitate collaboration. Multimedia tools like videos, podcasts, and infographics make complex concepts more engaging and accessible, catering to different learning styles.

Virtual classrooms and webinars also allow for remote learning, expanding educational opportunities for students worldwide. Additionally, digital tools like quizzes, games, and simulations provide instant feedback and assessment, helping teachers refine their instruction and improve student outcomes. Overall, e-tools enhance the teaching-learning experience, promoting student engagement, motivation, and academic success.

Now, arrange the following jumbled sentences into a meaningful order. **5 × 1 = 5M**

a) Multimedia tools make complex concepts more engaging.
b) E-tools improve the teaching-learning experience.
c) Digital tools provide instant feedback and assessment.
d) The integration of e-tools has improved teaching.
e) Virtual classrooms allow for remote learning.

SECTION - B : GRAMMAR & VOCABULARY

18. **Combine the sentences using the relative pronouns in the brackets.** **2 M**
    My student bagged the first prize. I encouraged her. (whom)
19. **Change the following sentence into 'passive voice'** **2M**

Continued on next page..

The technician with updated skills had repaired the broken computer.

20. Change the following into Reported Speech **2M**
Harshitha said to me, "Do you like coffee?

21. Fill in the blanks with suitable prepositions given in brackets **2 × 1 = 2M**
i) My grandfather died .... cancer. (with, of, from)
ii) She is senior .... me. (to, at, for)

22. Edit the following passage. **4 × 1 = 4M**
A student **are (a)** ....
considered as **a (b)** ideal student ....
when he or she is **responsibility (c)** ....
in studies, **paid (d)** ....
properattention and good respect to teachers and elders.

23. Fill in the blanks with suitable articles.2 × 1 = 2M
i) I read a book yesterday. ...... book is about a passionate teacher.
ii) My father wanted to buy .......H.M.T. watch.

24. Change the following into Reported action in the past using 'would/used to' **2 × 1 = 2M**
i) Amrutha visited her grandmother every Sunday.
ii) Neha always played soccer after her school hours.

25. Rewrite the sentences into a single sentence using Noun-modifiers. **2 × 1 = 2M**
i) We visited a temple. The temple was peaceful and ancient.
ii) The bridge has arches. They are tall and sturdy.

26. Give a suitable advice for the situation given below.
2 × 1 = 2M
Your younger sister likes to eat a lot of junk food. Advise her to stop eating junk food and start eating fruits.

27. Read the following paragraph and write the synonyms of the underlined words, choosing the words given in the box.
4 × 1 = 4M

Normal, special, disagreement, savagely, afraid of, clear

The **<u>fiercely (a)</u>** independent people of Coorg are possibly of Greek or Arabic **<u>descent. (b)</u>** As one story goes, a part of Alexander's army moved south along the coast and settled here when return became impractical. These people married amongst the locals and their culture is **<u>apparent (c)</u>** in the martial traditions, marriage and religious rites, which are distinct from the Hindu **<u>mainstream. (d)</u>**

28. Read the following paragraph and write the antonyms of the underlined words.
4 × 1 = 4M
But for Valli, standing at the **<u>front (a)</u>** door was every bit as **<u>enjoyable (b)</u>** as any of the **<u>elaborate (c)</u>** games other children played. Watching the street gave her many new **<u>unusual (d)</u>** experiences.

29. Fill in the blanks with the right form of words given in the brackets. **2 × 1 = 2M**
I .... (a) (final, finals, finally) stayed where I was, brooding: Yes, paper does have more patience, and since I'm not planning to let anyone else read this stiff-backed notebook grandly referred to as a 'diary', unless I should ever find a real friend, it probably won't make a bit of ..... (b) (difference, differ, different.)

30. Complete the words with correct prefixes and suffixes given in the brackets. **2 × 1 = 2M**
i) I know that his statement is completely ...... logical. (in,il)
ii) The students' attend.... (ence, ance) is very poor in winter.

31. Find the wrongly spelt word and write the correct spelling **2 × 1 = 2M**
i) eminently, squatting, simmetrical, apathy ....
ii) solitary, Magazine, amiable, comunication ....

32. Read the following dictionary entry of the word given below.
Sermon / ˈsɜː.mən / N religious speech ,moral or spiritual lessons. The priest gave a short sermon on kindness andtruth.**SYN**discourse, lecture, speech **OPP**silence, quiet : sermonize(*V*) - to give a sermon or speak in a moralizing way: sermonizingadj. speaking like a sermon.
Answer the following questions **2 × 1 = 2M**
i) What is the adjective form of the word Sermon?
ii) How many antonyms are given in the entry?

33. Use the following expressions in sentences of your own. **2 × 1 = 2M**
i) Phrasal Verb : kept back: Ans ....
ii) Idiomatic expression: Be all eyes Ans ....

34. Match the following. **4 × ½ = 2 M**

Part - A	Part - B
1. move up	( ) a. angry look
2. calm down	( ) b. remain quiet
3. Selling in black	( ) c. compensate
4. Black look	( ) d. Selling at higher rates

ANSWERS

1. Because bol is an essential part of marriage gifts and celebrations.
2. Bakers wore a kabai, a single-piece long frock reaching down to the knees.
3. C;
4. B;
5. C
6. As soon as the leopard leaps on you, you will realize that it is a leopard.
7. Roaring with pain will do no good because the leopard will only leap again and again.
8. B
9. B
10. A
11. b
12. b
13. c
14. b
15. c
16. (i) Playing (ii) 10 children (iii) B (iv) C (v) C
17.

1	2	3	4	5
d	a	e	c	b

18. My student bagged the first prize whom I encouraged
19. The broken computer had been repaired by the technician with updated skills.
20. Harshitha asked me if I liked coffee.
21. (i) of (ii) to; 22. (a) is (b) an (c) responsible (d) pays
23. (i) the (ii) an
24. i) Amrutha would visit her grandmother every Sunday. (ii) Neha used to play soccer after her school hours.
25. i) We visited a peaceful and ancient temple. ii) The bridge has tall and sturdy arches.
26. My dear sister, you should stop eating junk food and start eating fruits.
27. a) fiercely → savagely
b) impractical → afraid of
c) apparent → clear
d) distinct → special
28. a) front X back
b) enjoyable X unpleasant
c) elaborate Xsimple
d) unusual X usual
29. a) finally (b) difference
30. i) il- (ii) -ance
31. i) symmetrical, (ii) communication
32. i) sermonizing (ii) Two
33. i) The teacher <u>kept back</u> the students after class to explain the lesson again. (ii) The kids <u>wereall eyes</u> when the magician began his show.
34. 1. b 2. c 3. d 4. a

B.S.Padmavathy,
SA- English
ZPHS Motakatla,
Annamayya District

Daily Quiz

సమాధానాలు రాయడానికి ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

1. **Choose the correct option to complete the sentence:**
If she_harder, she would have passed the exam.
A) works B) worked
C) had worked D) has worked
2. **Identify the correct passive voice:**
They are repairing the road.
A) The road has been repaired.
B) The road is repaired.
C) The road is being repaired.
D) The road was repaired.
3. **Choose the correct reported speech:**
He said, "I am feeling tired."
A) He said that he is feeling tired.
B) He said that he was feeling tired.
C) He says that he was feeling tired.
D) He told that he has feeling tired.
4. **Identify the part of speech of the underlined word.**
Padma spoke <u>confidently</u> during the speech.
A) Adjective B) Adverb
C) Noun D) Verb
5. **Choose the correct conjunction:**
He is rich _ vain.
A) but B) and
C) so D) because

● ధోరణి

'పెళ్లికి మేం రెడీ. కానీ మాకు ఈ సమస్య ఉంది' అని ప్రీమేరిటల్ కౌన్సెలింగ్‌కు హాజరవుతున్న 25 నుంచి 40 ఏళ్ల మధ్య జంటలు అధికమయ్యారని మేరేజ్ కౌన్సెలర్లు తెలియచేస్తున్నారు.
గత ఐదేళ్లలో వీరి సంఖ్య 40 శాతం పెరిగిందని చెబుతున్నారు.
పెళ్లి నిర్ణయం తల్లిదండ్రుల నుంచి పిల్లల చేతుల్లోకి మారడమే దీనికి కారణమంటున్నారు.
మరి పెళ్లికి ముందు జంటలు వ్యక్తం చేస్తున్న సమస్యలు ఏమిటి?

పెళ్లికి మేం రెడీ! కానీ...

మొదట మనం కొందరిని పరిచయం చేసుకోవాలి. వారు– రిలేషన్‌షిప్ కౌన్సెలర్, క్లినికల్ సైకాలజిస్ట్, సైకో థెరపిస్ట్... బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ వంటి నగరాల్లో ప్రస్తుతం ఈ రంగాల్లో ఉన్న వారికి డిమాండ్ పెరిగింది. వివాహం చేసుకోవాలని భావిస్తున్న, నిర్ణయించుకున్న వారు ఎటు పోయి ఎటు వస్తుందో ముందు ఒకసారి 'ప్రీమేరిటల్ కౌన్సిలింగ్' తీసుకుందాం అని అనుకుంటున్నారు. 'దీని వల్ల మంచే జరుగుతుంది. ఇది గట్టెక్కే జంటనా లేకుండా తర్వాత తిప్పలు పడే జంటనా ముందే తేల్చేయొచ్చు' అంటున్నారు ఈ 'వివాహ నిపుణులు'. గతంలో అబ్బాయి ఇష్టం, అమ్మాయి ఇష్టం పట్టింపు లేకుండా తల్లిదండ్రులు తాము మంచి అనుకున్నది నమ్మి పెళ్లిళ్లు జరిపించేవారు. తర్వాత పిల్లల ఇష్టాలు గట్టి పట్టు పట్టాయి. ఇప్పుడు పెద్దల ప్రమేయం దాదాపు లేని స్థితి వచ్చింది. పెళ్లి నిర్ణయం ఏకంగా అబ్బాయి, అమ్మాయి తమ నిర్ణయాను సారం తీసుకుంటున్నారు. ఆ నిర్ణయ భారం వారికి భయం కూడా కలిగిస్తోంది. అందుకే పెళ్లికి ముందు కావాల్సిన కౌన్సెలింగ్ హాజరయ్యి వివాహ నిపుణుల జేబులు నింపుతున్నారు.

ఎవరు కౌన్సెలింగ్‌కి వస్తున్నారు?

- లివ్ ఇన్ రిలేషన్‌లో ఉన్నవారు
- లాంగ్‌టర్మ్ రిలేషన్‌లో ఉన్నవారు
- సింగిల్‌గా ఉన్నవారు
- ఎంగేజ్‌మెంట్ అయినవారు

వీరంతా కౌన్సెలింగ్ కోసం వస్తున్నారు.

25 నుంచి 40 మధ్య...

గతంలో ప్రిమేరిటల్ కౌన్సెలింగ్‌కి అధికశాతం 25 నుంచి 35 ఏళ్ల వయసు వాళ్లు వచ్చేవారు. ఇప్పుడు 40 ఏళ్ల వరకూ అవివాహితులుగా ఉన్నవారు కూడా వస్తున్నారు. అంటే పెళ్లి చేసుకునే వయసు చాలానే పెరిగిందన్న మాట. 'వీరి కంటే కూడా మా దగ్గరకు వచ్చేవారిలో 70 శాతం మంది రెండో వివాహం కోసం వస్తున్నవారే' అని అనలైజ్ చేస్తున్నారు ఈ కౌన్సెలర్లు.

ఇవీ సందేహాలు- సమస్యలు

ఇష్టాలు ఏర్పడి, రిలేషన్‌షిప్‌లో ఉన్నా కూడా 'పెళ్లి' అనేసరికి చాలా సందేహాలు స్త్రీ, పురుషులకు వస్తున్నాయి. వాటిలో ఎక్కువ సమస్యలుగా భావిస్తున్నవి ఇవి.

- పిల్లలు కనాలా వద్దా
- ఆర్థిక వ్యవహారాల్లో ఎవరి వైఖరి ఏమిటి
- కెరీర్ విషయంలో త్యాగం ఎవరిది
- కాపురం ఎక్కడ చేయాలి
- అత్తామామలు/తల్లిదండ్రులతో కలిసి ఉండాలా వద్దా

పెళ్లి చేసుకోవాలనుకున్న వారిలో ఇద్దరికీ ఏకాభిప్రాయం లేకపోతే పైన పేర్కొన్న ప్రతిదీ గుదిబండై కూచుంటుంది అంటున్నారు కౌన్సిలర్లు. 'కొందరికి పిల్లలు కావాలి.. కొందరికి వద్దు... కొందరికి అత్తమామలతో ఉండటం ఇష్టం ఉండదు... ప్రమోషన్లు, ట్రాన్స్‌ఫర్లు, కెరీర్ మార్పడాలు కూడా సమస్యలే. ఇవన్నీ ముందు మాట్లాడుకుంటే రాబోయే రోజుల్లో ఎదురయ్యే నిస్పృహలు, కొట్లాటలు తగ్గుతాయి' అంటున్నారు నిపుణులు.

తాడో పేడో...

కౌన్సెలర్లు దాదాపుగా జంటలను కలపాలని చూస్తున్నా కొన్ని జంటలని గమనించాక 'మీరు చేసుకోకపోవడమే మంచిది' అని తెగేసి చెబుతున్నారు. 'ఒక జంటలో అబ్బాయి జాయింట్ అకౌంట్ ఉండాలని పట్టుబట్టాడు. అమ్మాయికి ఇష్టం లేదు. ఆ పెళ్లి కేన్సిల్ అయ్యింది. మరో జంటలో ఆమెకు పిల్లలు వద్దు. అతనికి కావాలి. ఆ పెళ్లి కూడా కేన్సిల్ అయ్యింది. చేసుకున్నాక విడాకుల కంటే చేసుకోక ముందు కేన్సిల్ చేసుకోవడమే మంచిది' అంటున్నారు ఈ కౌన్సిలర్లు. 'ఎంగేజ్‌మెంట్ అయ్యాక పెళ్లి ఎంత ఆర్భాటంగా చేయాలి... ఎంత ఖర్చు చేయాలి అనే విషయంలో మంకుపట్టు పట్టే అబ్బాయి, అమ్మాయిల పెళ్ళిళ్లు కూడా కేన్సిల్ అవుతున్నాయి. కొన్ని జంటల్లో మత ఆచారాలు ఆచరించాలా వద్దా అనే విషయం దుమారం రేపుతోంది' అని తెలిపారు కౌన్సెలర్లు.

రెండో వివాహం

మొదటి వివాహం విఫలమై రెండో వివాహం చేసుకోవాలనుకునే వారు ఎక్కువగా కౌన్సెలింగ్‌కు హాజరవుతున్నారు. 'వీరికి గత వివాహాల బరువు, భయం... అలాంటి భంగపాటు మళ్లీ ఎక్కడ ఎదురవుతుందోనన్న భంగపాటు ఇవి వెంటాడుతుంటాయి. ఇక పిల్లలు ఉంటే మొదటి భర్త/భార్య వాళ్లతో కాంటాక్ట్‌లో ఉంటే ఈ రెండో వివాహంలో ఆ విషయమై కూడా స్త్రీ, పురుషులకు ఎంతో అవగాహన అవసరం. కౌన్సెలింగ్ వారికి మార్గం చూపిస్తుంది' అంటున్నారు నిపుణులు.

పెళ్లంటే నూరేళ్ల పంట అన్నారు పెద్దలు. పెళ్లి సంబంధాలు కుదరడం, జంట కలవడం, పెళ్లికి సిద్ధమవడం... ఇవన్నీ ఇప్పుడు అనుకున్నంత సులువుగా లేవు. పెళ్లికి సంబంధించిన సందేహాలు, పెళ్లయ్యాక జీవన భాగస్వామితో ఆ భాగస్వామి కుటుంబంతో వ్యవహార శైలి ఎలా ఉండాలనేది కౌన్సెలింగ్ ద్వారా తెలుసుకుంటే తప్పేమీ లేదు. గతంలో ఇవన్నీ ఇంగితజ్ఞానం, అంతరజ్ఞానంతో ఆటోమేటిక్‌గా తెలిసేవి. లేదంటే పెద్దలు చెప్పేవారు. ఇప్పుడు కౌన్సిలర్ల ద్వారా తెలుసుకోవాల్సి వస్తోంది. ●

● మన(సు)లో మాట

అమ్మకు ఎందుకిలా...?

మా అమ్మ గారికి డెబ్బైఏళ్లు పైగా ఉంటాయి. ఆరోగ్య సమస్యలేం లేవు కానీ కొంతకాలంగా ఒళ్ళంతా చిన్న చిన్న పురుగులు పాకుతున్నాయని, దురదగా ఉందని వళ్లంతా గోక్కుంటోంది. స్కిన్ ఇన్ఫెక్షన్ అనుకుని చర్మం డాక్టర్ గారి దగ్గరికి తీస్కుని వెళ్ళాము. పరీక్ష చేసి ఎలాంటి ఇన్ఫెక్షన్ లేదని దురద తగ్గడానికి కొన్ని మందులు, ఆయింట్మెంట్ ఇచ్చారు. అవి వాడిన తర్వాత కూడా ఆమెకు ఉపశమనం లేదు. పురుగులు చర్మంలోకి చొచ్చుకు పోతున్నాయని గొడవ చేస్తుంది. పుండ్లు పడేలా చర్మాన్ని గోకుతుంది. ఒక చిన్న ఖాళీడబ్బా తీస్కుని దాంట్లో పురుగులు వేశానని, మమ్మల్ని కూడా చూడమని చెప్తుంది. ఆ డబ్బాలో ఆమె బట్టలవి చిన్న చిన్న దారపు పోగులు తప్ప ఏం లేవు అంటే ఒప్పుకోదు. ఆవిడ బాధ తట్టుకోలేక ఇంకో స్కిన్ డాక్టర్ గారి దగ్గరికి తీసుకు వెళ్ళాము. ఆయన ఒకసారి మానసిక వైద్యుని కి చూపించమని చెప్పారు. పురుగులు పాకుతున్నాయన్న ఒక్క కంప్లెయింట్ తప్ప ఆమె అన్ని రకాలుగా బాగుంది. ఆమె పనులు ఆమె చేసుకుంటుంది. జ్ఞాపకశక్తి బాగుంది.! ఆమెకు మానసిక వైద్య చికిత్స అవసరం అంటారా?

– రాజేశ్వరి, హైదరాబాద్

మీరు మీ అమ్మగారిలో చూస్తున్న లక్షణాలను బట్టి అదొక అరుదైన మానసిక సమస్య అని అర్థం అవుతోంది. దీనిని ఎక్కువగా స్త్రీలలోనే చూస్తాము. ఈ జబ్బు రావడానికి మెదడు రసాయనాల్లో వచ్చే మార్పులే ప్రధాన కారణం. రక్తహీనత, విటమిన్ లోపాలు, థైరాయిడ్ సమస్యలు లాంటివి ఉండే వారిలో కూడా ఈ జబ్బు వచ్చే అవకాశాలు ఎక్కువ. కొన్నిసార్లు పెద్దవయసులో వచ్చే 'అల్జీమర్స్ డిమెన్షియా' ఈ లక్షణంతోనే ప్రారంభం అవ్వొచ్చు. అలాగే అత్యంత అరుదుగా మెదడులో కణుతులు లాంటివి ఉన్నా డెల్యూజన్‌లో పారా సైటోసిస్ లక్షణాలు కనపడే అవకాశముంది. తమ వంటిమీద లేదా చర్మం కింద పురుగులు పాకుతున్నాయనే సందేహం తప్ప ఇతర లక్షణాలు ఏమి కనపడవు. దురద తట్టుకోలేక కొంతమంది చర్మానికి క్రిమి సంహారక మందులు పూసుకొని ప్రాణం మీదికి కూడా తెచ్చుకుంటారు. యాంటీ సైకోటిక్ మందుల ద్వారా ఈ జబ్బు లక్షణాలని పూర్తిగా తగ్గించవచ్చు. మీరు దగ్గర్లోని మానసిక వైద్యుని వెంటనే కలిసి వాళ్ళు చెప్పిన ప్రకారం మందులు వాడితే త్వరగా ఆమె సమస్య తగ్గుతుంది. ఇది మానసిక జబ్బు లక్షణమే తప్ప శారీరక అనారోగ్యం ఏమాత్రం కాదనేది అందరూ గుర్తించాలి!

డా. ఇండ్ల విశాల్ రెడ్డి,
సీనియర్ సైకియాట్రిస్ట్,
విజయవాడ. మీ సమస్యలు, సందేహాలు పంపవలసిన మెయిల్ ఐడీ:
sakshifamily3@gmail.com

● బ్యూటిప్స్

కనుల కాంతికి...

కళ్లు త్వరగా అలసిపోవడం, కళ్ళ కింద నల్లని వలయాలు ఏర్పడటం వంటివి తరచూ జరుగుతుంటాయి. కొన్ని జాగ్రత్తలు పాటిస్తే ఆరోగ్యంతో పాటు కళ్లు ఆకర్షణీయంగా, అందంగా తయారవుతాయి.

- బంగాళదుంపని మెత్తగా రుబ్బి రసం తీయాలి. అందులో దూదిని ముంచి కనురెప్పలపై పదిహేను, ఇరవై నిమిషాలపాటు ఉంచి కడిగేయాలి. బేబీ ఆయిల్‌ని కళ్ల చుట్టూసున్నితంగా మసాజ్ చేస్తే ఒత్తిడి తగ్గి మంచి రిలీఫ్ వస్తుంది.
- కనురెప్పలు దట్టంగా పెరగాలంటే క్రమం తప్పకుండా ప్రతీరోజూ రాత్రి పడుకునే ముందు రెప్పలకి ఆముదం రాయాలి. కొబ్బరి నూనె చుక్కల్ని కళ్ల చుట్టూ వలయాకారంలో నెమ్మదిగా మసాజ్ చేస్తే కళ్ల కింద నలుపు తగ్గుముఖం పడుతుంది.
- కాచి వడబోసిన నీటిలో చిటికెడు ఉప్పు వేసి కళ్లని కడిగితే కాంతిమంతంగా కనిపిస్తాయి.
- టొమాటో రసాన్ని, నిమ్మరసాన్ని సమపాళ్లలో కలిపి కళ్ల చుట్టూ అప్లై చేయాలి. అరగంట తరువాత గోరువెచ్చని నీటితో కడిగేస్తే కళ్ల కింద నలుపు తగ్గడమే కాకుండా మంచి రిలీఫ్ వస్తుంది. ఈ మిశ్రమం రోజు విడిచి రోజు పెడితే మంచి ఫలితాన్నిస్తుంది.
- కీరాని ముక్కలుగా కోసి రుబ్బి రసం తీసుకోవాలి. దాంట్లో రోజ్ వాటర్‌ని కలిపి కళ్లచుట్టూ పట్టించి అరగంట తరువాత కడిగేసుకోవాలి.

ముఖం మీద ముడతలు పోవాలంటే ముఖాన్ని పచ్చి బంగాళదుంపతో రుద్దాలి. ముఖమంతా మసాజ్ చేసిన తరువాత పలుచగా కోసిన పొటాటో స్లయిసెస్‌ను ముఖం మీద పరిచి పది నిమిషాల తర్వాత తీసేసి ముఖాన్ని చన్నీటితో కడగాలి.

ప్రకృతి ఆరాధనే బగురుంబ

ప్రకృతిని పూజించడం, ఆరాధించడం ఇవాల్టిదేం కాదు.. మనిషి జీవితంలోని ప్రతిదశ ప్రకృతితో ముడిపడిపోయి ఉంటుంది. అంతలా పెనువేసుకుపోయారు మనిషి, ప్రకృతి. ఒక్కో ప్రాంతంలో ఒక్కోలా ప్రకృతితో అనుబంధాన్ని ఏర్పరుచుకున్నారు. అలా ప్రకృతిని ఆరాధించే అస్సాం రాష్ట్రానికి చెందిన ఒక సంప్రదాయ నృత్యమే బగురుంబ.

అస్సాం ప్రజలకు ప్రకృతి అంటే కేవలం ఒక వనరుకాదు, ఒక జీవనాధారం. వారి నృత్యం, పాట, పండుగ, అన్నీ పచ్చదనం చుట్టూనే తిరుగుతాయి. అలా ప్రకృతితో మమేకమయి చేసే ప్రసిద్ధ నృత్యం బగురుంబ నృత్యం. అతిపెద్ద గిరిజన తెగ అయిన బోడో ప్రజల సంప్రదాయ నృత్యం ఇది. ఈ నృత్యంలో మహిళలు తమ చేతుల్లో రంగు రంగుల కండువాలను పట్టుకుని రెండు చేతులు చాచి ఎగురుతున్న సీతాకోక చిలుకల వలె కదులుతారు. అందుకే దీనిని సీతాకోక చిలుక నృత్యం అని కూడా పిలుస్తారు.

వసంతాన్ని ఆహ్వానిస్తూ..

ప్రకృతి పట్ల బోడో ప్రజలకున్న గౌరవానికి చిహ్నం బగురుంబ. వసంత రుతువు రాకను ఆహ్వానిస్తూ, ప్రకృతి అందాలను కొనియాడుతూ ఏప్రిల్ నెలలో ఈ నృత్యాన్ని ప్రదర్శిస్తారు. ఈ నృత్యం చేసేటపుడు స్త్రీలు దోఖానా అనే సంప్రదాయ చీర, జ్వామ్గ్రా అనే కండువాను ధరిస్తారు. వీరు సాధారణంగా పసుపు, ఎరుపు, ఆకుపచ్చ రంగులకు ప్రాధాన్యత ఇస్తారు. ఈ నృత్యానికి తోడుగా పురుషులు వెదురు ఫ్లూట్, డ్రమ్, వయోలిన్, జోటా, తార్ఖా వంటి వాయిద్యాలను వాయిస్తారు.

ప్రధాని ప్రశంస

ఇటీవలే గువాహటిలోని సరుసాజై స్టేడియంలో 10,000 మంది బోడో మహిళా కళాకారులు ఏకకాలంలో ఈ బగురుంబ నృత్యాన్ని ప్రదర్శించి ప్రపంచ రికార్డు సృష్టించారు. ఈ కార్యక్రమాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్వయంగా వీక్షించి ప్రశంసించారు. బిహు నృత్యం కూడా అస్సాంలో చాలా ప్రసిద్ధమైనది. ఇది వసంత కాలాన్ని, పంటల సాగును సూచిస్తుంది. ఈ రెండు నృత్యాలు అస్సాంలోని వైవిధ్యమైన సంస్కృతిని చాటి చెబుతాయి.

కాలంతో పాటు కళ మారాలి!

మారుతున్న కాలానికి అనుగుణంగా భరత నాట్యంలోనూ మార్పులు రావాలని ప్రముఖ నర్తకి, సంగీత విద్వాంసురాలు విద్యాభవానీ సురేష్ సూచిస్తున్నారు. భరత నాట్యం అంటే కష్టమైన విద్య అని చాలా మంది అనుకుంటారని.. అలాంటి వాటిని తొలగించడమే తన లక్ష్యమని ఆమె తన 'అప్రిషియేటింగ్ భరత నాట్యం' అనే పుస్తకం ద్వారా తెలుపుతున్నారు. భరతనాట్యం అంటే కేవలం వేదికపై ప్రదర్శించే కళ మాత్రమే కాదు.. అది ఆలోచనలను రేకెత్తించే ఒక మాధ్యమం. సమాజంలో అన్నీ మారుతున్న నేటి తరుణంలో, మహిళలు తమ గొంతుకను బలంగా వినిపిస్తున్న ఈ రోజుల్లో పాతకాలపు అణకువతో కూడిన పాత్రలనే పోషించడం ఎంత వరకు సబబు అని విద్యాభవాని ప్రశ్నిస్తున్నారు. నేటి మహిళల మనస్తత్వానికి దగ్గరగా ఉండే రచనలను ఎంచుకోవాలని ఆమె తన ప్రదర్శనల ద్వారా నిరూపిస్తున్నారు. అలాగే చాలామందికి భరతనాట్యం అంటే చాలా కష్టమైన విద్య అనే అభిప్రాయం ఉంటుందని.. ఆ భయాలన్నింటినీ తొలగించేలా, ఒక స్నేహితుడిలా వివరించే శైలిలో ఈ పుస్తకాన్ని రాసినట్లు ఆమె చెబుతున్నారు. తన పుస్తకం పాఠ్య పుస్తకంలా కాకుండా, ఒక స్నేహితుడిలా వివరించే శైలిలో ఉంటుందని. నిష్ణాతులకే కాకుండా, సామాన్యులకు కూడా నృత్యంలోని భావం, ముద్రలు అర్థమయ్యేలా చేయడమే లక్ష్యమన్నారు. సదిర్ నృత్యం భరతనాట్యంగా పేరు మారడం, దేవదాసి వ్యవస్థ రద్దు... వంటి సున్నితమైన అంశాలను ఆమె ఈ పుస్తకంలో చర్చించారు. ఆమె ఒక సంగీత శాస్త్రవేత్త (మ్యూజికాలజిస్టు) కావడంతో నృత్యానికి వెన్నెముక లాంటి సంగీతం, లయ గురించి లోతైన విశ్లేషణను అందించారు. నాట్యంలో ఉండే పరస్పర సంభాషణలు, సంగీతం– నాట్యానికి ఉన్న అనుబంధాన్ని ఈ పుస్తకం నొక్కి చెబుతుంది.

* స్వతంత్ర మహిళ

నేటి రోజుల్లో ఆధునిక భారతీయ మహిళలను ఇండిపెండెంట్ విమెన్‌గా, శక్తిమంతంగా చూస్తుంటారు. 'కానీ, నిశ్శబ్దంగా బరువు మోస్తున్న వారిది విజయ యాత్ర కాదు' అని స్టాండప్ కమెడియన్ షారన్ వర్మ, సైకాలజిస్ట్ డాక్టర్ మేధా, ప్రొఫెసర్ విజయలక్ష్మి, అర్పితా ఘోష్.. వంటి మహిళలు తమ జీవితానుభవాల నుంచి ఒక పాఠంగా వివరిస్తున్నారు.

నిశ్శబ్దంగా బరువు మోస్తున్నారా?!

టీవీ ఛానెళ్లలోని ప్యానెల్ చర్చలలో, ప్రకటనల ప్రచారాలలో కనిపించే స్వతంత్ర మహిళ మనందరికీ సుపరిచితమే. ఆమె 'అన్నీ చక్కగా నిర్వహిస్తుంది' అని కుటుంబాలలోనూ మహిళను ప్రశంసిస్తుంటారు. కానీ, ఆమె తన గురించి ఇంకేదో తెలియజెప్పడానికి నిత్యం ప్రయత్నిస్తూనే ఉంటుంది..

'నా బిడ్డ తన తల్లి సమర్థురాలైన మహిళ అని తెలుసుకొని ఎదగాలని నేను కోరుకుంటున్నాను' అని 37 ఏళ్ల నేహా అరోరా చెబుతుంది. మహిళలు తమ ప్రియమైన వారి కళ్ల ద్వారా తమను తాము చూసుకుంటారు. పిల్లలు ఉన్నప్పుడు ఆ మహిళ బలంగా, ఇంటి బయట గౌరవం సంపాదించగల వ్యక్తిగా కనిపించడం చాలా ముఖ్యం. ఈ దశలో స్వతంత్ర కాంక్ష, ఒత్తిడి రెండింటినీ మహిళ మోస్తుంటుంది. స్వతంత్రంగా ఉండటం అంటే అది వ్యక్తిగత నేర్పు కాదు. బాధ్యత, బలం చూపించేదిగా, చదువుకున్నదై, ఆదర్శప్రాయంగా కూడా ఉండాలి. దీంతో స్వాతంత్ర్యం అనేది జీవించడానికి కాదు, ఒక ప్రదర్శన మాత్రమే అనేది నేహా అభిప్రాయం. ఆమె మరింతగా చెబుతూ 'ఒకప్పుడు స్కూల్ చదువు అయిపోయాక బయటకు వచ్చి, పై చదువుల కోసం నగరంలో ఒంటరిగా ఉండటం అత్యంత సాహసోపేతమైన పని అనుకున్నాను' అంటుంది. ఈ విధంగా సాతంత్ర్యం అనే మాట చాలా మంది మహిళలకు సుపరిచితమే. మొదటి అద్దె గది, మొదటి జీతం, తెలియని వీధుల్లో ఒంటరిగా ప్రయాణించడం వల్ల కలిగే థ్రిల్, భయంతో కొత్త అవకాశాలతో తనను తాను ఆవిష్కరించుకున్నట్టు అనిపిస్తుంది. కానీ, ఇది నిజమైన స్వాతంత్ర్యం కాదనేది వీరి ఆలోచన.

ఆర్థిక స్వాతంత్ర్యం

56 ఏళ్ల డాక్టర్ సంగీతా ఠాకూర్‌కి స్వాతంత్ర్యం చాలా ముందుగానే వచ్చింది. 'నేను చాలా చిన్న వయసులోనే స్వతంత్రురాలిని అయ్యాను. నా తల్లిదండ్రులు నన్ను ఒక రక్షణాత్మక పెంపకంలో ఉంచలేదు. భావోద్వేగపరంగా, ఆర్థికంగా స్వతంత్రంగా ఎదగాలని కోరుకున్నాను. చిన్నప్పుడు ఒంటరిగానే స్కూల్‌కి వెళ్లేదాన్ని. స్నేహితులను కలిసేదాన్ని. పెద్దల పర్యవేక్షణ నా జీవితం లేనేలేదు. విద్యార్థి దశ అంతా ఒంటరిగానే ఉన్నాను. కాలం మనల్ని వివిధ రకాలుగా మారుస్తుంది' అని వివరిస్తుంది సంగీతా ఠాకూర్.

పాతికేళ్ల విజయలక్ష్మి సింగ్ మాట్లాడుతూ 'నా దృష్టిలో స్వతంత్ర మహిళగా ఉండటం అంటే ఆమె చాలా డబ్బు సంపాదించడం. ప్రపంచవ్యాప్తంగా అనేక ప్రదేశాలకు ప్రయాణించడం. ప్రతి ఒక్కరినీ గౌరవించడం. కానీ స్వాతంత్ర్యం బాధ్యతతో రావాలి' అని చెబుతోంది. ఈ అవగాహన గొంతుచించుకొనే నినాదాల నుండి కాదు, పరిశీలన ఉండి వచ్చింది అంటోంది.

వ్యక్తిత్వంలో అంతర్భాగం

అర్పితా ఘోష్ వయసు 32 ఏళ్లు. 'బలమైన స్వతంత్ర మహిళ' అనే పదం నాకు అసౌకర్యంగా ఉంది. దాని నిజమైన అర్థం ఏమిటో చెప్పండి. భావోద్వేగపరంగా స్వతంత్రంగా ఉండాలి. అందుకు సామాజిక ధ్రువీకరణ అవసరం లేదు. మీ జీవితం మీ తోటివారి జీవితాల మాదిరిగానే ఉండకపోవచ్చు. కానీ అదేమీ తక్కువైనది కాదు' అంటున్నది.

'భారతదేశంలో ముఖ్యంగా మహిళలు సాధారణంగా ఇరవైలలో వివాహం చేసుకొని ఒక రక్షిత వాతావరణం నుండి, మరొక వాతావరణానికి మారేవారు. కానీ, నా ప్రయాణం అందుకు భిన్నంగా ఉంది. నేను పెద్దలు కుదిర్చిన పెళ్లి ఆలోచనను తిరస్కరించాను. ఒంటరి జీవితాన్ని ఎంచుకున్నాను. స్వాతంత్ర్యం ఒక నిర్ణయం కాదు. ఒక అలవాటు. నా వ్యక్తిత్వంలో అది ఒక అంతర్భాగం' అంటోంది ఆమె.

స్వీయ సంరక్షణ అవసరం

పాట్నా ఉమెన్స్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉన్న మనస్తత్వవేత్త డాక్టర్ మేధా మాట్లాడుతూ 'కుటుంబం స్త్రీలకు వారి బలాన్ని జాగ్రత్తగా చూపించాలనుకుంటుంది. దీంతో ఆమె బలం కుదించబడుతుంది. కుటుంబంలో బలం ప్రదర్శించడం కంటే పంచుకోవడంలోనే పెరుగుతుంది' అని చెబుతుంది. 'నేను లేకపోతే ఎలా.. అనే ఆలోచనలతో ఎదుటి వారి అవసరానికి ఎంతగా అలవాటు పడ్డానంటే.. ఒక రోజు నేను లేకుండా వాళ్లు బాగానే ఉండగలరని గ్రహించడం కూడా బాధగా అనిపించింది' అని తెలియజేసింది. స్త్రీ తన లక్ష్యాలు, సరిహద్దుల గురించి స్పష్టంగా ఉంటుందంటే అది బెదిరింపులా వినిపిస్తుంది. నేను అలా ఉండటం ద్వారా మా ఇంట్లో నన్ను స్వార్థపరురాలిగా చూస్తారు. కానీ, నేను రాజీపడను. ఇతరులకు స్వార్థపూరితంగా కనిపించేది కేవలం స్త్రీ తన సంరక్షణ తాను చూసుకున్నప్పుడే. అది స్వార్థం ఎలా అవుతుంది? అని ప్రశ్నిస్తుంది.

మహిళలకు స్వాతంత్ర్యం అనేది ఒకసారి దాటిన మైలురాయి కాదు. సమతుల్యత, ఒక నిరంతర చర్య. స్వాతంత్ర్యమనే బరువును నిశ్శబ్దంగా మోయడం కాదు, మోస్తున్న బరువు గురించి బిగ్గరగా చెప్పడం. ఈ బలం బరువు గుర్తించడానికి, తగిన నిర్ణయం తీసుకోవడానికి మహిళకు అర్హత ఉంది. ●

బాధ్యత తీసుకోమనే ఒత్తిడి తగదు

జాన్వీదూబే వయసు 20 ఏళ్లు. స్వతంత్రమైన బరువు ఊహించినదానికంటే స్పీడ్‌గా వస్తున్నట్టు భావిస్తోంది. 'నా దృష్టిలో స్వతంత్రంగా ఉండటం అంటే నన్ను, నా తల్లిదండ్రులను జాగ్రత్తగా చూసుకునే సామర్థ్యం, ఆర్థికంగా, శారీరకంగా, భావోద్వేగపరంగా ఉండటం' అంటోంది. చాలా మంది అమ్మాయిలు యుక్తవయసు పూర్తిగా ప్రారంభం కాకముందే స్వేచ్ఛను కోరుకుంటారు. 'నాకు ఏదైనా కావాలనుకున్నప్పుడు అది పూర్తిగా నా ఇష్టం. నేను ఎవరినీ అడగనవసరం లేదు.. సహాయం అవసరమైనవారిని చూస్తే వారి అనుమతి తీసుకోకుండా సాయం చేయగలను. కానీ, నా కుటుంబం నన్ను ఇంటి పెద్ద కూతురుగా బాధ్యత తీసుకోవాలని ఒత్తిడి చేస్తూనే ఉంది. ఇది మంచి నిర్ణయం కాదు' అంటోంది నేహా. తల్లి తన కలలను నిశ్శబ్దంగా వదులుకోవడం చూసినట్టు జాన్వి చెబుతుంది. 'మా అమ్మ ఒక పోరాట యోధురాలు. కుటుంబం కోసం తన కలలను వదులుకోవడం చూడటం నాకు నిజమైన స్వాతంత్ర్యం అంటే ఏమిటో చూపించింది. దానివల్లే నేనెప్పుడూ బలహీనంగా ఉండకూడదని నిర్ణయించుకున్నాను. ముప్పై–నలభైలలోని మహిళల గురించి మాట్లాడుతూ 'వారి అనుభవాలను ఆరాధిస్తాను. కానీ, ఈ దశకు చేరుకోవడానికి వారు ఎంత కష్టపడాల్సి వచ్చింది అనేదే నన్ను భయపెడుతుంది' అంటోంది.

సక్సెస్ మంత్ర కాదు

స్టాండప్ కమేడియన్, హాస్య నటి షారన్ వర్మ ఒకసారి వేదికపై తనను తాను పరిచయం చేసుకుంటూ 'నేనొక బలహీనమైన, స్వతంత్ర మహిళను' అనడంతో ప్రేక్షకులంతా నవ్వారు. ఆమె జోక్‌గా చెప్పిన ఆ మాట అక్కడున్న మహిళల గుండెల్లో లోతుగా అలాగే నిలిచిపోయింది. ఆ నవ్వు వెనక ఒక కఠోర వాస్తవం దాగి ఉందని ఎవరికి వారు అనుకున్నారు.

చాలా మంది మహిళలకు స్వాతంత్ర్యం అనేది సక్సెస్ మంత్ర కాదు. అది నిశ్శబ్దంగా మోసే బరువు.

బులియన్
(బంగారం 10 గ్రా.: వెండి కిలో) జనవరి 21న ముగింపు రూ.లలో

హైదరాబాద్		
బంగారం (24 క్యారెట్లు)	1,58,600	
బంగారం (22 క్యారెట్లు)	1,45,912	
వెండి	3,24,697	
విజయవాడ		
బంగారం (24 క్యారెట్లు)	1,58,250	
బంగారం (22 క్యారెట్లు)	1,41,900	
వెండి	3,21,500	
విశాఖపట్నం		
బంగారం (24 క్యారెట్లు)	1,54,800	
బంగారం (22 క్యారెట్లు)	1,41,900	
వెండి	3,40,000	
రాజమండ్రి		
బంగారం (24 క్యారెట్లు)	1,58,250	
బంగారం (22 క్యారెట్లు)	1,46,150	
వెండి	3,21,500	
ప్రొద్దుటూరు		
బంగారం (24 క్యారెట్లు)	1,57,600	
బంగారం (22 క్యారెట్లు)	1,44,990	
వెండి	3,27,000	
చెన్నై		
బంగారం (24 క్యారెట్లు)	1,57,250	
బంగారం (22 క్యారెట్లు)	1,44,150	
వెండి	3,45,000	

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

యూకీ జోడీ శుభారంభం

ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీ పురుషుల డబుల్స్ విభాగంలో భారత నంబర్‌వన్ యూకీ బాంబ్రీ శుభారంభం చేశాడు. మెల్‌బోర్న్‌లో బుధవారం జరిగిన తొలి రౌండ్ మ్యాచ్‌లో పదో సీడ్ యూకీ బాంబ్రీ (భారత్)–ఆండ్రీ గొరాన్‌సన్ (స్వీడన్) ద్వయం 6–3, 6–4తో జేమ్స్ డక్‌వర్త్–క్రూజ్ హెవిట్ (ఆస్ట్రేలియా) జంటపై నెగ్గింది. 57 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో ఇండో–స్వీడిష్ జోడీ ఆరు ఏస్‌లు సంధించి, ఒక డబుల్ ఫాల్ట్ చేసింది. తమ సర్వీస్‌ను ఒక్కసారి కూడా కోల్పోకుండా ప్రత్యర్థి సర్వీస్‌ను రెండుసార్లు బ్రేక్ చేసింది. 26 విన్నర్స్ కొట్టిన యూకీ–గొరాన్‌సన్ మూడు అనవసర తప్పిదాలు చేశారు. ఆస్ట్రేలియన్ ఓపెన్ డబుల్స్ విభాగంలో యూకీ ఆడటం ఇది ఐదోసారి. తొలిసారి మైకేల్ వీనస్ (న్యూజిలాండ్) జతగా 2014లో ఆడిన యూకీ ప్రిక్వార్టర్ ఫైనల్ చేరుకున్నాడు. తొమ్మిదేళ్ల తర్వాత 2023లో సాకేత్ మైనేని (భారత్)తో కలిసి మళ్లీ ఈ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో ఆడిన యూకీ తొలి రౌండ్ దాటలేదు. 2024లో రాబిన్ హాస్ (నెదర్లాండ్స్)తో, 2025లో అల్బానో ఒలివెట్టి (ఫ్రాన్స్)తో కలిసి బరిలోకి దిగిన యూకీ తొలి రౌండ్‌లోనే వెనుదిరిగాడు.

డబ్ల్యూపీఎల్‌లో నేడు
యూపీ వారియర్స్
X
గుజరాత్ జెయింట్స్
రాత్రి గం. 7:30 నుంచి
స్టార్ స్పోర్ట్స్, జియో హాట్ స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం

అదరగొట్టిన అభిషేక్

తొలి టి20లో భారత్ ఘనవిజయం
- 48 పరుగులతో న్యూజిలాండ్ ఓటమి
- అభిషేక్ శర్మ 35 బంతుల్లో 5 ఫోర్లు, 8 సిక్స్‌లతో 84
- రేపు రాయ్‌పూర్‌లో రెండో టి20

అభిషేక్

ఎప్పటిలాగే తనదైన శైలిలో అభిషేక్ శర్మ మెరుపు ఇన్నింగ్స్... సూర్యకుమార్, రింకూ సింగ్ దూకుడు... ఆపై బౌలర్ల ప్రతాపం... వెరసి న్యూజిలాండ్‌తో టి20 సిరీస్‌లో భారత్‌కు ఘనమైన ఆరంభం లభించింది. ముందుగా కేవలం బౌండరీల ద్వారానే 168 పరుగులు రాబట్టి భారీ స్కోరుతో చెలరేగిన టీమిండియా... అనంతరం ప్రత్యర్థిని తక్కువ స్కోరుకే పరిమితం చేయడంలో సఫలమైంది. కివీస్ కొంత పోరాడినా లక్ష్యానికి దూరంలో నిలిచిపోయింది.

నాగ్‌పూర్: న్యూజిలాండ్ చేతిలో వన్డే సిరీస్‌ను కోల్పోయిన భారత్ టి20 సిరీస్ తొలి మ్యాచ్‌లో నెగ్గి 1–0తో ముందంజ వేసింది. బుధవారం జరిగిన ఈ పోరులో భారత్ 48 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌ను చిత్తు చేసింది. ముందుగా భారత్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 238 పరుగులు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అభిషేక్ శర్మ (35 బంతుల్లో 84; 5 ఫోర్లు, 8 సిక్స్‌లు) సిక్సర్ల వర్షం కురిపించగా... రింకూ సింగ్ (20 బంతుల్లో 44 నాటౌట్; 4 ఫోర్లు, 3 సిక్స్‌లు), సూర్యకుమార్ యాదవ్ (22 బంతుల్లో 32; 4 ఫోర్లు, 1 సిక్స్) ధాటిగా ఆడారు. అభిషేక్, సూర్యకుమార్ మూడో వికెట్‌కు 47 బంతుల్లోనే 99 పరుగులు జోడించారు. అనంతరం న్యూజిలాండ్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 190 పరుగులు చేసి ఓడిపోయింది. గ్లెన్ ఫిలిప్స్ (40 బంతుల్లో 78; 4 ఫోర్లు, 6 సిక్స్‌లు), మార్క్ చాప్‌మన్ (24 బంతుల్లో 39; 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించారు. రెండో టి20 శుక్రవారం రాయ్‌పూర్‌లో జరుగుతుంది.

సమష్టి ప్రదర్శన

14 సిక్సర్లతో 84 పరుగులు... 21 ఫోర్లతో 84 పరుగులు... భారత్ జోరు బౌండరీలతో ఈ తరహాలో సాగింది. ముందుగా అభిషేక్, మధ్యలో సూర్య, పాండ్యా, చివర్లో రింకూ చెలరేగి భారత్‌కు భారీ స్కోరును అందించారు. టాస్ ఓడిన భారత్ ముందుగా బ్యాటింగ్‌కు దిగింది. సంజు సామ్సన్ (7 బంతుల్లో 10; 2 ఫోర్లు), ఇషాన్ కిషన్ (5 బంతుల్లో 8; 2 ఫోర్లు) ఆరంభంలోనే వెనుదిరిగినా... మరోవైపు అభిషేక్ సిక్స్‌తో దూకుడుగా ఆటను మొదలు పెట్టాడు. జేమీసన్, క్లార్క్ వేసిన వరుస ఓవర్లలో అతను రెండేసి సిక్స్‌లు బాదాడు. దాంతో పవర్‌ప్లేలో భారత్ 68 పరుగులు చేసింది. ఫిలిప్స్ ఓవర్లో వరుసగా మూడు ఫోర్లు కొట్టిన అభిషేక్ 22 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. సోధి ఓవర్లో సూర్య వరుసగా రెండు బౌండరీలు బాదడంతో 10 ఓవర్లలో జట్టు స్కోరు 117కు చేరింది. సూర్య అవుటైన తర్వాత హార్దిక్ పాండ్యా (16 బంతుల్లో 25; 3 ఫోర్లు, 1 సిక్స్) అదే ధాటిని ప్రదర్శించాడు. సోధి ఓవర్లో వరుసగా 4, 6, 6 బాది సెంచరీకి చేరువవుతున్న తరుణంలో అదే ఓవర్ చివరి బంతికి మరో భారీ షాట్‌కు ప్రయత్నించి అభిషేక్ వెనుదిరిగాడు. తక్కువ వ్యవధిలో శివమ్ దూబే (4 బంతుల్లో 9; 1 సిక్స్), పాండ్యా, అక్షర్ పటేల్ (5) అవుటైన తర్వాత ఆఖర్లో రింకూ చెలరేగిపోయాడు. క్లార్క్ ఓవర్లో వరుసగా 6, 4 కొట్టి స్కోరును 200 దాటించిన అతను... మిచెల్ వేసిన ఆఖరి ఓవర్లో 2 సిక్స్‌లు, 2 ఫోర్లు బాదడంతో మొత్తం 21 పరుగులు వచ్చాయి.

ఫిలిప్స్ అర్ధ సెంచరీ

న్యూజిలాండ్ ఛేదన పేలవంగా ప్రారంభమైంది. రెండో బంతికే కాన్వే (0) వెనుదిరగ్గా, తర్వాతి ఓవర్లో రచిన్ (1) కూడా అవుటయ్యాడు. పాండ్యా ఓవర్లో 2 ఫోర్లు, సిక్స్ కొట్టిన రాబిన్సన్ (21) కూడా ఎక్కువ సేపు నిలబడలేదు. ఇలాంటి స్థితిలో ఫిలిప్స్, చాప్‌మన్ కలిసి జట్టును ఆదుకునే ప్రయత్నం చేశారు. కొన్ని చక్కటి షాట్లు ఆడిన ఫిలిప్స్ 29 బంతుల్లో హాఫ్ సెంచరీని అందుకున్నాడు. ఆ తర్వాత ఐదు బంతుల వ్యవధిలో అతను మూడు భారీ సిక్స్‌లు బాదాడు. అక్షర్ ఓవర్లోనూ వరుసగా 4, 6 కొట్టిన అనంతరం తర్వాతి బంతికి ఫిలిప్స్ అవుట్ కావడంతో 79 పరుగుల (42 బంతుల్లో) నాలుగో వికెట్ భాగస్వామ్యం ముగిసింది. తర్వాతి ఓవర్లో చాప్‌మన్‌ను వరుణ్ అవుట్ చేయడంతో కివీస్ ఆశలు కోల్పోయింది. ఈ దశలో విజయానికి చివరి 5 ఓవర్లలో 95 పరుగులు చేయాల్సిన జట్టు చివరకు 46 పరుగులే చేయగలిగింది. డరైల్ మిచెల్ (18 బంతుల్లో 28; 4 ఫోర్లు), సాంట్నర్ (13 బంతుల్లో 20 నాటౌట్; 2 ఫోర్లు) కొంత ప్రయత్నించినా లాభం లేకపోయింది.

రింకూ సింగ్

స్కోరు వివరాలు

భారత్ ఇన్నింగ్స్: సామ్సన్ (సి) రచిన్ (బి) జేమీసన్ 10; అభిషేక్ (సి) జేమీసన్ (బి) సోధి 84; ఇషాన్ కిషన్ (సి) చాప్‌మన్ (బి) డఫీ 8; సూర్యకుమార్ (సి) రాబిన్సన్ (బి) సాంట్నర్ 32; పాండ్యా (సి) చాప్‌మన్ (బి) డఫీ 25; దూబే (సి అండ్ బి) జేమీసన్ 9; రింకూ సింగ్ (నాటౌట్) 44; అక్షర్ (సి) మిచెల్ (బి) క్లార్క్ 5; అర్ష్‌దీప్ (నాటౌట్) 6; ఎక్స్‌ట్రాలు 15; **మొత్తం (20 ఓవర్లలో 7 వికెట్లకు) 238. వికెట్ల పతనం:** 1–18, 2–27, 3–126, 4–149, 5–166, 6–185, 7–209. **బౌలింగ్:** డఫీ 4–0–27–2, జేమీసన్ 4–0–54–2, క్లార్క్ 4–0–40–1, సోధి 3–0–38–1, ఫిలిప్స్ 1–0–20–0, సాంట్నర్ 3–0–37–1, మిచెల్ 1–0–21–0.

న్యూజిలాండ్ ఇన్నింగ్స్: కాన్వే (సి) సామ్సన్ (బి) అర్ష్‌దీప్ 0; రాబిన్సన్ (సి) అభిషేక్ (బి) పాండ్యా 1; రచిన్ (సి) అభిషేక్ (బి) పాండ్యా 1; ఫిలిప్స్ (సి) దూబే (బి) అక్షర్ 78; చాప్‌మన్ (సి) అభిషేక్ (బి) వరుణ్ 39; మిచెల్ (సి) (సబ్) బిష్ణోయ్ (బి) దూబే 28; సాంట్నర్ (నాటౌట్) 20; క్లార్క్ (సి) రింకూ (బి) దూబే 0; జేమీసన్ (నాటౌట్) 1; ఎక్స్‌ట్రాలు 2; **మొత్తం (20 ఓవర్లలో 7 వికెట్లకు) 190. వికెట్ల పతనం:** 1–0, 2–1, 3–52, 4–131, 5–143, 6–189, 7–189. **బౌలింగ్:** అర్ష్‌దీప్ 4–0–31–1, పాండ్యా 2–0–20–1, బుమ్రా 3–0–29–0, అక్షర్ పటేల్ 3.3–0–42–1, వరుణ్ 4–0–37–2, దూబే 3–0–28–2, అభిషేక్ 0.3–0–3–0.

శ్రమించిన శ్రీకాంత్ | ఇండోనేసియా మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నీ
ఆస్ట్రేలియన్ ఓపెన్ టెన్నిస్ టోర్నీ మూడో రౌండ్‌లోకి అల్‌కరాజ్
మరిన్ని క్రీడా వార్తలు సాక్షి ప్లస్ స్పోర్ట్స్ ఈ-పేపర్‌లో

ఆడతారా లేదా తేల్చుకోండి!

- బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుకు ఐసీసీ అల్టిమేటం
- లేదంటే టి20 వరల్డ్ కప్‌లో స్కాట్లాండ్‌కు అవకాశం

దుబాయ్: టి20 వరల్డ్ కప్‌లో తమ మ్యాచ్‌లను భారత్ నుంచి శ్రీలంకకు తరలించాలంటూ బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ) చేసిన డిమాండ్‌పై అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) తమ తుది నిర్ణయాన్ని వెల్లడించింది. మ్యాచ్‌లను తరలించడం సాధ్యం కాదని... వరల్డ్ కప్‌లో ఆడాలా లేదా అనేది బంగ్లాదేశ్ తేల్చుకోవాలని స్పష్టం చేసింది. దీని కోసం నేడు తుది గడువు విధించింది. ఒకవేళ బంగ్లాదేశ్ తమ పంతం వీడకపోతే ఆ జట్టును వరల్డ్ కప్ నుంచి తప్పిస్తామని హెచ్చరించింది. ఐసీసీ ర్యాంకింగ్స్‌లో తర్వాతి స్థానంలో ఉన్న స్కాట్లాండ్ జట్టును బంగ్లాదేశ్ స్థానంలో ఆడించాలని కూడా ఐసీసీ నిర్ణయం తీసుకుంది. బుధవారం జరిగిన ఐసీసీ బోర్డు సమావేశంలో దీనికి మద్దతుగా అత్యధిక డైరెక్టర్లు ఓటు వేశారు. ఐసీసీ చైర్మన్ జై షాతో పాటు బీసీసీఐ తరఫున దేవజిత్ సైకియా ఇందులో పాల్గొన్నారు. 15 మంది డైరెక్టర్లు సమావేశానికి హాజరు కాగా, ఒక్క పాకిస్తాన్ మాత్రమే బంగ్లాదేశ్‌కు అండగా నిలిచింది. ఇప్పటికే బంగ్లా డిమాండ్‌కు మద్దతు ప్రకటించిన పాకిస్తాన్ తమ దేశంలో ఆ జట్టు మ్యాచ్‌లను నిర్వహిస్తామని కూడా ప్రతిపాదించింది. అయితే ఇవన్నీ సాధ్యం కాదని ఐసీసీ కొట్టిపారేసింది. 'భద్రతాపరమైన అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే ఈ నిర్ణయానికి వచ్చాం. భారత్‌లోని ఏ వేదికపైన కూడా బంగ్లాదేశ్ ఆటగాళ్లు, మీడియా ప్రతినిధులు, ఇతర అధికారులకు ఎలాంటి ప్రమాదం లేదు. టోర్నీ చేరువైన సమయంలో షెడ్యూల్ మార్పు ఏమాత్రం సాధ్యం కాదు. భద్రతా పరమైన కారణం అంటూ ఈసారి అలా చేస్తే ఇది చెడు సాంప్రదాయానికి దారి తీస్తూ ఐసీసీ ఈవెంట్లకు చెడ్డపేరు వస్తుంది. బంగ్లా బోర్డుకు ఇప్పటికే ఇవన్నీ పూర్తిగా వివరించాం. అయితే ఎంత చెప్పినా వరల్డ్ కప్‌తో ఏమాత్రం సంబంధం లేని ఒక దేశవాళీ లీగ్‌లో జరిగిన ఘటనను చూపిస్తూ బంగ్లా తమ డిమాండ్‌ను కొనసాగించింది. ఎన్నో అంశాలను బట్టి వరల్డ్ కప్ మ్యాచ్‌ల షెడ్యూల్, వేదికలు ప్రకటిస్తాం. ఇప్పుడు ఎలాంటి మార్పులూ చేయలేం' అని ఐసీసీ తమ ప్రకటనలో స్పష్టంగా పేర్కొంది.

హైదరాబాద్ x ముంబై

ఉప్పల్ వేదికగా నేటి నుంచి రంజీ మ్యాచ్ • బరిలో సిరాజ్, శార్దుల్

సాక్షి, హైదరాబాద్: దేశవాళీ ప్రతిష్టాత్మక టోర్నమెంట్ రంజీ ట్రోఫీలో భాగంగా హైదరాబాద్, ముంబై జట్ల మధ్య మ్యాచ్‌కు రంగం సిద్ధమైంది. రెండో అంచె పోటీలు గురువారం నుంచి ప్రారంభం కానుండగా... 42 సార్లు చాంపియన్ ముంబై జట్టుతో ఉప్పల్ స్టేడియం వేదికగా హైదరాబాద్ తలపడనుంది. గ్రూప్ 'డి'లో ఆడిన ఐదు మ్యాచ్‌ల్లో ఒక విజయం, ఒక ఓటమి, మూడు 'డ్రా'లతో 13 పాయింట్లు సాధించిన హైదరాబాద్ నాలుగో స్థానంలో... పరాజయం ఎరగని ముంబై 24 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాయి. లీగ్ దశలో మరో రెండు మ్యాచ్‌లు మాత్రమే మిగిలి ఉండగా... ఈ రెండింట్లో మెరుగైన ప్రదర్శన చేయాలని హైదరాబాద్ భావిస్తోంది. స్టార్ బ్యాటర్ తిలక్ వర్మ అందుబాటులో లేకపోగా... టీమిండియా పేసర్ మొహమ్మద్ సిరాజ్ హైదరాబాద్ జట్టుకు సారథ్యం వహిస్తున్నాడు. అజింక్యా రహానే అందుబాటులో లేకపోయినా... శార్దుల్ ఠాకూర్ సారథ్యంలోని ముంబై జట్టు సర్ఫరాజ్ ఖాన్, ముషీర్ ఖాన్, షమ్స్ ములానీ, సిద్ధేశ్ లాడ్‌లతో పటిష్టంగా ఉంది. ప్రతి గ్రూప్‌లో అగ్రస్థానంలో నిలిచిన రెండు జట్లు క్వార్టర్ ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి.

సాక్షి సినిమా

ఐరన్ హ్యాండ్

- వరుసగా ప్రయోగాత్మక పాత్రల్లో...


• అల్లు అర్జున్

సూపర్ హిట్ 'పుష్ప 1, 2' చిత్రాల్లో అల్లు అర్జున్ భుజం పైకి ఎత్తి, వెరైటీగా వాక్ చేస్తూ ఓ కొత్త మేనరిజమ్‌తో ఆకట్టుకున్నారు. మరోసారి సవాల్‌తో కూడిన పాత్రలో కనిపించనున్నారు అల్లు అర్జున్. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో అల్లు అర్జున్ హీరోగా ఓ చిత్రం రూపొందనున్న విషయం తెలిసిందే. ఈ చిత్రంలో సూపర్ హీరో తరహా పాత్ర చేయనున్నారట అల్లు అర్జున్. 'ఐరన్ హ్యాండ్'తో కనిపించనున్నారని ప్రచారం జరుగుతోంది. ఈ సినిమాలో ఓ ప్రమాదంలో హీరో చేయి కోల్పోతాడట. ఆ తర్వాత ఐరన్ హ్యాండ్‌తో ప్రత్యర్థులపై చేసే పోరాటం ఉత్కంఠభరితంగా ఉంటుందని టాక్. ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో చేస్తున్న భారీ సైన్స్ ఫిక్షన్ మూవీలో అల్లు అర్జున్ పలు పాత్రల్లో (తాత, అతని కొడుకు, ఇద్దరు మనవళ్ల పాత్రలు) కనిపించనున్నారని భోగట్టా. ఆ వెంటనే లోకేశ్ సినిమాలో ప్రయోగాత్మక పాత్రతో రానున్నారు. ఇలా వరుసగా అల్లు అర్జున్ ప్రయోగాత్మక పాత్రలను ఎంచుకుంటున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం డైరెక్టర్ అట్లీతో చేస్తున్న సినిమాతో బిజీగా ఉన్న అల్లు అర్జున్.. ఈ చిత్రం పూర్తయ్యే సమయానికి లోకేశ్ కనగరాజ్‌తో చేయనున్న సినిమా షూట్‌లో ఎంటర్ అవుతారట.

దృశ్యంకి ముహూర్తం ఫిక్స్


• వెంకటేశ్

'దృశ్యం' సినిమాలకున్న క్రేజ్ గురించి ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. మలయాళ, తెలుగు, హిందీ భాషల్లో 'దృశ్యం, దృశ్యం 2' చిత్రాలు ఇప్పటికే విడుదలై ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ సిరీస్ లో రానున్న మూడో చిత్రం 'దృశ్యం 3'. తెలుగులో వెంకటేశ్ హీరోగా శ్రీప్రియ దర్శకత్వం వహించిన 'దృశ్యం' (2014), వెంకటేశ్ హీరోగా జీతూ జోసెఫ్ డైరెక్షన్‌లో రూపొందిన 'దృశ్యం 2' (2021) సినిమాలు హిట్‌గా నిలిచాయి. ఈ ఫ్రాంచైజీలో మలయాళం, హిందీ భాషల్లో 'దృశ్యం 3' చిత్రీకరణలు జరుపుకుంటున్నాయి. అయితే తెలుగు లో 'దృశ్యం 3' పట్టాలెక్కుతుందా? లేదా అని కొద్ది రోజులుగా వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. నిర్మాత, హీరో వెంకటేశ్ సోదరుడు సురేష్‌బాబు ఇచ్చిన అప్‌డేట్‌తో ఈ వార్తలకు ఫుల్‌స్టాప్ పడినట్లయింది. శోభిత ధూళిపాళ్ల లీడ్ రోల్‌లో శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వం వహించిన చిత్రం 'చీకటిలో..'. సురేష్ ప్రొడక్షన్ బ్యానర్‌పై డి. సురేష్‌బాబు నిర్మించిన ఈ మూవీ అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ నెల 23 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ మూవీ ప్రమోషన్స్‌లో పాల్గొన్న సురేష్‌బాబు 'దృశ్యం 3' షూట్‌కి ముహూర్తం ఫిక్స్ చేసినట్లు స్పష్టత ఇచ్చారు. ''దృశ్యం 3' సినిమాలోనూ వెంకటేశ్ హీరోగా నటిస్తారు. ఈ చిత్రం అక్టోబరులో సెట్స్‌పైకి వెళుతుంది'' అని చెప్పారు. అయితే దర్శకుడి పేరు మాత్రం చెప్పలేదు ఆయన. ఇదిలా ఉంటే... ప్రస్తుతం త్రివిక్రమ్ దర్శకత్వంలో 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం. 47' అనే సినిమాలో నటిస్తున్నారు వెంకటేశ్. హారిక అండ్ హాసినీ క్రియేషన్స్ పతాకంపై సూర్యదేవర రాధాకృష్ణ (చినబాబు) నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది. ఈ మూవీ షూట్ పూర్తయ్యాక 'దృశ్యం 3' చిత్రీకరణలో పాల్గొంటారు వెంకటేశ్.

డెకాయిట్‌కి బై బై

• అడివి శేష్, మృణాల్ ఠాకూర్, షానియల్ డియో

డెకాయిట్‌కి బై బై చెప్పేశారు మృణాల్ ఠాకూర్. ఆమెకు వీడ్కోలు చెప్పింది డెకాయిట్ యూనిట్. అడివి శేష్, మృణాల్ ఠాకూర్ జంటగా తెలుగు, హిందీ భాషల్లో రానున్న చిత్రం 'డెకాయిట్'. ఛాయాగ్రాహకుడు షానియల్ డియోను దర్శకుడిగా పరిచయం చేస్తూ, అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సునీల్ నారంగ్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రంలోని తన పాత్ర చిత్రీకరణను పూర్తి చేశారు మృణాల్ ఠాకూర్. అందుకే బై బై చెప్పిన ఆమెకు వీడ్కోలు పలికింది యూనిట్. ''తెలుగు, హిందీ భాషల్లో తన పాత్రకు మృణాల్ డబ్బింగ్ కూడా చెబుతున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ చివరి దశలో ఉంది. ఉగాది సందర్భంగా మార్చి 19న తెలుగు, హిందీలో ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నాం'' అని చిత్రబృందం పేర్కొంది.

హారర్ హనీ

• నవీన్ చంద్ర

నవీన్ చంద్ర, దివ్య పిళ్లై నటించిన చిత్రం 'హనీ'. కరుణ కుమార్ రచన, దర్శకత్వంలో శేఖర్ స్టూడియోస్ సమర్పణలో ఓవీఏ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై రవి పీట్ల, ప్రవీణ్ కుమార్ రెడ్డి నిర్మించిన ఈ చిత్రం ఫిబ్రవరి 6న విడుదల కానుంది. ఈ మూవీ టీజర్‌ని బుధవారం రిలీజ్ చేశారు. ఈ టీజర్‌లో ఒక్క డైలాగ్ కూడా లేకపోవడం విశేషం. ''సైకలాజికల్ హారర్ మూవీగా రూపొందిన చిత్రం 'హనీ'. నిజ జీవిత ఘటనల ప్రేరణతో మూఢనమ్మకాలు, అంధ విశ్వాసాలు, డార్క్ సైకలాజికల్ ఎలిమెంట్స్‌తో ఈ మూవీ ఉంటుంది. ఇప్పటివరకు వచ్చిన హారర్ చిత్రాలకు భిన్నంగా ఈ మూవీని తెరకెక్కించారు కరుణ కుమార్. నవీన్ చంద్ర లుక్, నటన స్టన్నింగ్‌గా ఉంటాయి'' అని యూనిట్ పేర్కొంది. దివి, రాజా రవీంద్ర, జయన్ని, జయత్రి కీలక పాత్రలు పోషించిన ఈ సినిమాకి సంగీతం: అజయ్ అరసాడ.

వేసవికి రెడీ

• టొవినో థామస్

''2018' మూవీ ఫేమ్ టొవినో థామస్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'పళ్లి చట్టంబి'. డిజో జోస్ ఆంటోనీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో కయాదు లోహర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. వరల్డ్ వైడ్ ఫిలిమ్స్, సి క్యూబ్ బ్రోస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్‌పై నౌఫల్, బ్రిజీష్, చాణుక్య చైతన్య చరణ్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాని వేసవిలో ఏప్రిల్ 9న తెలుగు, మలయాళ, హిందీ, తమిళ, కన్నడ భాషల్లో రిలీజ్ చేయనున్నట్లు ప్రకటించి, మోషన్ పోస్టర్‌ని రిలీజ్ చేశారు మేకర్స్. ''1950, 1960 దశకాల నేపథ్యంలో సాగే పీరియాడిక్ మూవీ 'పళ్లి చట్టంబి'. భారీ బడ్జెట్‌తో రూపొందుతోన్న ఈ మూవీలో ఇప్పటివరకూ చూడని సరికొత్త పాత్రలో టొవినో థామస్ కనిపించనున్నారు'' అని మేకర్స్ తెలిపారు. ఈ సినిమాకి కెమెరా: టిజో టోమీ, సంగీతం: జేక్స్ బిజోయ్, అసోసియేట్ ప్రొడ్యూసర్స్: మేఘశ్యామ్, తంజీర్.

తీయని పగ ఆరంభం

• సన్నీ పత్సా, రాజీవ్ కనకాల, గవిరెడ్డి, వశిష్ట

రాజీవ్ కనకాల, గవిరెడ్డి, సన్నీ పత్సా, రఘుబాబు, గీత్ సాయిని, నేహా పఠాన్, సిద్ధార్థ్ గొల్లపూడి ప్రధాన పాత్రల్లో 'ఆత్రేయపురం బ్రదర్స్' అనే సినిమా ఆరంభం అయింది. 'ఎ స్వీట్ రైవల్రీ' (ఒక తీయని పగ) అనేది ట్యాగ్ లైన్. రాజేశ్ జగన్నాథం దర్శకత్వంలో వీఎస్‌కే సంజీవ్, వంగపల్లి సందీప్, వంగపల్లి సంకీర్త్, ప్రవీణ్ గద్దె, రాజేశ్ గద్దె, రాకేశ్ గద్దె నిర్మిస్తున్నారు. ఈ చిత్రం బుధవారం హైదరాబాద్‌లో ప్రారంభోత్సవం జరుపుకుంది. ముహూర్తపు సన్నివేశానికి డైరెక్టర్ విజయ్ కనకమేడల కెమెరా స్విచ్చాన్ చేయగా, దర్శకుడు వశిష్ట క్లాప్ కొట్టగా, దర్శకులు ప్రవీణ్ కాండ్రేగుల, ఆదిత్య హాసన్ స్క్రిప్ట్‌ని యూనిట్‌కి అందించారు. దర్శకుడు అనుదీప్ గౌరవ దర్శకత్వం వహించారు. ''వైవిధ్యభరితమైన కథతో, ఇప్పటి తరం ప్రేక్షకులు కోరుకునే అన్ని అంశాలతో 'ఆత్రేయపురం బ్రదర్స్' సినిమాని తెరకెక్కిస్తున్నారు రాజేశ్ జగన్నాథం'' అని యూనిట్ పేర్కొంది. ఈ చిత్రానికి సంగీతం: సంతు ఓంకార్.

అంతరిక్షంలోకి...

• వితికా, వరుణ్ సందేశ్

ఆస్ట్రోనాట్ అవ్వాలనే తన లక్ష్యాన్ని చేరుకోవడానికి ఓ మహిళ ఎదుర్కొన్న సవాళ్లు, చేసిన పోరాటంతో రూపొందుతున్న చిత్రం 'డియర్ ఆస్ట్రోనాట్'. రియల్ లైఫ్ కపుల్ వరుణ్ సందేశ్, వితికా షేరు జంటగా నటిస్తున్న చిత్రం ఇది. మనస్వినీ భాగ్యరాజా సమర్పణలో కార్తీక్ భాగ్యరాజా స్వీయ దర్శకత్వంలో రూపొందిస్తున్నారు. ''చిన్నప్పట్నుంచి అంతరిక్షంలోకి వెళ్లాలని, నక్షత్రాల మధ్య విహరించాలని కలలు కనే ఒక మహిళ కథే ఈ చిత్రం. సరికొత్త కథాంశంతో రూపొందిస్తున్న ఈ చిత్రం నేటి తరం అమ్మాయిలకు స్ఫూర్తిగా నిలుస్తుంది. వరుణ్ సందేశ్, వితికా షేరుల అద్భుత నటన, కార్తీక్ కొడకండ్ల సంగీతం ఈ చిత్రానికి హైలైట్‌గా ఉంటాయి'' అని చిత్రబృందం పేర్కొంది.

ప్రేమికుల దినోత్సవానికి...

సౌమిత్ పోలాడి, శ్రేయాసి సేన్ జంటగా నటించిన మ్యూజికల్ లవ్ డ్రామా 'నిలవే'. సౌమిత్ పోలాడి–సాయి కే వెన్నెం దర్శకత్వం వహించారు. రాజ్ అల్లాడ, గిరిధర్ రావు పోలాడి, సాయి కే వెన్నం నిర్మించారు. ఈ సినిమాను ప్రేమికుల దినోత్సవం సందర్భంగా ఫిబ్రవరి 13న విడుదల చేయనున్నట్లు యూనిట్ తెలిపింది. ''భావోద్వేగాల సమ్మేళనంతో సాగే ఈ చిత్రం ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించేలా ఉంటుంది'' అని యూనిట్ పేర్కొంది. హర్ష చెముడు, సుప్రియా ఐసోలా, రూపేష్ మారాపు, జీవన్ కుమార్, గురురాజ్ కీలక పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి సంగీతం: కల్యాణ్ నాయక్.

దేశభక్తి రగిలించే భగ భగ

నిహాల్ కోధాటి, సూర్య శ్రీనివాస్ హీరోలుగా రూపొందిన చిత్రం 'చైనా పీస్'. అక్కి విశ్వనాథ రెడ్డి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో కమల్ కామరాజు, రఘుబాబు, 'రంగస్థలం' మహేశ్, శ్రీనివాస్ వడ్లమాని, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రలు పోషించారు. కార్తీక్ రోడ్రిగ్జ్ సంగీతం అందించిన ఈ సినిమా నుంచి 'భగ భగ...' అంటూ సాగే పాటని రిలీజ్ చేశారు. రెహమాన్ సాహిత్యం అందించిన ఈ పాటని కాలభైరవ పాడారు. ''యునిక్ స్పై డ్రామాగా రూపొందిన చిత్రం 'చైనా పీస్'. కొత్త కాన్సెప్ట్, యాక్షన్, థ్రిల్, హ్యూమర్ ఎలిమెంట్స్‌తో ఇప్పటికే విడుదలైన టీజర్ మా సినిమాపై అంచనాలు పెంచింది. దేశభక్తిని రగిలించేలా 'భగ భగ...' పాటని స్వరపరిచారు కార్తీక్. ఫిబ్రవరి చివర్లో సినిమాని విడుదల చేయనున్నాం'' అని యూనిట్ పేర్కొంది. ఈ చిత్రానికి కెమెరా: సురేష్ రగుతు.

స్టాక్ మార్కెట్లు

(తొలి రెండు రాత్రి 11.30 గంటలకు)

దేశీ సూచీలు

సెన్సెక్స్ ▽	నిఫ్టీ ▽
271	75
81,910	25,156

విదేశీ సూచీలు

నాస్‌డాక్	22,972	△	19
డోజోన్స్	48,721	△	202
ఎఫ్‌టీఎస్‌ఈ 100	10,142	△	16
డాక్స్	24,640	▽	64
షాంఘై	4,117	△	3
నికాయ్	52,775	▽	216

అమెరికా • బ్రిటన్ • జర్మనీ • చైనా • జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	90.85	91.87
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	121.30	124.28
€	యూరో	ఎస్‌బీఐ	105.60	108.47
¥	జపాన్ యెన్ (100)	ఎస్‌బీఐ	57.11	58.49
AU$	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	59.68	63.62
S$	సింగపూర్ డాలర్	థామస్‌కుక్	69.20	72.95
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	23.55	25.06
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	24.07	25.34
¥	చైనా యువాన్	థామస్‌కుక్	12.29	14.11

బిట్ కౌయిన్...



డిజిటల్ కాయిన్స్‌గా గోవులు

- ఎన్‌ఎఫ్‌టీల ద్వారా ఇన్వెస్టర్లు కొనుక్కోవచ్చు
- మెయింటెనెన్స్ బాదరబందీ లేదు
- డివిడెండ్‌గా నెలకు రెండు లీటర్ల నెయ్యి
- స్టార్టప్ 'గోమిని' వినూత్న వ్యాపారం

అంతా డిజిటల్‌మయంగా మారుతున్న నేపథ్యంలో పాడి వ్యాపారం కూడా డిజిటల్ బాట పడుతోంది. ప్రపంచంలో ఎక్కడి నుంచైనా సరే మనం ఆవుల్ని డిజిటల్‌గా కొనుక్కుని, మెయింటెనెన్స్ బాదరబందీ లేకుండా, రాబడిని అందుకునే విధంగా గోమిని అనే ఓ స్టార్టప్ సంస్థ వినూత్న వ్యాపారాన్ని తెరపైకి తెచ్చింది. బిహార్‌కి చెందిన ఈ స్టార్టప్‌ని అర్జున్ శర్మ అనే ఔత్సాహిక వ్యాపారవేత్త ప్రారంభించారు. మేలుజాతి దేశీ ఆవుల క్లస్టర్లను ఏర్పాటు చేశారు. మోడర్న్ టెక్నాలజీతో ఒక్కో ఆవుకి ఎన్‌ఎఫ్‌టీ (నాన్–ఫంజిబుల్ టోకెన్)ని సృష్టించి, వాటిని విక్రయిస్తున్నారు. దీనితో అమెరికా, కెనడా, లండన్ ఎక్కణ్నుంచైనా సరే ఇన్వెస్టర్లు ఎన్‌ఎఫ్‌టీలను కొనుక్కోవడం ద్వారా సదరు ఆవులను సొంతం చేసుకోవచ్చు. ఇలా అమ్మిన ఆవుల పోషణ భారాన్ని ఇన్వెస్టర్ల తరపున ఇక్కడే గోమిని చూసుకుంటుంది. అంతేకాదు వారికి పెట్టుబడి మీద రాబడి కింద ప్రతి నెలా డివిడెండ్ మాదిరి రెండు కిలోల స్వచ్ఛమైన నెయ్యిని కూడా పంపిస్తుంది. అది కూడా వారు కొనుక్కున్న ఆవు ఇచ్చిన పాల నుంచి తీసినదే అయి ఉంటుంది.

రూ. 15 లక్షల వరకు రాబడి ..

ప్రయోజనాలు ఇక్కడితో ఆగిపోవు. సదరు ఆవు సంతతి పెరిగే కొద్దీ మరింత ఆదాయాన్ని కూడా ఇన్వెస్టరు పొందవచ్చు. పాలు, పిడకలు, అగరొత్తులు ఇతరత్రా ఉత్పత్తుల విక్రయాల ద్వారా వచ్చే ఆదాయంలో 25% రాబడిని అందుకోవచ్చు. మొత్తం మీద కాస్తంత ఇన్వెస్ట్ చేస్తే ఓ ఆవును, దాని జీవితకాలంలో రూ. 15 లక్షలకు పైగా రాబడులు అందుకోవచ్చని శర్మ వివరించారు. సరే, దీనికి ఎన్‌ఎఫ్‌టీలాంటి సంక్లిష్టమైన టెక్నాలజీ హంగులు ఎందుకంటే, కొనుగోలు, ఆ తర్వాత జరిగే ఆర్థిక లావాదేవీల్లో పారదర్శకత కోసం అంటారు అర్జున్ శర్మ. ఈ విధానంలో సిసలైన యజమానిని ధ్రువీకరించే డిజిటల్ సర్టిఫికెట్ జారీ చేస్తారని తెలిపారు. ఇందులో ఆవు జాతి, వయస్సు, విశిష్ట గుర్తింపు, లొకేషన్, ఆరోగ్యం వివరాలు, రెవెన్యూ షేరింగ్ ఒప్పందం వివరాలు మొదలైనవన్నీ ఉంటాయి. ప్రస్తుతం బిహార్‌లో కంపెనీకి మూడు క్లస్టర్లు ఉన్నాయి. గో సేవను కేవలం చారిటీకి పరిమితం చేయకుండా రాబడినిచ్చే లాభసాటి పెట్టుబడి మార్గంగా మార్చడం వల్ల గో సంరక్షణ వైపు మరింత మంది ఇన్వెస్టర్లను మళ్లించవచ్చనేది అర్జున్ శర్మ ఆలోచన. తద్వారా అంతరించిపోతున్న మేలిమిజాతి దేశీ ఆవులను సంరక్షించవచ్చని ఆయన తెలిపారు. ఈ వినూత్న ప్రయత్నానికి నాబార్డ్ కూడా తోడ్పాటు అందిస్తోంది.

రైతుకు కూడా ప్రయోజనం ..

కేవలం ఇన్వెస్టర్ల కోణంలోనే కాకుండా రైతులకు కూడా ప్రయోజనకరంగా ఉండే విధంగా ఈ వ్యాపారం నిర్వహిస్తున్నట్లు శర్మ తెలిపారు. ఫార్మ్‌లను నిర్వహించడం ద్వారా గ్రామీణ మహిళలకు ఉపాధి లభిస్తుందని వివరించారు. తద్వారా ఇటు గోమాతకి అటు మహిళల ఉపాధికి కూడా తోడ్పాటు అందించినట్లవుతుందని పేర్కొన్నారు. ఇందుకోసం వివిధ రకాల ప్లాన్లు కూడా ప్రవేశపెట్టారు. రూ. 3,97,000 నుంచి కొనుగోలు చేయొచ్చు లేదా ముందుగా రూ. 30,000 బుకింగ్ కింద కట్టి ప్రతి నెలా ఈఎంఐ కింద ఓ 24 నెలలు రూ. 17,500 కట్టేలా కూడా ప్లాన్లను గోమిని అందిస్తోంది. కేవలం నెయ్యితో సరిపెట్టకుండా ఆవు పేడను కూడా మానిటైజ్ చేసే పనిలో ఉన్నారు అర్జున్ శర్మ. ఒక్క కేజీ పాడి ఆవు పేడతో అగరొత్తుల్లో ఉపయోగించే 1.4 కేజీ పొడిని తయారు చేయొచ్చని, దీనికి మరింత ఎక్కువ విలువ లభిస్తుందని ఆయన చెప్పారు.

– సాక్షి, బిజినెస్ డెస్క్

డాక్టర్ రెడ్డీస్ లాభం 1,210 కోట్లు

క్యూ3లో 14 శాతం తగ్గుదల • రూ. 8,727 కోట్లకు ఆదాయం అప్



హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ప్రస్తుత ఆర్థిక **సంవత్సరం మూడో** త్రైమాసికంలో ఫార్మా దిగ్గ**జం డాక్టర్ రెడ్డీస్** నికర లాభం రూ. 1,210 **కోట్లకు పరిమితమైం**ది. గత క్యూ3లో నమోదైన **రూ. 1,413 కోట్ల**తో పోలిస్తే 14 శాతం తగ్గింది. **ఆదాయం రూ.** 8,357 కోట్ల నుంచి రూ. 8,727 **కోట్లకు చేరింది.** కీలకమైన అమెరికా మార్కెట్లో **లెనాలిడోమైడ్ వి**క్రయాలు నెమ్మదించడం, నిర్దిష్ట **ఉత్పత్తుల ధరలు** గణనీయంగా తగ్గడం, కొత్త లేబర్ కోడ్‌ల అమలుకు సంబంధించి వన్–టైమ్ ప్రొవిజన్ చేయాల్సి రావడం వంటి అంశాలు ప్రభావం చూపినట్లు బుధవారం ఆర్థిక ఫలితాల వెల్లడి సందర్భంగా సంస్థ తెలిపింది. బ్రాండెడ్ వ్యాపారాలు మెరుగ్గా రాణించడం, ఫారెక్స్‌పరమైన సానుకూల ప్రయోజనాల వల్ల ఆ లోటు భర్తీ అయినట్లు కంపెనీ కో–చైర్మన్ జి.వి. ప్రసాద్ తెలిపారు. ప్రధాన వ్యాపార వృద్ధి, నిర్వహణ సామర్థ్యాలను మెరుగుపర్చుకోవడం మొదలైన అంశాలకు ప్రాధాన్యతనిస్తూ, వ్యాపార భాగస్వాములకు దీర్ఘకాలికంగా మరింత విలువను చేకూర్చడంపై మరింతగా దృష్టి పెడుతున్నట్లు ఆయన వివరించారు.

మరిన్ని ముఖ్యాంశాలు..

- గ్లోబల్ జనరిక్స్ విభాగం నుంచి ఆదాయం 7 శాతం పెరిగి సుమారు రూ. 7,375 కోట్ల నుంచి రూ. 7,911 కోట్లకు పెరిగింది. కీలకమైన ఉత్తర అమెరికాలో ఆదాయం రూ. 3,383 కోట్ల నుంచి రూ. 2,964 కోట్లకు తగ్గింది. యూరప్ విక్రయాలు 1,209 కోట్ల నుంచి 20 శాతం వృద్ధి చెంది రూ. 1,447 కోట్లకు పెరిగాయి. ఇక భారత మార్కెట్లో అమ్మకాలు 19 శాతం వృద్ధితో రూ. 1,346 కోట్ల నుంచి రూ. 1,603 కోట్లకు చేరాయి. వర్ధమాన మార్కెట్లలో ఆదాయం సుమారు రూ. 1,436 కోట్ల నుంచి రూ. 1,896 కోట్లకు చేరింది. సమీక్షాకాలంలో అమెరికా మార్కెట్లో 6, యూరప్‌లో 10, భారత్‌లో రెండు, వర్ధమాన మార్కెట్లలో 30 కొత్త ఉత్పత్తులను కంపెనీ ప్రవేశపెట్టింది. భారత మార్కెట్లో కొత్త బ్రాండ్‌లను ఆవిష్కరించడం, ధరల పెరుగుదల, అధిక అమ్మకాలు మొదలైన అంశాలు మెరుగైన ఫలితాలకు దోహదపడ్డాయి.
- ఫార్మా సర్వీసెస్, యాక్టివ్ ఇంగ్రీడియెంట్స్ (పీఎస్‌ఏఐ) విభాగం ఆదాయం రూ. 822 కోట్ల నుంచి 2% క్షీణించి రూ. 802 కోట్లకు తగ్గింది.

బీఎస్‌ఈలో కంపెనీ షేరు సుమారు ఒక్క శాతం క్షీణించి రూ. 1,155.50 వద్ద క్లోజయ్యింది.

గోల్డెన్ ర్యాలీ...

- రూ. 1.60 లక్షలకు చేరువలో పసిడి
- రూ. 3.34 లక్షలకు సిల్వర్

న్యూఢిల్లీ: సర్వత్రా అనిశ్చితి నెలకొన్న తరుణంలో ప్రపంచమంతా సురక్షిత పెట్టుబడి సాధనాలైన పసిడి, వెండి వెంట పరుగు తీస్తుండటంతో అవి రోజుకో కొత్త రికార్డు బ్రేక్ చేస్తున్నాయి. పసిడి మరో కొత్త రికార్డు స్థాయి రూ. 1.60 లక్షలకు దగ్గర కాగా, వెండి సైతం ఇంకో కొత్త గరిష్ఠం రూ. 3.34 లక్షలకు చేరింది. ఆలిండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో బుధవారం 99.9 శాతం స్వచ్ఛత గల 10 గ్రాముల పసిడి రేటు రూ. 6,500 రూ. 1,59,700కి చేరింది. అటు వెండి కూడా వరుసగా తొమ్మిదో రోజూ ర్యాలీ కొనసాగిస్తూ కిలోకి ఇంకో రూ. 11,300 పెరిగి రూ. 3,34,300కి ఎగిసింది. గ్రీన్‌లాండ్‌పై అమెరికా, ఈయూ మధ్య ఉద్రిక్తతలతో గ్లోబల్ స్పాట్ మార్కెట్లలో పసిడి ధర ఔన్సుకి (31.1 గ్రాములు) 124.97 డాలర్లు పెరిగి తొలిసారి 4,800 డాలర్లను దాటేసి 4,888.46 డాలర్లకు చేరింది. వెండి 0.33 శాతం పెరిగి 94.91 డాలర్ల వద్ద ట్రేడయ్యింది.

'సాక్షి ప్లస్' ఈ-పేపర్‌లో ..
ఎటర్నల్ లాభం హైజంప్ | విలువైన వెంచర్స్‌లో దేశీ ఎంట్రప్రెన్యూర్ల హవా

రూపాయి భారీ క్రాష్

68 పైసలు పతనం • చారిత్రక కనిష్టం 91.65కు పడిన విలువ

న్యూఢిల్లీ: చరిత్రలో అత్యంత కనిష్టానికి రూపాయి విలువ పడిపోయింది. అంతర్జాతీయ భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకోవడం, విదేశీ ఇన్వెస్టర్ల వరుస విక్రయాలు దేశీయ కరెన్సీపై ఒత్తిడి పెంచాయి. ఫలితంగా డాలర్ మారకంలో రూపాయి విలువ 68 పైసలు బలహీనపడి జీవితకాల కనిష్టం 91.65 వద్ద స్థిరపడింది. గతేడాది నవంబర్ 21న ఒక రోజులో 98 పైసల క్షీణత తర్వాత ఈ స్థాయిలో పతనం కావడం తొలిసారి. ఉదయం ఫారెక్స్ మార్కెట్లో రూపాయి 91.05 వద్ద ట్రేడింగ్ ప్రారంభించింది. రోజంతా తీవ్ర నష్టాల్లో కదలాడింది. ఒక దశలో 81 పైసలు క్షీణించి 91.74 వద్ద ఇంట్రాడే చరిత్రాత్మక కనిష్టాన్ని నమోదు చేసింది. కాగా గతేడాది డిసెంబర్ 16న రూపాయి 91.14 వద్ద ఇంట్రాడే కనిష్టాన్ని తాకి, జీవితకాల కనిష్ట స్థాయి 90.93 వద్ద ముగిసిన సంగతి తెలిసిందే.

బేర్‌మన్న మార్కెట్

82,000 దిగువకు సెన్సెక్స్ • 271 పాయింట్ల నష్టం

ముంబై: అంతర్జాతీయ భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరడంతో దేశీయ స్టాక్ మార్కెట్ మూడో రోజూ నష్టపోయింది. సెన్సెక్స్ 271 పాయింట్లు పతనమై 82 వేల స్థాయి దిగువన 81,910 వద్ద ముగిసింది. నిఫ్టీ 75 పాయింట్లు కోల్పోయి 25,156 వద్ద నిలిచింది. దలాల్ స్ట్రీట్‌లో బేరు జోరుతో ఇన్వెస్టర్లు బేజారయ్యారు. స్టాక్ మార్కెట్ మూడు రోజుల పతనంతో రూ.13 లక్షల కోట్ల సంపద కోల్పోయారు. దీంతో ఇన్వెస్టర్ల సంపదగా భావించే బీఎస్‌ఈలోని లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.454.09 లక్షల కోట్లకు దిగివచ్చింది.

- అమాగీ మీడియా ల్యాబ్స్ లిస్టింగ్ నిరాశపరించింది. బీఎస్‌ఈలో ఇష్యూ ధర(రూ.361)తో పోలిస్తే 12% డిస్కౌంటుతో రూ.317 వద్ద లిస్టయ్యింది. చివరికి 4% నష్టంతో రూ.348 వద్ద ముగిసింది.

భవిత

స్పర్ధయా వర్ధతే విద్య

విద్య, ఉద్యోగ సమాచారం

కొచ్చిన్ పోర్ట్ అథారిటీలో వివిధ ఉద్యోగాలు

కొచ్చిన్ పోర్ట్ అథారిటీ ఒప్పంద ప్రాతిపదికన సీనియర్ మేనేజర్, మేనేజర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 03
» **పోస్టుల వివరాలు:** సీనియర్ మేనేజర్–01, మేనేజర్–02.
» **అర్హత:** సంబంధిత విభాగంలో గుర్తింపు పొందిన యూనివర్శిటీ నుంచి డిగ్రీ ఉత్తీర్ణులవ్వాలి. దీనితో పాటు ఉద్యోగానుభవం ఉండాలి.
» **వేతనం:** నెలకు సీనియర్ మేనేజర్‌కు రూ.1,60,000, మేనేజర్‌కు రూ.1,20,000.
» **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపికచేస్తారు.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభతేది:** 16.01.2026.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 16.02.2026
» **వెబ్‌సైట్:** www.cochinport.gov.in

డీఆర్‌డీవో-డీఆర్‌డీఎల్, హైదరాబాద్‌లో ఐటీఐ అప్రెంటిస్‌లు

హైదరాబాద్‌లోని డీఆర్‌డీవో–డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ల్యాబొరేటరీ(డీఆర్‌డీఎల్).. 2026–27 సంవత్సరానికి సంబంధించి ఐటీఐ అప్రెంటిస్‌ల ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **ట్రేడులు:** ఫిట్టర్, టర్నర్, మెషినిస్ట్, మెషినిస్ట్ (గ్రైండర్), కార్పెంటర్, వెల్డర్, ఎలక్ట్రీషియన్, డీజిల్ మెకానిక్, ఎలక్ట్రానిక్స్ మెకానిక్, అటెండెంట్ ఆపరేటర్ కెమికల్ ప్లాంట్, పెయింటర్, కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్, ఫౌండ్రీమ్యాన్.
» **అర్హత:** సంబంధిత ట్రేడులో ఐటీఐ ఉత్తీర్ణులై ఉండాలి.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 29.01.2026
» **వెబ్‌సైట్:** https://drdo.gov.in

ఎగ్జిమ్ బ్యాంక్‌లో 20 డిప్యూటీ మేనేజర్ పోస్టులు

ముంబైలోని ఇండియా ఎగ్జిమ్ బ్యాంక్‌లో డిప్యూటీ మేనేజర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 20.
» **అర్హత:** గుర్తింపు పొందిన యూనివర్శిటీ నుంచి 60 శాతం మార్కులతో డిగ్రీ, సీఏ, పీజీ (ఎంబీఏ/పీజీడీబీఏ/పీజీడీబీఎం/ఎంఎంఎస్) ఉత్తీర్ణులై ఉండాలి.
» **వయసు:** 31.12.2025 నాటికి 21 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి.
» **ఎంపిక విధానం:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపికచేస్తారు.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభతేది:** 26.01.2026.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 15.02.2026
» **రాతపరీక్ష తేది:** ఫిబ్రవరి 2026
» **వెబ్‌సైట్:** www.eximbank-india.in

ఇన్‌స్ట్రుమెంటేషన్ లిమిటెడ్, పాలక్కాడ్‌లో 81 అప్రెంటిస్‌లు

కేరళ రాష్ట్రం పాలక్కాడ్‌లో ఇన్‌స్ట్రుమెంటేషన్ లిమిటెడ్.. గ్రాడ్యుయేట్, డిప్లొమా అప్రెంటిస్‌ల ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం ఖాళీల సంఖ్య:** 81.
» **ఖాళీల వివరాలు:** ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్–37, డిప్లొమా అప్రెంటిస్‌లు–44.
» **విభాగాలు:** మెకానికల్, ఇన్‌స్ట్రుమెంటేషన్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్, ఇన్‌స్ట్రుమెంటేషన్ అండ్ కంట్రోల్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్, సివిల్.
» **అర్హత:** సంబంధిత విభాగంలో డిప్లొమా, బీఈ/బీటెక్ ఉత్తీర్ణులవ్వాలి.
» **స్టైపెండ్:** నెలకు గ్రాడ్యుయేట్ అప్రెంటిస్‌కు రూ.12,300, డిప్లొమా అప్రెంటిస్‌కు రూ.10,900.
» **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపికచేస్తారు.
» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తును మేనేజర్, ఇన్‌స్ట్రుమెంటేషన్ లిమిటెడ్, కోజికోడ్ వెస్ట్, పాలక్కడ్ చిరునామకు పంపించాలి.
» **దరఖాస్తులకు చివరితేది:** 09.02.2026.
» **వెబ్‌సైట్:** https://ilpgt.com

ఐఐఎంల్లో.. బ్యాచిలర్ డిగ్రీలు

» ఇంటర్‌తోనే ఐఐఎంల్లో అడుగు పెట్టే అవకాశం
» హ్యుమానిటీస్, సైన్స్ విభాగాల్లో యూజీ కోర్సులు
» ఇప్పటికే ఇంటర్‌తో ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ కోర్సు

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం).. మేనేజ్‌మెంట్ విద్యా బోధనలో ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిన ఇన్‌స్టిట్యూట్‌లు. మేనేజ్‌మెంట్ విభాగంలో పీజీ, ఎగ్జిక్యూటివ్ ఎంబీఏ, పీహెచ్‌డీ వంటి కోర్సులకు పెట్టిందిపేరు. ఈ ప్రతిష్టాత్మక విద్యాసంస్థలు ఇప్పుడు అండర్ గ్రాడ్యుయేట్(బ్యాచిలర్ డిగ్రీ) కోర్సులకూ శ్రీకారం చుడుతున్నాయి. అది కూడా మేనేజ్‌మెంట్‌యేతర విభాగాల్లో కావడం గమనార్హం. దీంతో.. ఐఐఎంల్లో చేరాలనే కలను ఇంటర్మీడియెట్ అర్హతతోనే సాకారం చేసుకునే అవకాశం లభిస్తోంది. ఈ నేపథ్యంలో.. ప్రస్తుతం దేశంలో బ్యాచిలర్ డిగ్రీ ప్రోగ్రామ్స్‌ను అందిస్తున్న ఐఐఎంలు, అర్హతలు, ప్రవేశ విధానం తదితర వివరాలు..

- ప్రస్తుతం పలు ఐఐఎం క్యాంపస్‌ల్లో బ్యాచిలర్ ఆఫ్ సైన్స్, ఎకనామిక్స్, డేటా అనలిటిక్స్ వంటి కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ఫస్ట్ జనరేషన్ ఐఐఎంలుగా గుర్తింపు పొందిన ఐఐఎం–బెంగళూరు మొదలు.. నవతరం ఐఐఎంలుగా పిలిచే సిర్మౌర్, సంబల్‌పూర్ వరకూ.. పలు క్యాంపస్‌లలో యూజీ స్థాయి కోర్సులను అందిస్తున్నారు.
- ఐఐఎం–బెంగళూరు.. ఎకనామిక్స్ అండ్ డేటా సైన్స్‌లో బీఎస్సీ(ఆనర్స్) కోర్సును వచ్చే విద్యా సంవత్సరం నుంచి అందుబాటులోకి తేనుంది.
- ఐఐఎం–కోజికోడ్ బ్యాచిలర్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్‌లో ఆనర్స్ విత్ రీసెర్చ్ ప్రోగ్రామ్‌ను ఈ ఏడాదే ప్రవేశ పెట్టింది.
- ఐఐఎం–సంబల్‌పూర్‌లో మేనేజ్‌మెంట్ అండ్ పబ్లిక్ పాలసీ; డేటా సైన్స్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో రెండు వేర్వేరు బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ ప్రోగ్రామ్‌లను అందిస్తోంది.
- ఐఐఎం–సిర్మౌర్ కూడా బ్యాచిలర్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ కోర్సును అందిస్తోంది.

ఐఐఎం బెంగళూరు

- **కోర్సు:** బీఎస్సీ(ఆనర్స్)–ఎకనామిక్స్; సీట్ల సంఖ్య–40; **వ్యవధి:** నాలుగేళ్లు.
- **అర్హత:** ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణత ఉండాలి. పదో తరగతిలో 60 శాతం మార్కులు తప్పనిసరి. **ప్రవేశం:** జాతీయ స్థాయి ఎంట్రన్స్ టెస్ట్, ఇంటర్వ్యూలో ప్రతిభ ఆధారంగా అడ్మిషన్ కల్పిస్తారు. ఫీజు ఏడాదికి రూ.8.5 లక్షలు.
- **కోర్సు:** బీఎస్సీ ఆనర్స్–డేటాసైన్స్; సీట్ల సంఖ్య –40; **వ్యవధి:** నాలుగేళ్లు.
- **అర్హత:** ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణత ఉండాలి. పదో తరగతిలో 60 శాతం మార్కులు.
- **ప్రవేశం:** జాతీయ స్థాయి ఎంట్రన్స్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూలో ప్రతిభ ఆధారంగా ప్రవేశం ఉంటుంది. ఫీజు ఏడాదికి రూ.8.5 లక్షలు.
- **ఐఐఎంబీ–యూజీ అడ్మిషన్ టెస్ట్ ఇలా:** ఐఐఎం–బెంగళూరులోని రెండు బ్యాచిలర్ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే ఐఐఎం–బి యూజీ అడ్మిషన్ టెస్ట్ రెండు గంటల వ్యవధిలో ఉంటుంది. మూడు విభాగాల నుంచి 60 ప్రశ్నలు అడుగుతారు. ఇంగ్లిష్ కాంప్రహెన్షన్ 15 ప్రశ్నలు, క్వాంటిటేటివ్ ఎబిలిటీ అండ్ డేటా ఇంటర్‌ప్రిటేషన్ 30ప్రశ్నలు, లాజికల్ రీజనింగ్ 15 ప్రశ్నలు అడుగుతారు. రాత పరీక్షలో చూపిన ప్రతిభ ఆధారంగా 1:3 లేదా 1:4 నిష్పత్తిలో విద్యార్థులను ఎంపిక చేసి.. వారికి మలి దశలో పర్సనల్ ఇంటర్వ్యూ నిర్వహిస్తారు. ఈ రెండింటిలో పొందిన మార్కులను క్రోడీకరించి సీటు కేటాయిస్తారు.

ఐఐఎం-కోజికోడ్

- **కోర్సు:** బ్యాచిలర్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్(బీఎంఎస్); కోర్సు వ్యవధి నాలుగేళ్లు. **అర్హత:** ఇంటర్మీయెట్ ఉత్తీర్ణత. డిప్లొమా ఉత్తీర్ణులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. **ఎంపిక విధానం:** ఐఐఎం–కె బీఎంఎస్ ఆప్టిట్యూడ్ టెస్ట్, ఇంటర్వ్యూలో ప్రతిభ ఆధారంగా ప్రవేశం కల్పిస్తారు. జేఈఈ మెయిన్ ఉత్తీర్ణులు, ఎస్‌ఏటీ, ఏసీటీ స్కోర్ పొందిన వారికి ఈ రాత పరీక్ష నుంచి మినహాయింపు ఇస్తారు. ఫీజు ఏడాదికి రూ.ఏడు లక్షలు.
- **ఐఐఎం–కె బీఎంఎస్ ఆప్టిట్యూడ్ టెస్ట్:** ఐఐఎం–కె బీఎంఎస్ ఆప్టిట్యూడ్ టెస్ట్‌ను రెండు విభాగాల్లో (వెర్బల్ ఎబిలిటీ, క్వాంటిటేటివ్ ఎబిలిటీ) నిర్వహిస్తారు. ఆప్టిట్యూడ్ టెస్ట్‌లో ప్రతి విభాగంలో 50 ప్రశ్నలు చొప్పున మొత్తం 100 ప్రశ్నలు ఉంటాయి. ఒక్కో ప్రశ్నకు 3 మార్కులు చొప్పున మొత్తం 300 మార్కులకు పరీక్ష ఉంటుంది. పరీక్ష వ్యవధి రెండు గంటలు. ఇందులో ప్రతిభ ఆధారంగా తదుపరి దశలో పర్సనల్ ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.

ఐఐఎం-సిర్మౌర్

- **కోర్సు:** బ్యాచిలర్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్; కోర్సు వ్యవధి నాలుగేళ్లు. **అర్హత:**ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణత ఉండాలి. **ఎంపిక విధానం:** ఐఐఎంలలో ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ కోర్సుకు నిర్వహిస్తున్న ఐపీఎంఏటీ ఆప్టిట్యూడ్ టెస్ట్ స్కోర్, పర్సనల్ ఇంటర్వ్యూలో ప్రతిభ ఆధారంగా ఎంపిక ఉంటుంది. ఫీజు నాలుగేళ్లకు కలిపి రూ. 22.73 లక్షలు.

ఐఐఎం సంబల్‌పూర్

- **కోర్సు:** బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ ఇన్ మేనేజ్‌మెంట్ అండ్ పబ్లిక్ పాలసీ; **అర్హత:** 70 శాతం మార్కులతో పదో తరగతి, ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణత ఉండాలి. **ఎంపిక విధానం:** సీయూఈటీ–యూజీ స్కోర్ ఆధారంగా ప్రవేశం కల్పిస్తారు. జనరల్ ఆప్టిట్యూడ్, ఇంగ్లిష్ సబ్జెక్ట్ విభాగాల్లో సీయూఈటీ యూజీకు హాజరవ్వాలి.
- **కోర్సు:** బ్యాచిలర్ ఆఫ్ సైన్స్(డేటా సైన్స్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్). **అర్హత:** పదో తరగతి, ఇంటర్మీడియెట్‌లో 70 శాతం మార్కులతో ఉత్తీర్ణత ఉండాలి.
- **ఎంపిక విధానం:** జేఈఈ –మెయిన్ స్కోర్ ఆధారంగా ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తారు.

ఎగ్జిట్ అవకాశం

- నాలుగేళ్ల వ్యవధిలోని బ్యాచిలర్ కోర్సులను అందిస్తున్న నాలుగు ఐఐఎం క్యాంపస్‌లలో ఎర్లీ ఎగ్జిట్ అవకాశం కూడా కల్పిస్తున్నాయి.
- ఐఐఎం బెంగళూరులో మూడేళ్ల తర్వాత నిష్క్రమిస్తే.. ఆనర్స్ డిగ్రీ బదులు బ్యాచిలర్ డిగ్రీ సర్టిఫికెట్ పొందొచ్చు. నాలుగేళ్లు పూర్తిగా ఉంటేనే ఆనర్స్ డిగ్రీకి అర్హత లభిస్తుంది.
- ఐఐఎం సంబల్‌పూర్‌లో మొదటి ఏడాది తర్వాత నిష్క్రమిస్తే సర్టిఫికెట్, రెండోఏడాది తర్వాత డిప్లొమా, మూడో ఏడాది తర్వాత డిగ్రీ సర్టిఫికెట్లు అందిస్తారు. నాలుగేళ్ల కోర్సు తర్వాత ఆనర్స్ డిగ్రీ ఇస్తారు.
- ఐఐఎం సిర్మౌర్‌లో మొదటి ఏడాది తర్వాత సర్టిఫికెట్, రెండో ఏడాది తర్వాత అడ్వాన్స్‌డ్ సర్టిఫికెట్, మూడో ఏడాది తర్వాత బ్యాచిలర్ డిగ్రీ సర్టిఫికెట్, నాలుగో ఏడాది తర్వాత ఆనర్స్ డిగ్రీ సర్టిఫికెట్ ఇస్తారు.
- ఐఐఎం కోజికోడ్‌లో మాత్రం ఇలాంటి ఎర్లీ ఎగ్జిట్ అవకాశం లేదు.

ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ

- ఐఐఎం క్యాంపస్‌లు బ్యాచిలర్ స్థాయిలో సైన్స్, ఎకనామిక్స్ కోర్సులను కొత్తగా ప్రవేశపెట్టగా.. మరికొన్ని ఐఐఎంలలో ఇప్పటికే ఇంటర్మీడియెట్ అర్హతతో అయిదేళ్ల ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్ ఇన్ మేనేజ్‌మెంట్ పేరుతో ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ చదివే అవకాశం ఉంది.
- ఐఐఎం–ఇండోర్, రోహ్‌తక్, రాంచీ, జమ్ము, బోధ్‌గయ, అమృత్‌సర్, షిల్లాంగ్ క్యాంపస్‌లలో ఈ అయిదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ ప్రోగ్రామ్ అందుబాటులో ఉంది.
- ఐఐఎం ఇండోర్, రాంచీ, అమృత్‌సర్, షిల్లాంగ్‌లలో ప్రవేశాలకు ఐఐఎం ఇండోర్ నిర్వహించే ఐపీఎంఏటీ–ఇండోర్‌లో ఉత్తీర్ణత సాధించాలి.
- ఐపీఎంటీని మూడు విభాగాల్లో(క్వాంటిటేటివ్ ఎబిలిటీ–మల్టిపుల్ ఛాయిస్ కొశ్చన్స్), క్వాంటిటేటివ్ ఎబిలిటీ(షార్ట్ ఆన్సర్ కొశ్చన్స్), వెర్బల్ ఎబిలిటీ(మల్టిపుల్ ఛాయిస్ కొశ్చన్స్) నిర్వహిస్తారు. వెర్బల్ ఎబిలిటీ నుంచి 50 ప్రశ్నలు, మిగతా రెండు విభాగాల నుంచి 25 ప్రశ్నల చొప్పున మొత్తం 100 ప్రశ్నలకు మూడు గంటల వ్యవధిలో పరీక్ష ఉంటుంది.
- ఐఐఎం రాంచీ ఐపీఎం–ఏటీ స్కోర్‌తోపాటు శాట్ (స్కాలాస్టిక్ ఆప్టిట్యూడ్ టెస్ట్)లో స్కోర్ సాధించిన అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తోంది.
- జమ్ము,బోధ్‌గయ క్యాంపస్‌లు..నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించే జాయింట్ ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్ ఇన్ మేనేజ్‌మెంట్ అడ్మిషన్ టెస్ట్(జిప్‌మ్యాట్)లో ర్యాంకు ఆధారంగా ప్రవేశం కల్పిస్తున్నాయి.
- **ఎన్‌టీఏ జిప్‌మ్యాట్** మొత్తం మూడు విభాగాల్లో ఆన్‌లైన్ విధానంలో జిప్‌మ్యాట్ పరీక్షను ఎన్‌టీఏ నిర్వహిస్తుంది. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ నుంచి 33 ప్రశ్నలు, డేటా ఇంటర్‌ప్రిటేషన్ అండ్ లాజికల్ రీజనింగ్ విభాగంలో 33 ప్రశ్నలు, వెర్బల్ ఎబిలిటీ అండ్ రీడింగ్ కాంప్రహెన్షన్‌లో 34 ప్రశ్నలు ఉంటాయి.
- ఐఐఎం–రోహ్‌తక్ ఐపీఎం–ఏటీ(ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్ ఇన్ మేనేజ్‌మెంట్ ఆప్టిట్యూడ్ టెస్ట్)ను నిర్వహిస్తోంది.
- క్వాంటిటేటివ్ ఎబిలిటీ, లాజికల్ రీజనింగ్, వెర్బల్ ఎబిలిటీ విభాగాల్లో పరీక్ష ఉంటుంది. ఒక్కో విభాగం నుంచి 40 ప్రశ్నలు. ఒక్కో ప్రశ్నకు నాలుగు మార్కులు ఈ టెస్ట్‌లో స్కోర్ ఆధారంగా నిర్దిష్ట కటాఫ్‌ను అనుసరించి మలి దశలో పర్సనల్ ఇంటర్వ్యూ ఉంటుంది. ఈ రెండింటిలోనూ చూపిన ప్రతిభ ఆధారంగా తుది జాబితా రూపొందించి ప్రవేశాలు ఖరారు చేస్తారు.

మూడేళ్ల తర్వాత

ఐపీఎం ప్రోగ్రామ్‌లో చేరి.. మూడేళ్ల తర్వాత ఆ కోర్సును కొనసాగించడం ఆసక్తి లేని విద్యార్థులకు ఎగ్జిట్ అవకాశం అందుబాటులో ఉంది. మూడేళ్ల తర్వాత బీబీఏ సర్టిఫికెట్‌తో బయటికి రావొచ్చు. అయితే నాలుగో ఏడాది తర్వాత మాత్రం ఎగ్జిట్ అవకాశం ఉండదు. నాలుగో ఏడాది నుంచి ఎంబీఏ విద్యార్థులతో కలిపి బోధన నిర్వహించే విధానాన్ని సదరు ఐఐఎం క్యాంపస్‌లు అమలు చేస్తున్నాయి. క్యాట్ స్కోర్ ఆధారంగా పీజీ ప్రోగ్రామ్‌లలో ప్రవేశించిన విభిన్న నేపథ్యాల విద్యార్థులతో కలిసి అభ్యసించే అవకాశం లభిస్తోంది. ఫలితంగా విద్యార్థులకు ఇంటర్ కల్చరల్, ఇంటర్ పర్సనల్ స్కిల్స్ కూడా అలవడుతున్నాయి.

కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com

నేటి భవిత ఈ పేపర్‌లో..
» సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం: ఇండియన్ హిస్టరీ » టెట్/డీఎస్సీ ప్రత్యేకం: బయాలజీ
» గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం: తెలంగాణ ఎకానమీ » బ్యాంక్ ఎగ్జామ్స్ ప్రత్యేకం: జనరల్ ఇంగ్లిష్

క్లుప్తంగా...

మూల్యాంకనం విధానంలో లోపాలు సరిదిద్దాలి

సాక్షి, అమరావతి: పాఠ్యపుస్తకాల తయారీలో క్లస్టర్ స్థాయి ఉపాధ్యాయుల సమావేశాల్లో అభిప్రాయాలు తీసుకోవాలని వైఎస్సార్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వి.రెడ్డిశేఖర్ రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రస్తుతం మూల్యాంకన విధానం పాఠ్యాంశాల బోధనకు పెద్ద అవరోధంగా మారిందని, వచ్చే విద్యా సంవత్సరంలో కేంద్రీకృత పరీక్ష విధానాన్ని రద్దుచేసి జిల్లాస్థాయిలో కామన్ ఎగ్జామినేషన్ బోర్డును బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత పరీక్ష, మూల్యాంకన విధానంలో లోపాలను సరిదిద్దాలని సూచించారు.

మేనిఫెస్టో హామీల అమలు కోసం పోరాటం

సాక్షి, అమరావతి: చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచినా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయలేదని, దీనిపై దశలవారీగా పోరాటం చేయనున్నట్టు రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీలకు ఉద్యమ కార్యాచరణపై నోటీసులు అందజేసినట్లు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మల్లు రఘునాథ రెడ్డి, లంకలపల్లి సాయి శ్రీనివాస్ తెలిపారు. 11వ పీఆర్సీ గడువు పూర్తయినా కమిటీని ఏర్పాటు చేయకపోవడం ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లను మోసం చేయడమేనన్నారు. పీఆర్సీ అమలు ఆలస్యమైతే 30 శాతం మధ్యంతర భృతి మంజూరు చేయాలని కోరుతున్నా చంద్రబాబు ప్రభుత్వం పెడచెవిన పెడుతోందన్నారు. తొలిదశలో ఈ నెల 30న తహసీల్దార్లకు వినతిపత్రాలు సమర్పిస్తామని, రెండో దశలో ఫిబ్రవరి 10న అన్ని కలెక్టరేట్ల వద్ద ధర్నా, 25న 'చలో విజయవాడ' మహా ధర్నా తలపెట్టినట్టు వారు తెలిపారు.

'రోల్ ఆఫ్ పీఎస్ హెచ్ఎం' ఉత్తర్వులు సవరించాలి

సాక్షి, అమరావతి: మోడల్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయుల విధులపై ఇటీవల పాఠశాల విద్యాశాఖ విడుదల చేసిన 'రోల్ ఆఫ్ మోడల్ ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్' ఉత్తర్వులను సవరించాలని షెడ్యూల్డ్ ట్రైబ్స్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోర్ల సుధాకర్, కాళింగిరి కుమార్ డిమాండ్ చేశారు. హైస్కూళ్లలో పనిచేసిన స్కూల్ అసిస్టెంట్లను గత బదిలీల్లో సర్‌ప్లస్ (మిగులు) పేరుతో మోడల్ ప్రైమరీ స్కూళ్లకు ప్రధానోపాధ్యాయులుగా ప్రభుత్వం నియమించిందన్నారు. ఇది జరిగిన ఏడు నెలల్లోనే వారి హోదాను ప్రభుత్వం తగ్గించి ఎస్జీటీ కేడర్ ఉపాధ్యాయులతో సమానంగా మార్చడం సరికాదన్నారు. దశాబ్దాల బోధన అనుభవం గల స్కూల్ అసిస్టెంట్లను పరిపాలన విధులకు మాత్రమే పరిమితం చేస్తూ ఉత్తర్వులు సవరించాలని డిమాండ్ చేశారు.

ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని ఏపీ ట్రాన్స్‌కో, ఏపీ జెన్‌కో, ఏపీ డిస్కమ్‌లలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పోస్టులతో పాటు వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఇంజినీరింగ్ పోస్టుల భర్తీకి తక్షణమే నోటిఫికేషన్లు జారీ చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వై.రాము, జి.రామన్న ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మూడు విద్యుత్ సంస్థల్లో దాదాపు 2వేలకు పైగా ఖాళీగా ఉన్న ఏఈఈ పోస్టుల కోసం లక్షలాది మంది నిరుద్యోగులు ఎదురు చూస్తున్నారని తెలిపారు.

'నిమిషాల్లో' ఆరోగ్యం!

- శారీరక శ్రమకు 1-2 నిమిషాల వ్యాయామాలు
- రోజంతా ఉత్సాహంతోపాటు ఆరోగ్యం కూడా
- ఇళ్లు, ఆఫీసులో సులభంగా చేయగలిగే వీలు
- ప్రపంచ వ్యాప్తంగా ఈ విధానం ప్రాచుర్యంలోకి

సాక్షి, స్పెషల్ డెస్క్: చెమటోడిస్తేనే ఆరోగ్యంగా ఉంటాం. ప్రపంచ వ్యాప్తంగా 31% పెద్దలు, 81% మంది కౌమార దశలో ఉన్నవారు శారీరక శ్రమకు దూరంగా ఉంటున్నారట. ఉరుకుల పరుగుల జీవితంతో ముడిపడిన ఉద్యోగులు, వ్యాపారస్తులకు తీరిక సమయం దొరకడం లేదు. టైమ్ దొరికినా చాలామందికి బద్ధకం అలుముకుంటోంది. ఇలాంటివారు 1–2 గంటల శారీరక శ్రమ చేసే అవకాశమే లేదు. అందుకే 'ఎక్సర్‌సైజ్ స్నాక్స్' ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యంలోకి వస్తున్నాయి. ఒకట్రెండు నిమిషాల్లో చేసే ఈ తేలికపాటి వ్యాయామాలతో రోజంతా ఉత్సాహంగా ఉండడమే గాక జీవనశైలి రుగ్మతల నుంచి బయటపడొచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి.

అలవాట్లు మారాయి

బిజీ లైఫ్‌కు తోడు జనం అలవాట్లు మారాయి. ఇంటర్నెట్, స్మార్ట్‌ఫోన్లు లైఫ్‌స్టైల్‌ను మార్చేశాయి. సోషల్ మీడియా మోజులో పడి ఆరోగ్యాన్ని విస్మరిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజల తీరు ఇలాగే ఉంది. జీవనశైలి సంబంధ జబ్బుల బారిన పడడమో, ఒకరిని చూసి స్ఫూర్తి పొందడమో లేదా ఆత్మీయులు, వైద్యులు హెచ్చరిస్తే తప్ప వ్యాయామంపై దృష్టి పెట్టడం లేదు. ఇటువంటి వారికి ఎక్సర్‌సైజ్ స్నాక్స్ సరైన పరిష్కారం. ఈ చిన్నచిన్న వ్యాయామాలతో గుండె పనితీరు మెరుగవుతుంది. రక్తంలో చక్కెర స్థాయి నియంత్రణలో ఉంటుంది. కూల్ మైండ్, ఎనర్జీకితోడు కండరాలు బలంగా తయారవుతాయి. కొన్ని రకాల కేన్సర్లతో సహా దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాలను తగ్గిస్తాయి. ఆలోచించడం, గుర్తుంచుకోవడం, నేర్చుకోవడం, సమస్యలను పరిష్కరించడం వంటి మెదడు సంబంధ విధులు మెరుగవుతాయి.

మెరుగుపడిన ఆరోగ్యం..

ఎక్సర్‌సైజ్ స్నాక్స్ అంటే సింపుల్‌గా ఒకట్రెండు నిమిషాల్లో చేసే వ్యాయామాలు. పుషప్స్, గోడ కుర్చీ, గుంజీల మాదిరిగా కూర్చొని లేవడం (స్క్వాట్స్), పాదాల వేళ్లపై నిలబడి శరీరాన్ని పైకి, కిందకు చేయడం (కాఫ్ రైజింగ్), డ్యాన్స్, మెట్లు ఎక్కి దిగడం, నడక, స్ట్రెచింగ్, ఎగరడం, నిలుచున్నచోటనే పరుగు.. ఇవన్నీ కూడా ఈ విధానంలో భాగంగా చేసుకోవచ్చు. వీటిని వెనువెంటనే చేయాల్సిన అవసరం లేదు. గంటకో, రెండు గంటలకో రెండు నిమిషాలు కేటాయిస్తే చాలు. రోజులో వీలున్నప్పుడు కాకుండా వీలు చేసుకుని మరీ పలుమార్లు చేయడమే ఉత్తమం. బ్రిటిష్ జర్నల్ ఆఫ్ స్పోర్ట్స్ మెడిసిన్‌లో ప్రచురితమైన విశ్లేషణ ప్రకారం.. ఒకప్పుడు ఎటువంటి వ్యాయామం చేయని పెద్దల్లో ఎక్సర్‌సైజ్ స్నాక్స్ కారణంగా గుండె, ఊపిరితిత్తుల పనితీరు మెరుగుపడింది.

- పెద్దల్లో వారానికి కనీసం 150 నిమిషాల మితమైన-తీవ్రత కలిగిన లేదా 75 నిమిషాలపాటు తీవ్రమైన శారీరక శ్రమ ఉండాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సు చేస్తోంది.
- పిల్లలు, కౌమారదశలో ఉన్నవారు రోజుకు 60 నిమిషాల వ్యాయామం చేయాలి.
- ప్రపంచ వ్యాప్తంగా పెద్దల్లో ప్రస్తుతం 31% మంది (180 కోట్ల మంది) వ్యాయామాలకు దూరంగా ఉంటున్నారు. ఈ సంఖ్య 2030 నాటికి 35%కి చేరుకుంటుందని డబ్ల్యూహెచ్ఓ అంచనా వేస్తోంది.
- జపాన్, బ్రెజిల్, భారత్‌లో ఇటువంటి వారి సంఖ్య అధికంగా ఉంటోందట. నెదర్లాండ్స్ ప్రజలు వ్యాయామాల విషయంలో చురుకుగా ఉంటున్నారు.
- ప్రపంచ వ్యాప్తంగా చేపట్టిన ఓ అధ్యయనం ప్రకారం 58% మంది ఎక్కువ వ్యాయామం చేయాలనుకుంటున్నారు. ఇందుకు సమయం లేకపోవడమే ప్రధాన అవరోధంగా వీరు పేర్కొంటున్నారు. శారీరక శ్రమ లేని జనం రోగాల బారిన పడి 2020–30 మధ్య ప్రపంచవ్యాప్తంగా ప్రజారోగ్య వ్యవస్థపై రూ.27 లక్షల కోట్ల భారం పడనుందని డబ్ల్యూహెచ్ఓ ఆందోళన వ్యక్తం చేస్తోంది.

పెద్దలపై జరిపిన అధ్యయనంలో...

వ్యాయామం చేయని 25,000 మందికి పైగా పెద్దలపై జరిపిన ఒక అధ్యయనంలో.. వేగంగా నడవడం లేదా మెట్లు ఎక్కడం వంటి కార్యకలాపాల ద్వారా ప్రతిరోజూ కేవలం 3-4 నిమిషాలు చురుకుగా వ్యాయామం చేసేవారు ఏ కారణం చేతనైనా చనిపోయే ప్రమాదం 40% తక్కువగా ఉందని తేలింది. వ్యాయామం ఎరగని వారితో పోలిస్తే ఎక్సర్‌సైజ్ స్నాక్స్ చేసేవారికి హృదయ సంబంధ వ్యాధులతో చనిపోయే ప్రమాదం దాదాపు 50% తక్కువగా ఉంది.

ఎక్సర్‌సైజ్ స్నాక్స్ ఇలా..

పుషప్స్ : నేలపై, లేదా గోడకు, టేబుల్ ఆసరాగా చేయొచ్చు
గోడ కుర్చీ: ఫోన్ చూసే సమయంలో
స్క్వాట్స్ : ప్రతి 45 నిమిషాలకు ఒకసారి
కాఫ్ రైజింగ్ : బ్రష్ చేసుకునేప్పుడు
డ్యాన్స్ : ఈ ప్రపంచాన్ని మైమరచిపోయి నచ్చినట్టు డ్యాన్స్
మెట్లు : అవకాశం చిక్కినప్పుడల్లా మెట్లు ఎక్కి దిగడం
కాళ్లు సాగదీయడం : కుర్చీలో, సోఫాలో కూర్చున్నప్పుడు
నడక : ఇల్లు, కార్యాలయం, ఆరుబయట వాకింగ్.
స్ట్రెచింగ్ : చేతులు, కాళ్లు, మెడ, నడుమును సాగదీయడం.

షీప్ ఫుట్ రోలర్లతో మరింత పటిష్టత

- పోలవరం ప్రధాన డ్యామ్ గ్యాప్–1 పనులను రెండు గంటలపాటు పరిశీలించిన విదేశీ నిపుణులు
- రోలింగ్ చేసిన మట్టి, రాళ్ల పొరను తవ్వించి నాణ్యత పరిశీలన
- నేడు పీపీఏ సీఈ కార్యాలయంలో సమావేశం
- రేపు సీడబ్ల్యూసీ చైర్మన్, పీపీఏ సీఈవోతో ఢిల్లీలో సమావేశం

ల్యాబ్‌లో పరిశీలన జరుపుతున్న నిపుణుల బృందం

సాక్షి, అమరావతి/పోలవరం రూరల్ : పోలవరం ప్రాజెక్టులో విదేశీ నిపుణుల మూడు రోజుల పర్యటన బుధవారం ముగిసింది. గురువారం రాజమండ్రిలోని పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ) చీఫ్ ఇంజినీర్ కార్యాలయంలో పీపీఏ అధికారులతో విదేశీ నిపుణులు సీన్ హించ్ బెర్గర్, డేవిడ్ బి పాల్, జియాన్ ఫ్రాంకో డి సీక్కో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. శుక్రవారం ఢిల్లీలో సీడబ్ల్యూసీ (కేంద్ర జల సంఘం) చైర్మన్ నిరుపమ్ ప్రసాద్, పీపీఏ సీఈవో యోగేష్ పైథంకర్‌తో సమావేశమై.. పోలవరం ప్రాజెక్టు పనుల్లో వాస్తవ స్థితిగతులపై ప్రాథమిక నివేదిక ఇవ్వనున్నారు. బుధవారం సీడబ్ల్యూసీ, పీపీఏ, సీఎస్ఎంఆర్ఎస్, జీఎస్ఐ, సీడబ్ల్యూపీఆర్ఎస్ అధికారులతో కలిసి పోలవరం ప్రధాన డ్యామ్ గ్యాప్–1లో జరుగుతున్న పనులను రెండు గంటలపాటు పరిశీలించారు. మంగళవారం 20 మీటర్ల పొడవున మట్టి, రాళ్లతో వేసిన పొర (లేయర్)ను ప్లాట్, వైబ్రేట్ రోలర్లతో రోలింగ్ చేసిన దాన్ని బుధవారం తవ్వించారు. మట్టి, రాళ్ల పొర నాణ్యతను పరిశీలించారు. మట్టి ఎలా గట్టి పడుతోంది.. గట్టి పడిన తర్వాత దాని స్థిరత్వం ఎలా ఉంది అనే దానిపై అధ్యయనం చేశారు. క్వాలిటీ కంట్రోల్ ల్యాబ్‌లో నాణ్యతా ప్రమాణాల పరిశీలనకు ఎలాంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు అనే అంశాలను స్వయంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రధాన డ్యామ్ నిర్మాణంలో రోలింగ్‌కు ప్లాట్, వైబ్రేట్ రోలర్లతో కాకుండా షీప్ ఫుట్ రోలర్లతో రోలింగ్ చేస్తేనే అత్యంత పటిష్టంగా ఉంటుందని విదేశీ నిపుణులు మరోసారి పోలవరం అధికారులకు సూచించారు.

ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌లో పనుల వివరాలు

అనంతరం ప్రధాన డ్యామ్ గ్యాప్–2ను 23.32 నుంచి 45.72 మీటర్ల ఎత్తు వరకు నిర్మించే డిజైన్ (ఆకృతి)పై సమగ్రంగా చర్చించారు. డిజైనర్ ఆఫ్రి ఇచ్చిన ప్రజెంటేషన్‌పై పలు అనుమానాలు వ్యక్తం చేశారు. ఆఫ్రి రూపొందించిన డిజైన్‌కు పలు మార్పులు సూచించారు. ఆ మేరకు మార్పులు చేసి మూడు నాలుగు రోజుల్లోగా డిజైన్‌ను పంపితే.. దాన్ని పరిశీలించి, ఓ నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఇక ప్రాజెక్టు పనులకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి అందులో నమోదు చేయాలని.. అది ఎప్పటికప్పుడు నివేదికలు ఇస్తుందని అధికారులకు సూచించారు. దీని వల్ల పనుల పురోగతితోపాటు నాణ్యతను సులభంగా తెలుసుకోవచ్చన్నారు. ఈ పర్యటనలో పీపీఏ సీఈ ఎన్.రమేష్‌కుమార్, జలవనరుల శాఖ సలహాదారు ఎం.వెంకటేశ్వరరావు, ఈఎన్‌సీ కె.నరసింహమూర్తి, ఎస్ఈ రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

బాలిక మానం విలువ రూ.లక్ష

కామాంధుడికి కొమ్ముకాసిన పచ్చనేతలు

- మైనర్‌ను మాయమాటలతో లోబర్చుకున్న ఓ రెవెన్యూ ఉద్యోగి
- అనంతరం బ్లాక్‌మెయిల్ చేస్తూ నిత్యం లైంగిక దాడి
- వేధింపులు తాళలేక పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు
- కామాంధుడికి మద్దతుగా రంగంలోకి టీడీపీ నాయకులు
- కేసు పెట్టకుండా పోలీస్ స్టేషన్‌లోనే పంచాయితీ
- నిందితుడి నుంచి భారీగా చేతులు మారిన నగదు
- వైఎస్సార్ కడప జిల్లా చెన్నూరు మండలంలో ఘటన

సాక్షి టాస్క్‌ఫోర్స్ : ఓ బాలిక శీలానికి లక్ష రూపాయలు ఖరీదు కట్టిన సంఘటన వైఎస్సార్ కడప జిల్లా చెన్నూరు మండలంలో చోటుచేసుకుంది. లైంగిక దాడికి గురై తమను ఆశ్రయించిన బాలికకు అండగా నిలవాల్సిన పోలీసులు టీడీపీ నేతల పంచాయితీకి పూర్తి స్థాయిలో సహకారం అందించి కామాంధుడిని రక్షించడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ఈ విషయంలో టీడీపీ నేతలు, పోలీసులు వ్యవహరించిన తీరుపై తీవ్రంగా చర్చ జరుగుతోంది. విశ్వసనీయ సమాచారం మేరకు... చెన్నూరు మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన బాలిక అదే గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతోంది. ఆమె తండ్రి కొన్నేళ్ల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోగా తల్లితో కలిసి ఉంటోంది. అదే గ్రామంలో పని చేస్తున్న ఓ రెవెన్యూ ఉద్యోగి ఆ బాలికకు మాయమాటలు చెప్పి లోబర్చుకున్నాడు. తర్వాత తరచూ బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతూ బాలికపై లైంగికంగా దాడి చేస్తున్నాడు. ఈ వేధింపులను భరించలేక సదరు బాలిక చెన్నూరు పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించింది.

బలవంతంగా బాధితురాలిని ఒప్పించి...

బాలిక పోలీసులను ఆశ్రయించిన విషయం తెలుసుకున్న రెవెన్యూ ఉద్యోగి తనను కేసు నుంచి రక్షించాలని కోరుతూ చెన్నూరు మండలానికి చెందిన టీడీపీ నేతలను ఆశ్రయించాడు. దీంతో సదరు టీడీపీ నేతలు కామాంధుడిని రక్షించడానికి రంగంలోకి దిగారు. ఏకంగా పోలీస్‌స్టేషన్ వేదికగా పంచాయితీ పెట్టారు. ''అయిందేదో అయింది... కేసు పెడితే ఏం వస్తుంది... అతని నుంచి ఒక లక్ష రూపాయలు ఇప్పిస్తాం...'' అని ఉపయోగపడతాయని బాధితురాలిని బలవంతంగా పంచాయితీకి ఒప్పించారు. ఈ క్రమంలో పంచాయితీకి సహకరించినందుకు పోలీసులకు రూ.50 వేలు, పంచాయతీ చేసిన టీడీపీ నేతలకు రూ.2 లక్షలను సదరు రెవెన్యూ ఉద్యోగి ముట్టచెప్పినట్లు సమాచారం. ఈ ఘటనపై ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని నిందితుడిపై కేసు నమోదు చేసి బాలికకు న్యాయం చేయాల్సిన అవసరముంది.

విద్యావ్యవస్థ పటిష్టతతోనే మెరుగైన సమాజం

ఆర్‌బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి

దువ్వూరి సుబ్బారావుకు ప్రాజెక్టు గురించి వివరిస్తున్న విద్యార్థులు

మెరకముడిదాం: విద్యావ్యవస్థ పటిష్టంగా ఉంటే మెరుగైన సమాజం ఏర్పడుతుందని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు అభిప్రాయపడ్డారు. విజయనగరం జిల్లా మెరకముడిదాం మండలం గర్భాం గ్రామంలో ఆయన బుధవారం పర్యటించారు. గర్భాం ఏపీ మోడల్ స్కూల్, ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడారు. ఆంగ్ల పదాలను రాయించారు. పలువురు విద్యార్థులకు ప్రశ్నలు వేసి జవాబులు రాబట్టారు. విద్యార్థులు ఆంగ్లంలో బాగానే చదువుతున్నారని, వీరిని ప్రభుత్వాలు ప్రోత్సహిస్తే మరింత మెరుగ్గా చదివేందుకు ఆసక్తి చూపిస్తారన్నారు. విద్యార్థులు రూపొందించిన సైన్స్ ప్రాజెక్టులను పరిశీలించారు. అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. తాను ఇదే విజయనగరం జిల్లాలోని కోరుకొండ సైనిక్ స్కూల్‌లో చదువుకున్నానని, అందుకే ప్రభుత్వ పాఠశాలలంటే తనకు ఇష్టమని, ఆ ఉద్దేశంతోనే చూసేందుకు వచ్చినట్టు తెలిపారు. తాను చదువుకున్నప్పటికీ, ఇప్పటికీ పాఠశాలల్లో చాలా మార్పులు వచ్చాయని, విద్యార్థుల అభ్యసనంలో కూడా పురోగతి కనిపిస్తోందని చెప్పారు. విద్యార్థుల్లో ఆంగ్లభాషపై పరిజ్ఞానం పెరిగిందన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని అక్కడే ఉన్న రెండు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు సూచించారు.

మళ్లీ కష్టాల్లో 'జననాయకన్'



తమిళ సినిమా (చెన్నై): జననాయకన్ చిత్రాన్ని ఏ ముహూర్తాన ప్రారంభించారో గానీ.. ఆ సినిమాను సమస్యలు ఉక్కిరి బిక్కిరి చేస్తూనే ఉన్నాయి. విజయ్ కథానాయకుడిగా, హెచ్.వినోద్ దర్శకత్వంలో కేవీఎన్ పిక్చర్స్ సంస్థ నిర్మించిన చిత్రం జననాయకన్ సినిమాను చిక్కులు చుట్టుముడుతున్నాయి. నిర్మాణ కార్యక్రమాలు పూర్తయిన తరువాత ఆడియో వేదికపై విజయ్ మాట్లాడుతూ.. 'నా చిత్రాలకు ఉత్తి పుణ్యానే సమస్యలు ఎదురవుతాయి. వాటిని మీరు ఎదురొడ్డి నిలబడగలరా' అని నిర్మాతను అడిగినట్టు చెప్పారు. ఆయన ఏ ఉద్దేశంతో అలా అన్నారోగానీ.. జననాయకన్ చిత్రం సెన్సార్ చిక్కుల్లో పడింది. హైకోర్టు, సుప్రీంకోర్టు వరకూ వెళ్లినా ఇప్పటివరకూ పరిష్కారం రాలేదు. ఈ నెల 9న విడుదల కావాల్సిన ఈ చిత్రం ఎప్పుడు విడుదలవుతుందో తెలియని అయోమయ పరిస్థితి. ఇలాంటి పరిస్థితుల్లో ఓటీటీ రూపంలో ఈ చిత్ర నిర్మాతకు మరో ఇబ్బంది తలెత్తింది. విజయ్ చిత్రం కావడంతో దీని ఓటీటీ హక్కులను భారీ మొత్తంలో చెల్లించి అమెజాన్ సంస్థ కొనుగోలు చేసింది. సాధారణంగా చిత్రం విడుదలైన నాలుగు వారాల్లో ఓటీటీ సంస్థలు స్ట్రీమింగ్ చేస్తాయి. అలాంటి ఒప్పందమే జననాయకన్ చిత్ర నిర్మాతతో అమెజాన్ సంస్థ కుదుర్చుకుంది. ఈ చిత్రం ఇప్పటికీ విడుదల కాకపోవడంతో అమెజాన్ సంస్థ చిత్ర నిర్మాత నుంచి నష్ట పరిహారం కోరడానికి సిద్ధమైనట్టు సమాచారం.

అసెంబ్లీలో ప్రసంగించలేను!

కర్ణాటక సర్కారుకు గవర్నర్ షాక్

బనశంకరి: కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వానికి, గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్‌కు మధ్య వివాదం రాజుకుంది. గురువారం నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొనడానికి నిరాకరిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి గవర్నర్ లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వం జీ–రాం–జీ పథకం అమలు చేయడాన్ని ఖండిస్తూ సిద్ధరామయ్య ప్రభుత్వం ఉపాధి హామీ చట్టం పునరుద్ధరణ పేరుతో సమావేశాలను నిర్వహించనుంది. తొలిరోజు హాజరై ప్రసంగించాలని గవర్నర్‌కు విన్నవించింది. అయితే కేంద్రప్రభుత్వానికి వ్యతిరేకంగా అనేక అంశాలు ఉండడంతో గవర్నర్ ప్రసంగించడానికి నిరాకరించడంతో సర్కారులో కలవరం మొదలైంది. అసెంబ్లీ వ్యవహారాలు, న్యాయశాఖమంత్రి హెచ్‌.కె.పాటిల్ మీడియాతో మాట్లాడుతూ అసెంబ్లీలో ప్రసంగించాలని గవర్నర్‌ను కలిసి కోరతామన్నారు. కాగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్న అంశాలను మార్చాలని సీఎస్‌కు గవర్నర్ సూచించినట్లు సమాచారం.

Published and Printed by Dhananjaya Reddy Rakkasi on behalf of Jagati Publications Limited, Published at D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP) and Printed at Jagati Publications Limited, D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP).,
EDITOR: Dhananjaya Reddy Rakkasi, (Responsible for selection of news under the PRB act) Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23801. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

క్లుప్తంగా...

గంజాయి ముఠా అరెస్ట్

- 4.2 కిలోల గంజాయి స్వాధీనం

నగరంపాలెం (గుంటూరు వెస్ట్): గంజాయి విక్రయించే ముఠాను గుంటూరు జిల్లా మంగళగిరి రూరల్ పోలీసులు అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ బుధవారం తెలిపారు. టోల్‌ప్లాజా మధురానగర్‌లోని ఓ వెంచర్‌లో మంగళవారం పోలీసులు తనఖీలు చేశారని అన్నారు. ఈ క్రమంలో 15 మందిని అదుపులోకి తీసుకుని విచారించారు. ఇందులో ముగ్గురు మైనర్లు కూడా ఉన్నారు. వీరంతా గంజాయి, చెడు అలవాట్లకు బానిసయ్యారని ఎస్పీ చెప్పారు. నిందితుల్లో ఒకరు ఒడిశా రాయగఢ్‌లోని డోరా అనే వ్యక్తి నుంచి కిలో రూ.8 వేలకు గంజాయి కొనుగోలు చేశారని చెప్పారు. కొనుగోలు చేసిన గంజాయిలో కొంత తాగగా, మిగతాది 50 గ్రాముల ప్యాకెట్లుగా చేశారని, ఒక్కో ప్యాకెట్ రూ.800కు గ్రామాల్లో విక్రయించేవారని తెలిపారు. ఈ మేరకు 15 మందిని అరెస్ట్ చేయగా, 4.2 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారని చెప్పారు. పరారీలో ఉన్న డొరాను పట్టుకుంటామని తెలిపారు.

ఆఫ్రికన్ స్వైన్ ఫీవర్ విజృంభణ

మరణించిన అడవి పంది (ఫైల్)

ఆత్మకూరు రూరల్: అడవి పందుల పాలిట మృత్యువుగా చెప్పుకునే ఆఫ్రికన్ స్వైన్ ఫీవర్ నంద్యాల జిల్లాలోని నల్లమలలో విజృంభిస్తోంది. నాగార్జునసాగర్ – శ్రీశైలం పెద్దపులుల అభయారణ్యంలోని పెద్దనంతాపురం సెక్షన్‌లో నందుల ఈరన్న, జడలయ్య బేస్ క్యాంప్ పరిధిలో వారం రోజులుగా అడవి పందులు మృత్యువాత పడుతున్నాయి. బైర్లూటి ఎఫ్ఆర్‌వో కృష్ణ ప్రసాద్ చనిపోయిన కొన్ని అడవి పందులకు పోస్టుమార్టం చేయించి పరీక్షల కోసం సంబంధిత ల్యాబ్‌కు పంపించారు. ప్రాథమికంగా కనిపించిన లక్షణాలను బట్టి ఆఫ్రికన్ స్వైన్ ఫీవర్‌తోనే మరణించినట్లు భావిస్తున్నారు. రెండేళ్ల కిందట శ్రీశైలం అటవీ రేంజ్ పరిధిలో అడవి పందులు, ముఖ్యంగా పిల్లలు కుప్పలుతెప్పలుగా మరణించాయి. అప్పట్లో కూడా మరణాలకు ఆఫ్రికన్ స్వైన్ ఫీవరే కారణమని గుర్తించారు. ఆ సందర్భంగా దీన్ని వైల్డ్ లైఫ్ మెడికల్ ఎమర్జెన్సీగా ప్రభుత్వం గుర్తించింది. జిల్లా కేంద్రం నంద్యాలలోని ఓ వ్యక్తికి చెందిన పందుల ఫారంలోని 40 పందుల్లో 30 ఇటీవల హఠాత్తుగా మరణించినట్లు తెలుస్తోంది. ఇవి ఆఫ్రికన్ స్వైన్ ఫీవర్ వల్లే చనిపోయాయా అన్న అనుమానంతో అటవీ అధికారులు పరిశీలన జరుపుతున్నారు.

మామిడి చెట్లను ధ్వంసం చేసిన ఒంటరి ఏనుగు

పులిచెర్ల(కల్లూరు): వారం రోజుల తర్వాత ఒంటరి ఏనుగు మళ్లీ అన్నమయ్య జిల్లా పులిచెర్ల మండలంలో హల్‌చల్ చేసి మామిడి చెట్లను విరిచేసింది. మండలంలోని దేవళంపేట పంచాయతీ మర్రికుంట వారిపల్లెలోని రైతుల పొలాల్లోకి బుధవారం తెల్లవారుజామున ఒంటరి ఏనుగు ప్రవేశించి పంటలను నాశనం చేసింది. ఎక్కువగా మామిడి కొమ్మలను విరిచేసింది. ఫారెస్టు అధికారులు తగు చర్యలు తీసుకొని ఏనుగును కట్టడి చేయాలని రైతులు కోరుతున్నారు.

డిజిటల్ అరెస్ట్ చేస్తామంటూ భయపెట్టారు..

నర్సీపట్నంకు చెందిన ఒక వృద్ధుడు సైబర్ మోసానికి గురయ్యాడు. ముంబై నుంచి పోలీసులమంటూ ఫోన్ చేసి ..నీ బ్యాంక్ ఖాతాలో అనాథరైజ్డ్‌గా రూ.2 కోట్ల వరకు నగదు బదిలీ అయింది. తక్షణమే వాటిని రిటర్న్ చేయకపోతే నిన్ను అరెస్ట్ చేస్తామంటూ బెదిరించారు. తక్షణమే నీ బ్యాంక్ ఖాతా వివరాలన్నీ చెప్పండి..చెక్ చేస్తాం.. లేదంటే మిమ్మల్ని అరెస్ట్ చేయాల్సి ఉంటుందంటూ నలుగురు సైబర్ నేరగాళ్లు మాట్లాడారు. వారి మాటలు నమ్మి బ్యాంక్ ఖాతా వివరాలు చెప్పడంతో రూ.కోటి 43 లక్షల వరకూ తస్కరించారు. దీంతో ఆ వృద్ధుడు అప్రమత్తమై సైబర్ హెల్ప్‌లైన్ (1930)కు ఫిర్యాదు చేశారు. పోలీసుల దర్యాప్తులో భాగంగా తక్షణమే ఆ సైబర్ నేరగాళ్ల బ్యాంక్ అకౌంట్‌ను ఫ్రీజ్ చేశారు. ఎవరైతే బెదిరించి తస్కరణకు పాల్పడ్డారో ఆ సైబర్ నేరగాళ్లను కూడా నలుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో బాధితుడు పోగొట్టుకున్న నగదును రికవరీ చేశారు.

ఆన్‌లైన్ ఉద్యోగం పేరుతో మోసం..

అనకాపల్లి టౌన్‌లో గల గవరపాలేనికి చెందిన మణికంఠ అమెజాన్‌లో ఉద్యోగం కోసం దరఖాస్తు చేశాడు. వాట్సాప్‌లో కంపెనీ పేరుతో ఒక లింక్ వచ్చింది. ఇది పార్టు టైమ్ ఉద్యోగమని..ఇంట్లో కూర్చునే డబ్బు సంపాదించుకోవచ్చని చెప్పడంతో ముందుగా రూ.1,000తో రిజిస్ట్రేషన్ చేసుకోమని చెప్పారు. అనుమానం వచ్చినా.. పోతే రూ.వెయ్యే కదా అని ఫోన్‌పే ద్వారా చెల్లించాడు. ఆ విధంగా చేసిన మణికంఠకు కొద్ది రోజుల్లోనే రూ.1,400 పంపించాడు. దీంతో పార్ట్‌టైమ్ ఉద్యోగం బావుందని నమ్మిన మణికంఠ అలా దపదఫాలుగా రూ.1.80 లక్షలు వరకూ వారికి పంపిస్తూనే ఉన్నాడు. అటు నుంచి ఒక్క రూపాయీ రాలేదు. దీంతో మోసపోయానని గమనించి సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు వెంటనే స్పందించి మణికంఠ ఖాతా నుంచి వెళ్లిన డబ్బులో రూ.1.20 లక్షలు ఫ్రీజ్ చేశారు.

సైబర్ వల.. చిక్కితే విలవిల..

అనకాపల్లి జిల్లాలో సైబర్ నేరాలు పరిశీలిస్తే..	
	2023లో 52 కేసులు నమోదు
	2024లో 61 సైబర్ కేసులు
	2025లో 76 సైబర్ కేసులు

ఖాతాల నుంచి క్షణాల్లో మాయవుతున్న డబ్బులు

- గతేడాదిలో అనకాపల్లి జిల్లాలో 76 కేసుల నమోదు
- ఈ కేసుల్లో ఇప్పటివరకు రూ. 94 లక్షలు ఫ్రీజ్
- వీటిలో 17 కేసుల్లో రూ.15,45,234 బాధితులకు చెల్లింపు
- నర్సీపట్నంలో నకిలీ పోలీస్ పేరిట రూ.1.43 కోట్ల మోసం

సాక్షి, అనకాపల్లి : ఒకరు కాదు..ఇద్దరు కాదు.. చాలా మంది సైబర్ నేరగాళ్ల మాయమాటలు నమ్మి మోసపోతున్నారు. అవగాహన లేకపోవడంతో కొందరు మోసపోతే..అవగాహన ఉండి నిర్లక్ష్యంతో మరికొందరు మోసపోతున్నారు. అత్యాశతో ఉన్నవారిని పార్ట్‌టైం, ఫుల్‌టైం ఉద్యోగాలు, వర్క్ ఫ్రమ్ హోం అంటూ ఆన్‌లైన్‌లో ఫేక్ లింక్‌లు పెట్టి ..వాటిని క్లిక్ చేసేలా ఆశ చూపించి ప్రలోభ పరిచి సైబర్ నేరగాళ్లు మోసం చేస్తారు. ఎక్కువగా ఆన్‌లైన్‌లో ఉద్యోగాలు కల్పిస్తామంటూ యువతను లక్ష్యంగా చేసుకుంటున్నారు. సాంకేతికత పెరిగేకొద్దీ సైబర్ మోసాలు కూడా కుప్పలుతెప్పలుగా పెరిగిపోతున్నాయి. డిజిటల్ లావాదేవీలలో తలెత్తే సమస్యల పరిష్కారాల కోసం గూగుల్లో, యూట్యూబ్‌లో సెర్చ్ చేసుకునేవారిని ఫేక్ వీడియోలను యూట్యూబ్‌ల్లో పోస్టు చేసి ట్రాప్ చేస్తున్నారు. గూగుల్లోనే ఫేక్ యాప్‌లు, ఫేక్ లింక్‌లు అప్‌లోడ్‌చేసి మొత్తం డేటాని తస్కరిస్తున్నారు. ఇటువంటి కేసులు పెరిగిపోవడంతో సైబర్ నేరాలపై జిల్లా వ్యాప్తంగా పోలీసులు అవగాహన కల్పిస్తున్నారు. నగదు రహిత డిజిటల్ లావాదేవీలలో ఎటువంటి సమస్య తలెత్తినా బ్యాంక్‌కి వెళ్లి సంప్రదించాలే తప్ప గూగుల్‌లో సెర్చ్ చేయొద్దంటూ వివరిస్తున్నారు.

సురక్షితమైన లావాదేవీలు ఇలా...

- ఎవరితో కూడా బ్యాంక్ లావాదేవీలకు సంబంధించి లాగిన్ ఐడీ, పాస్‌వర్డ్, యూపిఐ పిన్, ఓటీపీ, ఏటీఎం, డెబిట్‌కార్డు, క్రెడిట్‌కార్డు వివరాలు ఎవరితోనూ పంచుకోకపోవడమే మంచి ది.
- డిజిటల్ లావాదేవీలకు బార్‌కోడ్‌లు, క్యూఆర్ కోడ్‌లు స్కానింగ్ లేదా ఎంపిన్‌ని లేకుండా ఉన్నవే ఎంచుకోవాలి.
- ఏదైనా ఫోన్‌కాల్, ఈ-మెయిల్ చేసి మీ కేవైసీ అప్‌డేట్ చేయాలని వివరాలు అడిగినా చెప్పవద్దు. ఒక వేళ అలాంటి అనుమానాలుంటే బ్యాంక్ అధికారిక వెబ్‌సైట్ ద్వారా చెక్ చేసుకోవాలి. హోం బ్యాంక్ శాఖను సంప్రదించాలి.
- ఈమెయిల్‌లు, ఎస్ఎంఎస్‌లలో యూఆర్‌ఎల్, డొమైన్ పేర్లను స్పెల్లింగ్ లోపాలుంటే జాగ్రత్తగా తనిఖీ చేయాలి. ఇవి 'హెచ్‌టీటీపీఎస్'తో ప్రారంభమవుతాయి. ఆన్‌లైన్ బ్యాంకింగ్ కోసం అధికార వెబ్‌సైట్‌లనే ఉపయోగించాలి.
- ఏదైనా వెబ్‌సైట్, అప్లికేషన్‌లో మీ ఈమెయిల్‌ను యూజర్ ఐడీగా నమోదు చేస్తున్నప్పుడు మీ ఈ- మెయిల్ పాస్‌వర్డ్‌ను 'పాస్‌వర్డ్' అని పెట్టుకోవద్దు.

94 కేసుల్లో రూ.93.74 లక్షలు ఫ్రీజ్..

అనకాపల్లి జిల్లాలో ఇప్పటివరకు రూ. 93,78,304 మొత్తాన్ని ఫ్రీజ్ చేశారు. అలాగే రూ.15,45,234 మొత్తాన్ని 17 కేసుల్లో బాధితులకు తిరిగి చెల్లించడం జరిగింది. మిగతా కేసుల్లో కూడా పోలీస్ అధికారులు నిష్ఠతో పనిచేస్తూ బాధితులకు డబ్బులు తిరిగి చెల్లించే ప్రక్రియను కొనసాగిస్తున్నారు.

సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడొద్దు..

సాంకేతికత పెరిగేకొద్దీ సైబర్ నేరగాళ్లు కొత్త పంథాల్లో అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. సీఐడీ, ఈడీ లేదా పోలీస్ అధికారి అంటూ ఫోన్ చేసి..మీ పేరు మీద అక్రమ పార్శిల్ వచ్చిందని భయపెట్టి వీడియో కాల్ ద్వారా నిర్బంధించి డబ్బులు వసూళ్లు చేస్తున్నారు. ఇలా ఎవరైనా మోసానికి గురైతే మొదటి గంటలోనే 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలి. అప్పుడే ఆయా బ్యాంక్ ఖాతాల్లో నగదు ఫ్రీజ్ చేయడానికి అవకాశం ఉంటుంది. ఇలా కొన్ని కేసుల్లో బాధితులకు ఇప్పటికే అప్పగించాం. మిగతా కేసుల్లో కూడా బాధితులకు నష్టపోయిన వాటిని రికవరీ చేసేందుకు అన్ని విధాలా ప్రయత్నిస్తున్నాం. పండగల సమయాల్లో నకిలీ ఆన్‌లైన్ షాపింగ్ యాప్‌ల ద్వారా తక్కువ ఆఫర్‌లు ఇస్తూ.. సోషల్‌మీడియాలో పోస్టులు పెడుతుంటారు. వాటిపై కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. – తుహిన్ సిన్హా, ఎస్పీ, అనకాపల్లి జిల్లా

టీటీడీ జేఈవోగా రిటైర్డు ఐఏఎస్ శరత్

సాక్షి, అమరావతి: పదవీ విరమణ చేసిన ఐఏఎస్ అధికారి డాక్టర్ ఎ.శరత్‌ను తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) విద్య వైద్య విభాగం జేఈవోగా ప్రభుత్వం పునర్నియామకం చేసింది. ఈ మేరకు దేవదాయ శాఖ ఎక్స్ అఫిషియో కార్యదర్శి హరిజవహర్‌లాల్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

'వ్యక్తిగత గొడవలతోనే సాల్మన్ హత్య'

సాక్షి, అమరావతి: పల్నాడు జిల్లా పిన్నెల్లి గ్రామంలో ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన గొడవను రాజకీయం చేస్తున్నారని, దళిత వర్గానికి చెందిన సాల్మన్ హత్య వ్యక్తిగత కారణాలతోనే జరిగిందని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. బుధవారం సాయంత్రం సచివాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. తమ ప్రభుత్వం హత్యా రాజకీయాలకు దూరమని, చంద్రబాబునాయుడు హైదరాబాదులో మత కలహాలను, రాయలసీమలో ఫ్యాక్షన్‌ను అంతం చేశారన్నారు. పిన్నెల్లి గ్రామానికి చెందిన సాల్మన్, పేతురు మధ్య 2019 నుంచి గొడవలు ఉన్నాయని, ఆ కారణంతోనే సాల్మన్ హత్య జరిగిందన్నారు. సాల్మన్ హత్య జరిగిన వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకుందని మంత్రి తెలిపారు.

చట్టసభలకు రాకుంటే నో వర్క్, నో పే

అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు

సాక్షి, అమరావతి : చట్టసభలకు హాజరుకాని ప్రజాప్రతినిధులకు నో వర్క్, నో పే విధానాన్ని వర్తింపచేయాలని ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. అప్పటికీ తీరు మార్చుకోకపోతే ప్రజలే వారిని వెనక్కి పిలిపించేలా రైట్ టు రీకాల్ హక్కును కల్పించాలని లోక్‌సభ స్పీకర్‌ను కోరారు. ఉత్తరప్రదేశ్‌లో జరుగుతున్న చట్ట సభల సభాపతుల 86వ అఖిల భారత మహాసభలో బుధవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2024 జూన్‌లో ఎన్నికైనప్పటి నుంచి కొంత మంది సభ్యులు ఇప్పటి వరకు ఒక్క రోజు కూడా సభకు హాజరు కాలేదని తెలిపారు. సభకు హాజరుకాని వారిపై చర్యలు తీసుకునేందుకు ప్రస్తుతం స్పష్టమైన నిబంధనలు లేవని, లోక్‌సభ స్పీకర్ దీనికి మార్గం చూపాలన్నారు.

ఉద్యోగుల మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

భారత ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాజుబాబు

గూడెంకొత్తవీధి (అల్లూరి సీతారామరాజు జిల్లా): ప్రభుత్వ ఉద్యోగులు మరణాలకు ప్రభుత్వం బాధ్యత వహించాలని భారత ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మొట్టడం రాజుబాబు ఆరోపించారు. ఉద్యోగులపై పనిభారం పెంచడంతో వారంతా తీవ్ర ఒత్తిడికి గురువుతున్నారన్నారు. కొయ్యూరు తహశీల్దారు ఎస్ఎల్‌వి ప్రసాద్ మరణానికి ప్రభుత్వ ఒత్తిడే కారణమని ఆరోపించారు. ఈ మేరకు ఆయన బుధవారం ప్రకటన విడుదల చేశారు.

సంప్రదాయం నుంచి.. ఆధునికత వైపు..

సంప్రదాయ వ్యవసాయం లాభసాటిగా లేని చోట, మార్కెట్ అవసరాలకు తగ్గట్టుగా పంటలు సాగు చేస్తూ సొవ్వ ప్రాంత గిరిజన రైతులు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. గతంలో నష్టాలు వచ్చినా, ఇప్పుడు ఈ ఆధునిక పంటల సాగుతో మంచి లాభాలు ఆర్జిస్తున్నారు. రానున్న రోజుల్లో సాగు విస్తీర్ణాన్ని మరింత పెంచి.. మంచి ఫలితాల సాధనే లక్ష్యంగా వారు ముందుకు సాగుతున్నారు.



సొవ్వలో విస్తారంగా సాగు చేస్తున్న లెట్యూస్, బ్రోకోలి పంటలు

- విదేశీ పంటల సాగుతో మంచి ఆదాయం
- నష్టాల నుంచి లాభాల దిశగా పయనం
- మార్కెట్‌లో గిరాకీ ఉన్న పంటలకు ప్రాధాన్యం
- విజయపథంలో 'సొవ్వ' రైతులు

డుంబ్రిగుడ: అల్లూరి జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో ఎప్పుడూ పండించే సంప్రదాయ పంటల వల్ల వచ్చే అరకొర ఆదాయంతో విసిగిపోయిన గిరిజన రైతులు, ఇప్పుడు మార్కెట్‌లో ఫుల్ డిమాండ్ ఉన్న లెట్యూస్, బ్రోకోలీ, రెడ్ క్యాబేజీ వంటి విదేశీ రకం పంటల సాగు వైపు అడుగులు వేస్తున్నారు. సొవ్వ పంచాయతీ పరిధిలోని దేముడువలస, మాలివలస, సొవ్వ గ్రామాల్లో ఆర్గానిక్ పద్ధతిలో సాగు చేస్తూ ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారు.

విశాఖ మార్కెట్‌లో భారీ డిమాండ్

ఇక్కడి గిరిజన రైతులు పండించే పంటలకు విశాఖపట్నంలోని ఎంవీపీ, ఇతర రైతు బజార్లలో విపరీతమైన డిమాండ్ ఉంది. రెస్టారెంట్లలో శాండ్‌విచ్‌లు, బర్గర్లు, సూప్‌లలో వీటిని విరివిగా వాడు తుండటంతో గిరాకీ పెరిగింది.

- లెట్యూస్ రైతు బజార్లలో కిలో రూ.80 నుంచి రూ.100 ధర పలుకుతోంది. బహిరంగ మార్కెట్‌లో రూ. 200కు పైగా ఉంది. బ్రోకోలీ కిలో రూ.50 నుంచి రూ.80 మధ్య విక్రయిస్తున్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం

ఈ పంటల్లో విటమిన్-ఏ, విటమిన్-కె పుష్కలంగా ఉండటంతో ఆరోగ్య స్పృహ కలిగిన వినియోగదారులు వీటిని కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. పూర్తిగా సేంద్రియ పద్ధతిలో పండిస్తుండటం ఇక్కడి రైతుల ప్రత్యేకత.

వేసవిలో జుకినీసాగుకు సన్నద్ధం

గతంలో ఈ ప్రాంత రైతులు క్యాబేజీ, క్యాలీఫ్లవర్ వంటి పంటలను సాగు చేసేవారు. అయితే మార్కెట్‌లో ధరలు సరిగ్గా లేకపోవడంతో పెట్టిన పెట్టుబడి కూడా రాక నష్టాలను చవిచూశారు. ఈ క్రమంలో గత రెండేళ్లుగా కొత్త ఆలోచనతో ముందుకు సాగుతున్నారు. లెట్యూస్, బ్రోకోలీ, రెడ్ క్యాబేజీ తదితర పంటలను సుమారు 25 ఎకరాల్లో సాగు చేస్తున్నారు. ఏడాదికి సుమారు 50 నుండి 60 టన్నుల దిగుబడి సాధిస్తున్నారు. ఎండాకాలంలో సైతం జుకినీ పంటను సాగు చేస్తూ ఏడాది పొడవునా ఆదాయం పొందుతున్నారు. ఫిబ్రవరి నుంచి సాగు ప్రారంభిస్తారు.

లెట్యూస్‌ను చూపుతున్న గిరిజన రైతు

కోలుకోలేని ధరాఘాతం

నష్టాల ఊబిలో కోకో రైతులు

- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో కిలో రూ.1,050
- చంద్రబాబు సర్కారులో గతేడాది రూ.650.. నేడు రూ.350
- తూర్పు గోదావరి జిల్లాలో 16వేల హెక్టార్లలో సాగు దిగుబడి 2.64 లక్షల క్వింటాళ్లు
- సిండికేట్‌గా మారిన కొనుగోలు సంస్థలు
- నష్టాలు చవిచూడవలసి వస్తోందని రైతుల ఆవేదన

పెరవలి: కోకో గింజల దిగుబడి బాగున్నా మార్కెట్టులో గిట్టుబాటు ధర లభించక రైతులు నష్టాల ఊబిలో కూరుకుపోతున్నారు. తూర్పు గోదావరి జిల్లాలో సుమారు 5వేల మంది రైతులు 16వేల హెక్టార్లలో కోకోను సాగు చేశారు. సుమారు 2.64 లక్షల క్వింటాళ్లు ఉత్పత్తి అవుతుంది. ఎకరానికి ప్రతి పంటకు 4 నుంచి 5 క్వింటాళ్ల దిగుబడి రావలసి ఉండగా ఈ ఏడాది 3 నుంచి 4 క్వింటాళ్లు మాత్రమే వస్తుందని రైతులు చెబుతున్నారు. మార్కెట్టులో కిలో కోకో గింజలకు నాణ్యతను బట్టి రూ.350 నుంచి రూ.380 ధర లభిస్తోంది. అది కూడా మామూళ్లు ఇస్తేనే కొనుగోలు చేస్తున్నారు. గత ఏడాది ఇదే సమయంలో కిలో రూ.650 ధర పలికింది. ఈ ఏడాది ధరలు ఆశాజనకంగా ఉంటాయని ఊహించామని కానీ అందుకు విరుద్ధంగా ఉండటంతో తీవ్ర నష్టాలు చవిచూడవలసి వస్తోందని రైతులు చెబుతున్నారు. ఎకరానికి రూ.60 వేలు పెట్టుబడి అవుతుండగా గిట్టుబాటు ధర లేకపోవటం వల్ల నష్టాలు చవిచూడవలసి వస్తోందని వాపోతున్నారు.

తీపర్రులో కోకో తోట



తీపర్రులో ఆరబెట్టిన కోకో గింజలు

తెగుళ్ల బెడద ఎక్కువే..

పెరవలి, ఉండ్రాజవరం, నిడదవోలు, చాగల్లు, దేవరపల్లి, కొవ్వూరు, కడియం, సీతానగరం, బిక్కవోలు మండలాల్లో కోకో సాగు చేస్తున్నారు. నిడదవోలు నియోజకవర్గంలో 860 ఎకరాల్లో సాగు చేస్తుండగా ప్రత్యక్షంగా, పరోక్షంగా నాలుగువేల మంది ఆధారపడి ఉన్నారు. ధరలు ఆశాజనకంగా లేకపోవడంతో రైతులే కాయలను కోసి గింజలు తీసుకునే పరిస్థితి ఏర్పడిందని, దీనివల్ల తమకు పనులు లేకుండా పోయాయని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోకోకు మిగిలిన పంటల మాదిరి కాకుండా అధిక స్థాయిలో ఎరువులు వినియోగించవలసి ఉంటుంది. తెగుళ్లు కూడా అదే స్థాయిలో వచ్చి తోటలు ఎండిపోతాయి. అందుకే ఈ తోటలను చంటిపిల్లల్లా చూడవలసి వస్తుంది. తగిన సమయంలో ఎరువులు, పురుగు మందులు వినియోగించకపోతే దిగుబడి తగ్గిపోతుంది.

సిండికేట్ మాయ

కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత కోకో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత ఏడాది కంటే దిగుబడులు పెరిగినా గిట్టుబాటు ధర లభించటం లేదు. గత ఏడాది దిగుబడులు తగ్గితే రైతులు సామూహికంగా ధర్నాలు, రాస్తారాకోలు చేయటంతో ప్రభుత్వం కదలి రూ.650 ధర నిర్ణయించింది. అయితే ఈ ఏడాది రూ.350 నుంచి రూ.380కి కొనుగోలు చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఇదే సమయంలో కిలో రూ.1,050 పలికింది. కూటమి ప్రభుత్వంలో ధరలు దిగజారిపోతున్నా కొనే నాథుడు లేడు. కోకో గింజలను ఫ్యాక్టరీలకు తీసుకెళ్లి మార్కెట్టు ధరకే అమ్ముదామన్నా వద్దంటున్నారు. మార్కెట్టులో గింజల నాణ్యతను బట్టి కిలో రూ.750 నుంచి రూ.800 పలుకుతుంటే కనీసం రూ.500కు కూడా కొనుగోలు చేయటం లేదు. ఉభయ గోదావరి జిల్లాల్లో కొనుగోలు చేసే కేంద్రాలు సిండికేట్‌గా మారిపోయి ధరను తగ్గించాయి. కొనుగోలు చేసే కేంద్రాల్లో మామూళ్లు సమర్పిస్తే వెంటనే గింజలను తీసుకుంటున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.

నష్టాల బాట

కోకో సాగుపై జిల్లాలో ప్రత్యక్షంగా, పరోక్షంగా 15వేల మంది ఆధారపడి జీవిస్తున్నారు. ఎకరాకు పెట్టుబడి రూ.60 వేలు అవుతుండగా పంట అమ్మగా వచ్చిన సొమ్ము ఖర్చులకు సరిపోతోందని మగతాకి ఎక్కడ నుంచి తేవాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో కోకో సాగు చేసిన రైతులు నష్టాలబాట పడుతున్నారు.

ఆదిలోనే హంసపాదు

ఆదిలోనే హంసపాదు అన్నట్లు సీజన్ మొదటిలోనే కొనుగోలు సంస్థలు సిండికేట్‌గా మారి ధర నిర్ణయించుకోవటంతో రైతులు విలవిలలాడిపోతున్నారు. అంతర్జాతీయ మార్కెట్టులో కోకో గింజలకు కిలోరూ.750 నుంచి రూ.800 ధర పలుకుతుంటే ఇక్కడ మాత్రం రూ.380కు మించి కొనుగోలు చేయడం లేదు. ప్రస్తుతం దిగుబడి అంతంత మాత్రంగా వస్తున్న సమయంలో ఇలా సిండికేట్‌గా మారి కొనుగోలు చేస్తే పూర్తి స్థాయిలో దిగుబడి వచ్చినప్పుడు ధరలు మరింత పతనం అవుతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.

రైతులకు లాభాలు లేవు

గత ఏడాది కంటే దిగుబడి పెరిగినా రైతులకు లాభాలు లేవు. మార్కెట్టులో కిలో రూ.750 పలుకుతున్నా ఇక్కడ మాత్రం కిలో రూ.350కే కొనుగోలు చేయటంతో అయిన కాడికి అమ్ముకోవలసి వస్తోంది.

– కంటిపూడి సూర్యనారాయణ, రైతు, తీపర్రు

ఇంత దారుణం ఎన్నడూ లేదు

కొనుగోలు కంపెనీలు సిండికేట్‌గా మారి కోకో గింజల ధర తగ్గించాయి. గతేడాది కిలో రూ.650 పలికితే నేడు రూ.350 అయినా కొనే నాథుడు లేడు. ఇంత దారుణం ఎన్నడూ లేదు.

– వాకలపూడి సూర్యారావు, రైతు, కానూరు

● శ్రీ పంచమి

తల్లీ నిన్ను దలంచి...

ఈ ఆధునిక యుగంలో సమస్తానికీ మూలకారణం విద్య ఒక్కటే. చక్కటి విద్యకారణంగానే పిల్లలు సభ్యమానవులై, మంచి జీవితాన్ని గడపగలుగుతారు. భాషా జ్ఞానం, వాక్పటుత్వం, వాక్చాతుర్యం ద్వారానే వారు ఇతరులపై తమదైన ముద్ర వేయగలుగుతారు. పవిత్రంగా, మనస్ఫూర్తిగా, నిర్మలమైన మనస్సుతో అమ్మను ఆరాధిస్తే చాలు ఆ చదువుల తల్లి ప్రసన్నమై కోరిన విద్యలను ప్రసాదిస్తుంది.

సక కళలకు, విద్యకు అధిదేవత శ్రీసరస్వతీదేవి. వివిధ పురాణాలలో సరస్వతీ ఆవిర్భావం గురించి వివిధ కథనాలు కనబడతాయి. గాయత్రీ ఉపాసలో కూడా సరస్వతీదేవి ప్రస్తావన కనబడుతుంది. ''సరస్వతీ నమస్తుభ్యం వరదే కామరూపిణి, విద్యారంభం కరిష్యామి.....'' అంటూ విద్యాభ్యాసం ప్రారంభిస్తారు. అగ్నికార్యక్రమాలలో కూడా సరస్వతీదేవి ప్రార్థన కనిపిస్తుంది. ఈ విధంగా సరస్వతీదేవి ప్రస్తావన అన్ని జ్ఞాన సముపార్జన కార్యక్రమాలలో, దేవతాపూజా విధానాలలో కనిపిస్తుంది.

ఎవరైనా సరే, తమకుగాని, తమ హితులు, సన్నిహితులు, పుత్రులు, బంధుమిత్రులకు పాండిత్యం లభించాలన్నా, కోరిన కోరికలు నెరవేరాలన్నా, ఉన్నత విద్యాప్రాప్తి, ఉన్నతోద్యోగం, పదోన్నతి లభించాలన్నా వసంత పంచమి నాటి ఉదయమే స్నానాదికాలు ముగించుకుని, గణపతిని పూజించి, కలశంలో దేవిని ఆవాహన చేయాలి.

సరస్వతీదేవికి తెలుపు రంగు ప్రీతికరం కాబట్టి ఆమె ప్రతిమ లేదా చిత్రపటాన్ని తెల్లని పూలు, తెల్లని పట్టువస్త్రంతో అలంకరించి, పెరుగు, వెన్న, వరిపేలాలు, తెల్లనువ్వులతో చేసిన లడ్లు, చెరుకురసం, బెల్లం, తేనె, పాలకోవా, చక్కెర, కొబ్బరికాయ, రేగుపళ్లు వంటి వాటిని నివేదిస్తే సరస్వతీదేవి ప్రసన్నురాలై కోరిన కోరికలు తీరుస్తుందని శాస్త్రోక్తి.

లేదంటే ఎవరైనా పేద విద్యార్థులను చదివించే బాధ్యతను హృదయపూర్వకంగా తీసుకోవడం లేదా శక్తి కొలది ఎవరైనా పేద విద్యార్థులకు పుస్తకాలను కొనివ్వడం లేదా పండితులు, గురువులకు గ్రంథాలను బహూకరించడం.

(23, శుక్రవారం శ్రీపంచమి)

లోక రక్షామణీ... దైవ చింతామణీ...

లోక బాంధవుడు, గ్రహాలకు అధిపతి, ప్రత్యక్షనారాయణుడైన సూర్యభగవానుని జన్మతిథి మాఘశుద్ధ సప్తమి. దీనికే రథసప్తమి అని పేరు. రథసప్తమినాటి బ్రాహ్మీ ముహూర్తంలో ఆకాశంలోని తారకలన్నీ రథాకారం దాల్చి, సూర్యరథాన్ని తలపింపచేస్తాయని ప్రతీతి. ఈవేళ్టి నుంచి సూర్యునికి భూమి చేరువ కావడం ప్రారంభమవుతుంది. అంటే భానుడి కిరణాలు భూమికి పుష్కలంగా అందడం ఆరంభమవుతుంది. సర్వదేవమయుడైన ఆదిత్యుని ఆరాధించడం వల్ల తేజస్సు, ఐశ్వర్యం, ఆరోగ్యం సమృద్ధిగా లభిస్తాయి.

సూర్యారాధన వల్ల విజ్ఞానం, ఉత్తమ గుణాలు, వర్చస్సు, బలం, ఆయుస్సు, ధనం, సత్సంతానం కలగడంతోబాటు పాపనాశం, వాత, పిత్త, క్షయ, కుష్ఠు వంటి వ్యాధుల నుంచి విముక్తి కలుగుతుందని వేదోక్తి. జిల్లేడు, రేగి, చిక్కుడు చెట్ల ఆకులను ఏడేడు చొప్పున తలపై ఉంచుకొని సూర్యోదయానికి ముందే సమంత్రకంగా తలస్నానం చేసి షోడశోపచారాలతో అర్చించి ఆయనకు ప్రియమైన గోధుమలతో చేసిన వంటకాన్ని కాని పాయసాన్ని నివేదించాలి.

నేత్రవ్యాధులు, శత్రుబాధలు, ఆరోగ్య సమస్యలు ఉన్నవారు శుచిగా ఉండి, నియమాలు పాటిస్తూ, మండలం రోజుల పాటు నిష్ఠగా ఆదిత్యహృదయాన్ని పారాయణ చేస్తే ఆయా బాధలు పటాపంచలవుతాయని ప్రతీతి.

రథసప్తమి సూర్యగ్రహణంతో సమానమైనది. అందువల్ల గురువు నుంచి మంత్రదీక్ష తీసుకోవడానికి, నోములు పట్టడానికి అనుకూలమైన రోజు. ఉపదేశం ఉన్న మంత్రాలను జపం చేయడం సత్ఫలితాలను ప్రాప్తింప చేస్తుంది.

హైదరాబాద్ భువనగిరిలోగల శ్రీ స్వర్ణగిరి వేంకటేశ్వర స్వామి ఆలయంలోనూ, శ్రీకాకుళం జిల్లా అరసవిల్లి, కోణార్క సూర్యదేవాలయం తదితర సూర్యక్షేత్రాలలో ఈ వేళ విశేషపూజలు జరుగుతాయి. అంతే కాదు, తిరుమల శ్రీవేంకటేశ్వరుని ఆలయంలో రథసప్తమి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు జరుపుతారు. కొందరికి ఈవేళ రథసప్తమీ వ్రతం చేయడం ఆనవాయితీ.

(25, ఆదివారం రథసప్తమి)



కారణజన్ముడు కైవల్యాన్ని చేరిన రోజు భీష్మాష్టమి

మహాభారతంలో శంతన మహారాజు పుత్రుడు భీష్ముడు. పూర్వ నామం 'దేవవ్రతుడు' భారతంలో ఒక ప్రధానమైన, శక్తివంతమైన పాత్ర భీష్ముడిది. సత్యవర్తనుడిగా, పరాక్రముడిగా భీష్ముని పాత్ర చెప్పుకోదగినది. ఆయన అసలు పేరు దేవవ్రతుడు. ఆయన కారణజన్ముడు. విష్ణు సహస్ర నామాలను మానవాళికి అందించినవాడు. భీష్మగీతను రచియించినవాడు, రాజధర్మాలను బోధించిన భీష్ముడు పరమ పదాన్ని చేరిన రోజు భీష్మాష్టమి..

స్వచ్ఛంద మరణమనే వరంతో ఉత్తరాయణ పుణ్యకాలంలో మాఘమాస శుక్ల అష్టమినాడు కన్నుమూసి తాను పరంధాముని చేరుకున్నందుకు ప్రతీకగా తాను మరణించిన తిథిన తన పేరు శాశ్వతంగా భువిపై నిలిచిపోయేలా రథ సప్తమి తరువాత వచ్చే అష్టమి తిథినే భీష్మ అష్టమిగా పిలుస్తారు. ఎందుకంటే భీష్ముడు అంపశయ్య మీద ప్రాణత్యాగం చేసిన రోజు ఇదే కనుక, ఆ భీష్మ పితామహుని తలుచుకుంటూ మనిషిగా పుట్టిన ప్రతి వారు నీటిని తర్పణగా విడువమని చెప్పింది శాస్త్రం తల్లిదండ్రులు ఉన్న వారైనా సరే తర్పణ విడువడమే కర్తవ్యం.

సంతానం లేనివారు భీష్ముడిని తలచుకుని చిత్తశుద్ధితో ఆయనకు భీష్మాష్టమి నాడు తర్పణం చేసినట్లయితే సంతానం కలగకుండా వారు చేసిన పాపాలన్నీ నాశనమై, సంతానం కలిగేందుకు మార్గం సుగమం అవుతుందని పెద్దలు చెబుతారు.

(26, సోమవారం భీష్మాష్టమి)

● ఇస్లాం వెలుగు

అనాథల సొమ్మును వారికే ఇవ్వండి!

అనాథల సొమ్మును వారికి తిరిగి అప్పజెప్పండి మంచి సొమ్మును చెడు సొమ్ముతో మార్చుకోకండి వారి సొమ్మును మీ సొమ్ముతో పాటు కలుపుకొని తినకండి ఇది మహాపాతకం

(దివ్య ఖుర్‌ఆన్:4: 2)

ఆ కాలంలోని అనాథలను సంరక్షించే సంరక్షకుల గురించి చెబుతున్న మాట. ఒక వ్యక్తి చనిపోతూ తన వారిలోని మరొక వ్యక్తిని తన పిల్లలను సంరక్షించమని తన ఆస్తిని అతనికి అప్పజెప్పి వెళ్ళిపోతే ఏం చేయాలంటే... ఆ సంరక్షకుడు వారు పెరిగి పెద్దవారైనాక వయోజనులు అయ్యేదాకా వారి సొమ్మును కాపాడాలి. మరొక చోట ఖుర్‌ఆన్: మీరు గనుక లేమికి గురి అయి ఉంటే వారి సొమ్ములో నుండి మీ ఖర్చుల నిమిత్తం తీసుకోవచ్చు అని ఖుర్‌ఆన్ చెబుతున్నది. బాల్యావస్థలో ఉన్నంతవరకు వాళ్ల సొమ్మును వాళ్ళ ప్రయోజనార్థం ఖర్చు పెట్టండి. వారు పెద్దవారైనప్పుడు వారి హక్కులను వారికి తిరిగి అప్ప జెప్పండి అని ఇక్కడ చెప్పబడుతున్నది. మంచి సొమ్మును చెడు సొమ్ముతో మార్చుకోకండి అంటే ధర్మసమ్మతమైన (హలాల్) సంపాదనకు బదులుగా అధర్మ సంపాదన (హరామ్) కు పాల్పడకండి. మరొక భావం ఏమిటంటే అనాథల మంచి సొత్తు స్థానంలోనే మీ చెడ్డ సొత్తును మార్చి పెట్టకండి.

- మొహమ్మద్ అబ్దుల్ రషీద్

● నిర్మల వాణి

ఏకాదశ రుద్ర శక్తులు

శ్రీ విష్ణువు దశావతారాలలో కల్కి అవతారం ఆఖరిది అని, అదెంతో మహత్ పూర్వకమైనదని, సదాశివుని పదకొండు వినాశకర రుద్ర శక్తులతో ఆ కల్కి అవతారం త్వరలోనే రాబోతున్నదని, ఆ అవతారమే దుష్టశక్తులను, దైవ వ్యతిరేక కార్యాలు చేసేవారందరినీ సంహరిస్తుందని ప్రాచీన పురాణ గ్రంథాలలో, ప్రవక్తలందరి ద్వారా కూడా ముందుగానే వివరించడం జరిగింది.

శ్రీ మాతాజీ నిర్మలాదేవి

అప్పుడిక భగవంతుని సందేశాలు, హిత బోధలు, భగవద్గీత లాగా ఉండవు. ఎవరెంత గగ్గోలు పెట్టినా ఆయన వినే పనిలేదు. దుష్టులను, దైవానికి వ్యతిరేకంగా ప్రవర్తించే వారిని, ఆదిశక్తి సృష్టించిన దానిని నాశన పరిచేవారిని ఏమాత్రం ఆయన ఉపేక్షించడు. కల్కి తెల్లని గుర్రం వాహనంగా చేసుకుని, చేతిలో ఖడ్గం ధరించి అలాంటి వినాశకర శక్తులను నాశనం చేసుకుంటూ పోతాడు.

భౌతిక స్థాయిలో ఈ ఏకాదశ రుద్ర శక్తులు మన అంతర్గత సూక్ష్మ శరీర నాడీ వ్యవస్థలో నుదుటి మధ్య భాగాన ఉన్న ఆజ్ఞా చక్రం పైభాగాన స్థిర పడి ఉంటాయి.

సృష్టి పరిణామ క్రమంలో మానవుని నుదుటి భాగం అంత సులువుగా సృష్టింపబడలేదు. అది ఎంతో ప్రత్యేకమైన సుదీర్ఘమైన ఆధ్యాత్మిక ప్రక్రియ ద్వారా జరిగింది. అందులో ఎంతో లోతైన భావన ఉంది.

వాస్తవానికి ఏకాదశ రుద్ర తత్వం భవసాగరంలో ఆవిర్భవించింది. ఎందుచేతనంటే ఋషులు తమ ధ్యానం ద్వారా భ్రమ, లేక భ్రాంతి అనే సాగరాన్ని దాటడానికి ప్రయత్నించినప్పుడు ఆ ప్రయత్నంలో వారు దుష్టశక్తులచే హింసింపబడే వారు. కష్టాలపాలయ్యేవారు. వీరికి ఆ దుష్టశక్తులు ప్రతిబంధకాలు కలిగించేవి. అలాగే ఈనాటి మానవులు తమ కార్యాచరణ సిద్ధిలో విఫలమయినప్పుడు ఈ దుష్టశక్తుల ప్రభావాల బారిన పడిన అటువంటి వారు, తమకంటే ఇతరులు గొప్పగా ఉన్నారని భావిస్తారు. అంతేకాక మిగతావారితో పోల్చుకుంటే వారితో తాము ఏమాత్రం సరితూగలేకపోతున్నామనే వ్యథ, అసూయ, ఒక్కొక్కసారి కోపోద్రేకం వలన నిగ్రహాన్ని కోల్పోయి, వారిలో ఒక ప్రతినాయక తరహా వ్యక్తిత్వం పెరిగి పెద్దదై, భవసాగరంలో అది ఒక భగవత్ వ్యతిరేక శక్తిగా తయారవుతుంది.

ఆ విధంగా వాస్తవానికి భవసాగరంలో ఈ ప్రతినాయక స్వభావం రూపుదాల్చుకుంటుంది.

మనం ఈ ఏకాదశ రుద్ర శక్తులను గుర్తించకపోవడం, వాటిని గౌరవించకపోవడం వలన, మనలో అహంకారం మితిమీరినప్పుడు ఏకాదశ రుద్ర సమస్యలు ఏర్పడతాయి.

మనం తమకు తాము సద్గురువులమని చెప్పుకునే కులగురువులు, మోసపు గురువుల పాదాలకు నమస్కరించడం వలన, లేక వారి బోధనలకు ఆకర్షితులవడం వలన ఈ శక్తులు ప్రకోపిస్తాయి.

- డా. రాకేశ్
(పరమపూజ్య మాతాజీ శ్రీ నిర్మలాదేవి ప్రవచనాలు, రచనల ఆధారంగా)

● మంచి మాటలు

ఒక మనిషికి ఎంత విజ్ఞానం ఉన్నదనేది ముఖ్యం కాదు. తన విజ్ఞానం అతడు ఎలా ఉపయోగించుకుంటున్నాడు అన్నది ముఖ్యం!

అర్థం చేసుకునే వాళ్లకు వివరించాల్సిన అవసరం లేదు. అన్నిటినీ విమర్శించే వాళ్ళను పట్టించుకోవాల్సిన అవసరం లేదు.

నిజాయితీ లేకపోవడం అబద్ధాలు చెప్పడం మోసాలు చేయడం వీటన్నింటిని కాలం ఎప్పటికైనా గుర్తించి వాటి ముసుగు తొలగిస్తుంది...

● కథానీతి

జ్ఞాన బోధ

గురుకులంలో విద్యాభ్యాసం చేస్తున్న దేవవర్మ అనే విద్యార్థికి ఎప్పటి నుంచో ఒక సందేహం మదిలో నిలిచి పోయింది. తమ గురుకులానికి వచ్చి బోధించి వెళ్ళే అనేకమంది మునులను అడిగి తన మదిలో దాగి ఉన్న ప్రశ్నకు సమాధానం తెలుసుకోవాలని అనుకున్నాడు. కానీ అనేక కారణాల వల్ల ఆ సందేహం ఇప్పటివరకు తీరలేదు. ఒక రోజు తమ గురుకులానికి ఒక పెద్ద గురువు గారు వచ్చారు. ఆయన అక్కడి విద్యార్థులకు అనేక శాస్త్ర, తర్క సంబంధ విషయాలను విపులంగా చెప్పి ఏమైనా సందేహాలు ఉంటే అడగమన్నారు.



ఈసారి ధైర్యం తెచ్చుకున్న దేవవర్మ తన సందేహానికి ఎలాగైనా సరే సమాధానం అందుకోవాలని తన ఆసనం నుంచి లేచి మునివర్యులకు నమస్కరించాడు. అతన్ని చిరునవ్వుతో చూసిన గురువుగారు సందేహమేమిటో తన ముందుంచమన్నారు.

'అయ్యా, మనం దైవాన్ని చూడటం సాధ్యమేనా?'అన్నాడు అతను. అతని ప్రశ్న పూర్తి కాగానే ఫక్కున నవ్వారు మిగిలిన విద్యార్థులు.

'మీరంతా ఎందుకు నవ్వుతున్నారు ?' అని అడిగారు గురువు.

ఎందుకంటే దైవాన్ని మానవ నేత్రాలతో చూడటం సాధ్యం కాదు కదా గురువు గారూ'' చెప్పాడు ఒక పిల్లవాడు ధైర్యంగా, అందరూ అతని సమాధానం వింటుండగానే 'విద్యార్థులకు దేవుడిని దర్శించడం కుదరదు... అందుకు ఇంకా కాలం పడుతుంది' అన్నాడు అతనే.

అందుకు గురువర్యులు నవ్వి, 'ఈ ప్రశ్నకు సమాధానం కోసం కొంత సమయం పడుతుంది. అంతవరకు ఎందుకు? ఏమిటి? అని ఎదురు ప్రశ్నించకుండా నేను చెప్పినట్టు చేస్తావా?' అన్నారు.

'అలాగేనంటూ తల పంకించాడు ఇందాక సమాధానం చెప్పిన విద్యార్థి.

వెంటనే గురువు అతడిని కటిక చీకటి గదిలోకి పంపించాడు. 'ఈ గది సకల సౌకర్యాలతో నిండి ఉంది. నువ్వు ఇక్కడ విలాసవంతమైన జీవనం గడపడానికి కావలసిన అన్ని వసతులు ఉన్నాయి. నువ్వు ఇక్కడ నేను చెప్పినన్ని రోజులు ఉండాలి. అప్పుడు దేవవర్మ అడిగిన ప్రశ్నకు నీ నుండి సరైన సమాధానం లభిస్తుంది' అన్నారు.

'అయ్యా, ఇక్కడ చాలా చీకటిగా ఉంది. నాకు చాలా భయంగా ఉంది. నన్ను ఇక్కడ ఎలా ఉండమంటారు' అన్నాడు.

'భయపడకు అని అభయమిచ్చి, నువ్వు నేను చెప్పినట్టు చేయి అన్నీ నీకే తెలుస్తాయి' అని వెళ్లిపోయారు వారు.

మొదటిరోజు గదిలో ఏమీ కనపడక కనీసం మంచి నీరు కూడా తాగలేదు. రెండో రోజు కాస్త ప్రయత్నించి తిండి, నీరు సంపాదించాడు. మూడోరోజు దిక్కులను గుర్తు పెట్టుకొని తన దినచర్య తాను సాగించాడు. ఇలా ఓ వారానికి అతనికి ఎటువంటి కష్టం కనపడలేదు.

తిరిగి ఒక వారం తరువాత వచ్చారు మునివర్యులు. విద్యార్థులను సమావేశ పరచి ఆ విద్యార్థిని బయటకు పిలిచి నీ అనుభవాలను పంచుకోమన్నారు వారు.

'మొదట నాకు చాలా కష్టం అనిపించింది. రాను రాను ఎలాగైనా ఆహారం, అవసరాలు తీర్చుకోవాలని చీకటిలో సాధన చేసి కావలసినవి ఏ మూలన ఉన్నాయో గుర్తుపెట్టుకున్నాను. రాను రాను నాకు అవి వెలుగులో ఉన్న వస్తువులను గుర్తించినంత సులభంగా అందుబాటులోకి వచ్చాయి' అన్నాడు. 'అందరూ సావధానంగా విన్నారా? మొదట చీకటిలో తన కంటికి ఏది కనపడదు అన్న ఇతను కొన్ని గంటలు సాధన చేసి దానిని సాధ్యం చేసుకున్నాడు. అలాగే నిరంతరం భగవంతునిపై మనసు లగ్నం చేసి సాధన చేస్తే వారు తప్పక దర్శనం ఇస్తారు' అన్నారు గురువు. ఆ మాటలు అక్కడున్న అందరి విద్యార్థుల మనసుల్లోకి వెళ్ళి వారు చదువుల్లో, ఆటల్లో, నిజజీవితంలో ఈ సూత్రాన్ని అన్వయించుకున్నారు.

- సింగంపల్లి శేష సాయికుమార్

● సువార్త

అంతరార్థ పరమార్థం

ఆత్మ స్వరూపియైన దేవుని ఉన్నతాలోచనలు, గుణ లక్షణాలు, స్వభావాలు ఈ లోకానికి వైవిధ్యంగా, భిన్నంగా ఉంటాయి.

ఒక్క మాటలో సూటిగా చెప్పాలంటే ఈ లోకానికి విరుద్ధంగా ఉంటుంటాయి. లోకరీతిలో, లోకపద్ధతులలో అర్థం చేసుకుంటూ ఆయనను అధ్యయనం చేయడం కుదరని పని. శరీరం అనేది దిగువన అనగా కిందన ఉండే భూలోకాన్ని సూచిస్తుంటే, ఆత్మ అనేది పైన ఉన్న పరలోకాన్ని సూచిస్తుంది. ఆత్మ శరీరానికి, శరీరం ఆత్మకు పరస్పరం ఒకదానికొకటి విరుద్ధంగా వ్యతిరేకంగా పని చేస్తుంటాయి. ఈ దిగువ వచనం దాన్ని తేటపరుస్తుంది. శరీరానుసారమైన మనస్సు మరణం. ఆత్మానుసారమైన మనస్సు జీవం, సమాధానం. ఇట్టి శరీరసంబంధ మనస్సు దేవునికి విరోధము అంటుంది గ్రంథము (రోమా 8: 6,7). దేవుని అంతరంగ ఆలోచన, మనస్సు ఏమంటే, ప్రతి ఒక్కరూ శరీరంతో ఉన్ననూ, ఈ లోకంలో జీవిస్తూ ఉన్ననూ ఆత్మానుసారంగానే నడుచుకుంటూ ఆత్మ మనస్సునే తప్పక కలిగి ఉండి తీరాలి అనునదే. ఆత్మనుసారంగా నడుచుకోవడం అంటే దేవున్ని అనుసరించి నడుచుకోవడమే. ఆత్మచేత నడిపించబడడం అన్న అర్థం ఇదే. ఇలాంటప్పుడే దేవునితో సత్సంబంధాలు మెరుగ్గా ఏర్పడి వారు దేవుని పిల్లలుగా గుర్తించబడతారు.

ఎవరికి అందనంతగా దేవుని అంతరంగం ఇలా ఉన్నతంగా వైవిధ్యంగా ఉంటుంది. 'నా తలంపులు మీ తలంపుల వంటివి కావు. మీ త్రోవలు నా త్రోవల వంటివి కావు. ఇదే యెహోవా వాక్కు. ఆకాశములు భూమికిపైన ఎంత ఎత్తుగా ఉన్నావో మీ మార్గముల కంటె నా మార్గములు మీ తలంపుల కంటె నా తలంపులు అంత ఎత్తుగా ఉన్నవి' (యెషయా 55:8,9).

దేవుని స్వభావాన్ని బాగా ఎరిగినవాడైన క్రీస్తు ఈ భూమి మీద శరీరధారిగా ఉంటూ దేవున్ని మహిమపరచిన విధానం అద్భుతమనే చెప్పాలి. ఏనాడూ ఆయన స్వకీయ మహిమను వెదకలేదు. నన్ను మహిమపరిస్తే దేవుడే మహిమపరచాలి తప్ప నన్ను నేను ఏనాడూ మహిమపరచుకోకూడదు. అలాగే ఈ లోక మహిమ నేను పొందకూడదు అన్నదే దేవున్ని మెప్పించే క్రీస్తు మనస్సు (మత్త 4:8–11). ఈ మనస్సు చేసిన ఘన కార్యాలు, సాధించిన విజయాలు అనేకం.

దేవుని సంతోషపెట్టే మనస్సు ఇది. దేవుని గెలిపించే మనస్సు ఇది. శరీరాశ, నేత్రాశ, జీవపు డంబము అనబడే వీటి విషయంలో సాతాను మీద క్రీస్తు గెలిచిన విధానం ఎల్లరకు ఆదర్శప్రాయం కూడనూ. ఈ లోకపు గుర్తింపు, గౌరవాలు, కీర్తికాంక్ష స్వకీయ మహిమనే సూచిస్తాయి. అవసరమైతే దేవుని మహిమను దొంగిలించేలా ఆ దిశలో కూడా అవి నడిపిస్తాయి. బలవంతంగా తనను రాజుగా చేయుటకు జన సమూహం రావడంతో వారిని వారి ఆలోచనలను సున్నితంగా తిరస్కరించిన యేసు ఆ యెరూషలేము మనుష్యులతో కాక దేవున్ని బట్టి దేవుని చేత రాజై మహిమపరచబడడం గమనించదగ్గది (యోహాను 6:15, అపొ.కా. 2:36).

నేను మనుష్యుల మెప్పు కోరువాడను కాను అంటూనే యేసు 'మనుష్యులలో ఘనముగా ఎంచబడునది దేవుని దృష్టికి అసహ్యము' అంటూ తేల్చిచెప్పడం వెనుక గొప్ప పరమార్థం ఉంది. నేను దేవుని దృష్టికే ఘనంగా ఎంచబడాలి తప్ప ఈ లోకం దృష్టికి, ఈ మనుష్యుల దృష్టికి కానేకాదు అన్నదే యేసు అసాధారణ బోధ. ఇది ఆ రోజులలోనే కాక ఈ రోజులలో కూడా గొప్ప సంచలనమే.

లోకాన్నిబట్టి లోక జ్ఞానమంతా ఎరిగి కాకుండా, దేవుడే తగిన కాలాన హెచ్చించుటకు దేవుని అంతరంగాన్ని లోతుగా ఎరిగినవారమై ఆ ఆత్మ దేవున్ని అనుసరించి హుందాగా నడుచుకోక తప్పదు అనునదే ఆయన బోధలోని గొప్పదైన అంతరార్థ పరమార్థం. దేవుడే ఒకరిని తనమహిమతో మహిమ పరచి ఘనపరచి హెచ్చిస్తే అధికారికంగా నియమిస్తే ఆ అధికారిక నియామకానికి మనం ఎప్పుడూ తలవంచబద్ధులము. క్రీస్తుది అట్టి అత్యున్నత స్థాయి హోదా అని చెప్పక తప్పదు. దేవుని పక్షాన ఏలే రాజులకు రాజుగా ప్రభువులకు ప్రభువుగా ఆయన నియమించబడ్డాడు.

- జేతమ్

బిజినెస్ రీల్

వింగ్స్ ఇండియాతో వయాశాట్ భాగస్వామ్యం

న్యూఢిల్లీ: త్వరలో జరగబోయే వింగ్స్ ఇండియా 2026 కార్యక్రమంలో కార్పొరేట్ పార్ట్నర్‌గా పాల్గొనున్నట్లు గ్లోబల్ శాటిలైట్ కమ్యూనికేషన్స్ సంస్థ వయాశాట్ వెల్లడించింది. గ్లోబల్ సీఈవోల ఫోరమ్‌లతో పాటు అడ్వాన్స్‌డ్ ఎయిర్ మొబిలిటీ తదితర రౌండ్‌టేబుల్ సమావేశాల్లో పాలుపంచుకోనున్నట్లు వివరించింది. భారత్‌లో ఇన్‌ఫ్లయిట్ కనెక్టివిటీకి గణనీయంగా అవకాశాలు ఉన్నాయని వయాశాట్ ఇండియా ఎండీ గౌతమ్ శర్మ తెలిపారు. ఈ నేపథ్యంలో తమ అధునాతన ఐఎఫ్‌సీ సామర్థ్యాలతో దేశీ ఏవియేషన్ లక్ష్యాల సాకారానికి, ప్యాసింజర్లకు మరింత మెరుగైన అనుభూతిని అందించేందుకు విమానయాన సంస్థలు, తయారీ సంస్థలు, విధానకర్తలతో కలిసి పని చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఎస్‌బీఐ జనరల్ నుంచి హెల్త్ ఆల్ఫా

న్యూఢిల్లీ: ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ 'ఎస్‌బీఐజీ హెల్త్ ఆల్ఫా' పేరుతో హెల్త్ ఇన్సూరెన్స్ పరిష్కార్నాన్ని ఆవిష్కరించింది. కస్టమర్ల ఆరోగ్య సంరక్షణ అవసరాలకు అనుగుణంగా హెల్త్‌ప్లాన్‌ను ఎంపిక చేసుకోవచ్చని ప్రకటించింది. ఎన్నో రకాల ఆప్షనల్ (ఐచ్ఛిక) ప్రయోజనాలతో తీసుకోవచ్చని తెలిపింది. మెరుగైన క్యుములేటివ్ బోనస్, సమ్ ఇన్సూర్డ్ (బీమా రక్షణ) ఆప్షన్లలో సౌలభ్యం, ఆరోగ్య సంరక్షణ ప్రయోజనాలతో అనుసంధానం, నేటి జీవనశైలి అవసరాలకు అనుగుణంగా ప్రత్యేకమైన కవరేజీని హెల్త్ ఆల్ఫా అందిస్తుందని వెల్లడించింది. ఇందులో 50కు పైగా కవరేజీ ఆప్షన్లు ఉన్నట్టు, జిమ్, క్రీడా గాయాలు, ఫిట్‌నెస్ సంబంధిత గాయాలకు ఓపీడీ కవరేజీ ప్రయోజనం ఉన్నట్టు తెలిపింది. జీవితాంతం ఒకే తరహా ప్రయోజనాలతో కాకుండా, వివిధ స్థాయిల్లోని అవసరాలకు అనుగుణంగా (వివాహానంతరం ప్రసవ సంబంధిత, పిల్లల ఆరోగ్య సంబంధిత, వృద్ధాప్యంలో అదనపు కవరేజీ తదితర) ఎంపిక చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్టు ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ పేర్కొంది. అదనపు యాడాన్‌లను తీసుకుని, అవసరం లేని వాటిని ఆప్ట్ అవుట్ చేసుకునేందుకు సైతం అవకాశం ఉంటుందని తెలిపింది.

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

22-1-2026

విశాఖ	475-00
చిత్తూరు	523-00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	475-00
విజయవాడ	500-00
రిటైల్ ధర (డజను)	75.00
హైదరాబాద్	470-00
వరంగల్	472-00
రిటైల్ ధర	5.30

నిఫ్టీ 50

టాప్ 5 గెయినర్స్ (రూపాయల్లో)

Symbol	LTP	(%)Change
ETERNAL	282.8	4.9
INDIGO	4,857.00	1.4
MAXHEALTH	1,006.00	1.32
HINDALCO	940	1.28
JSWSTEEL	1,174.80	1.28

నిఫ్టీ 50

టాప్ 5 లూజర్స్ (రూపాయల్లో)

Symbol	LTP	(%)Change
ICICIBANK	1,346.90	-2.1
TRENT	3,760.10	-1.98
TATACONSUM	1,165.00	-1.69
BEL	403.2	-1.5
HDFCLIFE	723	-1.24

స్టాక్ మార్కెట్ డేటా

	టర్నోవర్ (రూ. కోట్లలో)
బీఎస్ఈ	9,489
ఎన్ఎస్ఈ	1,34,136
ఎన్ఎస్ఈ(డెరివేటివ్స్)	4,56,036
ఎఫ్ఐఐ	- 1,788
డీఐఐ	+ 4,520

ముడిచమురు... (బ్యారల్)

	రాత్రి 11.30కు		క్రితం ముగింపు
నైమెక్స్ లైట్ స్వీట్	60.39	$	60.36
బ్రెంట్	64.92	$	64.99

భవిష్యత్తుపై ఆశావాదం

- సానుకూల ఆర్థిక పరిస్థితులు
- వేగవంతమైన వృద్ధి కొనసాగుతుంది
- ఆర్‌బీఐ తాజా బులెటిన్ వెల్లడి

ముంబై: దేశ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుత పరిస్థితి రానున్న కాలానికి ఆశావాదాన్ని సూచిస్తోందని ఆర్‌బీఐ బులెటిన్ పేర్కొంది. పెరిగిపోయిన భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, విధానపరమైన అనిశ్చితులు నెలకొన్నప్పటికీ.. ఇక ముందూ భారత్ వేగంగా వృద్ధి చెందే ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతుందని తెలిపింది. ''భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల మధ్య 2026 సంవత్సరం ఆరంభమైంది. వెనెజువెలాలో యూఎస్ జోక్యం చేసుకోవడం, మధ్య ప్రాచ్యంలో ఘర్షణలు పెరగడం, రష్యా-ఉక్రెయిన్ శాంతి ఒప్పందంపై అస్పష్టత నెలకొనడం, గ్రీన్‌లాండ్‌పై వివాదం ఇవన్నీ భౌగోళిక ఆర్థిక సమస్యలను, విధానపరమైన అనిశ్చితిని పెంచేవే. ఇలాంటి తరుణంలో ఆర్థిక మూలాలు బలంగా ఉండడం రానున్న కాలానికి ఆశాదాన్ని సూచిస్తున్నాయి. 2025-26 సంవత్సరం జీడీపీ వృద్ధి అంచనాలు ప్రపంచంలోనే వేగవంతమైన ఆర్థిక వ్యవస్థ స్థానాన్ని సూచిస్తున్నాయి''అని పేర్కొంది. అనిశ్చితుల మధ్య కూడా అంతర్జాతీయ వృద్ధి 2025లో స్థిరంగానే ఉన్నట్టు తెలిపింది.

డిమాండ్ బలంగా..

డిసెంబర్ నెలకు సంబంధించి ముఖ్యమైన సూచికలు డిమాండ్ బలంగా ఉన్నట్టు సూచిస్తున్నాయని, ఇది వృద్ధికి ప్రేరణనిస్తుందని ఆర్‌బీఐ బులెటిన్ పేర్కొంది. రిటైల్ ద్రవ్యోల్బణం డిసెంబర్‌లో కొంత పెరిగినప్పటికీ, ఆర్‌బీఐ కనిష్ట లక్ష్యానికి దిగువనే ఉన్నట్టు గుర్తు చేసింది. వాణిజ్య రంగానికి బ్యాంకులు, బ్యాంకింగేతర మార్గాల (కార్పొరేట్ బాండ్లు, ఎఫ్‌డీఐ తదితర) ద్వారా గడిచిన ఏడాది కాలంలో రుణ వితరణ పెరిగినట్టు తెలిపింది. ఏడాది క్రితం ఉన్న రూ.21.3 లక్షల కోట్ల నుంచి రూ.30.8 లక్షల కోట్లకు చేరినట్టు పేర్కొంది. ఎగుమతుల వైవిధ్యానికి, బలోపేతానికి గాను భారత్ గణనీయమైన కృషి చేసినట్టు పేర్కొంది. ప్రస్తుతం పలు దేశాలు, సమాఖ్యలతో (మొత్తం 50 దేశాలకు ప్రాతినిధ్యం వహించే) వాణిజ్య చర్చలు కొనసాగిస్తోందని గుర్తు చేసింది. న్యూజిలాండ్, ఒమన్‌తో చర్చలు ముగిసిపోగా, ఐరోపా సమాఖ్యతోనూ త్వరలో ముగింపునకు రానుండడం గమనార్హం. 2025లో జీఎస్‌టీ శ్లాబులను క్రమబద్ధీకరించడం, ఆదాయపన్ను మినహాయింపులు, కార్మిక చట్టాల్లో మార్పులు వంటివి వృద్ధి అవకాశాలను బలోపేతం చేస్తాయని ఆర్‌బీఐ బులెటిన్ అభిప్రాయపడింది.

రూపాయి క్షీణతకు ఎన్నో కారణాలు..

ఇక నుంచి ఆవిష్కరణలు – స్థిరత్వం, వినియోగదారుల రక్షణ మధ్య సమతుల్యంపై విధాపరమైన దృష్టి ఉండాలని ఆర్‌బీఐ బులెటిన్ సూచించింది. నియంత్రణలు, పర్యవేక్షణ పట్ల వివేకవంతమైన విధానం ఉత్పాదకత పెంపునకు, దీర్ఘకాల ఆర్థిక వృద్ధికి సాయపడుతుందని పేర్కొంది. తన ప్రధాన వాణిజ్య భాగస్వామ్య దేశాల కంటే భారత్‌లో ద్రవ్యోల్బణం తక్కువగా ఉండడం డిసెంబర్‌లో రూపాయి విలువ క్షీణతకు దారితీసినట్టు వివరించింది. అలాగే, భారత్-యూఎస్ మధ్య వాణిజ్య ఒప్పందంపై అనిశ్చితి నెలకొనడంతో విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడులు బయటకు వెళ్లిపోవడం కూడా రూపాయి క్షీణతకు కారణమైనట్టు తెలిపింది. రూపాయిలో ఆటుపోట్లున్నవి.. ఇతర ప్రధాన కరెన్సీలతో పోల్చితే తక్కువే ఉన్నట్టు పేర్కొంది. 2025 ఏప్రిల్-నవంబర్ మధ్య విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) అంతక్రితం ఏడాది ఇదే కాలంలోని ఎఫ్‌డీఐ కంటే అధికంగా ఉన్నట్టు వెల్లడించింది. నవంబర్‌లో నికర ఎఫ్‌డీఐ వరుసగా మూడో నెలలోనూ ప్రతికూలంగా ఉందని, స్వదేశాలకు పెద్ద మొత్తంలో నిధులు వెళ్లడమే కారణమని తెలిపింది.

టీసీఎస్, ఇన్ఫోసిస్.. తిరుగులేని బ్రాండ్లు

- అంతర్జాతీయంగా రెండు, మూడో స్థానాలు కైవసం
- బ్రాండ్ ఫైనాన్స్ 'ఐటీ సర్వీసెస్ 25 (2026)' నివేదిక

న్యూఢిల్లీ: భారత ఐటీ దిగ్గజాలైన టీసీఎస్, ఇన్ఫోసిస్ అంతర్జాతీయంగా అత్యంత విలువైన బ్రాండ్లుగా తమ ఆధిపత్యాన్ని కాపాడుకున్నాయి. బ్రాండ్ ఫైనాన్స్ తాజా నివేదిక 'ఐటీ సర్వీసెస్ 25 (2026)' నివేదికలో టీసీఎస్ అంతర్జాతీయంగా రెండో స్థానంలో నిలవగా, ఇన్ఫోసిస్ మూడో స్థానంలో ఉంది. ప్రపంచవ్యాప్తంగా టాప్-25 విలువైన ఐటీ బ్రాండ్లు ఇందులో చోటుచేసుకున్నాయి. అమెరికా, భారత్ చెరో ఎనిమిది ర్యాంకులతో ముందున్నాయి. యాక్సెంచర్ 42.3 బిలియన్ డాలర్లతో ప్రపంచంలో అత్యంత విలువైన ఐటీ సంస్థగా మొదటి స్థానంలో నిలిచింది. యాక్సెంచర్ మొదటి స్థానంలో నిలవడం ఇది వరుసగా ఎనిమిదో ఏడాది. టీసీఎస్ వరుసగా ఐదో ఏడాది ఈ జాబితాలో రెండో స్థానాన్ని కాపాడుకుంది. టీసీఎస్ విలువను 21.2 బిలియన్ డాలర్లుగా బ్రాండ్ ఫైనాన్స్ అంచనా వేసింది. ఇక 16.4 బిలియన్ డాలర్లతో మూడో అత్యంత విలువైన బ్రాండ్‌గా ఇన్ఫోసిస్ నిలిచింది. గత ఆరేళ్లుగా మూడో స్థానంలో ఉంటూ వస్తున్న ఇన్ఫోసిస్ విలువ ఏటా 15 శాతం చొప్పున పెరగడం గమనార్హం. హెచ్‌సీఎల్ టెక్, విప్రో టాప్-10లో చోటు దక్కించుకోగా.. టెక్ మహీంద్రా 12వ స్థానంలో ఉంది. అలాగే, ఎల్‌టీఐ మైండ్‌ట్రీ, పర్సిస్టెంట్ సిస్టమ్స్, హెక్సావేర్ టెక్నాలజీస్ సైతం ఈ జాబితాలో భారత్ నుంచి విలువైన బ్రాండ్లుగా నిలిచాయి.

టాప్ 10 కంపెనీలు

కంపెనీ	విలువ (బిలియన్ డాలర్లు)
యాక్సెంచర్	42.3
టీసీఎస్	21.2
ఇన్ఫోసిస్	16.4
ఐబీఎం కన్సల్టింగ్	11
ఎన్‌టీటీ డేటా	10.7
క్యాప్‌జెమినీ	10.5
కాగ్నిజెంట్	9.6
హెచ్‌సీఎల్ టెక్	9
విప్రో	6.3
సీజీఐ	4.3

సాగర్ సిమెంట్స్‌తో సో అండ్ రీప్ చారా జట్టు

హైదరాబాద్: క్లైమేట్ టెక్ కంపెనీ సో అండ్ రీప్ చారా తాజాగా సాగర్ సిమెంట్స్‌తో జట్టు కట్టింది. తెలంగాణ మట్టంపల్లిలోని సాగర్ సిమెంట్స్ ప్లాంటులో సమీకృత బయోచార్, గ్యాసిఫికేషన్ యూనిట్లను ఏర్పాటు చేయడం ద్వారా కర్బన ఉద్గారాల తగ్గింపు దిశగా 10 ఏళ్ల ఆఫ్‌టేక్ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ప్రక్రియలో భాగంగా ఉత్పత్తయ్యే సిన్‌గ్యాస్‌ని ప్రత్యామ్నాయ ఇంధనంగా సాగర్ సిమెంట్స్ ఉపయోగించుకోనుండగా, బయోచార్‌ని రైతులకు ఎరువుగా అందించనున్నారు. 2030 నాటికి ఉద్గారాలను నికరంగా సున్నా స్థాయికి తగ్గించుకోవాలన్న సాగర్ సిమెంట్ లక్ష్యానికి ఇది తోడ్పడనుంది. సో అండ్ రీప్ చారా సాంకేతికతతో కర్బన ఉద్గారాలను తగ్గించుకోవడంలో ఉపయోగపడే వినూత్న విధానాలకు తాము మద్దతుగా నిలుస్తున్నట్లు సాగర్ సిమెంట్స్ జేఎండీ ఎస్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. శక్తిని అధిక స్థాయిలో వినియోగించే పరిశ్రమల్లో క్లైమేట్-టెక్ ఆవిష్కరణలను సులభంగా అమలు చేయవచ్చనడానికి ఈ భాగస్వామ్యం నిదర్శనంగా నిలుస్తుందని సో అండ్ రీప్ చారా వ్యవస్థాపకుడు సూరజ్ తేజ చెప్పారు.

కోవసెంట్ నుంచి క్యామ్స్ ప్లాట్‌ఫాం

హైదరాబాద్: ఏజెంటిక్ ఏఐ సొల్యూషన్స్ అందించే కోవసెంట్ టెక్నాలజీస్ కొత్తగా ఏజెంట్ మేనేజ్‌మెంట్ స్వీట్ (క్యామ్స్)ని ప్రవేశపెట్టింది. సిస్టం డ్రిఫ్ట్‌లాంటి రిస్కులను అధిగమించి ఎంటర్‌ప్రైజ్ ఏజెంటిక్ ఏఐని పటిష్టంగా పర్యవేక్షించడానికి ఈ ప్లాట్‌ఫాం ఉపయోగపడుతుందని తెలిపింది. అజూర్, గూగుల్ వర్టెక్స్ లాంటి హైబ్రిడ్ క్లౌడ్స్‌ని ఇది సపోర్ట్ చేస్తుందని పేర్కొంది. ఏఐ స్ట్రాటెజీ కంపాస్, ఏజెంట్ ఏవల్ బెంచ్, ఏజెంట్ కాంటెక్స్ట్ కోర్‌లాంటి ఫీచర్లను కూడా ప్రవేశపెట్టనున్నట్లు సంస్థ సీఈవో శ్రీకాంత్ చక్కిలం తెలిపారు.

8 నెలల్లో 10 లక్షల ఇన్వెస్టర్లు

- 18 శాతం మొదటిసారి పెట్టుబడిదారులే
- జియో బ్లాక్‌రాక్ ఏఎంసీ ప్రకటన

న్యూఢిల్లీ: జియో బ్లాక్‌రాక్ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ (ఏఎంసీ) ఈ ఏడాది మేలో సేవలు ప్రారంభించగా, 10 లక్షల మంది ఇన్వెస్టర్లను సొంతం చేసుకున్నట్టు ప్రకటించింది. ఇందులో 18 శాతం తొలిసారి మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు పెట్టిన వారని సంస్థ ఎండీ, సీఈవో సిద్ స్వామినాథన్ వెల్లడించారు. ముఖ్యంగా 40 శాతం ఇన్వెస్టర్లు టాప్-30 పట్టణాలకు వెలుపలి ప్రాంతాల నుంచి ఉన్నట్టు చెప్పారు. పరిశ్రమ సగటు 28 శాతం కంటే ఎంతో ఎక్కువని పేర్కొన్నారు. టెక్నాలజీ అనుసరణ, ఇన్వెస్టర్లలో అవగాహనపై దృష్టి సారించడం మార్కెట్ విస్తరణకు దోహదం చేస్తున్నట్టు తెలిపారు. జియో బ్లాక్‌రాక్ ఏఎంసీ నిర్వహణలోని పెట్టుబడులు రూ.13,700 కోట్లకు చేరుకున్నట్టు చెప్పారు. ఇందులో ఈక్విటీ ఆస్తులు 30 శాతంగా ఉన్నట్టు తెలిపారు. స్పెషలైజ్డ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్ (సిఫ్), ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (ఈటీఎఫ్) ఆవిష్కరణతోపాటు, అంతర్జాతీయ పెట్టుబడి అవకాశాలను గిఫ్ట్‌సిటీ ద్వారా అందించనున్నట్టు చెప్పారు. సిఫ్ ప్రారంభానికి వీలుగా సెబీ నుంచి ఇటీవలే నిరభ్యంతర పత్రం అందుకున్నట్టు తెలిపారు. ఈ సంస్థ నుంచి జియోబ్లాక్‌రాక్ సెక్టార్ రొటేషన్ ఫండ్ ఎన్ఎఫ్‌వో ఈ నెల 27న ప్రారంభం కానుండడం గమనార్హం. రంగాల వారీ, ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా పెట్టుబడుల్లో మార్పులు చేస్తూ, అధిక రాబడులను ఇచ్చే విధంగా ఇది పనిచేస్తుంది.

విలువైన వెంచర్స్‌లో దేశీ ఎంట్రప్రెన్యూర్ల హవా

- అవెండస్ హెల్త్ హురున్ ఇండియా యూత్ సిరీస్ రిపోర్టు
- లిస్టులో అపోలో హాస్పిటల్స్ హర్షద్ రెడ్డి

ముంబై: విలువైన సంస్థలకు సారథ్యం వహిస్తున్న యువ ఎంట్రప్రెన్యూర్స్ సంఖ్యాపరంగా చైనాను భారత్ వెనక్కి నెట్టింది. ఆ కోవకి చెందిన ఔత్సాహిక వ్యాపారవేత్తలు భారత్‌లో 166 మంది ఉండగా చైనాలో 140 మంది ఉన్నట్లు అవెండస్ వెల్త్ హురున్ ఇండియా యూత్ సిరీస్ 2025 ఒక నివేదికలో తెలిపింది. 100 మిలియన్ డాలర్ల పైగా విలువ చేసే అంకురాలను స్థాపించిన 40 ఏళ్ల లోపు ఔత్సాహిక వ్యాపారవేత్తలను ఇందుకు పరిగణనలోకి తీసుకున్నారు. నివేదిక ప్రకారం 200 మిలియన్ డాలర్ల పైగా విలువ చేసే సంస్థలకు సారథ్యం వహిస్తున్న వారి సంఖ్య చైనాలో 54గా ఉండగా, భారత్‌లో 35గా ఉంది. ఇక 100 మిలియన్ డాలర్ల సంస్థలను స్థాపించిన లేదా 200 మిలియన్ డాలర్ల పైగా విలువ చేసే సంస్థలను నడిపిస్తున్న, 40 ఏళ్ల లోపు కొత్త తరం వ్యాపారవేత్తల సంఖ్య భారత్‌లో 201గా ఉండగా, చైనాలో 194గా ఉంది. ఈ జాబితాలో అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ ఎండీ కరణ్ అదానీ అగ్రస్థానంలో ఉండగా, అల్కెమీకి చెందిన నిఖిల్ విశ్వనాథన్ రెండో స్థానంలో, అపోలో హాస్పిటల్స్ డైరెక్టర్ హర్షద్ రెడ్డి మూడో స్థానంలో ఉన్నారు.

ఈ ఎంట్రప్రెన్యూర్లు సారథ్యం వహిస్తున్న సంస్థల మొత్తం విలువ రూ. 31 లక్షల కోట్లుగా (357 బిలియన్ డాలర్లు) ఉందని హురున్ పేర్కొంది. ఇది భారతదేశపు జీడీపీలో 11వ వంతు అని తెలిపింది. ఈ ఎంట్రప్రెన్యూర్ల నేతృత్వంలోని కంపెనీలలో మొత్తం 4.43 లక్షల మంది పని చేస్తున్నట్లు వివరించింది. అపోలో హాస్పిటల్స్‌లో అత్యధికంగా 42,497 మంది ఉద్యోగులు ఉన్నారు. ముప్పైల మధ్యలో ఉన్న చాలా మంది ఫిన్‌టెక్, సాస్ (సాఫ్ట్‌వేర్ యాజ్ ఎ సర్వీస్), హెల్త్‌కేర్, క్లీన్ ఎనర్జీ తదితర విభాగాల్లో తమ సంస్థలను అగ్రగాములుగా తీర్చిదిద్దుతున్నట్లు హురున్ ఇండియా ఫౌండర్ అనాస్ రెహ్మాన్ జునైద్ తెలిపారు.

క్యూ3 ఫలితాలు

ఎటర్నల్ లాభం హైజంప్

క్యూ3లో రూ. 102 కోట్లు, కొత్త సీఈవోగా అల్బీందర్

న్యూఢిల్లీ: ఫుడ్ డెలివరీ, క్విక్‌కామర్స్ రంగ సంస్థ ఎటర్నల్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025-26) మూడో త్రైమాసికంలో పటిష్ట ఫలితాలు సాధించింది. అక్టోబర్-డిసెంబర్(క్యూ3)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 73 శాతం జంప్‌చేసి రూ. 102 కోట్లను తాకింది. గతేడాది(2024-25) ఇదే కాలంలో కేవలం రూ. 59 కోట్లు ఆర్జించింది. ఎండీ, సీఈవో దీపిందర్ గోయల్ రాజీనామాను జొమాటో, బ్లింకిట్ బ్రాండ్ల కంపెనీ బోర్డు ఆమోదించింది. ఫిబ్రవరి 1నుంచి ఇది అమల్లోకిరానుండగా.. బ్లింకిట్ సీఈవో అల్బీందర్ సింగ్ ధిండ్సా ఇదే రోజు నుంచి ఎటర్నల్ సీఈవోగా బాధ్యతలు స్వీకరించనున్నారు. అంతేకాకుండా వైస్‌చైర్మన్, డైరెక్టర్‌గా ఐదేళ్ల కాలానికి దీపిందర్ గోయల్‌ను బోర్డు ఎంపిక చేసింది. వాటాదారుల అనుమతి తదుపరి గోయల్ కొత్త బాధ్యతలు చేపట్టనున్నారు. కాగా.. తాజా సమీక్షా కాలంలో మొత్తం ఆదాయం రూ.5,405 కోట్ల నుంచి రూ. 16,315 కోట్లకు దూసుకెళ్లింది. అయితే మొత్తం వ్యయాలు సైతం రూ. 5,533 కోట్ల నుంచి రూ. 16,493 కోట్లకు భారీగా పెరిగాయి. ఈ కాలంలో కొత్తగా 211 బ్లింకిట్ స్టోర్లను జత చేసుకున్నట్లు ఎటర్నల్ పేర్కొంది. 2025 డిసెంబర్31కల్లా వీటి సంఖ్య 2,027కు చేరినట్లు వెల్లడించింది. కొత్త ఆలోచనలతో అధిక రిస్క్ తీసుకోవడంతోపాటు.. ప్రయోగాలు చేసేందుకు ఎటర్నల్ సీఈవో బాధ్యతల నుంచి తప్పుకుంటున్నట్లు లేఖ ద్వారా వాటాదారులకు దీపిందర్ తెలియజేశారు.

ఫలితాల నేపథ్యంలో ఎటర్నల్ షేరు బీఎస్ఈలో 5 శాతం జంప్‌చేసి రూ. 283 వద్ద ముగిసింది.

టాటా కమ్యూనికేషన్స్ దూకుడు

క్యూ3 లాభం రూ. 365 కోట్లు

న్యూఢిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025-26) మూడో త్రైమాసికంలో టెలికం సర్వీసుల రంగ సంస్థ టాటా కమ్యూనికేషన్స్ ప్రోత్సాహకర ఫలితాలు సాధించింది. అక్టోబర్-డిసెంబర్(క్యూ3)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 55 శాతం జంప్‌చేసి రూ. 365 కోట్లను అధిగమించింది. ప్రధానంగా మార్జిన్లు పుంజుకోవడం ఇందుకు సహకరించింది. గతేడాది(2024-25) ఇదే కాలంలో రూ. 236 కోట్లు మాత్రమే ఆర్జించింది. మొత్తం ఆదాయం సైతం రూ. 5,798 కోట్ల నుంచి రూ. 6,189 కోట్లకు ఎగసింది. డేటా ఆధారిత వృద్ధిపై ప్రత్యేక దృష్టిపెట్టడంతో మార్జిన్లు మెరుగుపడగా.. మరోపక్క ఆర్డర్ బుక్ సైతం బలపడినట్లు కంపెనీ పేర్కొంది. లాభాల మార్జిన్లు 4.4 శాతం నుంచి 5.9 శాతానికి మెరుగుపడినట్లు వెల్లడించింది.

ఫలితాల నేపథ్యంలో కంపెనీ షేరు బీఎస్ఈలో 5.6 శాతం పతనమై రూ. 1,618 వద్ద ముగిసింది.

బీవోఐ లాభం ప్లస్

క్యూ3లో రూ. 2,705 కోట్లు

న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగ దిగ్గజం బ్యాంక్ ఆఫ్ ఇండియా(బీవోఐ) ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) మూడో త్రైమాసికంలో ఆసక్తికర ఫలితాలు సాధించింది. అక్టోబర్-డిసెంబర(క్యూ3)లో స్టాండెలోన్ నికర లాభం 8 శాతం ఎగసి రూ. 2,705 కోట్లను తాకింది. గతేడాది(2024-25) ఇదే కాలంలో రూ. 2,517 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం సైతం రూ. 19,957 కోట్ల నుంచి రూ. 21,205 కోట్లకు బలపడింది. స్థూల మొండిబకాయిలు 3.69 శాతం నుంచి 2.26 శాతానికి దిగివచ్చాయి.

ఫలితాల నేపథ్యంలో బీవోఐ షేరు బీఎస్ఈలో 1.3 శాతం నష్టంతో రూ. 158 వద్ద ముగిసింది.

జిందాల్ స్టెయిన్‌లెస్ లాభం జూమ్

రూ. 828 కోట్లు

ముంబై: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025-26) మూడో త్రైమాసికంలో మెటల్ రంగ సంస్థ జిందాల్ స్టెయిన్‌లెస్ పటిష్ట ఫలితాలు సాధించింది. అక్టోబర్-డిసెంబర్(క్యూ3)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 26 శాతం జంప్‌చేసి రూ. 828 కోట్లను తాకింది. అమ్మకాలు పుంజుకోవడం ఇందుకు సహకరించింది. మొత్తం ఆదాయం సైతం 6 శాతం బలపడి రూ. 10,518 కోట్లకు చేరింది. నిర్వహణ లాభం(ఇబిటా) 17 శాతం ఎగసి రూ. 1,408 కోట్లను తాకింది. వాటాదారులకు కంపెనీ బోర్డు షేరుకి రూ. 1 చొప్పున మధ్యంతర డివిడెండ్ ప్రకటించింది. ఇందుకు రికార్డ్ డేట్ ఈ నెల 29కాగా.. ఫిబ్రవరి 19కల్లా చెల్లించనుంది. ఆటోమోటివ్, ఆర్నమెంటల్ పైపులు, ట్యూబులు, రైల్వేలు, మెట్రో, వైట్ గూడ్స్ రంగాల నుంచి డిమాండ్ కనిపిస్తున్నట్లు కంపెనీ తెలియజేసింది.

ఫలితాల నేపథ్యంలో కంపెనీ షేరు బీఎస్ఈలో 1.2 శాతం నష్టంతో రూ. 750 వద్ద ముగిసింది.

ధనలక్ష్మీ బ్యాంక్ లాభం అప్

రూ. 24 కోట్లు

న్యూఢిల్లీ: ప్రయివేట్ రంగ సంస్థ ధనలక్ష్మీ బ్యాంక్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025-26) మూడో త్రైమాసికంలో ఆసక్తికర ఫలితాలు సాధించింది. అక్టోబర్-డిసెంబర్(క్యూ3)లో నికర లాభం 20 శాతం ఎగసి రూ. 24 కోట్లను తాకింది. గతేడాది(2024-25) ఇదే కాలంలో రూ. 20 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం సైతం రూ. 377 కోట్ల నుంచి రూ. 456 కోట్లకు బలపడింది. స్థూల మొండిబకాయిలు 3.53 శాతం నుంచి 2.36 శాతానికి దిగివచ్చాయి.

ఫలితాల నేపథ్యంలో బ్యాంక్ షేరు బీఎస్ఈలో 1.4 శాతం నష్టంతో రూ. 24.6 వద్ద ముగిసింది.

సైయెంట్ డీఎల్ఎం ఆదాయం రూ. 303 కోట్లు

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో సైయెంట్ డీఎల్ఎం రూ. 11.2 కోట్ల లాభం ప్రకటించింది. ఆదాయం రూ. 303.3 కోట్లుగా నమోదైంది. ఆర్థిక ఫలితాలపై నిర్దిష్ట వన్-టైమ్ వ్యయాలకు సంబంధించి ప్రతికూల ప్రభావం పడినట్లు సంస్థ తెలిపింది. సమీక్షా కాలంలో మెడికల్, ఏరోస్పేస్ తదితర విభాగాల్లో మొత్తం రూ. 387 కోట్ల విలువ చేసే ఆర్డర్లు లభించినట్లు పేర్కొంది.

కెనరా హెచ్ఎస్‌బీసీ లాభం డౌన్

రూ. 28 కోట్లు



న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగ దిగ్గజం కెనరా బ్యాంక్ ప్రమోట్ చేసిన కెనరా హెచ్ఎస్‌బీసీ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025-26) మూడో త్రైమాసికంలో నిరుత్సాహకర ఫలితాలు ప్రకటించింది. అక్టోబర్-డిసెంబర్(క్యూ3)లో నికర లాభం 6 శాతం క్షీణించి రూ. 28 కోట్లకు పరిమితమైంది. గతేడాది(2024-25) ఇదే కాలంలో రూ. 29 కోట్లు పైగా ఆర్జించింది. మొత్తం ఆదాయం మాత్రం రూ. 1,540 కోట్ల నుంచి రూ. 4,273 కోట్లకు జంప్‌చేసింది. నికర ప్రీమియం వసూళ్లు రూ. 2,005 కోట్ల నుంచి రూ. 2,867 కోట్లకు ఎగశాయి. 2025 అక్టోబర్‌లో కంపెనీ లిస్టయ్యాక రెండోసారి త్రైమాసిక ఫలితాలు విడుదల చేసింది.

ఫలితాల నేపథ్యంలో సంస్థ షేరు బీఎస్ఈలో 2 శాతం నష్టంతో రూ. 136 వద్ద ముగిసింది.

మేక్‌మైట్రిప్ లాభం అప్

5.14 కోట్ల డాలర్లు

న్యూఢిల్లీ: ఆన్‌లైన్ ట్రావెల్ సర్వీసుల నాస్‌డాక్ లిస్టెడ్ కంపెనీ మేక్‌మైట్రిప్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025-26) మూడో త్రైమాసికంలో పటిష్ట ఫలితాలు సాధించింది. అక్టోబర్-డిసెంబర్(క్యూ3)లో సర్దుబాట్ల తదుపరి నికర లాభం 14 శాతంపైగా ఎగసి 5.14 కోట్ల డాలర్లను తాకింది. గతేడాది(2024-25) ఇదే కాలంలో సర్దుబాట్ల తదుపరి రూ. 4.49 కోట్ల డాలర్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం సైతం 15 శాతం పుంజుకుని 29.57 కోట్ల డాలర్లకు చేరింది. గత క్యూ3లో 26.74 కోట్ల డాలర్ల టర్నోవర్ సాధించింది. ట్రాన్స్‌పోర్ట్‌తోపాటు.. ఎకామడేషన్ ఆప్షన్స్ కలిగిన పోర్ట్‌ఫోలియో ప్రభావంతో దేశీయంగా విమాన ప్రయాణ వృద్ధి మందగించినప్పటికీ పటిష్ట పనితీరు చూపగలిగినట్లు కంపెనీ సీఈవో రాజేష్ మాగో పేర్కొన్నారు. దేశీ ప్రయాణికులతో వాలెట్ షేరును విస్తరించుకోవడంపై దృష్టిపెట్టినట్లు తెలియజేశారు. ప్రస్తుత, కొత్త కస్టమర్లకు వైవిధ్య, సమీకృత సర్వీసులను ఆఫర్ చేయడం ద్వారా బిజినెస్‌ను పెంచుకుంటున్నట్లు వివరించారు.

శ్రమించి గెలిచిన శ్రీకాంత్

- 72 నిమిషాల్లో ప్రపంచ 24వ ర్యాంకర్ వతనాబెపై విజయం
- మూడో గేమ్‌లో మ్యాచ్ పాయింట్ కాచుకున్న భారత స్టార్
- తొలి రౌండ్‌లోనే ప్రణయ్, ఆయుశ్, కిరణ్ జార్జి అవుట్

శ్రీకాంత్

జకార్తా: ఇండోనేసియా మాస్టర్స్ వరల్డ్ టూర్ సూపర్-500 బ్యాడ్మింటన్ టోర్నీ పురుషుల సింగిల్స్ విభాగంలో భారత షట్లర్లకు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. ప్రపంచ మాజీ నంబర్‌వన్, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కిడాంబి శ్రీకాంత్, ప్రస్తుత భారత నంబర్‌వన్ లక్ష్య సేన్ తొలి రౌండ్ అడ్డంకిని అధిగమించగా... హెచ్ఎస్ ప్రణయ్, కిరణ్ జార్జి, ఆయుశ్ శెట్టి తొలి రౌండ్‌లోనే ఇంటిదారి పట్టారు. ప్రపంచ 24వ ర్యాంకర్ కోకి వతనాబె (జపాన్)తో జరిగిన మ్యాచ్‌లో ప్రపంచ 33వ ర్యాంకర్ శ్రీకాంత్ 21–15, 21–23, 24–22తో గెలుపొంది ప్రిక్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లాడు. 72 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో శ్రీకాంత్‌కు తీవ్ర ప్రతిఘటన ఎదురైంది. నిర్ణాయక మూడో గేమ్‌లో 20–21 స్కోరు వద్ద శ్రీకాంత్ ఓటమి అంచుల్లో నిలిచాడు. అయితే సంయమనం కోల్పోకుండా ఆడిన శ్రీకాంత్ స్కోరును 21–21తో సమం చేశాడు. ఆ తర్వాత మళ్లీ స్కోరు 22–22తో సమమైంది. ఈ దశలో శ్రీకాంత్ వరుసగా రెండు పాయింట్లు గెలిచి 24–22తో గేమ్‌తోపాటు మ్యాచ్‌ను సొంతం చేసుకున్నాడు. 2017లో ఫ్రెంచ్ ఓపెన్‌లో విజేతగా నిలిచిన తర్వాత శ్రీకాంత్ మరో అంతర్జాతీయ టైటిల్‌ను సాధించలేకపోయాడు. మరో మ్యాచ్‌లో ప్రపంచ 12వ ర్యాంకర్ లక్ష్య సేన్ 68 నిమిషాల్లో 21–13, 16–21, 21–14తో వాంగ్ జు వె (చైనీస్ తైపీ)పై గెలిచాడు. ఇతర తొలి రౌండ్ మ్యాచ్‌ల్లో ప్రణయ్ 19–21, 11–21తో లీ జి జియా (మలేసియా) చేతిలో, కిరణ్ జార్జి 17–21, 14–21తో మో జకి ఉబైదుల్లా (ఇండోనేసియా) చేతిలో, ఆయుశ్ శెట్టి 8–21, 13–21తో అల్వీ ఫర్హాన్ (ఇండోనేసియా) చేతిలో ఓటమి పాలయ్యారు.

సింధు

సింధు శుభారంభం

మహిళల సింగిల్స్ విభాగంలో భారత స్టార్ పీవీ సింధు, రైజింగ్ స్టార్ అన్‌మోల్ ఖరబ్ ప్రిక్వార్టర్ ఫైనల్‌కు చేరుకోగా... తన్వీ శర్మ, మాళవిక బన్సోడ్, ఆకర్షి కశ్యప్ తొలి రౌండ్‌లోనే నిష్క్రమించారు. తొలి రౌండ్‌లో సింధు 53 నిమిషాల్లో 22–20, 21–18తో మనామి సిజు (జపాన్)పై, అన్‌మోల్ 21–16, 21–17తో పాయ్ యి పో (చైనీస్ తైపీ)పై గెలుపొందారు. తన్వీ శర్మ 21–18, 18–21, 16–21తో టొమోకా మియజకి (జపాన్) చేతిలో, మాళవిక 21–23, 12–21తో మిచెల్లి లీ (కెనడా) చేతిలో, ఆకర్షి 21–8, 20–22, 17–21తో జూలీ జేకబ్‌సన్ (డెన్మార్క్) చేతిలో పరాజయం పాలయ్యారు.

రుత్విక జోడీ ఓటమి

మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో తెలంగాణ అమ్మాయి గద్దె రుత్విక శివాని-రోహన్ కపూర్ (భారత్)... తనీషా క్రాస్టో-ధ్రువ్ కపిల (భారత్) జోడీలు తొలి రౌండ్‌లోనే ఓడిపోయాయి. రుత్విక-రోహన్ ద్వయం 9–21, 20–22తో థోమ్ గికెల్-డెల్ఫిన్ డెల్ర్యూ (ఫ్రాన్స్) జంట చేతిలో... తనీషా-ధ్రువ్ జంట 23–21, 20–22, 6–21తో జూలియన్ మాయో-లీ పలెర్మో (ఫ్రాన్స్) ద్వయం చేతిలో ఓటమి చవిచూశాయి.

అల్‌కరాజ్

అల్‌కరాజ్ ముందంజ...

- మూడో రౌండ్‌లోకి ప్రపంచ నంబర్‌వన్
- రెండో రౌండ్‌లోనూ వరుస సెట్‌లలో విజయం
- శ్రమించి గెలిచిన జ్వెరెవ్, మెద్వెదెవ్

మెల్‌బోర్న్: ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీ పురుషుల సింగిల్స్ విభాగంలో ప్రపంచ నంబర్‌వన్ అల్‌కరాజ్ మూడో రౌండ్‌లోకి దూసుకెళ్లాడు. బుధవారం జరిగిన రెండో రౌండ్ మ్యాచ్‌లో టాప్ సీడ్ అల్‌కరాజ్ 7–6 (7/4), 6–3, 6–2తో యానిక్ హాంఫ్‌మన్ (జర్మనీ)పై గెలిచాడు. 2 గంటల 45 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో స్పెయిన్ స్టార్ 12 ఏస్‌లు సంధించి, మూడు డబుల్ ఫాల్ట్‌లు చేశాడు. తొలి సర్వీస్‌లో 71 పాయింట్లకు 49... రెండో సర్వీస్‌లో 40 పాయింట్లకు 24 సాధించాడు. 41 విన్నర్స్ కొట్టిన అతను 30 అనవసర తప్పిదాలు చేశాడు. తన సర్వీస్‌ను ఒకసారి కోల్పోయి, ప్రత్యర్థి సర్వీస్‌ను నాలుగుసార్లు బ్రేక్ చేశాడు. ఇప్పటికే ఫ్రెంచ్, వింబుల్డన్, యూఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ నెగ్గిన అల్‌కరాజ్... ఆస్ట్రేలియన్ ఓపెన్ కూడా సాధిస్తే 'కెరీర్ గ్రాండ్‌స్లామ్' పూర్తి చేసుకుంటాడు. మూడో సీడ్ అలెగ్జాండర్ జ్వెరెవ్ (జర్మనీ), ఆరో సీడ్ అలెక్స్ డిమినార్ (ఆస్ట్రేలియా), పదో సీడ్ అలెగ్జాండర్ బుబ్లిక్ (కజకిస్తాన్), 11వ సీడ్ మెద్వెదెవ్ (రష్యా), 13వ సీడ్ రుబ్లెవ్ (రష్యా) కూడా మూడో రౌండ్‌లోకి అడుగు పెట్టారు. రెండో రౌండ్‌లో జ్వెరెవ్ 6–3, 4–6, 6–3, 6–4తో అలెగ్జాండర్ ముల్లర్ (ఫ్రాన్స్)పై, డిమినార్ 6–7 (5/7), 6–2, 6–2, 6–1తో హమాద్ మెజెదోవిచ్ (సెర్బియా)పై, బుబ్లిక్ 7–5, 6–4, 7–5తో పుచువోచిస్ (హంగేరి)పై, మెద్వెదెవ్ 6–7 (9/11), 6–3, 6–4, 6–2తో క్వెంటిన్ హేలిస్ (ఫ్రాన్స్)పై, రుబ్లెవ్ 6–4, 6–3, 4–6, 7–5తో క్వాలిఫయర్ జేమీ ఫారియా (పోర్చుగల్)పై విజయం సాధించారు. ఇతర మ్యాచ్‌ల్లో 14వ సీడ్ డేవిడోవిచ్ ఫోకినా (స్పెయిన్) 6–3, 7–6 (7/3), 5–7, 4–6, 6–4తో రీలీ ఒపెల్కా (అమెరికా)పై, 19వ సీడ్ టామీ పాల్ (అమెరికా) 6–3, 6–4, 6–2తో టిరాన్‌టి (అర్జెంటీనా)పై నెగ్గారు.

సబలెంకా సాఫీగా...

మహిళల సింగిల్స్ విభాగంలో రెండుసార్లు చాంపియన్, టాప్ సీడ్ సబలెంకా (బెలారస్) మూడో రౌండ్‌లో బెర్త్‌ను ఖరారు చేసుకుంది. 72 నిమిషాలపాటు జరిగిన రెండో రౌండ్ మ్యాచ్‌లో సబలెంకా 6–3, 6–1తో జావోజువాన్ బాయ్ (చైనా)పై గెలిచింది. మూడో సీడ్ కోకో గాఫ్ (అమెరికా), ఏడో సీడ్ జాస్మిన్ పావోలిని (ఇటలీ), ఎనిమిదో సీడ్ మిరా ఆంద్రీవా (రష్యా), 12వ సీడ్ స్వితోలినా (ఉక్రెయిన్) కూడా మూడో రౌండ్‌లోకి అడుగు పెట్టారు. రెండో రౌండ్ మ్యాచ్‌ల్లో కోకో గాఫ్ 6–2, 6–2తో ఓల్గా డానిలోవిచ్ (సెర్బియా)పై, పావోలిని 6–2, 6–3తో మగ్దలీనా ఫ్రీచ్ (పోలాండ్)పై, మిరా ఆంద్రీవా 6–0, 6–4తో మరియా సాకరి (గ్రీస్)పై, స్వితోలినా 7–5, 6–1తో లిండా క్లిమోవికోవా (పోలాండ్)పై గెలుపొందారు.

సబలెంకా

అటు గిల్... ఇటు జడేజా

- నేటి నుంచి రంజీ ట్రోఫీ రెండో అంచె పోటీలు
- బరిలో టీమిండియా స్టార్ ప్లేయర్లు
- సౌరాష్ట్రతో పంజాబ్ 'ఢీ' • విదర్భతో ఆంధ్ర పోరు

రాజ్‌కోట్: రెండు నెలల విరామం అనంతరం దేశవాళీ టోర్నమెంట్ రంజీ ట్రోఫీ చివరి అంకానికి రంగం సిద్ధమైంది. ఒకవైపు భారత జట్టు న్యూజిలాండ్‌తో ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్ ఆడుతుండగా... ఈ ఫార్మాట్‌లో జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించని టాప్ ఆటగాళ్లందరూ రంజీ ట్రోఫీలో తమ జట్లకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. భారత వన్డే, టెస్టు కెప్టెన్ శుబ్‌మన్ గిల్... పంజాబ్ జట్టుకు సారథ్యం వహిస్తుండగా... సిరాజ్ హైదరాబాద్ జట్టును నడిపించనున్నాడు. వీరితో పాటు కేఎల్ రాహుల్, రవీంద్ర జడేజా, నితీశ్ కుమార్ రెడ్డి ఇలా పలువురు టీమిండియా ప్లేయర్లు ఈ టోర్నీ బరిలోకి దిగనున్నారు. నవంబర్ రెండో వారంలో చివరగా రంజీ మ్యాచ్‌లు జరగగా... రెండో అంచె పోటీలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. రంజీ ట్రోఫీకి విరామం ఇచ్చిన సమయంలో ముస్తాక్ అలీ ట్రోఫీ టి20 టోర్నీ, విజయ్ హజారే ట్రోఫీ వన్డే టోర్నీ జరిగాయి. గ్రూప్ 'ఎ'లో భాగంగా మాజీ విజేత విదర్భతో ఆంధ్ర జట్టు తలపడనుంది. ఈ మ్యాచ్‌కు అనంతపురం వేదిక కానుంది. తొలి అంచె పోటీల్లో 5 మ్యాచ్‌లాడిన ఆంధ్ర జట్టు 3 విజయాలు, 2 'డ్రా'లతో 22 పాయింట్లు ఖాతాలో వేసుకొని రెండో స్థానంలో ఉంది. విదర్భ 25 పాయింట్లతో 'టాప్'లో కొనసాగుతోంది. మొత్తం 32 జట్లను నాలుగు గ్రూప్‌లుగా విభజించగా... ఇప్పటి వరకు ఒక్కో జట్టు ఐదేసి మ్యాచ్‌లు ఆడాయి. ఇక లీగ్ దశలో రెండేసి మ్యాచ్‌లు మాత్రమే మిగిలి ఉండగా... ఒక్కో గ్రూప్ నుంచి అగ్రస్థానంలో నిలిచిన రెండు జట్లు క్వార్టర్ ఫైనల్‌కు అర్హత సాధించనున్నాయి. ఈ నేపథ్యంలో ఆంధ్ర, విదర్భ పోరు మరింత ఆసక్తి రేపుతోంది. న్యూజిలాండ్‌తో చివరి వన్డేలో హాఫ్‌సెంచరీతో ఆకట్టుకున్న పేస్ ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి ఎలాంటి ప్రదర్శన కనబరుస్తాడో చూడాలి. శ్రీకర్ భరత్, రికీ భుయ్, షేక్ రషీద్‌లతో ఆంధ్ర జట్టు బలంగా ఉండగా... విదర్భ జట్టు ఇటీవలే విజయ్ హజారే వన్డే ట్రోఫీ నెగ్గి ఫుల్ జోష్‌లో ఉంది. సొంతగడ్డపై తొలిసారి న్యూజిలాండ్ చేతిలో టీమిండియా వన్డే సిరీస్ కోల్పోగా... ఆ వెంటనే శుబ్‌మన్ గిల్ పంజాబ్ జట్టుతో చేరాడు. నేటి నుంచి సౌరాష్ట్రతో జరగనున్న గ్రూప్ 'బి' మ్యాచ్‌లో గిల్ పంజాబ్ జట్టును నడిపించనున్నాడు. మరోవైపు సౌరాష్ట్ర తరపున రవీంద్ర జడేజా బరిలోకి దిగనున్నాడు. కర్ణాటక తరపున కేఎల్ రాహుల్, బెంగాల్ తరపున మొహమ్మద్ షమీ కూడా మ్యాచ్‌లకు సిద్ధమయ్యారు.

ఆగస్టులో యూరోపియన్ ప్రీమియర్ లీగ్

మరో టి20 లీగ్‌కు పచ్చ జెండా

సిడ్నీ: టి20 క్రికెట్‌లో పెద్ద సంఖ్యలో పుట్టుకొస్తున్న దేశవాళీ లీగ్‌లలో మరో కొత్త టోర్నీ చేరింది. 'యూరోపియన్ టి20 ప్రీమియర్ లీగ్' (ఈటీపీఎల్) పేరుతో ఈ టోర్నమెంట్ జరగనుంది. ఈ టోర్నీ నిర్వహణ కోసం అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) అధికారికంగా ఆమోద ముద్ర వేసింది. 'రూల్స్ గ్లోబల్' అనే సంస్థతో కలిసి ఐర్లాండ్ క్రికెట్ బోర్డు ఈ లీగ్‌ను నిర్వహిస్తుంది. ప్రముఖ బాలీవుడ్ నటుడు అభిషేక్ బచ్చన్‌తో పాటు పలువురు ఇతర వ్యాపారవేత్తలు 'రూల్స్ గ్లోబల్'లో భాగస్వాములుగా ఉన్నారు. లీగ్‌కు సంబంధించి ఇప్పటికే మూడు జట్ల కొనుగోలు పూర్తయింది. దిగ్గజ క్రికెటర్ స్టీవ్ వా ఆమ్‌స్టర్‌డామ్ ఫ్రాంచైజీకి యజమాని కాగా... మూడు ఒలింపిక్ పతకాలు, రెండుసార్లు ప్రపంచకప్‌లు గెలిచిన జట్లలో సభ్యుడైన ఆస్ట్రేలియా హాకీ దిగ్గజం జేమీ డ్వేయర్ కూడా స్టీవ్‌వాతో పాటు సహ యజమానిగా ఈ జట్టుతో చేతులు కలపడం విశేషం. ఎడిన్‌బర్గ్ టీమ్‌ను న్యూజిలాండ్ మాజీ క్రికెటర్లు నాథన్ మెకల్లమ్, కైల్ మిల్స్ కలిసి సొంతం చేసుకున్నారు. బెల్‌ఫాస్ట్ టీమ్‌కు ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్ యజమానిగా వ్యవహరిస్తున్నాడు. ఈ ఏడాది ఆగస్టులో లీగ్ జరుగుతుంది. ఇటీవలి కాలంలో యూరోప్‌లో కూడా క్రికెట్ బాగా ప్రజాదరణ పొందుతున్న నేపథ్యంలో ఈటీపీఎల్ విజయవంతం అవుతుందని నిర్వాహకులు ఆశిస్తున్నారు.

ఎన్నికల ప్రకటన తర్వాతే... ఐపీఎల్ షెడ్యూల్: రాజీవ్ శుక్లా



న్యూఢిల్లీ: ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 19వ సీజన్ షెడ్యూల్‌కు కసరత్తులు జరుగుతున్నాయి. మార్చి 26 నుంచి మే 31 వరకు ఐపీఎల్ జరగనుండగా... దానికి సంబంధించిన షెడ్యూల్ త్వరలోనే విడుదల కానుంది. ఈ వేసవిలో దేశంలోని పలు రాష్ట్రాల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో... ప్రభుత్వం ఎన్నికల తేదీలు ఖరారు చేసిన అనంతరం షెడ్యూల్ రూపొందించాలని బీసీసీఐ ఎదురుచూస్తోంది. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, అస్సాంలలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఐపీఎల్ షెడ్యూల్ ఆలస్యమవుతోందని బోర్డు ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా వెల్లడించారు. రాజస్తాన్ రాయల్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) ఫ్రాంచైజీలు ఈ వారంలోనే తమ 'హోం గ్రౌండ్'ను ప్రకటించనున్నట్లు ఆయన తెలిపారు. 'ఐపీఎల్ షెడ్యూల్ రూపొందించే పనిలో ఉన్నాం. అయితే ఎన్నికల తేదీలపై ప్రభుత్వ ప్రకటన కోసం వేచి చూస్తున్నాం. అది విడుదలైన వెంటనే షెడ్యూల్ ప్రకటిస్తాం. ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో ఆ ప్రక్రియకు ఇబ్బంది కలగకుండా మ్యాచ్‌లు నిర్వహిస్తాం. బెంగళూరు, రాజస్తాన్ జట్లకు తమ 'హోమ్ గ్రౌండ్'ను నిర్ణయించుకునే అవకాశం ఇస్తున్నాం. వీలైనంత త్వరగా వివరాలు అందిస్తే... దానికి తగ్గట్లు మ్యాచ్‌లను షెడ్యూల్ చేస్తాం' అని రాజీవ్ శుక్లా తెలిపారు.

టి20 ప్రపంచకప్ సన్నాహాల్లో భాగంగా ఇంగ్లండ్ జట్టు శ్రీలంకలో పర్యటిస్తోంది. ఈ టూర్‌లో భాగంగా ఆతిథ్య శ్రీలంకతో ఇంగ్లండ్ మూడు వన్డేలు, మూడు టి20 మ్యాచ్‌ల సిరీస్‌లు ఆడనుంది. వన్డే సిరీస్‌లో భాగంగా గురువారం కొలంబో వేదికగా తొలి వన్డే జరగనుంది. బుధవారం ఇరు జట్ల సారథులు అసలంక, హ్యారీ బ్రూక్ ట్రోఫీ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కోహ్లి చేజారిన 'టాప్' ర్యాంక్

- నయా నంబర్‌వన్ మిచెల్
- ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్

దుబాయ్: భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి ఐసీసీ వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో టాప్ ర్యాంక్‌ను చేజార్చుకున్నాడు. తాజా ర్యాంకింగ్స్‌లో కోహ్లి ఒక స్థానం కోల్పోయి రెండో ర్యాంక్‌కు చేరాడు. ఇటీవల న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌లో విరాట్ విజృంభించినప్పటికీ... అతడికంటే మెరుగైన ప్రదర్శన కనబర్చిన న్యూజిలాండ్ ప్లేయర్ డరైల్ మిచెల్ అగ్రస్థానానికి చేరాడు. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో రెండు సెంచరీల సాయంతో 352 పరుగులు చేసిన మిచెల్ 845 ర్యాంకింగ్ పాయింట్లతో 'టాప్' ర్యాంక్ దక్కించుకోగా... కోహ్లి 795 పాయింట్లతో రెండో స్థానానికి చేరాడు. వన్డే ర్యాంకింగ్స్‌లో మిచెల్ అగ్రస్థానం దక్కించుకోవడం ఇది రెండోసారి. రోహిత్ శర్మ (757 పాయింట్లు) ఒక స్థానం కోల్పోయి నాలుగో ర్యాంక్‌కు చేరగా... శుబ్‌మన్ గిల్ (723 పాయింట్లు) ఐదో స్థానంలో కొనసాగుతున్నాడు. కేఎల్ రాహుల్ (670 పాయింట్లు; 10వ ర్యాంక్) ఒక స్థానం మెరుగు పరుచుకొని టాప్–10లోకి రాగా... శ్రేయస్ అయ్యర్ (656 పాయింట్లు) 11వ ర్యాంక్‌లో ఉన్నాడు. వన్డే బౌలర్ల ర్యాంకింగ్స్‌లో భారత్ నుంచి అత్యుత్తమంగా కుల్దీప్ యాదవ్ (625 పాయింట్లు) ఏడో స్థానంలో ఉన్నాడు. అఫ్గానిస్తాన్ స్పిన్నర్ రషీద్ ఖాన్ (710 పాయింట్లు) 'టాప్'లో కొనసాగుతున్నాడు. టీమ్ ర్యాంకింగ్స్‌లో వన్డే, టి20ల్లో భారత్ అగ్రస్థానంలో కొనసాగుతోంది.

కోల్‌కతా నైట్‌రైడర్స్ ఫీల్డింగ్ కోచ్‌గా యాజ్ఞిక్

కోల్‌కతా: వికెట్ కీపర్ బ్యాటర్ దిశాంత్ యాజ్ఞిక్‌ను ఐపీఎల్ ఫ్రాంచైజీ కోల్‌కతా నైట్‌రైడర్స్ (కేకేఆర్) ఫీల్డింగ్ కోచ్‌గా నియమించుకుంది. దేశవాళీలతో పాటు... ఐపీఎల్ అనుభవం ఉన్న ఈ రాజస్తాన్ ప్లేయర్ రాకతో తమ శిక్షణ బృందం బలం మరింత పెరుగుతుందని కేకేఆర్ యాజమాన్యం భావిస్తోంది. 'యాజ్ఞిక్‌కు అపార అనుభవం ఉంది. అది జట్టుకు ఉపకరించనుంది. ఈసారి ఐపీఎల్‌కు కొత్త సపోర్టింగ్ స్టాఫ్‌తో బరిలోకి దిగనున్నాం. హెడ్ కోచ్‌గా అభిషేక్ నాయర్, మెంటార్‌గా డ్వేన్ బ్రావో, అసిస్టెంట్ కోచ్‌గా షేన్ వాట్సన్, బౌలింగ్ కోచ్‌గా టిమ్ సౌతీ, పవర్ కోచ్‌గా ఆంద్రీ రసెల్ వ్యవరిస్తున్నారు. ఇప్పుడు ఆ జాబితాలో యాజ్ఞిక్ చేరుతున్నాడు. అతడి కోచింగ్ జర్నీలో ఇది ప్రత్యేకంగా నిలవడం ఖాయం' అని ఫ్రాంచైజీ ఒక ప్రకటనలో తెలిపింది. దేశవాళీల్లో రాజస్తాన్ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన యాజ్ఞిక్... 2011 నుంచి 2014 మధ్య 25 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడాడు. ఆటకు రిటైర్మెంట్ ప్రకటించిన అనంతరం వివిధ జట్లకు శిక్షణనిచ్చాడు. ఈ ఏడాది ఐపీఎల్ మార్చి 26 నుంచి మే 31 వరకు జరగనుంది.

అర్జున్‌కు తొలి పరాజయం

విక్ ఆన్ జీ (నెదర్లాండ్స్): టాటా స్టీల్ మాస్టర్స్ క్లాసికల్ ఫార్మాట్ చెస్ టోర్నమెంట్‌లో భారత నంబర్‌వన్, తెలంగాణ గ్రాండ్‌మాస్టర్ ఇరిగేశి అర్జున్ తొలి పరాజయం చవిచూశాడు. వ్లాదిమిర్ ఫెదోసీవ్ (స్లొవేనియా)తో బుధవారం జరిగిన ఐదో రౌండ్ గేమ్‌లో తెల్ల పావులతో ఆడిన అర్జున్ 46 ఎత్తుల్లో ఓడిపోయాడు. భారత మరో గ్రాండ్‌మాస్టర్ అరవింద్ చిదంబరం 36 ఎత్తుల్లో విన్సెంట్ కీమెర్ (జర్మనీ) చేతిలో ఓటమి పాలయ్యాడు. అనీశ్ గిరి (నెదర్లాండ్స్)–ప్రజ్ఞానంద (భారత్) మధ్య జరిగిన మరో గేమ్ 37 ఎత్తుల్లో 'డ్రా'గా ముగిసింది. 14 మంది మేటి గ్రాండ్‌మాస్టర్ల మధ్య 13 రౌండ్లపాటు ఈ టోర్నీని నిర్వహిస్తున్నారు. నేడు విశ్రాంతి దినం. ఆరో రౌండ్ గేమ్‌లు శుక్రవారం జరుగుతాయి.

'ఎక్సర్‌సైజ్ తోప్చీ 2026'లో భాగంగా బుధవారం నాసిక్‌లో యూఎల్‌హెచ్, ధనుష్ ఆర్టిలరీ తుపాకులతో సైనికుల విన్యాసాలు

తొంభై ఒకటోసారి..

నేను ఆపకపోతే అణ్వాయుధ దాడి జరిగేది

భారత్, పాక్ మధ్య యుద్ధాన్ని నేనే ఆపాను

కోట్ల మంది ప్రజల ప్రాణాలు కాపాడాను

మళ్లీ పాతపాటే పాడిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్

ఏడాది పాలనపై మీడియాతో మాట్లాడుతున్న ట్రంప్

న్యూయార్క్/వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మళ్లీ పాత పాటే పాడారు. భారత్, పాకిస్తాన్‌ల మధ్య యుద్ధాన్ని తానే ఆపానని మరోసారి అన్నారు. రెండు దేశాలు అణు యుద్ధానికి సిద్ధమయ్యాయని, ఆ యుద్ధాన్ని ఆపి తాను లక్షలాది మంది ప్రాణాలు కాపాడానని చెప్పారు. పది నెలల్లో ఎనిమిది యుద్ధాలను ఆపిన ఘనత తనదని చెప్పుకొచ్చారు. తన రెండవ పదవీకాలం వార్షికోత్సవం సందర్భంగా ఆయన వైట్‌హౌస్‌లో మీడియాతో సుదీర్ఘంగా మాట్లాడారు. తనను కలిసిన పాక్ ప్రధాని 'మిస్టర్ ట్రంప్.. మీరు కోటి మంది, అంతకంటే ఎక్కువ మంది ప్రాణాలే కాపాడారు' అని చెప్పారనన్నారు. మిగిలిన దేశాల యుద్ధాల వల్ల నష్టపోయేది లక్షలాది మందేనని, కానీ భారత్, పాకిస్తాన్‌లో మాత్రం కోటి, కోటిన్నర, రెండు కోట్లు, అంతకంటే ఎక్కువ జనాభా కూడా అయి ఉండొచ్చన్నారు. ఇది చాలా పెద్ద విషయమని చెప్పారు. భారత్, పాక్‌ల మధ్య యుద్ధం వాషింగ్టన్ మధ్యవర్తిత్వంతోనే ఆగిందని గతేడాది మే 10న ట్రంప్ సోషల్ మీడియాలో ప్రకటించిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి అదే విషయాన్ని సుమారు 90 సార్లు పేర్కొన్నారు. అమెరికాలోనే కాదు, ప్రపంచ వ్యాప్తంగా ఏ దేశానికి వెళ్లినా ఈ వాదనను పదేపదే ముందుకు తెస్తున్నారు.

'365 రోజుల్లో 365 విజయాలు'

ట్రంప్ 2.0 మొదటి ఏడాదిలో సాధించిన విజయాల సమగ్ర సంకలనాన్ని వైట్ హౌస్ విడుదల చేసింది. '365 రోజుల్లో 365 విజయాలు' పేరుతో విడుదల చేసిన ఆ ప్రకటన ఆధునిక అమెరికా చరిత్రలో ఏ అధ్యక్షుడి పదవీకాలంలో సాధించని అద్భుతమైన విజయాలు అధ్యక్షుడు ట్రంప్ సాధించారని పేర్కొంది. వలసలు తగ్గించడం, హత్యల రేటు రికార్డు స్థాయిలో తగ్గటం, దేశంలోకి ట్రిలియన్ల కొద్దీ పెట్టుబడులు, యుద్ధాలు ముగించి శాంతి ఒప్పందాలు, రికార్డు స్థాయిలో ఇంధన ఉత్పత్తి, బ్యూరోక్రసీలో భారీకోతలు అన్నీ ట్రంప్ అధ్యక్షుడు అయ్యాకే సాధ్యమయ్యాయని తెలిపింది. అత్యవసరమైన 'అమెరికా ఫస్ట్' విధానాన్ని ట్రంప్ అమలు చేశారని, ఇది ప్రారంభం మాత్రమేనని ప్రకటించింది. ట్రంప్ జనవరి 20, 2025న రెండోసారి పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటి సంవత్సరంలో సాధించిన విజయాల్లో 'భారత్, పాకిస్తాన్‌ల మధ్య శాంతిని నెలకొల్పడం' కూడా ఉందని పేర్కొంది. ఇక, ఇజ్రాయెల్ – ఇరాన్, ఈజిప్టు – ఇథియోపియా, అర్మేనియా – అజర్‌బైజాన్ మధ్య యుద్ధాలను ముగించినందుకు తనకు నోబెల్ శాంతి బహుమతి లభించి ఉండాల్సిందని కూడా ట్రంప్ అన్నారు. తాను సంఘర్షణను ముగించిన ప్రతి దేశంలోని నాయకులు నోబెల్ శాంతి బహుమతికి తననే నామినేట్ చేశారని చెప్పారు. ఆ దేశాల నాయకులు తనకు బహుమతి ఇవ్వాలని కోరుతూ బలమైన సిఫార్సులను కూడా పంపారని ఆయన తెలిపారు. శాంతి బహుమతి గ్రహీతను ఎంపిక చేసే నార్వేజియన్ నోబెల్ కమిటీపైనా ఆయన మండిపడ్డారు. అధికారులు తమకు సంబంధం లేదని చెబుతున్నా, నోబెల్ బహుమతి ఎవరికి ఇవ్వాలనే అంశాన్ని నార్వేనే నిర్ణయిస్తుందని తాను భావిస్తున్నాన్నారు. ఆమెకు దక్కిన నోబెల్ శాంతి–2025 బహుమతిని తనకు అందజేసిన వెనిజువెలా ప్రతిపక్ష నాయ కురాలు మచాడోపై తనకు అపారమైన గౌరవం ఉందని తెలిపారు. ఎనిమిది యుద్ధాలను ముగించినందుకు నోబెల్ బహుమతికి అర్హత మీకే ఉందని, ఆ బహుమతికి తాను అర్హురాలిని కాదని ఆమె చెప్పారని ట్రంప్ పేర్కొన్నారు.

నేపాల్ ఎన్నికల బరిలో నలుగురు మాజీ ప్రధానులు

ఖట్మండూ: నేపాల్‌లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల బరిలో నలుగురు మాజీ ప్రధానులు నిలిచారు. జెన్–జీ తిరుగుబాటు తరువాత మార్చి 5న సార్వత్రిక ఎన్నికలు జరుగుతుండగా ఎన్నికలకు నామినేషన్ ప్రక్రియ మంగళవారం ముగిసింది. నలుగురు మాజీ ప్రధానులు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. నేపాల్ కమ్యూనిస్ట్ పార్టీ (యూనిఫైడ్ మార్క్సిస్ట్–లెనినిస్ట్) అధ్యక్షుడు, పదవీచ్యుతుడైన ప్రధాన మంత్రి కేపీ శర్మ ఓలి ఝాపా–5 నుంచి, నేపాల్ కమ్యూనిస్ట్ పార్టీ (మావోయిస్ట్ సెంటర్) మాజీ ప్రధాన మంత్రి పుష్పకమల్ దహల్ 'ప్రచండ' రుకుమ్ ఈస్ట్ నుంచి నామినేషన్ దాఖలు చేశారు. నేపాలీ కమ్యూనిస్ట్ పార్టీకి చెందిన మరో ఇద్దరు మాజీ ప్రధానులు మాధవ్ కుమార్, ప్రగతిశీల లోకతాంత్రిక్ పార్టీకి చెందిన బాబురామ్ భట్టరాయ్ రౌతహత్–1, గూర్ఖా–2 నియోజకవర్గాల నుంచి నామినేషన్లు దాఖలు చేశారు. ఓలికి 74 ఏళ్లు, ప్రచండ, భట్టారాయ్‌లకు 71 ఏళ్లు, మాధవ్ కుమార్‌కు 72 ఏళ్లు.

వీరే కాదు, దేశవ్యాప్తంగా ముగ్గురు మేయర్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి పదవులకు రాజీనామా చేశారు. ఈ ముగ్గురిలో ప్రముఖుడు, ప్రజాదరణ పొందిన నాయకుడు ఖట్మండూ మెట్రోపాలిటన్ సిటీ మాజీ మేయర్ బాలేంద్ర షా. ఈయన మాజీ ప్రధాని కేపీ శర్మ ఓలీకి వ్యతిరేకంగా ఝాపా–5 నియోజకవర్గం నుంచే పోటీ చేస్తున్నారు. ఆయనకు రాజకీయంగా మంచి పేరు ఉంది. ఖాట్మండూ మహానగరానికి మేయర్‌గా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన బాలేంద్రను జనం 'బాలెన్ షా' అని పిలుచుకుంటారు. జెన్–జీ హింసాత్మక నిరసనల నేపథ్యంలో సెప్టెంబర్ 9న ఓలి.. ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేశారు. దీంతో నేపాల్‌లో సార్వత్రిక ఎన్నికలు అనివార్యమయ్యాయి. నేపాల్ ప్రతినిధుల సభలో 275 సీట్లుండగా.. అందులో 165 సీట్లకు ప్రత్యక్ష ఎన్నిక ఉంటుంది. 110 సీట్లకు దామాషా పద్ధతిలో ఎన్నికలు జరుగుతాయి. ఈ 165 సీట్ల కోసం 3,500 మందికి అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. వీరిలో 400 మంది మహిళా అభ్యర్థులు. ఇక, ఈ ఎన్నికల్లో సుమారు 1.9కోట్ల మంది తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు.

మిషన్ 'బోరో'!

స్పానిష్ రైలు ప్రమాదంలో శునకం అదృశ్యం..

నా ప్రాణమైన 'బోరో'ఎక్కడ?'.. ఒక యజమాని కన్నీటి నిరీక్షణ

ఒకవైపు మృతదేహాల గుట్టలు.. మరోవైపు క్షతగాత్రుల ఆర్తనాదాలు.. ఆదివారం రాత్రి స్పెయిన్‌లో జరిగిన రైలు ప్రమాదం దేశ చరిత్రలోనే అత్యంత ఘోరమైంది. 42 మంది ప్రాణాలు కోల్పోయారు.. 150 మందికి పైగా రక్తగాయాలయ్యాయి. కానీ, ఆ రక్త ధారల మధ్య ఒక యువతి కన్నీటి రోదన ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా గుండెలను పిండేస్తోంది. ఆమె అడుగుతోంది తన ప్రాణాల కోసం కాదు.. తన ప్రాణం కంటే మిన్నగా ప్రేమిస్తున్న శునకం 'బోరో'గురించి..

క్షణంలో మారిన దృశ్యం

అనా గార్సియా తన గర్భిణి సోదరితో కలిసి ఆదివారం సాయంత్రం మాలాగా నుంచి మాడ్రిడ్‌కు హైస్పీడ్ రైలులో వెళ్తోంది. రాత్రి 7.45 గంటల సమయంలో రైలు పట్టాలు తప్పి ఎదురుగా వస్తున్న మరో రైలును బలంగా ఢీకొట్టింది. దీంతో బోగీలు తునాతునకలయ్యాయి. కిటికీల గుండా ప్రాణాలు గాల్లో కలిసిపోతున్న భీభత్స దృశ్యాలు.. ఆ గందరగోళంలో, అనా గార్సియా కళ్లముందే తన శునకం బోరో భయంతో పారిపోవడం చూసింది.

నా ప్రాణాన్ని తెచ్చివ్వండి

శరీరమంతా గాయాలు, బుగ్గపై బ్యాండేజ్, కళ్లలో నీళ్లు.. నడవడానికి కూడా శక్తి లేక కుంటుతున్నా అనా గార్సియా మీడియా ముందుకు వచ్చి ఒకటే విజ్ఞప్తి చేసింది.. 'దయచేసి ఆ మూగజీవాలను వెతకడానికి సహాయం చేయండి. బోరో కేవలం కుక్క కాదు.. మా కుటుంబ సభ్యుడు. వాడు ఎక్కడున్నాడో నాకు తెలియాలి'.. అంటూ ప్రాధేయపడింది.

ప్రపంచాన్ని కదిలించిన ఫొటో

కుంటుతూనే తన ప్రాణ స్నేహితుడి కోసం ఆమె మళ్లీ ప్రమాద స్థలికి బయల్దేరిన తీరు చూసి స్పెయిన్ మొత్తం కదిలింది. నల్లటి రంగు, తెల్లటి కనుబొమ్మలతో ఉన్న బోరో ఫొటో నిమిషాల్లో ఇంటర్నెట్‌లో వైరల్ అయ్యింది. వేలాది మంది నెటిజన్లు ఫోన్ నంబర్లను షేర్ చేస్తూ బోరో కోసం గాలింపు మొదలుపెట్టారు.

ఇలా కనిపించి.. అదృశ్యం

సోమవారం మధ్యాహ్నం టీవీ చానల్ (టీవీఈ) ప్రమాద స్థలాన్ని డ్రోన్‌తో చిత్రీకరిస్తున్నప్పుడు ఒక ఆశ చిగురించింది. పొలాల్లో బోరోను పోలిన ఒక కుక్క పరుగెడుతూ కెమెరాకు చిక్కింది. కానీ, అది ఇన్వెస్టిగేషన్ జోన్ కావడంతో ఎవరూ లోపలికి వెళ్లలేకపోయారు. ఆ గాలింపు ఇంకా కొనసాగుతూనే ఉంది, ప్రమాదం జరిగిన ప్రాంతం దర్యాప్తు సంస్థల ఆధీనంలో ఉండటంతో సాధారణ ప్రజలకు ప్రవేశం లేదు. అయితే, బోరో కోసం స్పెయిన్ జంతు హక్కుల పార్టీ ప్రత్యేక అనుమతి పొందింది. ప్రభుత్వ అనుమతితో జంతు సహాయక బృందాలు బుధవారం రంగంలోకి దిగాయి. 'మేము బోరోను వెతికి తీరుతాం.. ఆ కుటుంబానికి మళ్లీ ఆనందాన్ని ఇస్తాం'.. అని యానిమల్ రైట్స్ పార్టీ ప్రకటించింది.

బోరో.. క్షేమంగా తిరిగి రా!

చనిపోయిన 42 మంది కుటుంబాల్లో విషాదం ఒకవైపు తాండవిస్తుంటే.. ప్రాణాలతో బయటపడి కూడా తన ప్రియమైన మూగజీవం కోసం ఎదురుచూస్తున్న అనా గార్సియా పోరాటం ఇప్పుడు స్పెయిన్ అంతటా ఉత్కంఠకు గురిచేస్తోంది. బోరో దొరుకుతుందా? అనా తన ప్రాణ స్నేహితుడిని మళ్లీ హత్తుకుంటుందా?.. బోరో క్షేమంగా తిరిగి రావాలని కోరుకుందాం.

- సాక్షి, నేషనల్ డెస్క్

ఏఐ అద్దాలతో రంగంలోకి పోలీసులు

- నేరస్తుల డేటాతో సరిపోల్చి సెకన్లలో అప్రమత్తంచేయనున్న స్మార్ట్ గ్లాసెస్
- గణతంత్ర వేడుకల్లో తొలిసారిగా ఏఐ నిఘా

న్యూఢిల్లీ: గణతంత్ర వేడుకల సందర్భంగా ఈసారి ఢిల్లీ పోలీసులు తొలిసారిగా కృత్రిమ మేధతో పనిచేసే కళ్లద్దాలు ధరించనున్నారు! ఇంటిగ్రేటెడ్ ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ (ఎఫ్‌ఆర్‌ఎస్)తో పనిచేసే ఈ ఏఐ స్మార్ట్ కళ్లద్దాలను నేరాల డేటాబేస్‌తో అనుసంధానిస్తారు. దాంతో వేడుకకు హాజరైన వాళ్లలో గత నేరగాళ్ల ముఖాలను గుర్తించి వెంటనే బలగాలను హెచ్చరిస్తాయి! తద్వారా పాత నేరస్తులు, నిందితులు, అనుమానిత వ్యక్తులను తక్షణం అదుపులోకి తీసుకునే వీలుంటుంది. కార్యక్రమాలకు హాజరైన గుమిగూడిన జనంలోని వారిలో ఎవరి ముఖమైనా నేరచరితుల డేటాతో సరిపోలితే స్మార్ట్‌గ్లాస్ వెంటనే అప్రమత్తం చేస్తుంది. దాంతో జనం గందరగోళానికి గురికాకుండా కేవలం అనుమానితున్ని మాత్రమే జాగ్రత్తగా అదుపులోకి తీసుకోవచ్చని న్యూఢిల్లీ అదనపు పోలీస్ కమిషనర్ దేవేశ్ కుమార్ మాహ్లా వివరించారు.

ఎరుపొస్తే పట్టివేత

''ఏఐ స్మార్ట్‌గ్లాస్ ఆయా పోలీస్ ఉపయోగించే స్మార్ట్‌ఫోన్‌కు వెంటనే సందేశం పంపుతుంది. ఆ సందేశంలో గ్రీన్ బాక్స్ వస్తే ఆ వ్యక్తికి ఎలాంటి నేరచరిత్ర లేదు అని అర్థం. ఒకవేళ ఎరుపు రంగు వస్తే అతనికి గత నేరాలతో సంబంధం ఉందని అర్థం. వెంటనే అతని గుర్తింపు కార్డ్‌లను పరిశీలించి అదుపులోకి తీసుకోవాలా వద్దా? అతడిపై గతంలో ఉన్న నేరాభియోగాలు తీవ్రమైనావా కావా? వెంటనే అదుపులోకి తీసుకోవడం అవసరమా కాదా? అనేవి పోలీసులు నిర్ణయించి తగు రీతిలో స్పందిస్తారు'' అని ఏసీపీ దేవేశ్ వెల్లడించారు. ''వ్యక్తుల చరిత్రను తక్షణం గుర్తించడం అనే ఈ ప్రక్రియ కారణంగా గతంలో మాదిరి ఒక్కో వ్యక్తిని మాన్యువల్‌గా తనిఖీచేయాల్సిన శ్రమ తగ్గుతుంది. దీనికితోడు విస్తృతంగా ఏర్పాటుచేసిన సీసీటీవీలు, డ్రోన్‌లతో పర్యవేక్షణ, ఏఐ ఆధారిత విశ్లేషణ విధానాలతో ఈ కార్యక్రమంలో అనుమానాస్పద వ్యక్తుల కదలికలనూ వేగంగా గుర్తించవచ్చు'' అని ఆయన వెల్లడించారు.

20 ఏళ్ల పాత ఫొటో అయినాసరే..

''మా దగ్గర ఉన్న డేటాబేస్‌లో పాత నేరగాళ్లకు చెందిన 20 ఏళ్లక్రితంనాటి ఫొటో ఉన్నాసరే సంబంధిత నేరస్తుడు ఇవాళ కన్పించినా ఏఐ స్మార్ట్‌గాల్‌స్ అనేది సరిపోల్చుకోగలదు. అంతటి సామర్థ్యం ఇంటిగ్రేటెడ్ ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్‌కు ఉంది. స్మార్ట్ గ్లాసెస్ చూపు నుంచి నేరస్తులు తప్పించుకోలేరు. ఈ అద్దాలకు థర్మల్ ఇమేజింగ్ సామర్థ్యమూ ఉంది. ఇనుము, ఉక్కు లోహాలు సహా పదునైన వస్తువులు, నిషేధిత ఆయుధాలతో సంచరించే వ్యక్తులనూ ఇవి గుర్తించగలవు. సబ్‌ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారులకు ఈ కళ్లద్దాలను ఇస్తున్నాం. పోలీసు వాహనాల ముందుభాగంలోనూ వీటిని అమర్చుతాం. గణతంత్ర వేడుకల్లో వీటిని ఢిల్లీలో ఉపయోగించడం ఇదే తొలిసారి'' అని అధికారి చెప్పారు. అయితే ఎన్నింటిని కొనుగోలు చేశారో, వాటి ధర తదితర వివరాలను ఆయన వెల్లడించలేదు. ''ఈసారి గణతంత్ర దినోత్సవ కవాతు మార్గంతోపాటు సున్నితమైన ప్రదేశాల్లో మొత్తంగా 10,000 మంది పోలీసులను న్యూఢిల్లీ జిల్లా నుంచి రప్పిస్తున్నారు. వేడుకలకు వచ్చే ప్రతి వాహనం మూడంచెల భద్రతావలయాన్ని దాటుకుని రావాల్సి ఉంటుంది'' అని ఆయన చెప్పారు.

పాలక్ పనీర్ ఘాటు..

అమెరికా వర్సిటీని వణికించిన భారతీయ జంట

ఒక చిన్న మైక్రోవేవ్ ఓవెన్.. అందులో వేడెక్కుతున్న పాలక్ పనీర్.. ఆ వాసన నచ్చని ఒక బ్రిటిష్ స్టాఫ్ మెంబర్. అక్కడితో మొదలైన చిన్న గొడవ.. అంతర్జాతీయ స్థాయి న్యాయపోరాటంగా మారిపోయింది. చివరికి అమెరికాలోని ఒక ప్రతిష్టాత్మక యూనివర్సిటీ మోకాళ్ల మీదకొచ్చి 200,000 డాలర్లు (సుమారు రూ.1.83 కోట్లు) చెల్లించేలా చేసింది. ఇది కేవలం డబ్బు కోసం జరిగిన పోరాటం కాదు, భారతీయతపై జరిగిన దాడికి ఎదురు దెబ్బ!.

అసలేం జరిగిందంటే..

యూనివర్సిటీ ఆఫ్ కొలరాడో బోల్డర్‌లో పీహెచ్‌డీ చేస్తున్న ఆదిత్య ప్రకాశ్, తన లంచ్ బాక్స్‌లోని పాలక్ పనీర్‌ను వేడి చేస్తుండగా ఒక బ్రిటిష్ స్టాఫ్ మెంబర్ అభ్యంతరం వ్యక్తం చేశాడు. 'ఈ వాసన ఘాటుగా ఉంది.. ఇక్కడ ఇలాంటివి వేడి చేయకూడదు'.. అని హుకుం జారీ చేశాడు. 'శాండ్‌విచ్‌లు ఓకే కానీ.. కూరలు వద్దు'.. అంటూ ఆ నిబంధన వెనుక ఉన్న వివక్షను బయట పెట్టాడు. ఇది కేవలం వాసన గురించి కాదని, తన 'భారతీయత'పై జరిగిన దాడిగా ఆదిత్య భావించారు.

అణచివేత మొదలైందిలా..

దీనిపై ప్రశ్నించినందుకు ఆదిత్య ప్రకాశ్, అతని కాబోయే భార్య ఊర్మి భట్టాచార్యలపై వర్సిటీ యాజమాన్యం ప్రతీకార చర్యలకు దిగింది. వారి పరిశోధనలకు నిధులను నిలిపివేసింది. టీచింగ్ రోల్స్ నుంచి తొలగించింది. నెలల తరబడి పనిచేసిన పీహెచ్‌డీ అడ్వైజర్లు కూడా దూరం జరిగేలా ఒత్తిడి తెచ్చింది. చివరికి వారు చెప్పిన పాఠాల్లో 'సాంస్కృతిక వివక్ష' గురించి ప్రస్తావించినా, సోషల్ మీడియాలో తమ ఆవేదన పంచుకున్నా.. 'మీ దేశానికి తిరిగి వెళ్ళిపోండి'.. అంటూ జాత్యహంకార వేధింపులు ఎదురయ్యాయి.

తిరగబడ్డ భారతీయ జంట

తమ కెరీర్‌ను పణంగా పెట్టి అయినా సరే, ఆహార వివక్ష (ఫుడ్ రేసిజం)పై పోరాడాలని భారతీయ జంట నిర్ణయించుకుంది. దీనిపై 2025 మే నెలలో సివిల్ రైట్స్ కింద కోర్టులో కేసు వేశారు. 'మేము భారతీయులం కాబట్టే మా ఆహారాన్ని, మా సంస్కృతిని చిన్నచూపు చూస్తున్నారు'.. అని గళమెత్తారు. చివరకు వర్సిటీ దిగివచ్చి భారీ మొత్తాన్ని నష్టపరిహారంగా ఇచ్చేందుకు అంగీకరించింది. బాధిత విద్యార్థులకు 200,000 డాలర్లు (సుమారు రూ.1.83 కోట్లు) పరిహారం చెల్లించాలని.. వారి పీహెచ్‌డీ డిగ్రీలను వెంటనే ప్రదానం చేయాలని కోర్టు తీర్పు చెప్పింది.

- సాక్షి, నేషనల్ డెస్క్

కాలుష్య కట్టడి చర్యలేవి?

ఢిల్లీ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల యాక్షన్ ప్లాన్ కోరిన కోర్టు

న్యూఢిల్లీ: ఢిల్లీ–జాతీయ రాజధానిప్రాంతం(ఎన్‌సీఆర్) పరిధిలో వాయుకా లుష్యం కట్టడికి తీసుకుంటున్న నివారణ చర్యలు(యాక్షన్ ప్లాన్) వివరాలను నాలుగు వారాల్లోగా తమకు నివేదించాలని ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు బుధవారం ఆదేశించింది. ఈ అంశంలో వాయు నాణ్యతా నిర్వహణ కమిషన్(సీఏక్యూఎం) తీసుకుంటున్న చర్యలకు సంబంధించిన తాజా స్థితి నివేదికను సీఏక్యూఎం తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్యా భాటీ కోర్టుకు సమర్పించారు. దీనిని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎం పంచోలీల ధర్మాసనం పరిశీలించి పై విధంగా ఆదేశాలిచ్చింది. ఈ సందర్భంగా ఐశ్వర్య వాదించారు. ''కాలం చెల్లిన వాహనాలన దశలవారీగా పక్కనపడేయడం, రైలు, మెట్రో సేవల అనుసంధానం, విద్యుత్ వాహనాల పాలసీలో మార్పులు చేయడం వంటి దీర్ఘకాలిక ప్రణాళికలు ఉన్నాయి'' అని అన్నారు. దీనిపై కోర్టు సహాయకురాలు, సీనియర్ న్యాయవాది అపరాజితా సింగ్ విభేదించారు. ఈ ప్రతిపాదిత సిఫార్సులు ఏ నిర్ణీత కాలావధిలోగా అమలవుతాయో చెప్పాలని ఆమె స్పష్టతకోరారు.

'ప్రత్యేక కోర్టులతో న్యాయవ్యవస్థ పటిష్టం'

న్యూఢిల్లీ: అదనపు ప్రత్యేక కోర్టుల ఏర్పాటుతో న్యాయవ్యవస్థ మరింత శక్తివంతమవుతుందని సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. అడిషనల్ స్పెషల్ కోర్టులు అందుబాటులోకి వస్తే నిందితులు బెయిల్ కావాలంటూ, తక్షణం మా కేసులు విచారించాలంటూ మా గడప తొక్కే అవకాశాలు సన్నగిల్లుతాయని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ పంచోలీల ధర్మాసనం అభిప్రాయపడింది. ''ఒక నిందితునికి ఐఎస్ఐఎస్ అంతర్జాతీయ ఉగ్రసంస్థతో సంబంధాలపై ఎన్ఐఏ కేసులో రోజువారీ విచారణ కోసం ప్రత్యేక కోర్టుల ఏర్పాటుపై యోచించాలని రెండు వారాల క్రితమే కేంద్రం, ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించాం. ఈ విషయంలో ఏ మేరకు పురోగతి సాధించారు?'' అని కేంద్రం తరఫున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటీని ధర్మాసనం ప్రశ్నించింది. ఫిబ్రవరి పదోతేదీకల్లా ఈ విషయంపై చెప్పాలని, అదే తేదీన కేసును విచారిస్తామని కోర్టు పేర్కొంది.

అక్రమ మైనింగ్‌తో ఆరావళిలో నష్టం: సుప్రీం

న్యూఢిల్లీ: ఆరావళి పర్వతాల్లో అక్రమ గనుల తవ్వకంతో పూడ్చలేని నష్టం జరుగుతుందని సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తంచేసింది. వీలైనంత త్వరగా నిపుణులతో ఎక్స్‌పర్ట్ కమిటీని ఏర్పాటుచేసేందుక వీలుగా పర్యావరణ వేత్తలు, శాస్త్రవేత్తల పేర్లను నాలుగు వారాల్లోపు తమకు తెలియజేయాలని అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటీని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ పంచోలీల ధర్మాసనం బుధవారం ఆదేశించింది. ఈ అంశంలో అమికస్ క్యూరీగా కె పరమేశ్వర్ వ్యవహరిస్తారని పేర్కొంది. ఆరావళిలో మైనింగ్, ఇతర అంశాలపై నిపుణుల కమిటీ సమగ్రస్థాయిలో దర్యాప్తు చేయనుంది. నిపుణుల కమిటీ మా మార్గదర్శకత్వంలో పనిచేస్తుందని కోర్టు వివరించింది.

నాలుగోసారి తల్లికాబోతున్న ఉషా వాన్స్

న్యూయార్క్/వాషింగ్టన్: అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ సతీమణి, భారతీయ మూలాలున్న ఉషా వాన్స్ నాలుగోసారి తల్లికాబోతున్నారు. ఈ విషయాన్ని దంపతులు బుధవారం ఒక సంయుక్త ప్రకటనలో వెల్లడించారు. ఈ ఏడాది జూలైలో పండంటి అబ్బాయికి ఆమె జన్మనివ్వబోతున్నారని ఆ ప్రకటన పేర్కొంది. ''ఉషా నాలుగోసారి తల్లికానుండటం మాకెంతో సంతోషంగా ఉంది. పుట్టబోయే బాబు, తల్లి ఆరోగ్యం బాగుంది. మా బాగోగులు చూసుకుంటూ కంటికి రెప్పలా కాపాడుతున్న మిలటరీ వైద్య బృందానికి మా కృతజ్ఞతలు. వాళ్ల భరోసాతోనే మేం కుటుంబాన్ని చూసుకుంటూనే దేశ బాధ్యతలూ అద్భుతంగా నెరవేరుస్తున్నాం'' అని సంయుక్త ప్రకటన పేర్కొంది. ఉషా విషయం తెల్సి అమెరికా అధ్యక్షభవనం సైతం 'ఎక్స్'లో శుభాకాంక్షలు తెలిపింది.

అయోధ్య రామ కథా గ్రంథాలయానికి బహుమతిగా 233 ఏళ్ల నాటి రామాయణం రాతప్రతి

న్యూఢిల్లీ: వాల్మీకి రామాయణ అరుదైన, 233 సంవత్సరాల సంస్కృత రాతప్రతి అయోధ్యలోని రామ కథా మ్యూజియానికి కానుకగా వచ్చింది. వాల్మీకి రామాయణం మాన్యుస్క్రిప్టును కేంద్ర సంస్కృత విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ శ్రీనివాస వరాఖేడి బహుకరించారని సాంస్కృతిక శాఖ తెలిపింది. మ్యూజియం, లైబ్రరీ కార్యనిర్వాహక మండలి ఛైర్మన్ నృపేంద్ర మిశ్రాకు రాతప్రతిని అందజేశారని సాంస్కృతిక శాఖ పేర్కొంది. ఆది కవి వాల్మీకి రచించిన ఈ గ్రంథానికి మహేశ్వర తీర్థుడు శాస్త్రీయ వ్యాఖ్యానం (టీక) రాశారని, ఇది సంస్కృత భాషలో (దేవనాగరి లిపిలో) రాసి ఉందని ఒక ప్రకటనలో తెలిపింది. క్రీ.శ. 1792 నాటి చారిత్రాత్మక ప్రాముఖ్యత కలిగిన ఈ గ్రంథం రామాయణ అరుదైన సంప్రదాయాన్ని సూచిస్తుందని పేర్కొంది.

మొజాంబిక్ హక్కుల కార్యకర్త గ్రాసా మేచెల్‌కు ఇందిరా గాంధీ శాంతి బహుమతి



న్యూఢిల్లీ: ఇందిరాగాంధీ శాంతి, నిరాయుధీకరణ, అభివృద్ధి బహుమతి–2025కి మొజాంబిక్ హక్కుల కార్యకర్త, మాజీ మంత్రి గ్రాసా మేచెల్ ఎంపికయ్యారు. ఆమె జీవితాంతం మానవ హక్కులకోసం పోరాడారని ఇందిరా గాంధీ మెమోరియల్ ట్రస్ట్ బుధవారం కొనియాడింది.

విశిష్ట నేపథ్యం: మొజాంబిక్‌లో జన్మించిన గ్రాసా దేశ తొలి విద్య, సాంస్కృతిక మంత్రిగా రాణించారు. పలు రంగాల్లో అవిశ్రాంత కృషికి ఐరాస రెఫ్యూజీ అవార్డు అందుకున్నారు. 1997లో గౌరవ డేమ్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది బ్రిటిష్ ఎంపైర్‌గా ఎంపికయ్యారు. మహిళలు, యుక్తవయస్సులో ఉన్నవారి శ్రేయస్సుకు చేసిన కృషికి 2018లో ఆమెకు ప్రపంచ ఆరోగ్య సంస్థ అత్యున్నత గౌరవం డబ్ల్యూహెచ్ఓ బంగారు పతకాన్ని ప్రదానం చేసింది. గ్రాసా 'ది ఎల్డర్స్' సంస్థ వ్యవస్థాపక సభ్యురాలు. గాల్స్ నాట్ బ్రైడ్స్ సంస్థ స్థాపనలో కీలక పాత్ర పోషించారు. ఐరాస సస్టెనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ అడ్వకేసీ గ్రూప్‌లో సభ్యురాలు. మహిళల ఆర్థిక సాధికారత, ఆహార భద్రత, సుపరిపాలనకు గ్రాసా మేచెల్ ట్రస్ట్, బాలల అభివృద్ధికోసం 'జిజిలే ఇన్‌స్టిట్యూట్ ఫర్ చైల్డ్ డెవలప్‌మెంట్'ను స్థాపించారు.

మహాక్షాత్రప అనే బిరుదు పొందిన రాజు?

సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

ఇండియన్ హిస్టరీ

మౌర్యుల అనంతర యుగం -2

మౌర్యుల అనంతరం క్రీ.పూ 200 – క్రీ.శ 300 మధ్య కాలంలో భారతదేశంలో అనేక విదేశీ రాజ్యాలు ఏర్పడ్డాయి. మధ్యాసియా, ఇరాన్ నుంచి వచ్చిన విదేశీ తెగలు స్థానిక పరిస్థితులను ఆసరాగా చేసుకుని స్వతంత్ర రాజ్యాలను ఏర్పాటు చేశాయి. వారిలో ముఖ్యమైన వారు ఇండోగ్రీకులు, శకులు లేదా సైథియన్లు, పార్థియన్లు, యూచీలు.

ఇండో గ్రీకులు

వీరు మౌర్యానంతర యుగంలో భారతదేశంపై దండెత్తిన తొలి విదేశీయులు. వీరినే యవనులని, బాక్ట్రియా గ్రీకులని పిలుస్తారు. భారత్‌లో శకాల కేంద్రంగా యూథిడిమస్, తక్షశిల కేంద్రంగా యూక్రటైడ్స్ అనే రెండు రాజ్యాలు ఏర్పడ్డాయి.

డియోడోటస్: ఇతడు మొదట సెల్యూసిడ్ సామ్రాజ్యంలో బాక్ట్రియాకు గవర్నర్‌గా ఉండేవాడు. సెల్యూసిడ్ రాజు రెండో ఆంటియోకస్‌కు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి స్వతంత్ర ఇండోగ్రీకు రాజ్యాన్ని స్థాపించాడు.

యూథిడిమస్ వంశం

యూథిడిమస్: ఇతడు డియోడోటస్‌ను వధించి యూథిడిమస్ వంశ పాలనను ప్రారంభించాడు. ఇండోగ్రీకు సామ్రాజ్యానికి తొలి స్వతంత్ర రాజుగా ఇతణ్ని పరిగణిస్తారు.

డెమిట్రియస్-1: భారతదేశ భూభాగాలను జయించి ఇండోగ్రీకు సామ్రాజ్యంలో భాగంగా చేసినవాడు డెమిట్రియస్. తన సేనాపతి మినాండర్‌తో కలిసి తక్షశిలను జయించాడు. శకాలను నూతన రాజధానిగా చేసుకోవడమే కాక దాని పేరును యూథిడేమియాగా మార్చాడు.

మినాండర్: ఇతడు రెండో డెమిట్రియస్ తర్వాత శకాల రాజ్యాన్ని పరిపాలించాడు. భారతదేశాన్ని పాలించిన ఇండోగ్రీకు రాజులందరికంటే ఇతడు గొప్పవాడు. బౌద్ధ మతస్థుడు. 'మిళింద పన్హ' అనే గ్రంథంలో ఇతనికి, బౌద్ధ తత్త్వవేత్త నాగసేనునికి మధ్య జరిగిన సంభాషణల గురించి వివరంగా ఉంది.

యూక్రటైడ్స్ వంశం

యూక్రటైడ్స్: డెమిట్రియస్ భారతదేశ దండయాత్రలో ఉండగా, యూక్రటైడ్స్ బాక్ట్రియాను ఆక్రమించి తక్షశిల కేంద్రంగా తన పేరుతో స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించాడు. తన కుమారుడు హీలియోకిల్స్ చేతిలో హత్యకు గురయ్యాడు.

ఆంటియాల్ సిదాస్: ఇతడు హెలియోడోరస్ అనే తన రాయబారిని మగధరాజు భాగభద్రుని వద్దకు పంపాడు. ఈ హీలియోడోరస్ వేయించినదే బేస్‌నగర్ స్తంభ శాసనం.

హర్మయూస్: యూక్రటైడ్స్ వంశంలో చివరి రాజు. ఇతని తర్వాత వీరి సామ్రాజ్యాన్ని పహ్లవులు(పార్థియన్లు), శకులు ఆక్రమించారు.

శకులు

మధ్యాసియా నుంచి వచ్చి భారతదేశంపై దండెత్తిన మరో విదేశీ తెగ. వీరినే సైథియన్లు, క్షాత్రపులు అంటారు. భారతదేశంలో నాలుగు శకరాజ్యాలు ఏర్పడగా, ఆఫ్ఘనిస్తాన్‌లో ఒక రాజ్యం ఏర్పడింది. భారతదేశంలోని నాలుగు శకరాజ్యాల్లో అతి ముఖ్యమైనవి క్షహరాట, కార్ధమక.

తక్షశిల శకులు

మోగా (మొయోస్): భారతదేశంలో శకుల అధికారాన్ని స్థాపించిన తొలిరాజు ఇతడు. తక్షశిల కేంద్రంగా క్రీ.పూ. 80 నుంచి 20 వరకు పాలించాడు. ఇతడు రాగి, వెండి నాణేలను జారీ చేశాడు. వాటిపై గ్రీకు దేవతలతోపాటు శివుడు, బుద్ధుడి బొమ్మలను ముద్రించాడు. మోగా తర్వాత ఏజెస్, ఎజిలిసెస్, ఏజెస్-2 అనే రాజులు పాలించారు.

క్షహరాట శకులు

వీరు మహారాష్ట్ర, గుజరాత్ మొదలైన ప్రాంతాలను పాలించిన పశ్చిమ క్షాత్రపులు. మొదట కుషాణులకు సామంతులుగా పాలించేవారు.

భూమకుడు: ఇతడు క్షహరాట వంశ స్థాపకుడు. మిన్నాగర (మాందసార్) వీరి రాజధాని. ఖరోష్టి, బ్రాహ్మీ లిపులను నాణేలపై ఉపయోగించాడు.

నహపాణుడు: ఈ వంశంలో అందరి కంటే గొప్పవాడు. అనేక రాగి, వెండి నాణేలు జారీ చేశాడు. ఇతడి అల్లుడు, సేనాధిపతి ఉషవదత్తుడు జారీ చేసిన శాసనాలు నహపాణుని విజయాలను, సామ్రాజ్య విస్తీర్ణం గురించి తెలుపుతున్నాయి. ఇతడు క్రీ.శ. 124లో శాతవాహన రాజు గౌతమీపుత్ర శాతకర్ణి చేతిలో మరణించాడు. గౌతమీపుత్ర శాతకర్ణి పేరుతో పునర్ముద్రించిన నహపాణుని నాణేలు జోగల్‌తంబి అనే ప్రాంతంలో భారీ సంఖ్యలో లభించాయి.

కార్దమక శకులు

వీరు ఉజ్జయినీ కేంద్రంగా పశ్చిమ భారతదేశాన్ని పాలించారు.

చష్టానుడు: ఇతడు కార్దమక శకుల వంశంలో మొదటి రాజు. టాలమీ రాసిన 'జాగ్రఫీ' అనే గ్రంథంలో ఇతన్ని టియస్తనీస్ అని పేర్కొన్నారు.

రుద్రదమనుడు: భారతదేశంలోని శకులందరిలోకి అత్యంత గొప్పవాడు. ఇతడు జునాఘడ్(గిర్నార్ శాసనం) వద్ద సంస్కృత శాసనాన్ని వేయించాడు. శాతకర్ణి అనే రాజును రెండుసార్లు ఓడించినట్లు ఇందులో ప్రస్తావించాడు. చంద్రగుప్త మౌర్యుడి కాలంలో నిర్మించిన సుదర్శన తటాకాన్ని మరమ్మతు చేయించాడు. తన కుమార్తె రుద్రదమనికకు వాశిష్టీపుత్ర శివశ్రీ శాతకర్ణితో వివాహం చేశాడు.

3వ రుద్ర సింహుడు: రుద్రదమనుడి అనంతరం అనేకమంది బలహీన రాజులు పాలించారు. మూడో రుద్ర సింహుడు ఈ వంశంలో చివరివాడు. ఇతడు గుప్తరాజు రెండో చంద్రగుప్తుడి చేతిలో మరణించడంతో భారతదేశంలో ఈ వంశ పాలన ముగిసింది.

పార్థియన్లు

వీరినే పహ్లావులు అని కూడా అంటారు. వీరు ఇరాన్ ప్రాంతానికి చెందినవారు.

గోండోఫెర్నెస్: భారతదేశాన్ని పాలించిన ఇతర పార్థియన్ రాజుల ఆధారాలు అంతగా లభించలేదు. 'తఖ్త్-ఇ-బాహి' అనే శాసనం గోండోఫెర్నెస్ విజయాలను తెలుపుతోంది. ఇతడు అఫ్ఘానిస్తాన్‌ను పాలించిన చివరి శకరాజు హెర్మాయూస్‌ను ఓడించి, రాజ్యాన్ని స్వాధీనం చేసుకున్నాడు. సెయింట్ థామస్ అనే క్రైస్తవ సన్యాసి... గోండోఫెర్నెస్‌ను క్రైస్తవంలోకి మార్చాడని 'యాక్ట్స్ ఆఫ్ జూడాస్ థామస్, ది అపోజిల్' అనే సిరియన్ గ్రంథం పేర్కొంటోంది.

కుషాణులు

మధ్యాసియాలోని యూచీ అనే తెగలోని 5 శాఖల్లో ఒక దానికి చెందిన వారు కుషాణులు. వీరినే తొచేరియన్లు అని కూడా పిలుస్తారు. చైనాపై దాడి ద్వారా జీవనాన్ని గడిపే ఈ తెగలు చైనా మహాకుడ్య నిర్మాణం వల్ల ఆ అవకాశం కోల్పోయారు. దీంతో భారతదేశంపై దాడి చేశారు. ఇక్కడ పాలకులుగా ఉన్న పార్థియన్లు, శకుల స్థానాలను కుషాణులు ఆక్రమించారు. ఫలితంగా భారతదేశంలో ఖొరసాన్ నుంచి వారణాసి వరకు వారి సామ్రాజ్యం విస్తరించింది. వీరి మొదటి రాజధాని పురుషపురం. రెండో రాజధాని మధుర.

కాడ్ ఫైసెస్-1: ఇతడినే కుజుల కాడ్ఫైసెస్ అంటారు. భారతదేశంలో కుషాణ సామ్రాజ్యాన్ని స్థాపించిన వాడు ఇతడే. చివరి గ్రీకురాజు హెర్మాయూస్‌కు సామంతుడిగా ఉండి తర్వాత పార్థియన్లను అంతం చేసి స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించాడు. ఇతడు కేవలం రాగి నాణేలను మాత్రమే ముద్రించాడు. అవి అగస్టస్ చక్రవర్తి నాణేలను పోలి ఉండేవి. ఇతడికి 'మహా రాజాధిరాజా' అనే బిరుదు ఉంది. ఇతడు బౌద్ధ, శైవ మతాలను ఆదరించినట్లు తెలుస్తోంది.

కాడ్ఫైసెస్-2(వీమా కాడ్ఫైసెస్): కుషాణ సామ్రాజ్యం భారతదేశం లోపలి ప్రాంతాల వరకు విస్తరించడానికి ఇతడు ప్రధాన కారకుడు.శైవమతాన్ని ఆదరించాడు. బంగారు నాణేలను ముద్రించాడు. శైవాభిమానాన్ని నాణేల ద్వారా ప్రకటించాడు.

కనిష్కుడు: భారతదేశాన్ని పాలించిన కుషాణ రాజుల్లో అందరికంటే గొప్పవాడు కనిష్కుడు. ఇతడు క్రీ.శ. 78లో 'శక' అనే పేరుతో భారతదేశంలో ఒక నూతన శకాన్ని ప్రారంభించాడు. ఇతడిని అశోకుడి తర్వాత అతిపెద్ద సామ్రాజ్య నిర్మాతగా భావిస్తారు. పాటలీపుత్రం మీద దాడి సందర్భంగా ఇతడు అశ్వఘోషుడనే ప్రముఖ బౌద్ధ పండితుడిని తనతో పాటు పురుషపురానికి తీసుకొని వెళ్లాడు. కాశ్మీర్‌లో తన పేరుతో కనిష్కపుర అనే నగరాన్ని నిర్మించాడు. కుందలవనంలో నాలుగో బౌద్ధ సంగీతిని నిర్వహించాడు. ఇతడి ఆస్థానంలో అనేకమంది పండితులకు ఆశ్రయం లభించింది. వారిలో ముఖ్యమైన వారు పార్శ్వ, వసుమిత్ర, అశ్వఘోష, నాగార్జున, చరకుడు, మాతర మొదలైనవారు. రాగి నాణేలు, బంగారు నాణేలు జారీ చేశాడు. బంగారు నాణేలపై ఒక వైపు రాజు, మరో వైపు దేవత గుర్తులుండేవి. కనిష్కుడు దేవపుత్ర, సీజర్ అనే బిరుదులు పొందాడు. గాంధార శైలిలో బోధిసత్త్వుల విగ్రహాలను చెక్కడం ఇతడి కాలంలోనే ప్రారంభమైంది. మధుర శిల్పకళా శైలిని ప్రోత్సహించాడు.

కనిష్కుని తర్వాతి రాజులు

కనిష్కుడి అనంతరం వశిష్కుడు, హువిష్కుడు, రెండో కనిష్కుడు మొదలైన రాజులు పాలించారు. ఇతని తర్వాత కుషాణ సామ్రాజ్యాన్ని ససానియన్లు, నాగులు, భారశివులు ఆక్రమించారు.

మాదిరి ప్రశ్నలు

1. అలెగ్జాండర్ తర్వాత భారతదేశ లోపలి ప్రాంతాలపై దండయాత్ర చేసిన గ్రీకు రాజు?
   ఎ) యూథిడిమస్ బి) యూక్రటైడ్స్
   సి) డెమిట్రియస్ డి) మినాండర్
2. మహేశ్వర అనే బిరుదు పొందిన విదేశీ రాజు?
   ఎ) కుజుల కాడ్ఫైసెస్
   బి) ఆంటియాల్ సిదాస్
   సి) వీమా కాడ్ఫైసెస్
   డి) హెలియో డోరస్
3. వీమా కాడ్ఫైసెస్ ఆదరించిన శైవమత శాఖ?
   ఎ) పాశుపతం బి) కాపాలికం
   సి) కాలాముఖం డి) అఘోర శైవం
4. పాంచావొ అనే చైనా సేనాని చేతిలో ఓడిన కుషాణ చక్రవర్తి?
   ఎ) కుజుల కాడ్ఫైసెస్ బి) కనిష్కుడు
   సి) వీమా కాడ్ఫైసెస్ డి) హువిష్కుడు
5. కనిష్కుడు ఎవరి సలహా వల్ల కుందల వనంలో నాలుగో బౌద్ధ సంగీతిని నిర్వహించాడు?
   ఎ) వసుమిత్రుడు బి) అశ్వఘోషుడు
   సి) శీలభద్రుడు డి) పార్శ్వ
6. శివుడు, నంది గుర్తు కలిగిన నాణేలను జారీ చేసిన కుషాణ చక్రవర్తి?
   ఎ) హువిష్కుడు బి) వాసుదేవుడు
   సి) రెండో కనిష్కుడు డి) వశిష్కుడు
7. కశ్యపమాతంగ ఎవరి పాలనా కాలంలో చైనాలో బౌద్ధాన్ని ప్రవేశపెట్టారు?
   ఎ) మౌర్యుల కాలంలో
   బి) శుంగుల కాలంలో
   సి) శకుల కాలంలో
   డి) కుషాణుల కాలంలో
8. మహారాజ మహాత్మా అనే బిరుదున్న శకరాజు?
   ఎ) రుద్ర దమనుడు బి) భూమకుడు
   సి) మోగా డి) నహపాణుడు
9. అభిషేక లక్ష్మీ అనే భారతీయ దేవతను తన నాణేలపై ముద్రించిన శకరాజు?
   ఎ) చష్టానుడు బి) ఏజెస్
   సి) నహపాణుడు డి) అజిలిసెస్
10. 'పెరిప్లస్ ఆఫ్ ది ఎరిత్రియన్ సీ' గ్రంథంలో మంబారాస్ అనే పేరుతో ఎవరిని పేర్కొన్నారు?
    ఎ) మిళిందుడు బి) నహపాణుడు
    సి) రుద్ర దమనుడు డి) భూమకుడు
11. తన నాణేల మీద గ్రీకు, ఖరోష్టి, బ్రాహ్మీ లిపులను ఉపయోగించిన శకరాజు?
    ఎ) చష్టానుడు బి) భూమకుడు
    సి) మోగా డి) రుద్రదమనుడు
12. మహాక్షాత్రప అనే బిరుదు పొందిన రాజు?
    ఎ) నహపాణుడు బి) రుద్రదమనుడు
    సి) ఉషవదత్తుడు డి) భూమకుడు
13. భారతదేశంలో తొలి సంస్కృత శాసనాన్ని ఎవరి కాలంలో జారీ చేశారు?
    ఎ) సముద్రగుప్తుడు బి) కనిష్కుడు
    సి) రుద్రదమనుడు డి) గౌతమీపుత్ర శాతకర్ణి
14. ధర్మతిడ, సచధర్మతిడ అనే బిరుదులు ఉన్న కుషాణ చక్రవర్తి?
    ఎ) కనిష్కుడు బి) హువిష్కుడు
    సి) కుజుల కాడ్ఫైసెస్
    డి) వీమా కాడ్ఫైసెస్
15. సెల్యూసిడ్ రాజు 2వ ఆంటియోకస్ చేతిలో ఓడిన భారతీయ రాజు?
    ఎ) సుభాగ సేనుడు బి) బిందుసారుడు
    సి) భాగభద్రుడు డి) పుష్య మిత్రుడు

సమాధానాలు

1) సి; 2) సి; 3) ఎ; 4) బి; 5) డి; 6) బి; 7) డి; 8) సి; 9) డి; 10) బి; 11) ఎ; 12) బి; 13) సి; 14) సి; 15) ఎ.

శీతాకాలంలో వలస వెళ్లే పక్షులకు ఉదాహరణ?

టెట్/డీఎస్సీ- ప్రత్యేకం

బయాలజీ

ప్రాక్టీస్ బిట్స్

1. రాజుకు రే చీకటి ఉందని డాక్టర్ నిర్ధారించాడు. మరి రాజు కిందివాటిలో దేనికి సంబంధించి ఉంటాడు?
   1) ఎక్కువ వెలుతురు, రాత్రుల్లో వస్తువులను చూడలేడు.
   2) రంగు వస్తువులను, పగటిపూట వస్తువులను చూడలేడు.
   3) తక్కువ వెలుతురులో, రాత్రిపూట వస్తువులను చూడలేడు.
   4) రాత్రిపూట వస్తువులను చూస్తాడు, పగటిపూట వస్తువులను చూడలేడు.
2. మలేరియా పరాన్నజీవి జీవిత చక్రానికి సంబంధించి సరైంది?
   1) లైంగిక చక్రం దోమలో జరుగుతుంది. అలైంగిక చక్రం మానవుడిలో జరుగుతుంది.
   2) లైంగిక, అలైంగిక చక్రాలు మానవుడి లో జరుగుతాయి.
   3) అలైంగిక చక్రం దోమలో జరుగుతుంది. లైంగిక చక్రం మానవుడిలో జరుగుతుంది.
   4) లైంగిక, అలైంగిక చక్రాలు అవకాశాన్ని బట్టి వేటిలోనైనా జరగవచ్చు.
3. అండకోశానికి సంబంధించిన కణాలే ఒక దానితో ఒకటి సంయోగం చెంది ఏర్పడే కణం?
   1) సంయుక్త బీజం
   2) ద్వితీయ కేంద్రకం
   3) అంకురచ్ఛదం
   4) ప్రతిపాద కణం
4. మొక్క ఆహార కర్మాగారంగా దేన్ని పేర్కొంటారు?
   1) విత్తనం 2) అండకోశం
   3) వేరు 4) పత్రం
5. ప్రొజెస్టిరాన్ హార్మోన్ పని?
   1) గ్లైకోజన్‌ను గ్లూకోజ్‌గా మార్చడం.
   2) గాయిటర్ రాకుండా కాపాడడం.
   3) గర్భాశయ పెరుగుదల, జరాయువు ఏర్పడడం.
   4) నపుంసకత్వం రాకుండా ఉండడం.
6. సహజ శత్రువులైన కీటకాలను ప్రవేశపెట్టి కలుపు మొక్కలను నాశనం చేసే పద్ధతి?
   1) బ్రాడ్‌కాస్టింగ్ పద్ధతి
   2) జీవక్రియా విధాన పద్ధతి
   3) భౌతిక పద్ధతి
   4) రసాయన పద్ధతి
7. స్పర్శ గ్రాహకాలు ఏ భాగాలపై ఎక్కువగా ఉంటాయి?
   1) వేళ్ల కొనలపై
   2) నొసటి ప్రాంతంలో
   3) పెదవులపై
   4) 1, 3
8. కిందివాటిలో ఏ రుచికి చెందిన గ్రాహకాలు నాలుక వెనుక భాగంలో ఉంటాయి?
   1) తీపి 2) ఉప్పు
   3) పులుపు 4) చేదు
9. పాములు వాటి శాస్త్రీయ నామాలకు సంబంధించి సరైన జత?
   ఎ) తాచుపాము – రస్సెల్స్ వైపర్
   బి) కట్లపాము – ఓఫియోఫెగస్ హెన్న
   సి) ఎకిస్ కారినేటా– సాస్కేల్ వైపర్
   డి) రక్తపింజర– బంగారస్ ఫాసియేటస్
   1) ఎ, సి 2) సి, డి
   3) బి, డి 4) ఎ, డి
10. చిన్న పిల్లల్లో అతి సామాన్యంగా కలిగే చర్మ వ్యాధి గజ్జిని కలిగించే క్రిమి ఏ వర్గానికి చెందింది?
    1) ప్లాటి హెల్మింథిస్
    2) ప్రోటోజోవా
    3) ఆర్థ్రోపొడా
    4) నిమాటిహెల్మింథిస్
11. కిందివాటిలో వేటిని బయోఎరువులుగా ఉపయోగిస్తారు?
    1) ఆకుపచ్చ శైవలాలు
    2) నీలి ఆకుపచ్చ శైవలాలు
    3) గోధుమ వర్ణపు శైవలాలు
    4) పైవన్నీ
12. 'రూబియోలా' అనే మరో పేరు కలిగిన వ్యాధి?
    1) ఆటలమ్మ 2) తట్టు (పొంగు)
    3) పోలియో (శిశు పక్షవాతం)
    4) గవద బిళ్లలు
13. అలిసిపోవడం, శ్లేష్మంతో కూడిన దగ్గు, బరువు తగ్గడం వంటి లక్షణాలను గుర్తించిన డాక్టర్ ఆ వ్యాధిగ్రస్తుడికి ఏ వ్యాధి ఉంది అని నిర్ధారిస్తాడు?
    1) కుష్టు 2) క్షయ
    3) మలేరియా 4) కోరింత దగ్గు
14. కిందివాటిలో ఏ రెండు ప్రవచనాలు సరైనవి?
    ఎ) చింతకాయ, మామిడి, నిమ్మ మొదలైన వాటిని పొగబెట్టడం ద్వారా నిల్వ చేస్తారు.
    బి) బ్యాక్టీరియా వేగంగా వృద్ధి చెందడానికి తగిన ఉష్ణోగ్రత 20°C- 40°C
    సి) ఈస్ట్‌లు ఆమ్ల ద్రావణంలో వృద్ధి చెందుతాయి.
    డి) ఎక్సోటాక్సిన్ కాలేయాన్ని పాడు చేస్తుంది.
    1) ఎ, బి 2) సి, డి
    3) బి, డి 4) ఎ, సి
15. మంచి కలపను ఇచ్చే ఇండియన్ రోజ్‌వుడ్ శాస్త్రీయ నామం?
    1) టిక్టోనియా గ్రాండిస్
    2) షొరియా రొబస్టా
    3) డాల్ బర్జియాలాటి పోలియా
    4) అజార్డికా ఇండికా
16. కేన్సర్‌కు సంబంధించి కిందివాటిలో ఏది సరైన జత?
    1) మాలిగ్నెంట్ – ఊపిరితిత్తులు ప్రమాదకరం కావు.
    2) కార్సినోమా– ఉపకళా కణాలకు వచ్చే కాన్సర్
    3) అపాయం చేయని వ్రణాలు–కార్సి నోమా
    4) ఇతర భాగాలకు సోకే గడ్డలు– బినైన్ గడ్డలు.
17. గోళ్లు, రోమాలు,కొమ్ములు వంటి జంతు నిర్మాణాలు ఏ కణజాలం నుంచి తయారవుతాయి?
    1) సంయోజక కణజాలం
    2) కండర కణజాలం
    3) అస్థి కణజాలం
    4) ఉపకళా కణజాలం
18. ప్రౌఢ మానవుడిలో ఉండే కుంతకాల సంఖ్య?
    1) 4 2) 8
    3) 10 4) 12
19. మానవుడి జీర్ణ క్రియలో సెల్యులోజ్ తంతువుల ఉపయోగం కానిది?
    1) ఆహారానికి బరువును చేకూర్చడం.
    2) పేగులో ఆహారం సులువుగా జారేట్లు చేయడం.
    3) ప్రొటీన్‌ల జీర్ణ క్రియలో ఉపయోగపడడం.
    4) జీర్ణమైన పోషకాలను సమర్థవంతంగా పీల్చుకునేటట్లు చేయడం.
20. ఇతర జంతువులతో పోల్చినప్పుడు నెమరువేసే జంతువుల్లో గ్లూకోజ్ మట్టం ఏ విధంగా ఉంటుంది?
    1) అతి ఎక్కువగా 2) సమానంగా
    3) అతి తక్కువగా 4) కొలవలేం
21. ఈ కిందివాటిలో ఏది ఆంత్ర రసంలో మాత్రమే ఉంటుంది?
    1) ఎమిలాప్సిన్ 2) ట్రిప్సిన్
    3) ఎంటిరోకైనేస్ 4) కీమోట్రిప్సిన్
22. కిందివాటిలో ఏ జీవి నీలం రంగు రక్తాన్ని కలిగి ఉంటుంది?
    1) వానపాము 2) కప్ప
    3) నత్త 4) బొద్దింక
23. కిందివాటిలో కీటకాహారి మొక్క కానిది?
    1) డ్రాసిరా 2) నెపంథిస్
    3) డైమోనియా 4) కస్కుటా
24. పత్ర రంధ్రాలు తెరుచుకోవడం, మూసు కోవడం కిందివాటిలో ఏ చర్యపై ఆధారపడి ఉంటాయి?
    1) విసరణ 2) బాష్పోత్సేకం
    3) కిరణజన్యసంయోగక్రియ
    4) వేరు పీడనం
25. కిందివాటిలో ఏ జీవి ద్రవ రూపంలో ఉన్న ఆహారాన్ని మాత్రమే తీసుకుంటుంది?
    1) నత్త 2) వానపాము
    3) ఈగ 4) చేప
26. సాధారణంగా శాఖాహార జంతువుల్లో ఏ దంతాలు లోపిస్తాయి?
    1) కుంతకాలు 2) రదనికలు
    3) చర్వణకాలు 4) అగ్రచర్వణకాలు
27. కిందివాటిలో ఏ జీవి విసర్జక పదార్థంగా యూరికామ్లాన్ని విసర్జిస్తుంది?
    1) కప్ప 2) చేప
    3) వానపాము 4) బొద్దింక
28. పట్టుపురుగులు – గొంగళి పురుగులు కిందివాటిలో ఏ రకం భక్షక విధానానికి ఉదాహరణ?
    1) ఏకరక భక్షణ 2) బహుళరక భక్షణ
    3) జాంతవ భక్షణ 4) సర్వ భక్షణ
29. అతినీలలోహిత కిరణాలను శోషణం చేసుకునే వాయువు?
    1) ఆక్సిజన్ 2) ఆర్గాన్
    3) నత్రజని 4) ఓజోన్
30. సముద్రంలో ఎంత లోతు వరకు కిరణజన్య సంయోగక్రియ జరపడానికి అవసరమ య్యే కాంతి ఉంటుంది?
    1) 500 మీటర్లు 2) 2000 మీటర్లు
    3) 1000 మీటర్లు 4) 200 మీటర్లు
31. ఎడారి మొక్కల ఆకు ఉపరితలం ద్వారా నీరు ఆవిరి రూపంలో ఎందుకు బయటకు పోదు?
    1) పత్రరంధ్రాలు ఉపరితలంపై ఉండవు.
    2) ఈ మొక్కలన్నింటిలో పత్రాలే ఉండవు
    3) ఆకులపై మైనపుపూత ఉండడం వల్ల
    4) పత్రరంధ్రాలు పెద్దవిగా ఉండడం వల్ల
32. శీతాకాలంలో వలస వెళ్లే పక్షులకు ఉదాహరణ?
    1) ఆస్ట్రిచ్
    2) సైబీరియా కొంగ
    3) ఆఫ్రికన్ చిలుకలు
    4) పెంగ్విన్‌లు
33. చేప కాలేయ నూనెలో ఉండే విటమిన్‌లు?
    1) A, D 2) B, C
    3) E, K 4) C, D
34. ఒక రైతు బ్రీడర్ విత్తనాలను ఎంచుకున్నాడు. వాటికి కిందివాటిలో ఏ లేబుల్ ఉంటుంది?
    1) నీలం రంగు
    2) తెలుపు రంగు
    3) బంగారు పసుపు
    4) ఆకుపచ్చ (ముదురు)
35. కోళ్ల పెంపకంలో డీబేకింగ్ అంటే?
    1) కోళ్లు గుడ్లను పెట్టకుండా చేయడం.
    2) కోళ్ల కాలిగోళ్లను తీసివేయడం.
    3) కోళ్లలో వ్యాధులు రాకుండా వ్యాక్సినేషన్ చేయించడం.
    4) కోళ్ల ముక్కుల చివరలను కత్తిరించడం
36. రక్తంలో ప్రతిరక్షకాలు ఉండే స్థానం?
    1) ఎర్రరక్త కణాలు
    2) ఇస్నోఫిల్స్
    3) ప్లాస్మా 4) బేసోఫిల్స్
37. నిష్కాంతి చర్యలో క్షయకరణం చెందే వాయువు?
    1) O_2 2) CO_2
    3) H_2 4) N
38. మొక్కలు ఆకుపచ్చని రంగులో ఉండడానికి కారణం?
    1) ఆకుపచ్చని కాంతిని వక్రీభవించడం.
    2) ఆకుపచ్చని కాంతిని పరావర్తనం చేయడం.
    3) ఆకుపచ్చని కాంతిని శోషించడం.
    4) అన్ని రంగుల కాంతిని పరావర్తనం చేయడం.
39. కంఠ బిలంపై మూతలా పని చేసే నిర్మాణం?
    1) నాలుక 2) పటలిక
    3) కొండ నాలుక 4) ఉపరికుల

మాదిరి ప్రశ్నలు

1) 3	2) 1	3) 2	4) 4
5) 3	6) 2	7) 4	8) 4
9) 2	10) 3	11) 2	12) 2
13) 2	14) 3	15) 3	16) 2
17) 4	18) 2	19) 3	20) 3
21) 3	22) 3	23) 4	24) 2
25) 3	26) 2	27) 4	28) 1
29) 4	30) 4	31) 3	32) 2
33) 1	34) 3	35) 4	36) 3
37) 2	38) 2	39) 3.	

విద్య, ఉద్యోగ సమాచారం

ఎంఆర్‌పీఎల్, మంగళూరులో అప్రెంటిస్‌లు

కర్ణాటక రాష్ట్రం మంగళూరులో ఓఎన్‌జీసీ అనుబంధ సంస్థ మంగళూరు రిఫైనరీ అండ్ పెట్రో కెమికల్స్ లిమిటెడ్(ఎంఆర్‌పీఎల్).. గ్రాడ్యుయేట్/టెక్నీషియన్ అప్రెంటిస్ ట్రైనీ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **అర్హత:** కెమికల్/సివిల్/మెకానికల్/ఎలక్ట్రికల్/ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్/ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్ విభాగాల్లో డిప్లొమా, డిగ్రీ ఉత్తీర్ణులవ్వాలి.
» **అప్రెంటిస్‌షిప్ ఫెయిర్ తేదీ:** 22.01.2026.
» **ఇంటర్వ్యూ వేదిక:** కేఎల్ఈ టెక్నలాజికల్ యూనివర్శిటీ, సీఐ మునవల్లి పాలిటెక్నికల్, బీవీ భుమారెడ్డి క్యాంపస్, విద్యానగర్, హుబల్లి–580031.
» **పూర్తి వివరాలకు వెబ్‌సైట్:** **www.mrpl.co.in**

ఎయిమ్స్ న్యూఢిల్లీలో ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పోస్టులు

ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్) న్యూఢిల్లీలో ఒప్పంద ప్రాతిపదికన ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 01.
» **అర్హత:** సంబంధిత విభాగంలో గుర్తింపు పొందిన యూనివర్శిటీ నుంచి ఎండీ/పీహెచ్‌డీ ఉత్తీర్ణులవ్వాలి. దీంతో పాటు ఉద్యోగానుభవం ఉండాలి.
» **వేతనం:** నెలకు రూ.60,000.
» **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా.
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా.
» **దరఖాస్తు ప్రారంభతేది:** 12.01.2026.
» **దరఖాస్తులకు చివరితేది:** 27.01.2026.
» **వెబ్‌సైట్:** **https://aiims.edu**

ఎగ్జిమ్ బ్యాంక్‌లో 40 మేనేజ్‌మెంట్ ట్రైనీ పోస్టులు

ముంబైలోని ఇండియన్ ఎగ్జిమ్ బ్యాంక్ మేనేజ్‌మెంట్ ట్రైనీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 40.
» **అర్హత:** గుర్తింపు పొందిన యూనివర్శిటీ నుంచి 60 శాతం మార్కులతో డిగ్రీ, సీఏ, పీజీ(ఎంబీఏ/పీజీడీబీఏ/పీజీడీబీఎం/ఎంఎంఎస్) ఉత్తీర్ణులవ్వాలి.
» **వయసు:** 31.12.2025 నాటికి 21 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.
» **ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభతేది:** 17.01.2026
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 01.02.2026
» **రాతపరీక్ష తేది:** ఫిబ్రవరి 2026.
» **వెబ్‌సైట్:** **www.eximbank-india.in**

జాగీర్ల రద్దు రెగ్యులేషన్‌ను ఎప్పుడు ప్రకటించారు?

స్వాతంత్ర్యానికి పూర్వం తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాల మధ్య భౌగోళిక, పరిపాలనా వైరుధ్యాలు ఉన్నప్పటికీ రెండు ప్రాంతాల్లోనూ జమీందారీ, జాగీర్దారీ వ్యవస్థలు ఉన్నాయి. వాణిజ్య పంటల సాగు, నీటి పారుదల సౌకర్యాలు అధికంగా ఉండటం, నూతన ఉత్పాదక వస్తువులను వినియోగించడం, రవాణా, విద్య సౌకర్యాలు ఆంధ్ర ప్రాంతంలో అధికంగా కనిపించాయి. అక్కడ పెట్టుబడిదారీ విధాన దోపిడీ ఉంటే, తెలంగాణలో ఫ్యూడల్ విధాన దోపిడీ ఉండేది. ఈ విధంగా రెండు ప్రాంతాల్లోనూ రైతాంగం దోపిడీకి గురైంది.

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

తెలంగాణ ఎకానమీ

భూ సంస్కరణలు- చరిత్రాత్మక పరిశీలన

వ్యవస్థాపూర్వక అవరోధాల కారణంగా తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాల్లో వ్యవసాయాభివృద్ధి సన్నగిల్లింది. అనుస్థాపిత భూస్వామ్య వ్యవస్థ రెండు ప్రాంతాల్లోనూ బలపడింది. ఈ నేపథ్యంలో గ్రామీణ ప్రజల ఆర్థిక జీవనంలో మార్పులు తీసుకురావడానికి భూస్వామ్య వ్యవస్థలో, కౌలు విధానంలో మార్పులు అవసరమయ్యాయి. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కొన్ని రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో తిరుగుబాట్లు జరిగాయి. ఈ క్రమంలో భూసంస్కరణల చట్టాల ఆవశ్యకత ఏర్పడింది.

తెలంగాణ ప్రాంతంలో జాగీర్దారీ, ఇనాంల రద్దు

తెలంగాణలో కౌలుదార్లలో ఉన్న అశాంతిని తొలగించడానికి మేజర్ జనరల్ చౌదరి పరిపాలన అధికారాలు చేపట్టిన తర్వాత 'హైదరాబాద్ వ్యవసాయ సంస్కరణల కమిటీ' ఏర్పాటు చేశారు. వ్యవసాయరంగ స్థితి గతులను పరిశీలించిన కమిటీ భూసంస్కరణల చట్టాలను రూపొందించడానికి అవసరమైన సూచనలను 1949లో అందించింది. తర్వాత 1949 ఆగస్టు 15న హైదరాబాద్ జాగీర్ల రద్దు రెగ్యులేషన్ 1358 ఫసలీ చట్టాన్ని ప్రకటించారు. దీని ప్రకారం మొదట జాగీరు భూములను, అనంతరం సర్ఫేఖాస్ భూములను రైత్వారీ భూములుగా ప్రకటించారు. 1949 సెప్టెంబరు 14న మరో హైదరాబాద్ జాగీర్ రద్దు నిబంధనల చట్టాన్ని రూపొందించారు. మొత్తం 7866 గ్రామాల్లో ఫ్యూడల్ దోపిడీకి కారణమైన 975 జాగీర్దార్లను తొలగించి వ్యవసాయం చేసే రైతులకు యాజమాన్య హక్కులు కల్పించారు. దీంతో పాటు జాగీర్దారీ భూముల శిస్తులో 12.5 శాతం రాయితీ ఇచ్చారు.

ఇనాం భూములను సాగు చేసే రైతాంగానికి లాభం చేకూర్చేలా ఇనాంలను రద్దు చేశారు. మొదటగా 1955లో హైదరాబాద్ ఇనాం భూముల రద్దు చట్టాన్ని రూపొందించారు. మత సంబంధిత చారిటబుల్ సంస్థల ఆధీనంలో ఉన్న ఇనాం భూములు మినహా మిగిలినవి రద్దవుతాయని ఈ చట్టంలో పేర్కొన్నారు. న్యాయ సంబంధ అడ్డంకుల కారణంగా వీటి అమలు సాధ్యం కాలేదు. కానీ ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత 1967లో (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రాంతం) ఇనాంల రద్దు చట్టాన్ని అన్ని రకాలైన ఇనాం భూములకు వర్తింపజేస్తున్నట్లు ప్రకటించారు.

ఆంధ్ర ప్రాంతంలో మధ్యవర్తుల తొలగింపు

స్వాతంత్ర్యానికి పూర్వం 1938లో ప్రకాశం కమి టీ రిపోర్టు ఆధారంగా రూపొందించిన బిల్లును మద్రాస్ రాష్ట్ర అసెంబ్లీ చర్చించింది. జమీందారీ రద్దు కోసం, జమీందారీ ప్రాంతాల్లో భూమి శిస్తు క్రమబద్ధీకరణ కోసం ఉద్దేశించిన రెండు బిల్లులను 1948లో శాసన సభలో ప్రవేశపెట్టారు. మద్రాస్ ఎస్టేట్ బిల్లు 1949 ఏప్రిల్ 19న శాసనసభ, 1950లో భారత రాష్ట్రపతి ఆమోదం పొంది చట్టంగా మారింది. దీని ప్రకారం పర్మినెంట్ సెటిల్‌మెంట్ ఎస్టేట్‌లు, గ్రామీణ భూములు, అడవులు, గనులు, ఖనిజాల భూములన్నీ రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోకి వచ్చాయి.

ఈ చట్టం ద్వారా తొలగించిన జమీందారులకు నష్టపరిహారాన్ని పొందే హక్కు కల్పించారు. 1949 సెప్టెంబరు వరకు పెద్ద జమీందారీ ప్రాంతాలైన విజయ నగరం, వేంకటగిరి, పిఠాపురం, బొబ్బిలి, శివగంగ, రామినీడు ప్రాంతాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. ఈ చట్టం ఇనాం ఎస్టేట్‌లకు కూడా వర్తించేలా ఉన్నందువల్ల రాష్ట్రంలోని 7,423 ఇనాం గ్రామాల్లో 4,157 గ్రామాలకు ఈ చట్టాన్ని వర్తింపచేసింది. అనంతరం 3,300 ఇనాం ఎస్టేట్‌లను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. 1956 చట్ట ప్రకారం ఖండిక ఇనాం ఎస్టేట్‌లు రద్దయ్యాయి. మొత్తం 11,126 ఇనాం ఎస్టేట్‌లను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని 20.25 లక్షల రైతులకు యాజమాన్య హక్కులు కల్పించింది.

తెలంగాణలో కౌలుదారీ చట్టాలు

- రాష్ట్ర ప్రభుత్వం 1950 జూన్ 10న హైదరాబాద్ వ్యవసాయ సంస్కరణల కమిటీ సూచన అనుసరించి హైదరాబాద్ (తెలంగాణ ప్రాంతం)కౌలు వ్యవసాయ భూముల చట్టాన్ని ప్రకటించింది. మత సంబంధ ఇనాం భూములకు తప్ప మిగిలిన భూములకు ఈ చట్టం వర్తిస్తుంది.
- 1949 నుంచి ఆరేళ్లు కౌలుదార్లుగా ఉన్న వారిని రక్షిత కౌలుదార్లుగా గుర్తిస్తారు.
- భవిష్యత్తులో (కొన్ని పరిమితుల్లో, మినహాయింపులతో) ఇతరులకు భూములను కౌలుకు ఇవ్వడాన్ని చట్టం వచ్చిన మూడేళ్ల తర్వాత నిషేధించారు.
- కౌలు సమయంలో కౌలుదారుడు భాటకాన్ని సక్రమంగా చెల్లిస్తున్నప్పుడు అతడిని కౌలు నుంచి తొలగించడానికి వీలు లేదు.
- కౌలుదారుడు తన ఇష్ట ప్రకారం తన హక్కులను భూస్వామిపరం చేయాలనుకుంటే నెల రోజుల ముందు రాత పూర్వకంగా తహసీల్దారు సమక్షంలో నోటీసు ఇవ్వాలి. ఈ విషయంలో తహసీల్దారు సంతృప్తి చెందితేనే చట్టరీత్యా చెల్లుతుంది.
- కౌలుకు తీసుకున్న భూమిని ఉప విభజన చేసినా లేదా ఆ భూమిని ఇతరులకు కౌలుకు ఇచ్చినా కౌలు ఒప్పందం రద్దవుతుంది.
- కౌలుదారుడు కౌలు భూమిని దుర్వినియోగం చేసినప్పుడు, భూమికి నష్టం కలిగించినప్పుడు, వ్యవసాయేతర కార్యకలాపాలకు వినియోగించుకున్నప్పుడు భూస్వామి తన భూమి స్వాధీనం చేసుకోవచ్చు.
- కౌలు పరిమాణం భూమి శిస్తు కంటే మెట్ట భూములకు 4 నుంచి 5 రెట్లు, మాగాణి భూములకు 3 నుంచి 4 రెట్లు వరకు ఉండొచ్చు.
- రక్షిత కౌలుదారుడు తాను సేద్యం చేస్తున్న భూమిని ప్రభుత్వానికి, భూ తనఖా బ్యాంకులకు, సహకార సంఘాలకు తనఖా పెట్టుకోవచ్చు.

ఆంధ్ర ప్రాంతంలో కౌలుదారీ చట్టాలు

- ఆంధ్ర ప్రాంతంలో 1949లో మద్రాస్ ప్రభుత్వం జారీచేసిన 'ఆంధ్ర ప్రాంత కౌలుదార్ల, రైతురక్షణ చట్టం'వల్ల కొన్ని వర్గాల కౌలుదార్లకు, రైతులకు తాత్కాలిక రక్షణ కల్పించారు.
- ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత భూసంస్కరణల కోసం లక్కరాజు సుబ్బారావు అధ్యక్షతన ఏర్పడిన కమిటీ భూ యాజమాన్య మార్పులను నిరోధించడం, కౌలు రక్షణ, కౌలు భూములకు కనిష్ట, గరిష్ట పరిమితులను నిర్దేశించడంపై అధ్యయనం చేసి 1955 అక్టోబర్ 30న కొన్ని సూచనలతో నివేదిక అందించింది. దీనికి అనుగుణంగా 1956 జులైలో ఆంధ్ర వ్యవసాయ కౌలుదార్ల రక్షణ ఆర్డినెన్స్‌ను ప్రభుత్వం జారీ చేసింది.
- ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంతం) కౌలుచట్టాన్ని 1956లో ఏర్పాటు చేశారు. దీని ప్రకారం వివిధ రకాల భూముల కౌలు పరిమాణం స్థూల ఉత్పత్తిలో 28.3శాతం నుంచి 50శాతం వరకు ఉండొచ్చు.
- హైదరాబాద్ రాష్ట్రంలో కౌలు భూములను స్వాధీనం చేసుకోవడానికి వివిధ నిబంధనలు ఉంటే, ఆంధ్ర రాష్ట్రంలో నిర్దిష్టమైన నిబంధనలేవీ లేవు. సొంత వ్యవసాయ నిర్వచనం కట్టుదిట్టంగా లేకపోవడంతో కౌలు పరిమాణాన్ని ప్రణాళిక సంఘ సూచనలకు వ్యతిరేకంగా నిర్ణయించారు.
- 'ఆంధ్రరాష్ట్రంలో కౌలు చట్టాలు కౌలుదార్లకు రాయితీ హక్కులు కల్పించలేద'ని వావిలాల గోపాలకృష్ణయ్య వ్యాఖ్యానించారు.
- ఆంధ్రరాష్ట్రంలో కౌలుదారీ బిల్లును భూస్వాముల రక్షణ బిల్లుగా గుర్తించవచ్చని వి. కుమరయ్య వ్యాఖ్యానించారు.
- 'తెలంగాణ ప్రాంతంలోని రైత్వారీ, జాగీర్దారీ ప్రాంతాల్లో వేలకొద్దీ రక్షిత కౌలు దారులను వెళ్లగొట్టారని, ఇది జాగీర్దారీ ప్రాంతంలో అధికంగా ఉంది' అని ఖుస్రో అభిప్రాయపడ్డారు.

మాదిరి ప్రశ్నలు

1. తెలంగాణలో పోలీసు చర్య తర్వాత ఎవరు పరిపాలన అధికారాలు చేపట్టారు?
   ఎ) కారన్ వాలీస్
   బి) మేజర్ జనరల్ చౌదరి
   సి) కొండా రంగారెడ్డి
   డి) కొండా లక్ష్మణ్ బాపూజీ
2. హైదరాబాద్ (తెలంగాణ ప్రాంతం) కౌలువ్యవసాయ భూముల చట్టాన్ని ఎప్పుడు చేశారు?
   ఎ) 1949 జూన్ 5 బి) 1949 జూన్ 8
   సి) 1950 జూన్ 10 డి) 1951 జూన్ 10
3. హైదరాబాద్ (తెలంగాణ ప్రాంతం) కౌలు వ్యవసాయ భూముల చట్టం - 1950ను ఏ కమిటీ సూచనల ఆధారంగా ఏర్పాటు చేశారు?
   ఎ) హైదరాబాద్ వ్యవసాయ సంస్కరణల కమిటీ
   బి) హైదరాబాద్ కౌలుదార్ల పరిరక్షణ కమిటీ
   సి) హైదరాబాద్ భూగరిష్ఠ పరిమితి కమిటీ
   డి) పైవేవీ కావు
4. హైదరాబాద్ జాగీర్ల రద్దు రెగ్యులేషన్‌ను ఎప్పుడు ప్రకటించారు?
   ఎ)1947 ఆగస్టు 15
   బి)1948 ఆగస్టు 15
   సి)1949 ఆగస్టు 15
   డి)1950 ఆగస్టు 15
5. హైదరాబాద్ జాగీర్ రద్దు నిబంధన చట్టాన్ని రూపొందించినది?
   ఎ) 1949 సెప్టెంబర్ 14
   బి) 1949 సెప్టెంబర్ 30
   సి) 1950 సెప్టెంబర్ 30
   డి) 1955 సెప్టెంబర్ 30
6. మద్రాస్ ఎస్టేట్ బిల్లు రాష్ట్రపతి ఆమోదం పొంది, చట్టంగా ఎప్పుడు రూపొందింది?
   ఎ) 1949 బి) 1950
   సి) 1951 డి) 1952
7. ఇనాంల రద్దు చట్టాన్ని అన్ని రకాలైన ఇనాం భూములకు వర్తింపజేస్తున్నట్లు ఎప్పుడు ప్రకటించారు?
   ఎ) 1966 బి) 1965
   సి) 1967 డి) 1957
8. ఆంధ్ర ప్రాంత కౌలుదార్ల, రైతురక్షణ చట్టాన్ని మద్రాస్ ప్రభుత్వం ఏ సంవత్సరంలో జారీ చేసింది?
   ఎ) 1949 బి) 1950
   సి) 1952 డి) 1953
9. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత భూసంస్కరణల కోసం ఏర్పాటైన కమిటీకి అధ్యక్షుడు ఎవరు?
   ఎ) ప్రకాశం పంతులు
   బి) లక్కరాజు సుబ్బారావు
   సి) నీలం సంజీవరెడ్డి
   డి) దామోదరం సంజీవయ్య
10. ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంతం) కౌలు చట్టం తీసుకొచ్చిన సంవత్సరం?
    ఎ) 1953 బి) 1954
    సి) 1955 డి) 1956
11. హైదరాబాద్ కౌలు వ్యవసాయ భూముల చట్టం ప్రకారం మెట్ట భూములకు సంబంధించి కౌలు పరిమాణం భూమి రెవెన్యూ కంటే ఎన్ని రెట్లు ఉండొచ్చు?
    ఎ) 2 రెట్లు బి) 3 రెట్లు
    సి) 3.5 రెట్లు డి) 4 నుంచి 5 రెట్లు
12. ఎవరి అభిప్రాయంలో తెలంగాణ ప్రాంతంలోని రైత్వారీ ప్రాంతంతో పోల్చినపుడు జాగీర్దారీ ప్రాంతంలో అధికంగా రక్షిత కౌలుదార్లను వెళ్లగొట్టారు?
    ఎ) ఖుస్రో బి) గున్నార్ మిర్డల్
    సి) ఆర్థర్ కాటన్ డి) థామస్ మన్రో
13. ఆంధ్ర రాష్ట్రంలో కౌలు చట్టాలు కౌలుదారులకు రాయితీ హక్కులు కల్పించలేదని ఎవరు వ్యాఖ్యానించారు?
    ఎ) గున్నార్ మిర్డల్
    బి) వావిలాల గోపాలకృష్ణయ్య
    సి) బెజవాడ గోపాలరెడ్డి
    డి) వి. కుమరయ్య
14. ఆంధ్ర రాష్ట్రంలో కౌలుదారీ బిల్లును భూస్వాముల రక్షణ బిల్లుగా గుర్తించవచ్చని వ్యాఖ్యానించినది?
    ఎ) వి. కుమరయ్య
    బి) దామోదరం సంజీవయ్య
    సి) ఆనం సుబ్బారెడ్డి
    డి) ప్రకాశం పంతులు
15. అఖిల భారత కిసాన్ సభను 1936లో ఏ కాంగ్రెస్ మహాసభలో ఏర్పాటు చేశారు?
    ఎ) కాన్పూర్ బి) లక్నో
    సి) మద్రాస్ డి) హైదరాబాద్
16. 1920లో ఎవరికి వ్యతిరేకంగా ముస్లిం రైతులు పోరాటం చేశారు?
    ఎ) చల్లపల్లి జమీందారు
    బి) పిఠాపురం జమీందారు
    సి) విసునూరు దేశ్‌ముఖ్
    డి) గద్వాల దివాని
17. జాగీర్దార్లకు, దేశ్‌ముఖ్‌లకు, నైజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతాంగ సాయుధ పోరాటాన్ని నిర్వహించాలని 1945లో వామపక్షవాదులు ఏ మహాసభలో తీర్మానించారు?
    ఎ) నల్గొండ
    బి) ఖమ్మం
    సి) వరంగల్
    డి) ఆదిలాబాద్

సమాధానాలు

1) బి; 2) సి; 3) ఎ; 4) సి;
5) ఎ; 6) బి; 7) సి; 8) ఎ;
9) బి; 10) డి; 11) డి; 12) ఎ;
13) బి; 14) ఎ; 15) బి; 16) సి;
17) బి.

Teenagers without guidance can be easily..

BANK EXAMS

GENERAL ENGLISH

Directions (Q. 1 - 5): Which of the phrases (1), (2), (3), (4) and (5) given below each sentence should replace the phrase underlined in the sentence to make it grammatically correct?

1. The footprints might be done by burglars.
   1) Doing 2) made 3) worked 4) put 5) post
2. This problem can be solved by control pollution.
   1) controlled 2) controlling 3) continuous 4) continuing 5) controls
3. Manohar woke up late. Consequent he missed the train.
   1) Subsequent 2) Concurrent 3) In addition 4) Consequently 5) In spite of
4. They thanked to the family for helping them.
   1) thanks 2) thank 3) thank you 4) thanked 5) thanking
5. Teenagers without guidance can be easily influence.
   1) influences 2) were influenced 3) was influence 4) influenced 5) influencing

Directions (Q. 6-10): Read each sentence to find out whether there is any grammatical mistake/ error in it. The error, if any, will be in one part of the sentence, mark the number of that part with error as your answer. If there is 'No error', mark (5) as your answer.

6. In all (1)/ that excitement. (2)/ I had forgotten (3)/ to take my present for him. (4)/ No error (5)
7. The magic show last night (1)/ was a great success. (2)/ The news was published on the newspaper this morning. (3)/ It was well-written. (4)/ No error (5)
8. The teacher let us paint with our pencils. (1)/ But she did not allow us (2)/ to do exercises in the same way. (3)/ Instead, she wanted us to write with ink. (4)/ No error (5)
9. Last week, an unemployed man killed self (1)/ by jumping down from the roof of a flat. (2)/ He was stupid. (3)/ He must face up to realities. (4)/ No error (5)
10. Feeling bored after a day's work, (1)/ I and my friend decided (2)/ to go for a film (3)/ show at the INOX that night. (4) / No error (5)

Directions (Q. 11-15): Each question below has a blank/ two blanks, each blank indicating that something has been omitted. Choose the word/ set of words from the five options for each blank that best fits the meaning of the sentence as a whole.

11. The court _____ all the three accused setting _____ the earlier order sentencing them to four years in prison.
    1) convicted, ahead 2) acquitted, aside 3) charged, above 4) demanded, forth 5) ruled, forward
12. Chandrayaan II the _____ project would be another _____ in the history of the country's space ventures.
    1) ambivalent, historical 2) ambiguous, milestone 3) ambitious, landmark 4) ambition, rarity 5) ambidextrous, feather
13. The bank _____ agricultural growth to be lower due to _____ an uneven rains.
    1) experience, lower 2) predicts, heavy 3) expects, deficit 4) foretell, scarce 5) outlooks, surplus
14. Foreign _____ look at India as one among _____ markets.
    1) business, many 2) employees, growing 3) employers, subsidiary 4) tourists, sample 5) investors, emerging
15. Excavations had ____ the _____ significance of the cannons.
    1) exposed, mastery 2) rejoiced, importance 3) told, prominent 4) reformed, pointed 5) revealed, historical

Directions (Q. 16-20): Rearrange the following six sentences (A), (B), (C), (D), (E) and (F) in a proper sequence to form a meaningful paragraph and then answer the questions given below.

A. CO and H_2 are the most common molecules in interstellar gas clouds.
B. Stars from inside relatively dense concentrations of interstellar gas and dust known as molecular clouds.
C. When the density reaches a certain point, stars form.
D. The deep cold also causes the gas to clump to high densities.
E. At these temperatures, gases become molecular meaning that atoms bind together.
F. These regions are extremely cold temperature about 10 to 20K, just above absolute zero.

16. What is the LAST sentence after rearrangement?
    1) C 2) B 3) D 4) E 5) F
17. What is the THIRD sentence after rearrangement?
    1) A 2) B 3) E 4) F 5) C
18. What is the FIRST sentence after rearrangement?
    1) A 2) C 3) B 4) E 5) D
19. What is the FIFTH sentence after rearrangement?
    1) B 2) C 3) D 4) E 5) F
20. What is the SECOND sentence after rearrangement?
    1) A 2) B 3) D 4) E 5) F

Directions (Q. 21-25): Read the following passage carefully and answer the questions given below it.

For many people the first primitive testimonies of magnetite started from Peter Peregrinus in 1269 and it might be true but let me know about the person who has first found that stone that we now call a magnet, the story goes round a shepherd named Magnet and he first of all discovered the magnet when an iron tip of his crook was pulled towards the stone which we now call as a magnet. The magnetic field around our planet earth was measured to be 4.0 Gauss about 4,000 years and it is same even today so it can be said that it is one of the first natural force which man had discovered years ago. Cleopatra who is still remembered as the beautiful women of the world has been reported to wear a magnet on her forehead to avoid the signs of aging. And at that time the magnet was called as Lodestone. Scientists believe that birds are the only creatures that can see the magnetic field of earth and this force helps them in finding their home in the long distance flights. Usually the magnets are made up of iron or steel but we can also make very powerful magnets through special alloys of nickel, copper, cobalt and aluminum. Hammering a magnet results in demagnetization because the molecules inside the magnet gets scattered and thus lose their North and South Pole's alignment. The same phenomenon occurs when a magnet is heated on a flame. The modern medical science has also observed magnets to be quite affective in curing different diseases and thus for the treatment of many major diseases like cancer the affect of magnetism are utilized. Some veterinarians use magnets to retrieve a wire or any other metal body from the stomach of an animal. The earth magnet is also like a long bar of magnet that is located at the center of earth. The study of ocean floor core samples was carried out by some scientists and it was found that the giant vertebrates of our earth like dinosaurs died due to the decline of earth's magnetic field. So these were some interesting facts about magnets that have been found by many scientists after series of researches. The more the researches were carried on magnets and magnetic field the more fields of life started getting benefits from the magnets, till now all the industries including medical to latest technologies are getting benefits from magnets.

21. In ancient times magnet was also called as:
    1) a healing stone 2) a powerful stone 3) a miracle stone 4) a lodestone 5) mystery stone
22. Demagnetization occurs through
    1) hammering and heating 2) lose of south pole 3) loss of north pole 4) repulsion between the molecules 5) attraction between the molecules
23. Veterinarian is
    1) using his powers to remove wire 2) cleans animals 3) who treats animals 4) recognize diseases 5) cures cancer
24. The extinction of dinosaurs happened because
    1) man used his intelligence 2) survival of the fittest 3) struggle for existence 4) decline of earth's magnetic field 5) series of researches were carried
25. The natural force which man had discovered years ago
    1) was powerful in curing many diseases 2) was not realized for a longer period of time 3) still research is needed in this area 4) enhanced its value over the years 5) remains the same even after so many years

ANSWERS

1) 2	2) 2	3) 4	4) 4	5) 4
6) 4	7) 3	8) 4	9) 1	10) 2
11) 2	12) 3	13) 3	14) 5	15) 5
16) 1	17) 3	18) 3	19) 3	20) 5
21) 4	22) 1	23) 3	24) 4	25) 5